
26-5-89. ఆంధ్ర పత్రిక

గెలవండి

బంగారు బహుమతులు

★ కొనండి గాంధిటెక్స్ కాటన్ చీరలు ★



…మే 25 బహుమతులు

1 మొదటి బహుమతి నగల సెట్టు బంగారపు నెక్లెస్ దిద్దులు ఒకజత గాజులు, ఒక వుంగరం బరువు 65 గ్రాములు 22 క్యారెట్లు

2 రెండవ బహుమతి బంగారపు గొలుసు, ఒకజత లోలాకులు బరువు 28 గ్రాములు 22 క్యారెట్లు

3 మూడవ బహుమతులు (రెండు) ఒక్కొక్క జత బంగారపు గాజులు, ఒక్కొక్క గాజు 10 గ్రాములు, మొత్తం 40 గ్రాములు 22 క్యారెట్లు

4 నాల్గవ బహుమతులు 21 ఒక్కొక్క జతలోలాకులు, బరువు 8 గ్రాములు, మొత్తం 168 గ్రాములు

చీరచీరకి కూపన్
ప్రతి కూపన్‌కీ బహుమతి పొందే అవకాశం

వరించి మీ గడపలోకి వస్తోంది మహాలక్ష్మి ఆహ్వానించండి పొందికగా గాంధిటెక్స్ చీర కట్టుకుని మెడలో బంగారపు నెక్లెస్ చెవులకి దిద్దులూ చేతికి గాజులూ వేలికి వుంగరం ఇవన్నీ అలంకరించుకుని అద్దం ముందు నిల్చోండి మీ యింట్లో వాళ్ళు మురిసిపోతారు మీ అంద చందాల్ని చూసి ఇంతకీ మీరు చెయ్యవలసిందల్లాయింతే చిన్నగా బట్టల షాపుకు వెళ్ళి మీకు కావలసిన రంగుల్లో డిజైన్లలో మీ మనసును ఆకట్టుకునే గాంధిటెక్స్ చీరల్ని కొనండి మీరు కొనే ప్రతి చీరకీ ఒక కూపన్ చీరలెన్ని కొంటే కూపన్లన్ని ప్రతి కూపన్‌కీ బహుమతి పొందగల బంగారు అవకాశం కూపన్లని జాగ్రత్తగా పెట్టుకొండి జూన్ 30వ తేదీన పెద్దల సమక్షంలో లక్కీ డ్రా తీస్తారు ఆ అదృష్టం మీ యింటి గడపే తొక్కొచ్చు అనాదు

బంపర్ లక్కీ డ్రా
విజయవాడలో
జూన్ 30వ తేదీ 1989



గాంధిటెక్స్© నిలువెల్లా అందం!
కాటన్‌సారీస్ వంటినిండా బంగారం!!

అధీకృత డీలర్లు సునీల్ ఎంటర్‌ప్రైజెస్, 111 వస్త్రలత, విజయవాడ 1 * గిరిజా శారీ ట్రేడర్స్, 136, ఏ, వస్త్రలత, విజయవాడ 1 * శ్రీ శాయిబాబా టెక్స్‌టైల్స్, వస్త్ర భారతి, షాపు నెం 27, ప్రొద్దుటూరు * ప్రీతీ టెక్స్‌టైల్స్, చిన్నవీధి, విజయనగరం * శ్రీ బాలాజీటెక్స్‌టైల్స్, సుభాష్ రోడ్, సికిందరాబాదు * నవీన్ టెక్స్‌టైల్స్, తారాచంద్ మార్కెట్, రికాబ్ గంజ్, హైదరాబాదు

ఆంధ్రసచిత్రవారపత్రిక

ఒరులేయవి యొనరించిన నరహిత యప్రియము తన మనంబున కగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

సంపుటము 81 | స్థాపితం 1908 బొంబాయి : 1914 మద్రాసు | సంచిక 40

వ్యవస్థాపకులు: దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు

26-5-1989
విజయవాడ

(1938-1972 సంపాదకులు) శివలెంక శంభుప్రసాద్

శ్రీ శుక్ల నామ సం.
వైశాఖ బ. షష్ఠి

హాలాహలమా? అమృతమా?

రాజ్యాంగం 64వ సారి సవరింపబడనున్నది. నలభై సంవత్సరాల తరువాత రాజ్యాంగంలో పంచాయతీరాజ్ పటిష్టతకి సంబంధించి– ప్రధాన మయిన సవరణ జరుగబోతున్నది. ప్రజాస్వామ్య మూలసిద్ధాంతానికి అధికార వికేంద్రీకరణకి– గ్రామీణ వికాస పరాకాష్టకు మూల స్తంభమని చెప్పదగ్గ పంచాయతీరాజ్ సుస్థిరత పట్ల యిప్పటికి మన పొలిటికల్ పండిట్స్‌కి శ్రద్ధ కలిగింది. మహాత్మాగాంధీజీ దేవాలయ గర్భగుడిగా అభివర్ణించే చిరు గ్రామపాలనా వ్యవస్థను స్వయం చోదితం చేయగల అవసరాన్ని యిప్పటికి కేంద్ర ప్రభుత్వం గుర్తించ గలిగింది. ఇంత వరకు బాగానే వుంది!– కాని పంచాయతీరాజ్ సవరణ బిల్లు ప్రవేశ బెట్టిన తీరు మీద అది ప్రవేశ బెట్టబడిన సమయం మీద ప్రతిపక్షాలకు తీవ్ర అభ్యంతరం కలిగింది. "ప్రభుత్వ పక్షమేది చేస్తే, అది మేం కాదంటాం" అనే ధోరణిలో యీ పంచాయతీరాజ్ బిల్లును ముందుగానే "ససేమిరా" అన్న ప్రతిపక్షాల వారు– యీ సారి పార్లమెంటు అఖరి రోజున తాము సాంకేతికమైన అభ్యంతరాలను– మాత్రమే తీసుకొస్తున్నామని– పరిపాలనా వికేంద్రీకరణకు పంచాయతీ వ్యవస్థకి వ్యతిరేకులం కామని స్పష్టం చేసినప్పటికీ– యీ బిల్లు ముసాయిదా అంతా విన్న తరువాత కూడా – యిది కేంద్రం నేరుగా రాష్ట్రాల పరిధిలోని గ్రామాల మీద, "కర్రపెత్తనం" చేయడానికి అవకాశం కలిగిస్తుందీ అన్న అనుమానాలు ప్రతిపక్షాలకి పోలేదు! పంచాయతీలకి ఎన్నికలు విధిగా జరిపించడం– సరిగ్గా నడవని పంచాయతీలను తగినన్ని కారణాలు చూపెట్టి గవర్నర్‌ల ద్వారా రద్దు చేయించటం– అట్లా రద్దు అయినాకా ఆరుమాసాల గడువులోపల అక్కడ ఎన్నికల కమిషన్ అధ్వర్యంలో తిరిగి ఎన్నికలు జరిపించడం స్థూలంగా యీ 'సవరణ' నిర్దేశిస్తున్నది.– మొదట "యిదుగో తోక అంటే అదుగో పులి" అంటూ గవర్నర్‌లనే పంచాయతీరాజ్‌కు "బాస్" లుగా చేస్తారేమోనని భయపడ్డ ప్రతిపక్షాల వారు– తీరా బిల్లులో గవర్నర్‌ల "హుకూమత్"కి అవకాశం కల్పించబడలేదని తెలుసుకున్న తరువాత– కొంత ఉపశమనం పొందినా– ఒక పాలసీగా "యీ సవరణ బిల్లును యిప్పుడు ప్రవేశ బెట్టడం అనుచితమనే" "వాగ్యుద్ధం" కొనసాగించారు.

ఈ బిల్లును యిప్పుడు ప్రవేశపెట్టడం అంటే వర్షాకాల సమావేశంలో ఆమోదించటమే కాగలదని వారికి తెలుసు. ఐదింట నాలుగు వంతులు కాంగ్రెసు వారే అయిన లోక్ సభలో – ప్రతి పక్షాలు యెటువంటి మార్పులు దీనిలో ప్రవేశబెట్ట లేవనీ తెలుసు– అందుకే రానున్న ఎన్నికల ముందు యిది– కాంగ్రెసు (ఐ) పార్టీకి– చాలా మేలు చేస్తుందేమోనని మాత్రమే వారు బాధపడిపోతున్నారు. దేశంలో యివాళ కాంగ్రెసు పాలనలో గల రాష్ట్రాలు– కాంగ్రెసేతర పార్టీల 'హుకుం'లో వున్న రాష్ట్రాలు వున్నందువల్ల వచ్చిన "మడత పేచీల" గందరగోళ స్వరూపమే యీ 'బిల్లు' ప్రవేశానికి ముందు మనకి తటస్థపడ్డ అస్తవ్యస్త గందరగోళ స్థితికి కారణమని– తాపీగా ఆలోచించే ఎవరికైనా అవగత మవుతుంది! అవును! యిది 'ఉమ్మడి జాబితావే"– అందుకనే యిప్పుడు దీని మీద రాష్ట్రాలన్నింటికీ చర్చించి సూచించే అవకాశం వున్నది– కేంద్రం యీ బిల్లు ముసాయిదా మీద లిఖిత పూర్వకంగా దీనితో సంబంధం వున్న అందరి అభిప్రాయాలను సేకరించి– విజ్ఞత ప్రదర్శించినట్లయితే "సంస్కరణ" లకు ఉదాత్తత అబ్బుతుంది. ఇటువంటి అతి మౌలికమైన సంస్కరణల విషయంలో– "మూకబలం" "దాష్టీకం" ప్రదర్శిస్తున్నట్లు యెవ్వరికీ అనిపించకూడదు– ఈ విషయాన్ని ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ "సంయమనంతో" విడమర్చి చెప్పినట్లయితే– కాకలు తీరిన యోధులున్న ప్రతిపక్ష నాయకులలో యింత 'ఆందోళన' కలగక పోను!

'సరే !! తాంబూలాలిచ్చాను తన్నుకు చావండన్నట్లు' యువ ప్రధాని రాజీవ్‌గాంధీ మళ్ళీ ఛాన్సు రాదేమోనన్నట్లు దీన్ని ఈ పార్లమెంటు సమావేశాల చివరి రోజున అత్యవసరంగా ప్రవేశ బెట్టారు. దీన్ని యిప్పుడు మధించి– అటు కాంగ్రెసు (ఐ) పార్టీ అనుకున్నట్లు అమృతమో లేక– యిటు కాంగ్రెసేతర పార్టీలు భయపడుతున్న హాలాహలమో గాక– "మంచి నీళ్ళు" లాంటి పదార్థం బయటికి వస్తే – సామాన్య ప్రజానీకానికి చాలును! ●

వీక్లీ పోస్ట్

అశాంతి

విద్యార్థుల్లో అశాంతి శీర్షిక వల్ల విద్యార్థుల తలిదండ్రులకు కనువిప్పు కలుగుతుంది తద్వారా వారు తమ పిల్లలను సక్రమ మార్గాల్లో ఉంచుకొనుటకు ఈ శీర్షిక చాలా వుపయోగ పడుతుంది ఇవేగాక పాఠకులు పాల్గొనే మరిన్ని శీర్షికలు మరియు ముఖ్యంగా తెలుగు బాషాబి వృద్ధికి తోడ్పడే సాహితీ పజిల్ అసలు నిజంగా చెప్పాలంటే ఈతరం పాఠక లోకానికి తగ్గట్టుగా ఈ పత్రికను తీర్చిదిద్దిన సంపాదకులకు నా హృదయ పూర్వక దన్యవాదాలు ఇంకో ముఖ్య విషయ మేమంటే ఇన్ని ప్రత్యేకతలు కలిగిన ఈ పత్రిక వెల 3–50 రూపాయలే

– జి నరసింహమూర్తి అయిజ

బుల్లెట్

నిరుద్యోగంపై హాస్య శైలిలో వ్యంగ్యంగా గన్ తో పేల్చిన డైనమిక్ బుల్లెట్ పాపం! రాజశేఖరం కథ ఆత్మహత్య చేసుకోవడానికి రాజశేఖరం పడిన పాట్లు మాకు నవ్వు తెప్పించినా ఓ నిమిషం ఆలోచిస్తే ఆ నవ్వుల వెనక దాగిన ఎంతోమంది నిరుద్యోగుల విషాద చరిత్రలు కనిపిస్తాయి నిరుద్యోగి పాత్రను చంపకుండా మే గాడ్ బ్లెస్ హిమ్ అని రచయిత చూపిన సానుభూతి పాఠకులని కదిలిస్తుంది రచించిన గన్ను కృష్ణమూర్తి గారికి, ప్రచురించిన సంపాదకులు గారికి నా హృదయపూర్వక అబినందనలు

– బాణాల రమేష్‌బాబు ఖమ్మం

మార్పు

పేరు మార్పేకాదు ప్రచురణ మార్పు ప్రకటనల మార్పు శీర్షికల మార్పు ఉత్తరాల పేరు మార్పు ముఖ చిత్రాల మార్పు ముద్రణ మార్పు ఇలా ఎన్నో మార్పులతో ముందంజ వేస్తోందంటే పత్రిక ఎంత మాత్రం సందేహ మక్కర్లేదు మురిపాల ముద్దుల మోహనాంగుల ముఖచిత్రాలు మునుముసి నవ్వులు విరబూయిస్తున్నాయి

– చోడవరపు నాగేశ్వరరావు సికిందరాబాద్

ద్రౌపది

పురాణ కథలను చెప్పడంలో దిట్ట ప్రయాగ రామకృష్ణగారు అసలు ఆయన పేరు వింటేనే పురాణాలు జ్ఞప్తికి వస్తాయి ఆయన అనేక పత్రికలలో పురాణాలలోని సామాన్యులకు తెలియని ఎన్నో కథలను వ్రాసారు ఆయన నాకే కాదు అందరకూ అబిమాన రచయిత అటువంటి అబిమాన రచయిత నా అబిమాన పత్రికలోనే మొదటిసారిగా సీరియల్ వ్రాయడం మా కెంతో ఆనందంగావుంది అందులోనూ మహాసాధ్వి ద్రౌపది కథను ఎంచుకున్నారు ద్రౌపది సీరియల్ ప్రారంబ సంచికలో నేనన్నెంతగానో ఆకర్షించింది

– రాపటి సన్యాసినాయుడు
తిమ్మరాజుపేట

(74 వ పేజీ చూడండి)

పదండి తో పత్రిక!


విడి ప్రతి వెలరు 3 50

ఈవారం ప్రత్యేకం –

కథలు –

సీరియల్ నవలలు –

వ్యాసాలు శీర్షికలు




ముఖచిత్రం
మే 28 ముఖ్యమంత్రి
శ్రీ ఎన్ టి ఆర్ జన్మదినోత్సవం
సందర్భంగా శుబాకాంక్షలు!
పైవారం
శాతవాహన
వజ్రసంకల్పం

ముఖ్య సంపాదకుడు **శివలెంక రాధాకృష్ణ** సంపాదకుడు **వీరాజీ**
ముద్రాపకుడు, ప్రచురణకర్త **శివలెంక నాగేశ్వరరావు**
ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ 3, ఫోన్‌లు 75667, 61247, 61248, 75569

తెలుగువారి నిరంతర సేవలో మాకిది 81వ సంవత్సరం

మెనీ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ద డే!



‘‘చాలా సంతోషంగా వుంది మనదేశంలో తెరమీదకెక్కి మన దేశంలో యివాళ అందరికీ అబిమాన తారయై తెరమీద ప్రకాశిస్తున్న అందాల హీరో శ్రీ నందమూరి తారక రామారావుతో జరిపిన ముఖాముఖి యిష్టాగోష్టిని పారకుల ముందుంచుతున్నందుకు నిజంగా సంతోషంగా వుంది

నిజ జీవితంలో విద్యావంతుడు వినయశీలి విరామమెరుగక విసుగు చెందక స్వార్థంకన్న మిన్నగా బాద్యతకే అంకితమైన ఆదర్శ నటుడు– అయిన ఎన్ టి ఆర్ ఆంద్రదేశంలో అసంఖ్యాక ప్రేక్షకులకు వెండితెర వేలుపు


అసలు తీరిక ఎక్కడ? ఉదయం మూడున్నర గంటలకి లేవడం వ్యాయామం చెయ్యడం తైలమర్దనం చన్నీటిస్నానం దైవ ద్యానం అక్కణ్ణుంచి (సూర్యుడు లేచేసరికి) మేకప్‌కి వెళ్ళిపోడం– తిరిగి వస్తూనే ఉదయం 8–30 గంటలకి పక్కా శాకాహారం పప్పూ కూరా పెరుగూ అన్నం– మెనూ తో బోజనం చేయడం– సెట్స్‌కి వెళ్ళిపోవడం

ఈ రెండు పేరాలు 1964 మేనాటివి యింకా తాజాగా కనపడుతున్నాయి– ఒక్కటే తేడా సెట్స్‌కి బదులు ముఖ్యమంత్రి బాద్యతల నిర్వహణకి వెళ్ళిపోవడం– అసంఖ్యాక ప్రేక్షకులకు బదులు అసంఖ్యాక ప్రజలకు (వోటర్‌లు అని కూడా అనొచ్చు) రాజకీయాల వేలుపు అని సర్దుబాటు చేస్తే చాలు ఈ వాక్యాలు 1964 మేనెల 8వ తేదీ ఆంద్ర సచిత్ర వారపత్రిక 24వ పేజీలోని హీరో ఎన్ టి ఆర్ తో వీరాజీ ముఖాముఖి అన్న సచిత్ర శీర్షికలోనివి! 125 చిత్రాల టాప్‌స్టార్ గా వున్న ఎన్ టి ఆర్ తో నాడు జరిపిన యీ యిష్టాగోష్ఠి లో శ్రీ రామారావు చెప్పిన జవాబులు కళ మీద దాని పరమార్థం మీద యిచ్చిన నిర్వచనాలు యివాళ కూడా ఆయన విలేఖరులకు యిచ్చే యిష్టాగోష్ఠిలో వినపడుతూనే వుండటంచేత ఆనాటి పాత స్మృతులను నెమరువేయడానికి ఉల్లాసంగా వుంది మే 28 శ్రీ తారక రాముని పుట్టింరోజు ప్రతి పుట్టింరోజుకీ ఎదో ఒక డ్రమటిక్ చర్య– చేస్తున్న ఎన్ టి ఆర్ పోయినసారి మహానాడును విజయవాడలో మండుటెండలో కృష్ణా సైకతస్థలిలో నిర్వహించి– తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూర్చారు ఈసారి విశ్వామిత్ర షూటింగ్ ప్రారంబోత్సవంతో అందరి చూపు అటు వైపు

కుడి ఎడమలు కలసిన వేళ!

ముప్పయి సంవత్సరాల తర్వాత చైనా రష్యాల సరిహద్దులలోని ఉద్రిక్తత సడలిపోయింది మావో– కృశ్చేవ్‌ల అత్యున్నత సమావేశం (1959) తరువాత మళ్ళీ యీ రెండు దేశాల నాయకులు చైనా గడ్డమీద చేతులు కలపడం యిదే మొదటిసారి మిహాయిల్ గార్బొచేవ్ పేరు యీ దశాబ్దపు ప్రపంచ చరిత్రలో మిరుమిట్లు గొలిపేలా ప్రకాశిస్తున్నది యిప్పటికే– గ్లాస్‌నోస్త్– పెరిస్త్రోయికాల విషయంలోనే కాదు ఆయుదాల విసర్జన సైన్యాల ఉపసంహరణ విషయంలో కూడా ఆయన తీసుకుంటున్న చొరవ ముక్కున వేలేయించేటంత గొప్పగా వుంటున్నది! చైనా రష్యాలు రెండు కూడా అగ్ర కమ్యూనిస్టు రాజ్యాలు కుడి ఎడమలుగా విడిపోయిన యీ రెండు దేశాలు యిప్పుడు సాదరణ సత్ సంబందాలు పునస్సంఘటితం చేసుకోడం ప్రపంచ చరిత్రలోనే ఒక మలుపు రష్యాలో జార్జియా తిరుగుబాటు– చైనాలో విద్యార్థుల తీవ్ర ఆందోళన ఒక ప్రక్క యిరుదేశాల అగ్రనాయికులను– కలచివేస్తున్నా గోర్బచేవ్ దంపతులకు డెంగ్‌జియావోఎంగ్ అతని అనుచరులు చైనా ప్రజానీకం కూడా ఘనమైన ప్రేమ పూర్వకమైన స్వాగతం యిచ్చారు


చైనాలో అంతరంగిక సమస్యలలో ముఖ్యమైనది లక్షలాది విద్యార్థులు మరింత స్వేచ్ఛ కోసం– ప్రజాస్వామ్య ప్రమాణాల పెంపు కోసం గాండేయ వాదులై ఉపవాస దీక్ష చేస్తూ బైరాయింపు సత్యాగ్రహం చేయడం– అంతేగాక వీరి ఉద్యమానికి కార్మికవరాలలో వూతం రావటం– రష్యా చైనాల అంతరంగిక శాంతి బద్రతలు వారి చెలిమికి ఆ చెలిమి బలిమికి ఆటంకం రావనే యీ నెల 16 17 శిఖరాగ్ర సమావేశాలు తెలుపుతున్నాయి చైనా రష్యాలు యీ ఫ్రెండ్‌షిప్ ఇండియాకి కొంత బరువుదించినట్లే అవ్వొచ్చును గాని ఆశియా పసిఫిక్ ప్రాంతంలో యీ రెండు దేశాలు ఎడమొహం ఎడమొహంగా వున్న సమస్యలు బోలెడు! అఫ్ఘనీస్తాన్ నుంచి రష్యా సైన్యాలు పోవాలని పట్టుపట్టిన బీజింగ్ తన అనుయాయి దేశమైన పాకిస్తాన్ అక్కడ సైనికంగా జోక్యం చేసుకుంటున్న తీరు మీద పెదవి విప్పకుండా వుంది అమెరికాతో రష్యాతో ఒకేసారి బాయి బాయి దోస్తీ కడుతున్న యీ కొత్త దోస్తీ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాల కుడిఎడమల పోరాటాన్ని ఎట్టి ప్రబావం చూపెట్టి అంతం చేయగలదూ? అన్నదే ప్రదానంగా మనం ఎదురు చూడవలసిన ప్రశ్న



డెంగ్ జియావో పింగ్



గార్బచేవ్



1964 నాటి ఎన్. టి. ఆర్.

తిప్పుకుంటున్న శ్రీ రామారావుకి మెనీ హ్యాపీ రిటర్న్స్ఆఫ్ ద డే- చెప్పడం కోసం- నేనెరిగిన నాటి రామారావుని పాత పుటలు (మస్తిష్కంలో నే) తిరగేసి చూస్తుంటే- 1983లో తెలుగుదేశం పేరుతో యీ తెలుగు నటుడు చేసిన చైతన్య జైత్ర యాత్ర దేశ చరిత్రను రాష్ట్ర గతిని మార్చివేసిన యిన్‌క్రెడిబిల్ సన్నివేశాలు కనిపిస్తున్నాయి!


ఎవర్‌గ్రీన్ హీరోగా వుండి శ్రీ రామారావు డబుల్ సెంచురీ నాట్ అవుట్‌గా ముందు తరం నటులకు ఆదర్శప్రాయంగా వుండాలని ఆకాంక్షిస్తూ యిష్టాగోష్ఠి అయినాక థాంక్యూ అన్నాను ఆనాడు అదే మాట అతని నోట విన్నాను - ఇవి ఆ ముఖాముఖిలో ని ఆఖరి వాక్యాలు అదీ కరక్టేగా యివాళ


ఇవాళ ముఖ్యమంత్రి నేషనల్ ఫ్రంట్ నాయకుడు తెలుగుదేశ పార్టీ విధాత అయినప్పటికీ ఈ వాక్యంలో ని మాట డబుల్ సెంచురీ నాట్ అవుట్ గా ఆదర్శ నటునిగా విశ్వామిత్రుని గా వెండితెరమీద జీవించనున్నాడు! ఎన్ టి ఆర్ లో ని కళాకారుడు రిటైర్ అవ్వలేదు టైర్ కూడా అవ్వలేదు ముఖ్యమంత్రి పదవి ఎన్నికల రాక ప్రత్యర్థుల మోహరింపు యివన్నీ యీ కళాకారునిలో ని నిత్య నూతన పచ్చదనౌ (ఎవర్ గ్రీన్‌నెస్)న్ని (?) మ్రింగలేకపోయాయి! అందుకే యిటువంటి కలర్‌ఫుల్ జీవితంలో

మెనీ మెనీ హ్యాపీ రిటర్న్స్ఆఫ్ ది డేస్ రావాలని బర్త్ డే గ్రీటింగ్స్ అందించుతునా|ను!

జీవితం విచిత్రమైంది అది చిత్ర విచిత్ర మలుపులు త్రిప్పుతుంది ఎన్ టి ఆర్ జీవితం త్రిప్పిన ప్రతీ చత్రమైన మలుపులో ను దాన్ని తన వైపుకి త్రిప్పుకున్న స్థితప్రజ్ఞుడు అలా కావటంచేతనే తాను పసబాలునిగా ఆవేశ ఆవేగాలతో ప్రవేశించిన రాజకీయ రంగంలో కూడా కింగ్ అయినాడు! కాంగ్రెసులో కాకుండా దాన్నెదిరించి ఒక ప్రాంతీయ పార్టీలో వుండి విరాట్ స్వరూపుడై కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ప్రజానీకాన్ని ఆకర్షించగలుగుతున్నాడు శ్రీ ఎన్ టి ఆర్ ఈ రికార్డు మరొకరు సాదించలేదు యింతవరకూ! తెలుగువాళ్ల కివాళ యిక్కడ భేదాబిప్రాయం లేనేలేదు

వస్తువుకి ట్రీట్‌మెంట్ ఎక్కువ దోహదిస్తుంది చిత్ర నిర్మాణ దశకి





నాటి భీష్మునిగ

ఎన్ టి ఆర్ ది భీష్ముని పట్టుదలే నిజానికి

ముందు పకడ్బందీగా అన్నీ తయారు చేసుకుంటూ వుంచుకోవాలి అన్నదానాటి నా ఒక ప్రశ్నకు జవాబు (41వ పుట 15 5 64 సంచిక) యివాళ విశ్వామిత్ర విషయంలో ముఖ్యమంత్రిగా వుంటూ కూడా ఎన్ టి ఆర్ విశ్వామిత్ర సినిమా నిర్మాణానికి పని చేస్తున్న తీరు కూడా అదే!

నాటి ముఖాముఖి లో నుంచి మరొక జవాబు

ప్రజాబిమాన మున్నంత కాలం అన్ని రకాల వేషాలు వేస్తూ ప్రజారంజన చేస్తుంటాను-

ప్రశ్న రాజకీయాల మాటేమిటి?

జవాబు వాటి జోలి అక్కరలేదు బ్రదర్!

ఆ యింటర్వ్యూ మరి కొంత దూరం అయినాక మరో ప్రశ్న మంత్రి అవ్వాలనుందా? (యిద్దరం నవ్వుకున్నాము యీ ప్రశ్నకి అక్కడే వున్న శ్రీ బి యన్ రెడ్డిగారు కూడా నవ్వేస్తున్నారు)

ఎన్ టి ఆర్ జవాబు నాకీ వృత్తి యీ కళ యీ పరిశ్రమ తృప్తినిస్తున్నాయ్ మంత్రి నవ్వాలనుకోవడంలేదు!

అప్పుడాయన నటిస్తున్న పాత్రలలో హరిశ్చంద్రుడూ దుష్యంతుడూ కూడా వున్నాయి కాని విశ్వామిత్ర లేదు అలాగే ఆయన బుర్రలో ముఖ్య మంత్రి పదవీ లేదు- నేషనల్ ఫ్రంటూ లేదు కాని పరిస్థితులతణ్ణి తెలుపు- నలుపు ల వెండి తెర గా మర్ జీవితం నుంచి బహువర్ణ కుటిల సమ్మేళనమైన రాజకీయ రంగంలో కి లాక్కొచ్చాయి!- వాటిని ఆయన తనకి యిష్ట మొచ్చినట్లు మలచాలనే బృహత్తర యజ్ఞంలో తల మున్కలై మరో మైలురాయి ఘనంగా దాటుతున్నాడు నేడు అనగా ఆయన పుట్టినరోజు నాడు- ఎన్ టి ఆర్ యీజే స్టార్ వేరెవర్ హి యీజ్!

కథల వర్క్‌షాప్-1

అనగా అనగా వో రాజు... ఆ రాజుకి 7గురు కూతుళ్ళు

చాలా కొంచెం వ్యవది యిచ్చినప్పటికి వందమంది వర్ధమాన రచయితలు తమ కథా శిల్ప నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ కథలు పంపించారు వీరందరి ఉత్సాహానికి సంపాదకుని హృదయపూర్వక అభినందనలు

కథకి కళ్ళూ చెవులూ వుండవ్ ముంతకీ కాళ్ళూ చేతులూ వుండవ్

అన్న మాటకి అర్ధంలేదు కథకి కళ్ళు చెవులూ వుంటాయి వాటితోనే చూసి వినీ ఆ బొమ్మల ని పాఠకులకి చూపెట్టాలి! కళ్లకు కట్టినట్లు చెప్పడాన్నే మనవాళ్ళు కథనం అన్నారు అంచేతనే శీర్షిక రచయితలలో యిచ్చే ప్రేరణ ఒక్కటే గాక ఆయా రచయితల సృజనాత్మకశక్తికీ సామాజిక స్పృహకీ కూడా యీసారి అందిన కథలు ఎంతవరకూ నిలుస్తాయి అన్న సంగతి స్థూలంగా పరిశీలించాము!

ఎక్కువమంది కాకపోయినా చాలామంది ఆడపిల్లల తండ్రికి ఆత్మహత్య వినా గత్యంతరం లేదన్నారు కొంతవరకూ నిజమే కావొచ్చును కాని కథకుడు నిరాశా వాదాన్ని ఉద్బోదించే యత్నం చేయ తగునా? కొంతమంది జానపద కథలు అల్లారు మన బాలనాగమ్మ కథ • వేగా! అందులో రాజుగారికి 7గురు కుమార్తెలు జ్ఞాపకం వుందా అంతకన్నా బాగా మనం ఊహించలేం

మొత్తంమీద 101 కథలలో రెండు కథలను ఎంపిక చేశాం వచ్చిన కూపన్‌లకు చీట్లు తీసి యిద్దరు లక్కీ రచయితల పేర్లు కూడా తీశాము

> **లక్కీడిప్‌లో**
> **6 మాసాలు చందా**
> **పొందినవారి పేర్లు**
> లక్ష్మీ కమలాకర్ (బెంగళూరు)
> ఎమ్ కె వి సీతారాం (విశాఖపట్నం)

కథకులలో భీమునిపట్నం నుంచి పొత్తూరి రాజేంద్రప్రసాద్‌వర్మ పంపిన వేరే పేరు పెట్టని కథ హైదరాబాద్ నుంచి సోమయాజుల బ్రదర్స్ అమ్మాయి పెళ్ళి అని శీర్షిక పెట్టిన కథ ఎన్నుకున్నాము

పొత్తూరివారి కథలో

సన్నివేశ కల్పన సంభాషణా చాతుర్యం అంతగా లేకపోయినా ఆశావాదం సామాజిక స్పృహ వున్నాయి యితివృత్తం ఎంపికలో రుజు దోరణి కూడా వుంది అయితే కథ రక్తి కట్టడానికి కథాగమనంలో ఉత్కంఠ రావడానికి పైన పేర్కొన్న లక్షణాలను కూడా శ్రీవర్మ మున్ముందు ఉపాసించి సాదించాలని కోరుకుంటున్నాము!

సోమయాజుల వారి రచనా సంవిదానం బాగుంది కథా గమనం కూడా కొంతలో కొంత మెరుగు కాని యితివృత్తంలో సామాజిక స్పృహలేదు ప్రతి చిన్న కథలో అదే వుండక్కరలేదు కథ రక్తి కట్టడానికి అనే వారి కోసం హాస్య రస స్ఫోరకంగా వున్న యీ రచనను ఎంపిక చేసి వేస్తున్నాము మేము యిచ్చినదే శీర్షిక కనుక అమ్మాయి పెళ్ళి అన్న శీర్షిక అక్కరలేదు వర్ధమాన రచయితలందరికీ మరో సారి జేజేలు! -సం

కొత్త రచయితల "వర్క్‌షాప్"

ముగింపు తేది 31 5 89

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

కొత్త రకం కథల పోటీ!

కదకో రూ 100 కథకో రూ 100 అట్లా వారం వారం లెక్కలేనన్ని వంద రూపాయిల బహుమతులు!

★ మీరు కొత్తగా రచయితలవ్వాలనుకుంటే యిదో వర్క్‌షాప్

★ టాపిక్ మేమే యిస్తాం! దాని మీద రెండున్నర అర రావులు మించకుండా విడి విడి పంక్తులలో చిన్న కథలు అల్లి పంపాలి

★ ఎంపికైన కథలు వీక్లీలో పడతాయి పడ్డ కథకి 100 రూపాయిలు బహుమతి అందుతుంది!

అనగా అనగా ఓ అమ్మాయి
ఆమెకి ముప్ఫయి ఏళ్ళు!

ఇదండీ టాపిక్! దీని మీద కథ అల్లి యీ దిగువ కూపన్ పూర్తి చేసి పంపాలి! పేరు చిరునామా హామీవగైరా నింపాలి జత చేసి కథతో పాటు పంపాలి! రచనలు త్రిప్పి పంపబడవు

కూపన్ ని ఎవ ఎల్ల మీకు గల ప్రయోజన ప్రతి 0 కూపన్‌లను లక్కీ డిప తీస కథ ఎద ఎదకపోయినా (మాసాల చ దా బహుమతిగా వారికి (మాసాలపాటు వారపత్రిక ప ఎస్తాము

పాదకునిదే తుది నిర య

ఆంధ్రస[illegible] వారపత్రిక వర్క్‌షాప్ [illegible]న్
టాపిక్ [illegible]గా[illegible] ఓ అమ్మాయి[illegible]మెకి ముప్ఫయి ఏళ్ళు
హా[illegible] రచన సొ సొ త కాపీ [illegible]లేదు
[illegible]
[illegible]నామా
[illegible]గింపు తేది 31 5 89

LANGUAGE ... DATE




ACC. NO.
CL. NO.
LANGUAGE
DATE

కథల వర్క్‌షాప్

అనగనగా ఓ రాజు

పొత్తూరి రాజేంద్రప్రసాద్ వర్మ పంపిన కథ



కథ – 1

రాజారావు వురఫ్ రాజు ఏడుగురు ఎల్లల తండ్రి కొడుకుని కనాలని అతను కన్న కలలు ఒకొక్కటీ కరిగిపోగా సంవత్సరానికో కూతురు చొప్పున ఏడుగురు కూతుళ్ళు పుట్టుకువచ్చారు

ఆడది అబల అని ఆమె మగవాడికి దీటుగా ఏ పనీ చేయలేదని అందువల్ల యింటికో మగదిక్కు అయినా వుండాలని అతను చిన్నప్పటి నుండి పడ్డ వుబలాటం వాస్తవరూపంలో విరుద్ధమైపోయింది

అస్తుపరుడేం కాని రాజు ఓ పెద్ద కంపెనీలో చిన్న గుమస్తా వచ్చేది తక్కువ అయినా గుట్టుగా సర్దుకుపోయే మనస్తత్వం కలవాడు అందువల్ల పుట్టింది ఏడుగురూ కూతుళ్ళే అయినా అతను ఎద్దగా యిబ్బందిపడకుండా గుట్టుచక్కంగా సంసార రథాన్ని లాక్కుపోతున్నాడు

పెద్దకూతురు పదేళ్ళ వయసు వచ్చేసరికి ఏడవ కూతురు పుట్టింది

ఇంటిలో అంతమంది ఆడపిల్లలు వుండటంతో వచ్చే స్నేహితులు అయ్యో అందరూ ఆడపిల్లలేనా? ఇంతమందికి కట్నాలుపోసి పెళ్ళిళ్ళు ఎలా' చేస్తావో? అన్న సానుభూతి వాక్యాలు రాజుకి కొత్తకాదు అలవాటైపోయాయి

అప్పుడప్పుడు అంతమంది కూతుళ్ళని ప్రస్తుత వివాహ వ్యవస్థని పెళ్ళికొడుకుల మనస్తత్వాలను తల్చుకుని మధనపడేవాడు వీ రందర్నీ పెంచడం కష్టంకాదు కానీ పెళ్ళిళ్ళు చేసి అత్తవారింటికి పంపించడం ఎలా భగవంతుడా అని ఆలోచించేవాడు

అతని భార్య కూడా యిదే ఆలోచన చేసేది ఒక ఉపాయం తోచింది

చదువు జ్ఞానం వుంటే ఏ సమస్యా వుండదని జ్ఞానోదయం కలగడంవల్ల అందర్నీ తన శక్తిమేరా చదివించాలని తలంచాడు ఆడపిల్లలకు కొంతవరకూ ఫీజులు మినహాయింపు వుండటంవల్ల అరువు ఎరువు పుస్తకాలతో చదువులు చెప్పించవచ్చని ఆలోచించాడు అతను రిటైర్ అయ్యేసరికి యీ ఆలోచన కార్యరూపం దాల్చింది పిల్లలు యూమ్మని చదువుతుంటే అందరికీ సమాజంలో గుర్తింపు కలగజేయడానికి ప్రయత్నాలు ప్రారంభించాడు

* * *

ఇప్పుడు రాజు పదవీ విరమణచేసి నిశ్చింతగా దర్జాగా వున్నాడు

కూతుళ్ళ విషయంలో అతను చేసిన ఆలోచన అమోఘంగా పనిచేసింది ప్రస్తుతం కాలుమీద కాలువేసుకుని హాయిగా బ్రతుకుతున్నాడు

బాగా చదువుకున్న పెద్దకూతుర్ని ఓ గుమాస్తా కానీ కట్నంలేకుండా పెళ్ళిచేసుకోవడం వల్ల ఆమె సుఖంగా వుంటోంది

రెండవ కూతురు టీచర్ ట్రయినింగ్ మూడవ కూతురు నర్సు ట్రయినింగ్ పొంది ఆ ఉద్యోగాలు చేస్తూ అదే ఉద్యోగాలు చేస్తున్నవారిని పెళ్ళాడారు

నాలవ కూతురు కుట్టుశిక్షణ పొంద్ధి స్వంతంగా ఒక కేంద్రాన్ని పెట్టి పదిమంది ఆడవాళ్ళకి కుట్టు నేర్పిస్తూ డబ్బులు సంపాదిస్తుంది ఆమె తన వృత్తి ద్వారా సంపాదించిన డబ్బులు కట్నంగా యిచ్చి ఒక వరుడ్ని స్వయంగా కొనుక్కుంది

చిన్నకూతుళ్ళు ముగ్గురు ద్వారా మొదట్లో కాగితం సంచులు చేయించి అమ్మకాలు చేసేవాడు రాజు ఇప్పుడు అది కవర్లు తయారీ కేంద్రంగా కుటీర పరిశ్రమగా తయారై నెలకు పదిహేనువేల ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నది రాజు అంతా నిర్వహిస్తూ యాజమాన్యం చేస్తుంటాడు అందులో యిద్దరు అమ్మాయిలకి పెళ్ళిళ్ళు సెటిల్ అయ్యాయి చిన్నమ్మాయికి కూడా పెళ్ళిచేయడం రాజుకి పెద్ద కష్టం అనిపించలేదు

ఇద్దరు అల్లుళ్ళు ఆ కుటీరపరిశ్రమలో తామూ సాయపడతామని ఉత్సాహం చూపిస్తున్నారు రాజుకి పెళ్ళయి ఎల్లలు పుట్టిన తర్వాత ఏడుగురు కూతుళ్ళని బాధపడేవాడు కానీ యిప్పుడు వారు తన కూతుళ్ళయినందుకు గర్వపడుతున్నాడు ●

కథ – 2

అనగనగా ఒక రాజు ఆ రాజుకి ఏడుగురు కూతుళ్ళు

అయితే జానపద కథల్లో రాజు లాగ ఈ రాజుకి రాజ్యంగానీ సింహాసనంగానీ లేవు ఎటొచ్చీ తాతలనాటి ఒక యిల్లూ ఒక ప్రభుత్వ సంస్థలో గుమాస్తా ఉద్యోగమూ వున్నాయి

ఎప్పుడో ఒకసారి ఒక జోతిష్కుడు రాజు చెయ్యి చూసి నీకు పుత్ర సంతాన ప్రాప్తి లేదని తెగేసి చెప్పాడు అయినా రాజు అతడి మాటలు నమ్మక మగ నలుసు కోసం ఛాన్సిస్తూ ఏడు అవకాశాలు తీసుకున్నాడు చివరికి సప్తమ సంతానము కూడా

ఆ రాజుకి ఏడుగురు కూతుళ్ళు

'సోమయాజుల సోదరులు' పంపిన కథ

కూతురే అయ్యాక యిక ఏసగిపోయి ఫుల్‌స్టాప్ అనుకున్నాడు

పిలుచుకోవడానికి సులువుగా వుంటుందని – ఏడుగురి కూతుళ్ళకీ ఏడు వారాల పేర్లు పెట్టాడు వాళ్ళకు యుక్తవయస్సు రాగానే తనకున్న పరిచయాలను వాడుకుంటూ వాళ్ళకు సంబందాలు వెదకడం ప్రారంబించాడు

చివరికి రాజుగారి ప్రయత్నాలు ఫలించాయి పెద్దమ్మాయి ఆది లక్ష్మికి అర్భాటంగానూ రెండవ అమ్మాయి సోమ కి శోబాయమానంగానూ మూడవ అమ్మాయి మంగళ కి మంగళప్రదంగానూ నాలుగవ అమ్మాయి బుధ కి ఒక బుద్ధిమంతుడితోనూ అయిదవ అమ్మాయి లక్ష్మి కి సలక్షణంగానూ ఆరవ అమ్మాయి శుక్ర కీ అమిత శుభంగానూ వరుసగా పెళ్ళిళ్ళు జరిపించేసరికి రాజుగారు రిటైర్మెంట్ వయస్సులో పడ్డాడు

అయితేనేం? ఆరుగురి కూతుళ్ళ పెళ్ళిళ్ళు అవలీలగా జరిపించిన ఆ మహానుబావుడు ఏడవ అమ్మాయి విషయంలో దొరికిపోయాడు ఆమె కాలేజి చదువు పూర్తయింది

ఆరు పెళ్ళిళ్ళు జరిపించినవాణ్ణి ఇంకొక్క పెళ్ళి చెయ్యడం నా కేమైనా కష్టమా అనుకున్నాడు కాని అది అంత సులువుకాలేదు

ఎలాగో ఓ శుబముహూర్తాన ఒక కుర్రాడు పెళ్ళిచూపుల కొచ్చాడు అతడికి (అతడి తల్లి తండ్రులకీ అతడితో వచ్చిన ఫ్రెండుకీ కూడా) అమ్మాయి నచ్చింది

నీ పేరేమిటమ్మాయ్? అంటే మందస్వరాన చెప్పింది సిగ్గుపడుతూ శని అని వింటూనే వాళ్ళ మొహాలలో వచ్చిన మార్పుని రాజుగానీ మరెవ్వరూగానీ గమనించలేకపోయారు

ఏ విషయం వెళ్ళేక ఉత్తరం రాస్తామని చెప్పారు ఈ సంబంధం కుదిరినట్టేనని తనిక పెళ్ళి ప్రయత్నాలు ప్రారంభించవచ్చునని సంబరపడ్డాడు రాజు


కానీ ఈ సంబంధం మా కిష్టం లేదంటూ ఉత్తరం వచ్చింది వాళ్ళ దగ్గరనుంచి ఆ రోజు అమ్మాయి నచ్చిందని మళ్ళీ ఈ ఉత్తరమేమిటో అర్ధంకాలేదు రాజుకి

మన క్రికెట్‌జట్టు పరదేశంలో ఓడిపోవడం కంటే ఈ పెళ్ళిచూపులు విఫలమవ్వడం పెద్ద విశేషమేమీ కాదని సమాధానపరుచుకుని మళ్ళీ ప్రయత్నాలు ప్రారంబించాడు

ఈసారి కూడా కుదిరిపోయిందనుకున్న సంబంధం విఫలమయ్యింది ఆ తర్వాత మరొకటి ఆ తర్వాత యింకొకటి యింకొకటి – యిలా లెక్కలేనన్ని సంబందాలు చూసాడు ఏ ఒక్కటీ కుదరలేదు

అంతకుముందు ఆరుగురు కూతుళ్ళకీ కలిపి చూసిన సంబందాలకంటే ఎక్కువ సంబందాలే చూసాడు ఆఖరి కూతురికి

అందం వుంది చదువు వుంది తెలివితేటలున్నాయి పనిచేయడంలో నేర్పువుంది ఇన్ని అర్హతలున్న తన కూతురికి ఎందువల్ల ఎవరికీ నచ్చడంలేదో అర్ధంకాలేదు రాజుకి



అందరూ నచ్చలేదంటున్నారు గానీ ఎందుకు నచ్చలేదో కారణం మాత్రం చెప్పలేదు

రోజులు గడుస్తున్నాయి ఎవరెవరో వస్తున్నారు చూస్తున్నారు వెళుతున్నారు మళ్ళీ రావడంలేదు

ఆ రోజు రాజు యింట్లోకి రాగానే ఆనందంగా ఎదురువచ్చింది బార్య ఏమండీ! ఇవాళేం జరిగిందో చెప్పనా? శంకరమఠంలోకి ఎవరో సిద్ధాంతిగారొచ్చారు ఆయనకు జాతకబ్రహ్మ అని బిరుదు కూడా వుందట ఆయన దగ్గరకు నేనూ అమ్మాయి వెళ్ళాం ఆయన మన అమ్మాయి చెయ్యి చూసి ఏమన్నాడో తెలుసా?

ఏమన్నాడూ?

అమ్మాయికి శని గ్రహ దోషం వుందిట గ్రహ శాంతి చేయిస్తే వెంటనే పెళ్ళి కుదురుతుందిట చేయిద్దామా?

అప్పుడు అతని బుర్రలో మెరిసింది ఆలోచన తన ఆలోచన సమంజసమేననిపించింది కొంతసేపటికి ఆ రాజుకి

దోషం గ్రహంలో లేదే పిచ్చి మొహమా! మన మిత్రాళ్ళు గమనించలేదుగానీ అమ్మాయి పేరులోనే దోషం వుంది వారాల క్రమంలో ఆఖరిదని చెప్పి దీనికి శని అని పేరు పెట్టాం చూస్తూ చూస్తూ ఎవరైనా శనిని తమ యింటికి తీసుకువెళ్తారా?

నిజమే సుమండీ! మనకి యీమాత్రం తట్టలేదింతకాలం అయితే యిప్పుడేం చేద్దాం?

చెప్తానుండు ఇవాళనుండి అమ్మాయిపేరు శని కాదు శ్రావణి అంటూ ప్రకటించారు రాజుగారు

ఆ మరుసటిరోజు వచ్చిన సంబందం కుదిరిపోయింది మరొక నెల రోజులకి శ్రావణికి పెళ్ళి జరిగిపోయింది ఓ శని వారంనాడు శోబనం కూడా అయిపోయింది అదండీ రాజుగారి ఏడుగురు కూతుళ్ళ కథ

శత్రుసంహారం



సాటసెక్ రేసెస్ ఎందుకు జరుగుతున్నాయి?? సత్యంవధ! ధర్మంచర! అంటున్నాయి కదా వేదాలు! బ్రహ్మరుషి కాగలగటానికి విశ్వామిత్రుడు ఋగ్వేదం రెండవ మండలాన్ని సంస్కరించినాడు.

జీవనదుల జలాల పంపిణీ విదానం ఎలా జరగాలనే అంశాన్ని విశదీకరించి నాడు అతడు బ్రహ్మర్షి కావటానికి కారణం తపస్సు కాదు వేద ఖిర్మాణమే కారణం! నీటికి మనిషికి భూమి మీద ఉండవలసిన సంబంధ బాంధవ్యాల గురించి తెగ అలోచించాడు

వేదాంగాలు పుట్టాయి శాస్త్రాలు రూపొందాయి ఉపనిషత్తులు అవిర్భవించినాయి

ఇదంతా ఎందుకు జరిగింది? లోక కల్యాణం కోసమే కదా!యజ్ఞానికి తపస్సుకి పరమార్థం ప్రజాహితమే! మన చుట్టూ ఉన్న బారతీయ సమాజం శాంతికాముకమయినది! కాని ఇప్పుడు దాని రూపురేఖలు మారుతున్నాయి అందుకు కారణం మీకూ తెలుసు!

సమాజ శ్రేయస్సుకు స్వార్ధాన్ని బలి పెట్టేవాడు రాముడు అతడే మనుషు లందరికీ దేవుడు

స్వార్థం కోసం సమాజ శ్రేయస్సుని బలి పెట్టేవాడు రావణుడు! అతడే మనుషులకి సైతాన్ పీడ!

అలాంటి సైతాన్ పీడ భారత సోదరుల మీద పరచుకొంటోంది చిత్రరిజం! స్వార్థం! హత్యలు! దోపిడీలు!కర్ఫ్యూలు! 'జగమంతా అంధకారబంధురం అయింది!

సైతాన్ నీడలు పరుచుకుంటు న్నాయి!

దిండుక్రింద పోకచెక్క!

ఈ పీడ వొదిలే జాడ కన్పించదు వాడ వాడలా వేదనలు! రోదనలు! రివల్యూషన్ అని కాని ఎవల్యూషన్ అని కాని అనిపించుకోలేని చిత్రాతి విచిత్రమయిన అదేదో రకం పరిణామాలు చూస్తున్నాం!

దీన్ని ఎలా ఎదుర్కోవాలి? ఎలా నివారించాలి?? ఈ రెండు ప్రశ్నలకు సమాదానమే నా నవల శత్రుసంహారం ఈ నవలా రచనకు ఎందరో మహ నీయులు సందేశాలు సహకారాలు అందించారు

వారి పేర్లు ఇప్పుడు కాదు మీ అదరాభిమానాలతో నవల ముగింపుకి వచ్చాక చెప్తాను

అందాకా ఈ నవల మీ తలదిండు క్రింద పోకచెక్క!!

సదా మీ
అదరాబిమానాలను ఆశించే

లల్లాదేవి

ఈ సీరియల్
సమర్పిస్తున్నవారు
త్రివేణి నట్ పౌడర్ మాన్యుఫాక్చరింగ్ కంపెని
మచిలీపట్నం



నూటి మేటి నేటి రచన.

– ఉబయ బాషా ప్రవీణ లల్లాదేవి మరో బాష కన్నడంలో తన నవలల అనువాదాల ద్వారా ప్రసిద్ధులు తిరుచరణాల ద్వారా పత్రికా పాఠకులకి చిరపరిచితులు! ఇరవై దాకా చారిత్రిక నవలలు 25 దాకా సీరియల్ కథలు రాసిన అందెవేసిన చేత్తో యీ శత్రు సంహారం రచనకి పూనుకొన్నారు వీరి నవలలు అన్ని ప్రముఖ పత్రికలలో సీరియల్స్‌గా రావడమే గాక వీరు యార్లగడ్డ వెంకన్న చౌదరి సాహితీ పురస్కారం కూడా అందుకున్నారు"

శ్వేత నాగు

మహానాగు

రాక్షస రాజ్యం- మన్మదరేఖ లాంటి నవలల ద్వారా మంచి ప్యాపులారిటీ సంపాదించుకొన్న

లల్లాదేవి కి ఆంధ్ర సచిత్ర వారపత్రిక అంటే ప్రత్యేక యిష్టం


అందుకే


ఈ శత్రు సంహారం తన బెస్టు నవల కావాలనుకుంటున్నారు

–సం

'లల్లాదేవి' సీరియల్

పై వారం నుంచి అసలు సిసలు పోరాటం!! ప్రారంభం!





జరిగినకథ- 3 : ద్రౌపది స్వయంవరానంతరం ద్రుపదునికి తను ద్రోణుడితో కలసి బాల్యంలో భరద్వాజుని వద్ద విద్య నభ్యసించడం తన తండ్రి తనని పాంచాల రాజ్యానికి పట్టాభిషిక్తుని చేయడం జ్ఞప్తికి రాసాగాయి. ద్రోణుడికి అగ్నివేశుని వద్ద అస్త్ర విద్యానంతరం కృపి అనే ఋషికన్యతో పెళ్ళి జరిపిస్తాడు భరద్వాజుడు. వారికి పుట్టిన బిడ్డే అశ్వత్థామ అశ్వత్థామ బాల్య చాపల్యంతో ఆవుపాలు కావాలని పేచీ పెట్టగా ద్రోణుడు తమ దారిద్ర్య నిర్మూలనకు పరశురాముని ఆశ్రయించ నిశ్చయించుకున్నాడు

(గత సంచిక తరువాయి)

పరశురాముడు

జమదగ్నికి రేణుకాదేవికి జన్మించినవాడు పరశురాముడు ఒకసారి ఆయిన పరమేశ్వరుణ్ని గురించి తీవ్రంగా తపస్సు చేయగా ఈశ్వరుడు ప్రత్యక్షమై నీకేం కావాలి అని అడిగితే దివ్యాస్త్రాలు ప్రసాదించమని అరించాడు

ఇరవై ఒక్కసార్లు ప్రపంచాన్ని చుట్టి క్షత్రియులందర్నీ సమూలంగా నాశనం చేసావు నీ మనసంతా కక్ష కార్పణ్యాలతో మలినమై వుంది! అశుచిగా వున్న వాళ్ళకు మహాస్త్రాలు ఇస్తే అవి వాళ్ళనే దహిస్తాయి కనుక నువ్వు రాగద్వేష రహితుడవై శుచివైతే నీకు సకల మహాస్త్రాలు సంక్రమిస్తాయి , అన్నాడు శంబుడు

ప్రభూ! శస్త్రాస్త్రాలు తెలియనివాణ్ని అస్త్ర విద్యా నిపుణులైన దానవులమీద నేను పోరాడి గెలవగలనా? అని వినయంగా ప్రశ్నించాడు పరశురాముడు

బయం లేదు వెళ్ళు! నా తలపు నీ మీదనే నిలుపుతాను అందుచేత నీకు విజయం సంప్రాప్తిస్తుంది తరువాత నీ కోరిక కూడా నెరవేరుతుంది బయలుదేరు అన్నాడు మహదేవుడు

సరేనని వెళ్ళి శత్రు సంహారం చేస గాయపడ శరీరంతో వచ్చి మళ్ళీ కైలాసపతికి నమస్కరించాడు పరశురాముడు

ప్రభూ! నేనెప్పుడు దివ్యాస్త్రాలు పొందడానికి అర్హుడనైతే అప్పుడే ఇద్దువు గాని! అంతవరకు నీ సేవ చేసుకుంటూ వుండగల బాగ్యం అనుగ్రహించు అంటూ మోకరిల్లాడు పరశురాముడు

ఈశుడు వెంటనే కరుణించాడు.

అప్పటినుంచి పరశురాముడు పరమ బక్తితో పరమేశ్వరుణ్ని అరాదించసాగాడు

ఒకసారి రాక్షసుల బాదలకు ఆగలేక పారిపోయి వచ్చిన దేవతలు ఈశ్వరుడి దగ్గర కొచ్చి శరణు శరణు అన్నారు

శివుడు పరశురాముణ్ని చూస నాయనా! నువ్వెళ్ళి రాక్షస సంహారం చేస దేవతలను సంతోషపెట్టు అని ఆదేశించాడు

శివుడు ఒకసారి చేత్తో అతని శరీరం నిమిరేసరికి పరశురాముడి దేహంమీది గాయాలన్నీ మాయమై పోయాయి

నాయనా! ఇంక యుద్ధాల్లో ఆయుదాలవల్ల నీ శరీరానికి బాధ కలగదు

నీ శత్రువులందర్నీ నువ్వు అవలీలగా జయిస్తావు నీకు అన్ని రకాల శస్త్ర అస్త్రాలూ అనుగ్రహిస్తున్నాను అంటూ పార్వతీపతి సకల అస్త్ర శస్త్రాలు అందచేశాడు

సంతోషం పట్టలేక పరశురాముడు ఈశ్వరుడికి సాష్టాంగ నమస్కారం చేసాడు శంకుడు పరశురాముణ్ని మనసారా దీవించి ప్రీతి పూర్వకంగా కౌగలించుకున్నాడు

ఈశ్వరానుగ్రహాన్ని అమితంగా అనుబవించిన మహానుబావుడు పరశురాముడు ఆయన పేదలకు విప్రులకు దాన దర్మాలు చేస్తున్నాడని తెలిస ద్రోణుడు ఆయన దగరకు వెళ్లాడు

పరశురాముడు ఆయనను ఆదరించి నాయనా! నీకు నేను చెయ్యగల సహాయ మేమిటో చెప్పు? అని అడిగాడు

ద్రోణుడు చేతులు జోడించి స్వామీ! నేను వేద బ్రాహ్మణుణ్ని బరద్వాజ మహర్షి కుమారుణ్ని దనార్థినై వచ్చాను అన్నాడు

నాయనా! నా లౌకిక సంపత్తినంతటినీ ఇంతకుమునుపే నేను కశ్యప మహా మునికి దానం చేశాను ఇప్పుడు వాటి వేటిమీద నాకు అదికారం లేదు ఈ శరీర మొక్కటే నాది ఎమివ్వగలను చెప్పు నీకు? అన్నాడు పరశురాముడు

ద్రోణుడు నవ్వి ప్రభూ! మీ దగర ఇంకా అపూర్వ సంపద వుంది

అస్త్ర విద్యా విశారదులు మీరు దనుర్విద్యలో మీకు సాటి రాగలవారు లేరు నన్ను మీ శిష్యుడిగా స్వీకరించండి అది చాలు అని అరించడు

పరశురాముడు ద్రోణుడి కోరికను మన్నించి అతనిని శిష్యునిగా గ్రహించాడు అనతికాలంలోనే గురువుగారికి అత్యంత ప్రీతిపాత్రుడై అతను అస్త్ర విద్యా రహస్యాలన్నీ తెలుసుకున్నాడు

పరశురాముడు సర్వం త్యజించి తపోవనానికి వెళుతున్నప్పుడు ద్రోణుడికి తన ఇల్లు ఇల్లాలు కుమారుడు గుర్తు కొచ్చారు వెంటనే ప్రయాణమయ్యాడు బర్త ఎన్నాళ్ళకు ఇంటికి తిరిగి రాకపోయసరికి కృప అన్నం నీళ్ళు మానేసింది తల దువ్వుకోవటం లాంటి అలంకారాలు వదిలేసింది నిద్రపోవటం మానేసింది ఎప్పుడూ పరద్యానంగా గడిపేది మనిష బాగా శుష్కించి పాలిపోయి వెర్రిగా ద్రోణుడి కోసం అహోరాత్రాలూ ఎడ్చి ఎడ్చి ఎచ్చిదానిలా మారిపోయింది

కృపనీ అశ్వత్థామనూ చూడగనే ద్రోణుడికి దుఖం ముంచుకొచ్చింది

ఇంక యీ స్థితినుండి బయట పడటానికి ద్రుపదుడి సహాయం అర్థించక తప్పదనుకున్నాడు బార్యను పిలిచి కృపీ పాంచాల రాజు ద్రుపదుడు నా ప్రాణ స్నేహితుడు చాలా ఏళ్ళు మా తండ్రిగారి ఆశ్రమంలో వుండి నాతో కలిస చదువుకున్నాడు అవసరం స్నేహితుణ్ని అడగాలి నేను అడగ లేకాని అతను నాకు సహాయం చెయ్యకపోడు వెళ్ళి అర్థిస్తాను అంటూ బయలు దేరాడు

కృప కూడా ఆ మాటలకు కొంత వూరట చెందింది ద్రోణున్ని తక్షణమే పాంచాల దేశానికి ప్రయాణం కట్టించింది

కనకపు సింహాసనమున

ద్రుపద మహారాజు సబా మద్యంలో కనకపు సింహాసనంమీద ఆశీనుడై వున్నాడు

ఈ సీరియల్ శాంతవెట్‌గ్రైండర్స్ డిస్ట్రిబ్యూటర్స్_మల్టికమర్షియల్ ఎంటర్‌ప్రైజ్ వారు సమర్పిస్తున్నారు



సువర్ణమయమయిన కేయూరాలను, రత్నాల హారాలను, ముత్యాల సరాలను ధరించి వున్నాడు. పచ్చటి పట్టు వస్త్రాలతో మెరిసిపోతున్నాడు.

ఆజానుబాహువు, గుండ్రటి మొహం, పెద్ద కళ్ళు ధీర గంభీరమైన దృక్కులు దేహంలోని ప్రతి అణువులోనూ రాజఠీవి స్పష్టమవుతోండగా. వయస్సుదర్పం కూడా తోడైంది. చుట్టూరా దాసదాసీజనం మంత్రులు, రాజోద్యోగులు... ఓహో... దూరంగా నిలబడి చాలాసేపు మిత్రుణ్ణి తనివితీరా చూశాడు ద్రోణుడు.

"మిత్రమా! మరిచిపోలేదుకదా. నేను ద్రోణుణ్ణి. నీ చిన్ననాటి స్నేహితుడ్ని. నువ్వు పాంచాల దేశాధీశుడవైనావని విని సంతోషం పట్టలేక వచ్చాను. నేనే రాజునైతే సగం రాజ్యం నీ కిస్తానని నాతో చిన్నప్పుడు నీవు అన్నావు. నాకు రాజ్యాలూ, కోశాగారాలూ అక్కర్లేదు. నీ కొలువులో నాకేదైనా చిన్న వుద్యోగం కల్పించు. నీకు నేను అండగా వుంటాను. నా కష్టార్జితంతో నీ నీడన నేను, నా భార్య, పిల్లవాడు సుఖంగా వుంటాం. నీ మేలు మర్చిపోము సుమా" అన్నాడు.

మహారాజు కనుబొమలు ముడివేసి చూసాడు. ఎదురుగా మోకాలి నుండి పైకి కట్టిన నీర్కావి పంచెతో భుజంమీద ఉత్తరీయంతో బక్కపల్చటి మనిషి ఒకడు నిలబడి వున్నాడు. పెరిగిన గడ్డం, మీసాలు, జడలు కట్టిన తలజుట్టు, చూడ వికృతంగా వున్నాడు. ఎండిన పేగులు. యజ్ఞోపవీతం కలగలిసి కనిపిస్తున్నాడు.

ఎవరు నువ్వు? అంటూ ప్రశ్నార్థకంగా చూశాడు

ద్రోణుడు అవాక్కయిపోయాడు ద్రుపదుడు తనను గుర్తించలేదేమో అనుకుని నేను ద్రోణుడ్ని! ద్రుపదా! నీ బాల్య మిత్రుణ్ని జ్ఞాపకం రాలేదా?' అన్నాడు

ద్రుపదుడు అదికారదర్పంతో కన్నూ మిన్నూ గానకుండా వున్నాడు ఎలా జ్ఞాపకం వుంటుంది అందుకే ద్రోణుడ్ని చూసి పెద్దగా వికటాట్టహాసం చేశాడు

చిన్నప్పు డెప్పుడో కొన్నాళ్ళు నీతో కలిసి చదువుకున్నందుకు బేష్ నీకూ నాకూ స్నేహమంటూ వచ్చావు! ఏమిటీ సాహసం? సింహాసనం ఎక్కిన మహారాజుకూ అదృష్టం ఐశ్వర్యం లేని అష్ట దరిద్రుడైన ఒక బీద బ్రాహ్మణుడికీ స్నేహమని చెబితే ఎవరైనా నమ్ముతారటయ్యా! ఏదో ఒక వంకన నాతో స్నేహం కలుపుకుని పేదరికం నుంచి బయటపడాలనుకుంటున్న నీ తాపత్రయం చూస్తే నవ్వొస్తోంది నెయ్యానికైనా కయ్యానికైనా సమాన తాహతుండాలి ఆ సంగతి ఎరుగవా? విద్యలు నేర్చిన విప్రుడ్నంటున్నావు ఈమాత్రం యింగితం లేదా?

దరిద్రుడికీ దనికుడికీ మూర్ఖుడికీ విద్వాంసుడికీ ఎరికివాడికీ వీరుడికీ స్నేహం పొసగుతుందా? ఎక్కడైనా రాజ్యం లేనివాడికి రాజ్యమేలేవాడికి స్నేహం ఎలా సాధ్యం బ్రాహ్మడా? వెళ్ళు ఇంకెప్పుడూ ఇలాంటి కథలు చెప్పి నా దగ్గర ఆశ్రయం సంపాదించేందుకు ప్రయత్నించకు అని అహంకారంతో అక్కడనుంచి వెళ్ళిపోయాడు

సభలో గుసగుసలు నవ్వులు చెలరేగాయి

ద్రోణుడు చేష్టలుడిగి నిర్విణ్ణుడయ్యాడు ఇంతలో ద్వారపాలకు డొకడు వచ్చి బయటకు పొమ్మని ద్రోణుణ్ని గద్దించాడు గ్రుడ్లు నీరు గ్రుడ్లు కుక్కుకుని అవమానాన్ని అక్కడే దిగమ్రింగి తలవంచుకుని బయటకు వెళ్లాడు ద్రోణుడు అక్కణ్నుంచి వంచిన తల ఎత్తకుండా వడి వడిగా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు

మనసంతా దిగులుతో నిండి వుంది ద్రుపదుడిపట్ల ప్రేమ అబిమానం చచ్చిపోయి దారుణమైన కసి పేరుకుంది

డబ్బు లేమివల్ల నోరు మెదపలేక పోయాడే కాని లేకపోతే

నడుస్తున్నవాడల్లా ఆగి వెనక్కి తిరిగి చూసాడు

దూరంగా అవహేళన చేస్తున్నట్టు ఎత్తయిన కోట బురుజాలు కనిపించాయి చేస్తాను ఈరోజు నువ్వు చేసిన అవమానానికి ప్రతీకారం తీర్చుకుంటాను అప్పటివరకూ విశ్రమించను ద్రుపదా! నా జీవితంలో ఇప్పటివరకూ ఎవరూ శత్రువులు లేరు

మొదటి శత్రువువి నువ్వే! నువ్వే!

నువ్వు నీ డబ్బుతో అధికారంతో సైనిక బలాలతో ఎందరో రాజుల్ని గెలిచి వుండొచ్చు గాక! వాళ్ళందరూ సామంతులై నీకు దాసోహం చెయ్యవచ్చుగాక కాని ఈ బీద బ్రాహ్మణుడు నిన్ను గెలవబోతున్నాడు కాసుకో!

చెదిరిన • కుంకుమబొట్టు కళ్ళల్లోకి చేరినట్టు ద్రోణుడి కళ్ళు ఎర్రగా వున్నాయి


ముడి వీడిన సగపాయలు మిన్నాగులై అతని భుజాలమీద వేలాడుతున్నాయి గుండె ఎగిసిపడుతోంది

అస్తమిస్తున్న సూర్యకాంతిలో కందిపోయి అపర రుద్రుడిలా వున్నాడు ద్రోణుడు

తిరిగి నడక సాగించాడు వడివడిగా పడుతున్న అతని అడుగులు తప్పటడుగులు వేస్తున్న అర్జున కుమారుడికి రేపటి గురు ముద్రలు కానున్నాయి. అని అప్పటికి అతనికీ తెలియదు

(ఇంకా ఉంది)





"ఎప్పుడూ మేం రావటమే సరిపోతోంది ఈసారి మీరు రాకపోతే ఊర్కునేది లేదు ఇదే మీ ఊరికి రావటం చివరిసారి అవుతుంది అంటూ రిక్షా ఎక్కింది సుజాత

అలా ఏం అనుకోకు ఎప్పుడో ఒకసారి ఉన్నట్టుండి నీకు చెప్పకుండా ఇంటిల్లిపాది దిగిపోతాం అప్పుడు నువ్వే అనుకుంటావు ఎందుకు రమ్మన్నాంరా బాబూ అని అంది మాధురి చెల్లెల్ని పంపిస్తూ రిక్షా కనుమరుగైపోయింది

సుజాత పిల్లలతో వచ్చి వారం రోజులుండి వెళ్ళింది వాళ్ళది హైద్రాబాదు వాళ్ళాయనది చాలా పెద్ద ఉద్యోగం నెలకు పదిహేను రోజులు క్యాంపులోనే ఉంటాడు తోచనప్పుడల్లా పిల్లల్ని వేసుకుని దిగుతుంది సుజాత

మాధురి భర్త ఎల్ఐసీలో డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఇద్దరు మగపిల్లలు ఇద్దరాడపిల్లలు సంపాదనలో పెద్దగా మిగుల్చుకోవటానికి వీల్లేకపోయినా ఆడపిల్లలిద్దరి పేరు మీద ఇన్సూరెన్స్ చేయించాడు చుట్టాలుమటుకు అలా నెల పొడుగునా ఎవరో ఒకళ్ళు వస్తూనే ఉంటారు మాధురి వాళ్ళకు ఒక ఎకరం మాగాణీ ఉంది దాంతో ఎప్పుడూ రెండు మూడు బస్తాల బియ్యం ఇంట్లో నిల్వ ఉంటాయి అందుకే అర్ధరాత్రొచ్చినా విసుక్కోకుండా బియ్యం పడేస్తుంది పొయ్యిమీద

ఈరోజుల్లో కూడా ఇటువంటి కుటుంబాలు ఉన్నాయా అనిపిస్తుంది వాళ్ళను చూస్తుంటే చుట్టాలతో సరదాగా గడపాలంటే విశ్వేశ్వరరావుకెంత ఇష్టమో మాటల్లో చెప్పలేం అతనికి సెలవు రోజుల్లో తోచనప్పుడల్లా రైల్వేస్టేషన్‌కో బస్టాండుకో వెళ్ళటం వచ్చేటప్పుడు ఎవర్నో ఒకళ్ళని వెంటేసుకు రావటం బహు చెడ్డ అలవాటు అతని గొప్పదనం కాదు కాని ఆ మహా ఇల్లాల్ని గురించి చెప్పుకోవాలి విసుగు కోపం అనేది ఏ మాత్రం కన్పించదు ఇంటికి పొరపాటున ఒక చుట్టం వచ్చినా హిస్టీరిక్‌గా విరుచుకు పడిపోయే చాలామంది ఆడవాళ్ళున్న ఈ రోజుల్లో ఆమె ఎలా వేగ్గలుగుతోందో ఏమో!

ఒకసారి బస్టాండులో విశ్వేశ్వర్రావుకి అతను కాలేజీలో చదువుకుంటున్న రోజుల్లో తనతో బాగా చనువుగా ఉండే ఫ్రెండొకడు బస్ కోసం ఎదురు చూస్తూ విశ్వేశ్వర్రావు కంటపడ్డాడు ఎన్నో సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఆ మిత్రులిద్దరూ ఎంతోసేపు మాట్లాడుకున్నాక అతను వెళ్ళవల్సిన బస్ కాన్సిల్ అయినట్టు తెల్సింది మళ్ళీ రాత్రి వరకు బస్‌లేదు

సరేలేవోయ్ వెధవ బస్సు లేకపోతే లేకపోయింది నువ్విప్పుడు వెలగబెట్టాల్సిన రాచకార్యం ఏముంది కాని పద మనింటికి అంటూ బలవంతం చేశాడు విశ్వ

సరే సరే ఇప్పుడింట్లో వాళ్ళని ఇబ్బంది పెట్టటం ఎందుకోయ్ ఇక్కడ తెల్సినవాళ్ళ రూమ్‌కి వెళ్తాను ఇబ్బందిగా చూసాడు రామారావు

అతనలా అనగానే మొహం వాచేటట్టు చివాట్లు వేశాడు విశ్వ దాంతో అతని వెంట వెళ్ళటం తప్పలేదు రామారావుకి

మధ్యలో అన్నాడు సామాన్యంగా నేను ఎవరింటికి వెళ్ళనురా విశ్వా! నీకు తెల్సుగా నా శరీరతత్వం అందరూ కడుపులో గోనెసంచి పెట్టుకున్నావా ఏంటి గిన్నెలన్ని ఖాళీ చేసేస్తున్నావు అనేవాళ్ళు ఇప్పుడు నువ్వున్నావు రెండు ముద్దలు తిని ఒక గ్లాసు మంచినీళ్ళు తాగితే బ్రేవుమని తేనుస్తావు నాశరీరం అలా కాదే! దానికి ఇంత అని ఒక కొలబద్దలేదు సొరంగంలోకి పోసినట్టే ఒక్కోసారి నాకే సిగ్గుగా ఉంటుంది నా పరిస్థితిని చూస్తుంటే! ఏంటీ నవ్వుతున్నావు

నిజం! నువ్వు నమ్మలేవు ఈ మధ్య జరిగిన ఒక గమ్మత్తు చెపుతాను విను ఆఫీసు పనిమీద వచ్చిన నేను ఒకసారి

సలహా

హైద్రాబాదులో ఇరవై రోజులు ఉండిపోయాను ఫుల్‌మీల్స్ సప్లయి చేస్తున్న ఒక హోటల్లో ఇరవై రోజులకు టిక్కెట్లు కొన్నాను రెండు రోజుల్లో వాడికి నేనేమిటో అర్థం అయిపోయింది ఒక రోజు రెండు చేతులు నావి పట్టుకుని క్షమించండి సార్ మీలాగా భోజనం చేసేవాళ్ళని మేమెక్కడా చూడలేదు ఈ డబ్బు తీసుకుని ఆ టిక్కెట్లు ఇచ్చేయండి అంటూ కళ్ళనీళ్ళు కూడా పెట్టుకున్నాడు అదిరా అసలు విషయం ఇప్పుడు చెప్పు నీ కిబ్బంది పెట్టటం ఇష్టంలేదు నన్నొదిలేయవయ్యా అంటే వినవ్ అన్నాడు దీర్ఘంగా శ్వాసవిడుస్తూ


వాల్డేవోయ్ నీ కబుర్లు నీకు చిన్నప్పట్నుండి అతిశయోక్తులు చెప్పటం అంటే మహా సరదా అప్పట్లో మంచి హాస్య కథలు ఐదారు రాసినట్లు కూడా ఉన్నావు ఒకవేళ నువ్వు చెప్పిందే నిజమైతే నేనసలు బాధపడను కాక బాధపడను నీ ఆకలి తీర్చిన పుణ్యం నాకు దక్కుతుంది సంవత్సరానికి ఇరవై ముప్పయి మంది చుట్టాలు వస్తూంటారు మా ఇంటికి ఇంతవరకు నేనుగాని మా ఆవిడగాని ఒక్కసారి కూడా బాధపడలేదంటే అసలు నువ్వు నమ్మవు అంటూ భుజంమీద చేయి వేసి సందులోకి లాక్కెళ్ళాడు

ఇల్లొచ్చేసింది ఎవరో వ్యక్తిని తీసుకుని విశ్వేశ్వర్రావు లోపలికివస్తూ ఉంటే మాధురి ఆశ్చర్యపోలేదు ఆమె దృష్టిలో అత్యంత సహజమైనది ఇదే లోపలికి వస్తూనే ఇతనెవరో తెలుసా? అని అడిగాడు భార్యని ఆమెకు తెలియదని అతనికి తెలుసు కాని అలా అడగటం మామూలే

వంటింట్లో విశ్వేశ్వర్రావు ఏదో గొణుగుతూ కన్పడటం అతని భార్య చేయి అడ్డుపెట్టుకొని నవ్వుతూండటం రామారావు చూసాడు మొహం తుడుచుకుంటూ అతను కూడా వంటింటి దగ్గరకు వచ్చాడు

ఏమ్మా మావాడేదో చెప్తున్నట్టున్నాడు నా గురించి ఏరా అంతా చెప్పేసావా మీ ఆవిడతో ఎమ్మా! నువ్వు కూడా నమ్మేసావా? వండటానికి బియ్యం ఎక్కువ పోస్తున్నావేమోనని చెప్తున్నాను అదంతా వట్టి తమాషాకి చెప్పాను నేనేమైనా రాక్షసుడ్నా హంపట్నన అన్ని గిన్నెలు ఖాళీ చేయటానికి? నాలుగు ముద్దలు తింటే నాలుగు రోజులు తిండిలేకుండా ఉండగలను ఆ అమాయకుడంటే నమ్మేసాడు తెలివిగలదానివి నువ్వెలా నమ్మావ్ అంటూ నవ్వుకుంటూ ముందు గదిలోకి వెళ్ళిపోయాడు

ఆ రోజు ఖచ్చితంగా రామారావు తిన్నది నాలుగు ముద్దలే మరీ అంత తక్కువ తిన్నందుకు విశ్వేశ్వర్రావు మాధురి చాలా బాధపడ్డారు



ఆ సాయంత్రం రామారావు పిల్లల చేతిలో కొంత డబ్బు పెట్టి థాంక్స్ చెపుతూ రిక్షా ఎక్కాడు లోపలికొచ్చిన విశ్వేశ్వర్రావుకు టేబుల్‌పై మడిచి ఉంచిన కాగితం కన్పడటంతో ఆశ్చర్యంగా విప్పి చదవసాగాడు

మైడియర్ విశ్వా!

ఎలా పోషిస్తున్నావురా ఇంటికొచ్చిన అందరిని? నువ్వేమి లక్షాధికారివికాదు అయినా దేశంలో అవినీతి అధర్మం విచ్చల విడిగా పెరిగిపోయి అవతల వాళ్ళ పొట్టల్ని కొట్టుతున్న ఈ రోజుల్లో దారిన పోతున్న దానయ్యల్ని పిల్చి ఈ కంచి గరుడసేవ ఎందుకురా చేస్తావ్? నువ్విలా చేస్తున్నంత కాలం నీ ఇల్లు హౌస్‌ఫుల్ కలెక్షన్లలో ఆడుతున్న సినిమా థియేటర్లా ఉంటుంది నిజానికి నేను నీకు చెప్పినట్లు బాగా తిండిపోతునే మనం కాలేజీలో చదువుకుంటున్న రోజుల్లో జిలేబీల పోటీలోనూ గారెలు తింటంలోనూ ఫస్టువచ్చానన్న విషయం నీకు గుర్తు లేదటరా! నిన్నూ నీ భార్యనూ చూసాక మీ మంచితనం గమనించాక నా మీద నాకే అసహ్యం కలిగింది ఏనుగులా శరీరాన్ని పెంచినందుకు దాన్ని పోషిస్తున్నందుకు మీ ఇద్దరికి ఏదో ఒక రోజు మీ ఇంటికొచ్చేవాళ్ళ మీద అసహ్యం కలిగి తీరుతుంది మీ ఇద్దరికి నా సలహా ఏమిటంటే మెల్లి మెల్లిగా మీరు ఈ మర్యాదలు తగ్గించేయండి మీ ఇంట్లో అంతా తిని పోయే వాళ్ళేగాని మీ పిల్లల చేతిలో ఒక కాయో పండో పెట్టినవాళ్ళు కూడా ఉండి ఉండరు బహుశా ఇటువంటి సలహా నీకెవరు ఇచ్చి ఉండరు బాగా ఆలోచించుకో నీ శ్రేయోభిలాషిని కాబట్టి చెప్పాను ఎప్పుడూ వన్‌వే ట్రాఫిక్ అయిపోయింది మీ పని మిమ్మల్ని ఎవరెవరు మీ పద్ధతిలో ఆహ్వానించారో ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి ఉంటాను ప్రేమతో రాము

విశ్వేశ్వర్రావు ఆలోచిస్తూ ఉండిపోయాడు

నెస్టమ్® బేబీ సిరియల్ – రైస్

మీ పాపాయి యొక్క ఆదర్శప్రాయమైన తొలి ఘన ఆహారం

వాడి చూడండి!

నెస్టమ్ బేబీ సిరియల్‌ని పాలలో కలిపినప్పుడు అది అన్నానికి గల తేలిగ్గా జీర్ణమయ్యే గుణం, పరిపూర్ణ పోషకాహారపు మంచితనం అందజేస్తుంది. 4 నెలలు వయసు వచ్చాకా పాపాయి ఆహారంలో మీరు ఘన పదార్థాలు ప్రవేశ పెట్టేటప్పుడు, నెస్టమ్‌తో ప్రారంభించండి. బియ్యంతో తయారు చేయబడిన నెస్టమ్, తేలిగ్గా జీర్ణయం అయ్యేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. అంతేకాదు, నెస్టమ్, ఇనుము, విటమిన్‌లతో మరింత బల వర్ధకం చేయబడింది.



నెస్టమ్‌ని తయారు చేయడం ఎంతో సులువు దీనిని ముందుగా కాచిన వెచ్చటి పాలల్లో కలపండి అంతే, పాపాయికి తినిపించేందుకు ఆహారం తయారు!

నెస్టమ్ పాలు లేకుండా అందుబాటులో ఉన్న ఒకే ఒక సిరియల్. మీరు మీ పాపాయి ఆహారంలో వివిధ రుచులు తెచ్చేందుకు ముందుగా ఉడికించి యింట్లోనే తయారు చేసిన మెత్తటి గుజ్జుగా చేసిన కూర ముక్కలు, పప్పు, పండ్లు నెస్టమ్‌లో కలపండి.

ACC. NO.
CL. NO
LANGUAGE
DATE:

కేవలం రూ 9/-* కే డబ్బాలో 200 గ్రా. సంచి

* స్థానిక పన్నులతో సహా



ఉచితం!
నెస్టమ్ రెసిపి బుక్ లెట్
ఈ చిరునామాకు వ్రాయండి
నెస్టమ్
పోస్ట్ బాక్స్ నెం. 6016
న్యూ డిల్లీ 110 008

Nestlé®

ప్రస్తుతం ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే దొరుకుతోంది.

R K SWAMY/FSL5327 TEL

పారిపో! పారిపో!

జోగారావ్ గుండాన



ఆమె శార్దూలం నోట తప్పించుకుని పరిగెడుతు-న్న భీతహరిణి

* * *

"జీతం అందుకుని యింటికొచ్చావ్ జేబులు చూస్తే ఖాళీ ఈ సంసారం ఎలా గడుస్తుందనుకున్నావ్? నా కడుపు కట్టుకుని ఈ రెండు ముద్దలు నీకోసం వుంచితే మాంచి కూరలు లేవని ఒళ్ళు మత్తెక్కి గిన్నెతో తిరిగి నన్నే కొడ్తున్నావ్? మనిషి జన్మ ఎత్తగానే సరిపోయిందా? కనీస జ్ఞానమైనా వుండాలి ఛీ ఛీ " అంది కోపంగా సుమతి

ఆమె గుండెలు కోపంతో ఎగసిపడ్తు న్నాయ్

వీరాసామి మళ్లీతాగొచ్చాడు!

"ఏవిటే నం నాకే నీతులు నేర్పుతున్నావ్ " వూగుతూ లేచి దగ్గర్లో వున్న కత్తిపీటతో మీదకొచ్చాడు వీరాసామి

"అమ్మో" అంటూ దెబ్బ తప్పించు కుని బయటపడి పరిగెడుతోంది సుమతి ఆమెకంతా గాభరాగా వుంది వెనుక నుండి చేతిలో కత్తిపీటతో బూతులు కూస్తూ తరుము కొస్తున్న భర్త

గబ గబా నడుస్తోంది పరుగులాంటి నడక అది ఎటు వెళ్తుందో ఎలా వెళ్తుందో ఆమెకే తెలియదు

వెను తిరిగి చూసింది భర్త జాడ లేదు

"హమ్మయ్య"

మనసంతా చికాకుగా వుంది బాగా అలసిపోయింది సుమతి దూరంగా ట్యూబ్ లైట్ల వెలుతురు

ఖర్గపూరు స్టేషను

రిక్షాలన్నీ వరుసగా బారులు తీరినట్లు నిల్చివున్నాయి నిద్ర పోతూ కొందరు రిక్షా వాళ్ళు

ఈల ఉలిక్కి పడింది సుమతి వెంబ డిస్తున్నారు వారు భయమేసింది సుమతికి గబ గబా అడుగులు వేస్తోంది దూరంగా ఒక లోకల్ ట్రైన్ ఎక్కి ఓ మూలగా కూర్చుని వారిని పరిశీలిస్తోంది కొంతసేపు అక్కడే తచ్చాడి వెళ్ళిపోయారు వారిద్దరూ

ఒక్క నిముషం కళ్ళు మూసుకుని తను కూర్చున్న సీటు వెనుకకు చేరబడింది ట్రైన్ కదిలింది ఖర్గపూరు నుండి హౌరా వెళ్ళే ఆఖరు లోకల్ ట్రైన్ అది సమయం రాత్రి పదకొండున్నర కావొస్తోంది

* * * * * *

అది హౌరా స్టేషను

అర్ధరాత్రి ప్లాట్‌ఫారం మీద నెమ్మదిగా నడుస్తోంది సుమతి

గేటు దగ్గర టికెట్ చెకర్ లేడు గబ గబా గేటు దాటి బయటకొచ్చింది అక్కడ ఎంతో మంది ప్రయాణీకులు అస్తవ్యస్తంగా నిద్రపోతున్నారు ఖాళీగా సిమ్మెంటు బల్ల కనిపిస్తే కూర్చుంది

ఆకలి దంచేస్తోంది సుమతికి గజం దూరంలో ఒక మీసాల వాడు దుప్పటి సగం వరకు కప్పుకుని పావు రొట్టె నములుతున్నాడు బహుశ మిలిటరీవాడు కాబోలు

చూసి వెకిలిగా నవ్వాడు వాడి చేతిలో రొట్టెను చూడగానే సుమతి ఆకలి రెట్టింప యింది పరిస్థితి గమనించాడు మీసాలవాడు తీసుకోమన్నట్టు ఒక పావు రొట్టెను చూపి స్తున్నాడు సుమతికి తీసుకోవడానికి సిగ్గు వేసింది అభిమానం అడొచ్చింది చుట్టూ పరిశీలించింది ఎవరైనా చూస్తున్నారేమోనని అందరూ మంచి నిద్రలో వున్నారు మీసాల వాడి దగ్గరగా వెళ్ళింది సుమతి రొట్టె అందుకోబోయింది వాడు అదే అదను గా ఆమెను పట్టుకుని చాహువుల్లో బిగించి ముద్దుపెట్టుకున్నాడు ప్రతిఘటించే శక్తి లేదు సుమతిలో అతి కష్టం మీద విడిపించుకు ని రొట్టె ముఖంపై విసిరికొట్టి దూరంగా వెళ్ళికూర్చుంది

తెల్లారింది స్టేషను బయటకొచ్చి నడు స్తోంది

హౌరాబ్రిడ్జి ఒక్కసారి క్రిందకు చూసింది గల గల పారుతూ గంగా నదినీరు తను యిందులో గెంతి చచ్చిపోతే?

'ఖబడ్దార్' నెత్తిన పళ్ళ బుట్టవాడు తన భాషలో జాగ్రత్త అంటూ ఆమెనో త్రోపు తోసి వెళ్ళిపోతున్నాడు ఇక లాభం లేదు యీ బ్రిడ్జి నుండి బయట పడాలి కలకత్తా నగరంలో

కాలి కొద్దీ సుమతి నడుస్తోంది ఎత్తైన మేడల్ని వచ్చి పోయే ట్రాముల్ని బస్సుల్ని చూస్తూ "ధర్మతల్లా"లో ఆగి దిక్కులు చూస్తోంది దగ్గర్లోనే బస్టాండు బస్సు వచ్చి ఆగింది ఒకామె పరిగెత్తుకుంటూ వచ్చి బస్సు ఎక్కబోయింది యింతలో స్టార్టయింది బస్సు ఆమె ఒక కాలు క్రింద, మరో కాలు బస్సులో

దిగలేదు సరికదా ఎక్కలేకపోతోంది ఎవరో కాలు వేశారు ఆమె చీరపై బస్సు రద్దీలో ఎవరూ యిది గమనించడం లేదు

సుమతి గబుక్కున వెళ్ళి ఆమె ఎడం చెయ్యి పట్టి బలంగా క్రిందకు లాగింది దబ్బున రోడ్డుపై పడి దొర్లారు యిద్దరూ దెబ్బలేం తగల్లేదు బస్సు వెళ్ళిపోయింది

ఆమె లేచి సర్దుకుని అన్నది "థాంక్స్ ఈ రోజు మీరు లేకపోతే ఎక్కడ వుంటు న్నారు?"

సుమతికి జవాబుగా ఏం చెప్పాలో తోచ లేదు

ఆమె సుమతిని నఖశిఖ పర్యంతం చూసింది

"రండి నాతో" అంటూ దగ్గర్లో వున్న హోటల్‌కు తీసుకెళ్ళి టిఫిన్ ఆర్డరిచ్చింది సిగ్గు పడుతున్న సుమతి చేత టిఫిన్ బల వంతాన తినిపించింది ఆమె

"నా పేరు సునంద మనమిప్పుడు స్నేహితులం మరోలా భావించక నిర్మొ హమాటంగా చెప్పండి ఎవరు మీరు ఏమిటి మీ కథ"

సుమతి తనకు వచ్చీ రాని హిందీ భాష లో జరిగిందంతా చెప్పింది చెప్తున్నప్పుడు దుఃఖాన్ని ఆపుకోలేక వెక్కి వెక్కి ఏడ్చింది

అంతా విన్న సునంద "మరేం బాధపడకు నేను ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్‌లో క్లర్క్‌గా పని చేస్తున్నా నా తల్లి పోయిందగ్గర్నుండి ఒక్కదాన్నే వుంటున్నాను నేటి నుండి నీవు నాకు నేను నీకు తోడు"

* * * * * *

సుమతికి సునంద యింట్లో కాలం యిట్టే గడిచిపోతోంది

ఒక రోజు సునంద మధ్యాహ్నం ఆఫీసు నుండి తిరిగి వచ్చింది ఆమెతో ఒక వ్యక్తి వల్లటి గడ్డంతో దట్టంగా కాకపోయినా, అందంగా చక్కని షేవింగ్‌తో కుడి భుజానికి బెంగాల్ హేండ్ లూం బ్యాగ్‌తో

"యితను అశుతోష్ మంచి ఆర్టిస్ట్" పరిచయం చేసింది సునంద

"నమస్తే" అంది సుమతి ప్రతి నమస్కారం చేసాడు అశుతోష్

"ఈమె గత చరిత్రంతా నీకు చెప్పాను కదా అశూ ఎక్కడైనా చిన్న జాబ్‌లాంటిది చూసి బెద్తూ" అంది సునంద

అశుతోష్ సుమతిని నఖశిఖపర్యంతం చూసి అన్నాడు

"బ్యూటిఫుల్! గవర్నమెంటు ఉద్యోగాలు యిప్పించేటంత శక్తి నాకులేదు మరోలా భావించకపోతే, ఈమె స్ట్రిక్చర్ ఫెంటాస్టిక్ మోడల్‌గా పనిచేస్తానంటే ఒక ఆర్ట్స్ కాలేజీలో ఛాన్స్‌యిప్పించగలను రోజుకుపదిహేనువరకుదొరుకుతాయి ప్రొఫెసర్ అవినాష్‌తో నాకు మంచి పరిచయం వుంది ఈమె యిష్టపడితే అతనితో చెప్పి రికమెండ్ చేయించగలను"

సుమతికి ఏం అర్థం కాలేదు

"ఒక్క మాటలో చెప్పాలంటే నువ్వు పుత్తడి బొమ్మవు సుమతీ నిను మోడల్‌గా



కళ్ళకద్దుకొని తీసుకుంటారు నువ్వు కాలేజీకి వెళ్ళు అక్కడ నీవు చేయబోయే పని ఎలా వుంటుందో అశుతోష్ చూపిస్తాడు చూడు ఆపైన నీ యిష్టం" అంది సునంద

సరేనని తలూపింది సుమతి అప్పుడు అశుతోష్

"అయితే యిక ఆలస్యం ఎందుకు? యిప్పుడు నేను అటు వైపే వెళ్తున్నాను మీకిప్పుడు యింట్లో పని ఏమీ లేకపోతే బయల్దేరితే మంచిది" అన్నాడు సుమతివైపు చూస్తూ

సుమతి బయల్దేరింది మధ్య దారిలో అశుతోష్ కళ దాని విలువలు అన్న విషయమై చర్చిస్తూ, కళకంకితజీవితాలు కళంకిత జీవితాలు కావని, వ్యభిచారం దొంగతనం కన్నా మోడలింగ్ ఎన్నో రెట్లు నయమని చెబుతున్నాడు సుమతి శ్రోత కాగా అశుతోష్ మాటలాడుతుండగా, వారు మెట్రో సినిమా హాలు మీదుగా చౌరంగివరకు వెళ్ళిన తర్వాత యిటురండి అంటూ ఆమెను ఆర్ట్స్ కాలేజీ వైపు తీసుకెళ్ళాడు

కాలేజీలోకి ప్రవేశించిన తర్వాత అశుతోష్ ఆమెను క్లాసులు జరుగుతున్న వైపు తీసుకెళ్ళి 'చేయబోయే' పని ఎలా వుంటుందో చూపించాడు వివిధ భంగిమల్లో, అర్ధ నగ్నంగా శిలా ప్రతిమల్లా నిలబడిన ఎందరో అతివల్ని ఆమె చూసింది ఎన్నెన్నో కళ్లు ఆ శరీరాల్ని తడుముతున్నాయి రక రకాల భంగిమల్లో నిల్చున్న అతివల్లో ఎటువంటి జంకు బెరుకు భయం లేదు ఎన్నో రోజుల నుండి అలవాటు పడిన వారిలా, యిది మామూలే అన్నట్లు నిల్చున్న ఆ శరీరాల్ని చూస్తుంటే సుమతికి సిగ్గేసింది 'ఛీ' అనుకుంది

"ఇదేనా నేను చేయాల్సిన పని?!"

ఆ పైన సుమతి తన్ను తాను సంభాళించుకుంది అక్కడి అతివల కార్య నిర్వహణను తనకున్న విచక్షణా జ్ఞానంతో చర్చించసాగింది ఈ పని తను చెయ్యగలదా? ఒక్క భర్తకి తప్ప మరెవరి కంట పడని ఈ శరీరం యింత మందికి ప్రదర్శన నిమిత్తం అప్పజెప్పాలా?

నో కాకపోతే ఈ పనిని తను తిరస్కరిస్తే

ఎంత అభిమానం చూపిస్తున్నా ఒకరిపై భారంగా ఎన్నాళ్ళు జీవించగలదు?

ఎందరో నిరుద్యోగులున్న ఈ మహా నగరంలో

ఆలోచనల్లో తల మునకలవుతోంది సుమతి

"పదండి" అన్నాడు అశుతోష్

ఉలిక్కిపడి అతని వెంట నడక సాగించింది సుమతి


ప్రొఫెసర్ అవినాష్‌కి సుమతిని పరిచయం చేసాడు అశుతోష్ ఆమెను చూసిన ప్రొఫెసర్ అవినాష్ వారిని ప్రిన్సిపాల్ దగ్గరకు తీసుకెళ్ళాడు ప్రిన్సిపాల్ ఆమెను తీక్షణంగా చూసి తల పంకించి "సరే రేపట్నుండి రమ్మను" అన్నాడు అవినాష్‌ని చూస్తూ

"థాంక్యూ"

* * * * *

సుమతి పనిలో చేరి సుమారు నెల రోజులు కావస్తోంది క్లాసులో గంటల తరబడి నగ్నంగా నిలబడి, మౌనమే భాష్యంగా, స్తబ్దతే వూపిరిగా, నిస్తేజంగా లాక్కొస్తోంది జీవితం తెరలు లేని కిటికీల గుండా, క్లాసులు జరుగుతున్నప్పుడు ప్రక్కనే వున్న 'జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా'లోని వుద్యోగస్తులు వుత్కంఠతో చూసే చూపులు ఆమెకు సర్వ సామాన్యమయ్యాయి ఒక్కోసారి ఆమెకు యిది గూడా ఒక బ్రతుకేనా అన్పించేది కాని

ఇటువంటి సమయంలో సుమతికి పిడుగులాంటి కబురు క్యాషియర్ ఆ రోజు దినసరి



ఫొటో వ్యాఖ్య పోటీ-18 ఫలితాలు

బహుమతి పొందిన వ్యాఖ్య

"ఆటలలో మేటి విజేతవు నీవు
అనురాగం కుక్కపిల్లకు పంచేవు"

–ఎం స్వయంప్రభ (రాజమండ్రి)

చిరునవ్వులు చిందిస్తూ ఆటలాడు ఎల్ల
ఏమి నోచెనో? చంక నెక్కె చిన్న కుక్కఎల్ల

–ఎ నరసింహ (హైదరాబాద్)

అందాల పోటీలో పాల్గొనే అబలను కాను
టెన్నిసు ఆటలో వెలిగే ధ్రువతారను నేను

–ఎ శ్రీదేవి ఎ ప్రశాంతి (కడప)

చూపులకు అవ్వ–పేరు నవ్రతిలో వా
టెన్నిస్ ఆటలో మాత్రం తారాజువ్వ!

–టి శ్రీనివాస ప్రసాద్ (శ్రీకాకుళం)



లక్కీ పేర్లు

ఎ చంద్రశేఖర్ పెదసానగల్లు ఎ వి నరసింహదాసు విజయనగరం ఎం త్రివేణి బృందావన్ కాలనీ జి సత్యనారాయణమూర్తి పెదపాడు ఎ హేమలత గుంటూరు ఆర్ నిర్మల గణపవరం కె సన్నీ అనకాపల్లి కె ఈశ్వర్ నెల్లూరు కె రామకృష్ణ రాజమండ్రి కె శ్రీనివాసరావు రామచంద్రపురం ●

జీతం సుమతికి అందిస్తూ "ఇక రేపటి నుండి మీరు రానక్కర్లేదు" అన్నాడు

ఆమె ఆశ్చర్యపోయింది ఆ తర్వాత అవాక్కయింది

ఇప్పుడేం చెయ్యాలి? ఇక తన దారి ఎటు? రేపటి నుండి తన జీవితం చుక్కాని లేని నావలా సాగవల్సిందేనా? ఈ యాంత్రిక నగరంలో తన గోడు పట్టించుకునేదెవరు?

సునంద సహకారం ఇక ఎన్నాళ్ళని నిస్సహాయ పరిస్థితిలో చిక్కుకుంది సుమతి

ప్రిన్సిపాల్‌ని వెళ్ళి కలిస్తే?

ముందుగా ప్రొఫెసర్ అవినాష్‌ని కలుసుకుని సంగతి తెలిపితే బావుంటుందనుకుని, వెళ్ళి కలిసి పరిస్థితి వివరించింది ప్రొఫెసర్ అవినాష్ ముందుగా ఆశ్చర్యపోయి, ఆ పైన క్యాషియర్ దగ్గరకెళ్ళి విషయం చర్చించాడు అతడు ప్రిన్సిపాల్ సంతకంతో వున్న ఒక ఆర్డరును ప్రొఫెసర్ అవినాష్‌కి చూపించాడు చదివి ఒక్కసారి నిట్టూర్చాడు ప్రొఫెసర్ అవినాష్

"సారీ ఇలా ఎందుకు జరిగిందో నాకు అర్థం కావడం లేదు ప్రిన్సిపాల్‌ని కల్సుకుందామంటే అతను రెండు రోజుల నుండి కాలేజీకి రావడం లేదు వస్తే విషయాన్ని చర్చిస్తాను" అన్నాడు ఆమెకు ధైర్యాన్ని నూరిపోస్తూ ప్రొఫెసర్ అవినాష్

నిరాశకు లోనయింది సుమతి

తను ప్రిన్సిపాల్‌గారి యింటికి వెళ్ళి కాళ్ళా వేళ్ళా పడితేనో

"మీకు అతని యింటి అడ్రసు తెలిస్తే కాస్త రాసివ్వండి నేను వెళ్ళి కలుస్తాను" అంది సుమతి

ప్రొఫెసర్ అవినాష్ ఆమెనొకసారి జాలిగా చూసి చిన్న కాయితంమీద ప్రిన్సిపాల్ వుంటున్న బంగళా అడ్రసు రాసిచ్చాడు సుమతి ఆ కాయితం తీసుకుని నమస్కరించి బయల్దేరింది విషన్నవదనంతో

* * * *

టాలీగంజ్ ఏరియా

అడ్రసు పట్టుకుని యిల్లు వెదకసాగింది సుమతి

చివరకు కన్పించింది చిన్నసైజు బంగళా అది

గేటు దగ్గర వాచ్‌మెన్‌కు అడ్రసు చూపించింది

"ఎవరు కావాలి?"

"ప్రిన్సిపాల్‌గార్ని కలవాలి" అంది సుమతి

"వెళ్ళండి మేడపై చివరి గదిలో వుంటారు" అన్నాడు వాచ్‌మెన్ లోనికి వెళ్ళింది సుమతి నిర్మానుష్యంగా వుంది బంగళా

ప్రిన్సిపాల్‌ని కల్సుకుంది 'ఎందుకొచ్చావ్' అన్నట్టు చూడసాగాడామెను పరిస్థితి వివరించింది సుమతి యిటువంటి సమయంలో తనకున్న ఈ చిన్న ఆధారం పోతే బ్రతుకుబట్టబయలు కావాల్సిందేనని, దయ చూపి రక్షించమని చేతులు జోడించింది

ప్రిన్సిపాల్ సుమతిని చూస్తూ "పై అధికారుల నుండి వచ్చిన స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం నేను నడుచుకోవాల్సిందే గొప్ప చికాకు వచ్చి పడిందే నీ పరిస్థితి విన్న తర్వాత తప్పదు మరి ప్రయత్నిస్తాను తీసుకోవడానికి" అంటూ లేచి నవ్వుతూ గట్టిగా కౌగిలిలో బంధించబోయాడు

ఈ హఠాత్సంఘటనను వూహించలేక పోయింది సుమతి

ఒక ప్రిన్సిపాల్ యిటువంటి నీచ పరిస్థితికి దిగజారుతాడని ఆమె అతని కౌగిలి నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించుతూ పెనుగులాడి చెంప "చెళ్"మనిపించింది

బుగ్గలు తడుముకున్నాడు ప్రిన్సిపాల్

మెట్లు దిగి దూసుకుంటూ పరిగెడుతోంది సుమతి

ఆమె అడుగుల చప్పుడే ఆమెను "పారిపో పారిపో" అంటూ తరుముతోంది ఆమె పరిగెడుతోంది ●

ప్రశ్నావళి

బి విజయభాస్కర్ అయిజ

మీ జవాబులు చూడగానే కోపం చిర్రెత్తుకొచ్చింది పక్కనున్న మా బాబాయి కొడుకు మీద చూయించాను అంతే వాడు నన్ను కరిచి వెళ్ళిపోయాడు

1 అసలు మీరు ఎంజాయిగా జవాబు లివ్వడం లేదు

2 మీరు వూరును చూసి గౌరవంగా జవాబు లిస్తున్నారు అందుకే నాకు కోపం వచ్చింది

★ బాగుంది తమ్ముడూ వరస! ఎంజాయిగా జవాబు లివ్వడం ఏమిటి? చురక వేసినట్టివ్వాలి గాని! అయినా మీ ఎంజాయి పక్క వాడికి పాయిజన్ అవుతే?! ఇక వూరు చూసి చెప్పడ మేమిటి? తమిళనాడులో వున్న నాకు ఆంధ్రలో ఏ వూరయినా ఒకటే కద! (మనలో మన మాట ఎంజాయిగా అంటే కాస్త ఎబ్బెట్టుగానా? కాస్త బూతుగానా? కాస్త అతి తెలివిగానా? ఎలా యివ్వమని మీ కోరిక? అదీ సెలవివ్వండి చూద్దాం!)

డి జగన్నాధమూర్తి కలకత్తా

విజ్ఞానవంతులు స్వార్థపరులేనా? లేక వారి విజ్ఞానం వల్ల ఉపయోగం వుందా?

★ వారి స్వార్థం- సామాన్యులకి వెల్లువ నిస్తూంటుంది మేధావుల మెదడు గాజు వంటిది- విజ్ఞానాన్ని సముపార్జించి- వాటి వెల్లువ ప్రతిఫలిస్తూంది

పనివాళ్ళకి యజమానులకీ ఎప్పుడు పొత్తు కుదురుతుంది?

★ యజమాని వైతే- అప్పుడప్పుడు గుడ్డివాడవడం పని వాడైతే- అప్పుడప్పుడు చెవిటి వాడవడం- వీరి మధ్య పొత్తు కుదరడానికి దారి!

జి రామకృష్ణరావు విశాఖపట్నం


మేం మేధావులం అని చెప్పుకునే వాళ్ళ నేమనాలి రామలక్ష్మి గారూ?

★ మెదడుంటే కద! అనుకోవాలి మా పెద మామయ్య అంటూండే వాడు- భీమబలుడు కూడా వాడి మెదడు ఛేదించలేడే- వాడికుంటే కద అని మేం మేధావులం నేను మేధావిని అని ఎవరైనా అన్నప్పుడల్లా నాకు ఆ మాటే జ్ఞాపకం వస్తూంది

పసుపులేటి శ్రీనివాసులు అనంతపురం

ప్రేమించబడాలంటే

★ ముందు ప్రేమించడం అంటే ఏమిటో



తెలుసుకోవాలి

వరకట్నం నిషేధించడానికి మీరు సూచించే పరిష్కారం?

★ మగ కుర్రాళ్ళకి పౌరుషం ఆడపిల్లకి పౌరుషం వచ్చేలా చేయాలి అప్పనంగా అన్నీ వచ్చి - వాటితో పాటు భార్య అనే బానిస వస్తూందంటే - వద్దనడం కష్టం కద! ఏదోలా పెళ్ళి అయిందనిపించి - బాధ్యత వదుల్చుకోడం తప్ప తల్లిదండ్రులకు పిల్లలంతా సమానంకాదా? ఆడపిల్ల బారం ఏమిటి? చదివించి ఆర్థికంగా తన కాళ్ళపై తాను నిలబడేలా చేస్తే - అబ్బాయిలకంటే - అమ్మాయిలే నయం అనిపిస్తారు జీవితంలో పెళ్ళి ఓ బాగమేగాని - పెళ్ళే ఆడపిల్ల జీవితం కాదే!

కె రామలక్ష్మి

టి అనంతకుమార్ ఖుర్దారోడ్

స్వార్థము లేని వారు మనుషులు కారంటాను దీనికి మీరేమంటారు?

★ నిజమే సంటాను 'నాకు స్వార్థం లేదు' అనే పదే- చెప్పుకోడమే- స్వార్థం కద! తనకుమాలిన ధర్మం చేసేవాడిని లోకమే హర్షించదు

నేను ప్రేమించిన అమ్మాయి నా మనస్సుని అర్థం చేసుకోవాలంటే ఏం చెయ్యాలి?

★ మీ మనస్సులోని సంగతి బయట పెట్టాలి- మైడియర్ వాట్సన్ ఇంత సింపుల్ విషయం గ్రహించక పోతే ఎలా? (లేక మనసు వేస్తున్న పథకం పైకి చెప్పరానిదా?!)

వి ఆర్ కృష్ణమూర్తి విజయవాడ

ఆశ అంటే?

★ తెలివి వస్తున్న వాడి కల!

కోరిక అంటే?

★ కడుపు నిండిన వాడి ఆశ!

ప్రేమ అంటే?

★ కట్నంతో వచ్చిన పెళ్ళాం (కాదా?!)

ఎం వి లక్ష్మి హైదరాబాద్

మీరు తాగుబోతులని ఎలా నిర్వచిస్తారు కె రా గారూ! మా వీధులనిండా వాళ్ళే

★ ఏమందీ తాగుబోతైతే మనిషికన్న తక్కువగా అంచనావేస్తా వీర తాగుబోతైతే - జంతువుకన్న తక్కువగా అంచనావేస్తా! విన్నారా - మీ వూరులో నూటికి అరవైమంది దాకా ఆఫీసుల నుంచి తిన్నగా బార్లకే వెడతారని అందుకే కాబోలు సంపాదించే భార్యలు కావాలని కోరుకోవడం! తన డబ్బుతో తాగొచ్చు పెళ్ళాం డబ్బుతో యిల్లు గడపవచ్చు అవునా?!

ప్రతిధ్వనించడం అంటూంటారు అంటే ఏమిటి?

★ గాలి తిరగబడిందన్న మాట! అంతే ●

ఎం. ఎస్. సుబ్బలక్ష్మికి ప్రొఫెసర్ పదవి

మన దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం సంగీతప్రియులను తన గాన మాధుర్యంతో ఓలలాడించిన ప్రముఖ కర్నాటక సంగీత విద్వాంసురాలు శ్రీమతి ఎం ఎస్ సుబ్బలక్ష్మికి ఆచార్యపీఠం లభించింది



నేషనల్ రిసెర్చి ప్రొఫెసర్ పదవిలో ఈమెను ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు నియమించింది పేరుబడిన విద్వాంసులను సన్మానించటానికి వారి విలువైన సేవల కొరకు ప్రభుత్వం 1949లో ఈ పదవిని ఏర్పాటు చేసింది

మరో నలుగురు కూడా ఈ గౌరవాన్ని పొందారు ఇటువంటి పదవికి శ్రీమతి సుబ్బలక్ష్మిని ఎన్నుకోవటం ఎంతైనా ముదావహం ఈమె తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసురాలిగా కూడా పని చేశారు

బొమ్మల కథల పోటీ

రు. 3250/- వరకు

బహుమతులు!

తెలుగు పత్రికా ప్రపంచంలో
బొమ్మల కథలకు ఆదరణ లేదు
– అది నిన్నటి మాట

ఆంధ్రపత్రిక ప్రచురణ
నవ చిత్ర కథ

ఆదరించడమే కాదు
పోటీలు పెట్టి ప్రోత్సహిస్తోంది కూడా
– ఇది ఇప్పటి ఆంధ్రపత్రిక బాట

అందిస్తున్న అపూర్వ అవకాశం!

తెలుగు కామిక్స్ రంగుల మాసపత్రిక నవ చిత్ర కథ బొమ్మల కథల పోటీని నిర్వహిస్తోంది ఈ పోటీలో బొమ్మల కథలు వేసేవారు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని ఆశిస్తున్నాము ఈ పోటీలో పాల్గొనేవారు కింది నియమ నిబంధనలను తప్పక పాటించాలి

★ బొమ్మల కథలకు ఇతి వృత్తాలుగా– ఇతిహాసాలు పురాణాలు చరిత్ర విజ్ఞాన శాస్త్రాలు మహనీయుల జీవిత గాథలు– ఇలాంటి అంశాలను ఎన్నుకోవచ్చు సాహసంతో కూడుకున్న పరిశోధనల కథలు మంత్ర తంత్రాలతో నిండుకున్న జానపద కథలు నీతిని బోధించే కథలు విజ్ఞానాన్ని అందించే కథలు– వంటివి కూడా పంపవచ్చు సైంటిఫిక్ ఫిక్షన్ క్రైమ్ స్టోరీలు సరేసరి ఇకపోతే విక్రమార్క బేతాళ కథలు కాశీ మజిలీ కథలు వంటివి కూడా పోటీకి పంపవచ్చు మరి హాస్య కథలకు కూడా తగిన ప్రాధాన్యం ఉంటుంది

★ పోటీకి పంపే బొమ్మల కథల నిడివి ఆంధ్రపత్రిక వారపత్రిక సైజులో 6–8 పేజీలు ఉండాలి రాత కాని బొమ్మలు కాని స్పష్టంగా ఉండాలి రంగుల బొమ్మలైనా వేయవచ్చు లేదా రంగులను ఆయిల్ పేపర్ మీద సూచించి అయినా పంపవచ్చు

★ ఈ బొమ్మల కథల పోటీలో ఉత్తమంగా ఎన్నికైన వాటికి కింది బహుమతులు లభిస్తాయి

మొదటి బహుమతి రు. 1500/-

రెండవ బహుమతి రు. 1000/- మూడవ బహుమతి రు. 750/-

పోటీలో నెగ్గిన కథలు పోగా మరికొన్ని కథలు సాధారణ ప్రచురణకు ఎన్నుకోబడతాయి ప్రచురించబడ్డ ప్రతి రచనకూ పారితోషికం యథావిధిగా ఉంటుంది

★ పోటీలో నెగ్గిన వారు తమ వివరాలను తెలుపటానికి ఇష్టపడి ఉండాలి పోటీ ఫలితాలతో పాటు విజేతల పరిచయం కూడా జరుగుతుంది తమ వివరాలు పాస్‌పోర్ట్ సైజ్ బ్లాక్ అండ్ వైట్ ఫోటో గ్రాఫ్‌లూ– పంపి విజేతలు ఇందుకు సహకరించాలి పోగా సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథల గురించి ఆయా రచయితలకు వ్యక్తిగతంగా తెలుపడం జరుగుతుంది

★ ఇకపోతే సాధారణ ప్రచురణకు స్వీకరించ బడని బొమ్మల కథలు తిప్పి పంపబడాలంటే తగిన తిరుగు టపా జత చేయబడిన కవరును కూడా పంపాలి పోస్టులో పోతే మా బాధ్యత లేదు

★ ఆంధ్రపత్రిక సంస్థలో పని చేస్తున్నవారు వారి బంధువులు ఈ పోటీలో పాల్గొనరాదు

★ పోటీకి పంపే బొమ్మల కథలను కింది చిరునామాకు పంపాలి

సంపాదకుడు
నవ చిత్ర కథ
ఆంధ్రపత్రిక కార్యాలయం
గాంధీనగర్ విజయవాడ – 520003

ఈ బొమ్మల కథల పోటీకి
చివరి తేది
10–6–'89

కాగా కవరుపై బొమ్మల కథల పోటీకి అని స్పష్టంగా రాయాలి

★ ఈ పోటీకి సంబంధించి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు అన్ని విషయాలలోను సంపాదకునిదే తుది నిర్ణయమని మనవి

గడువు తరువాత వచ్చిన రచనలు పోటీకి స్వీకరించ బడవు

సీరియల్

పంచశూలమ్

విశ్వప్రసాద్

34

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ 7: జోషీ కేసును దర్యాప్తు చేస్తున్న సి.ఐ.డి ఇనస్పెక్టర్ అలీషాని పంచశూలమ్ ఢిల్లీకి పంపిన యువకుడు హత్యచేసి అతని స్థానంలో 'షా'గా తిరుగుతుంటాడు. జయరాజ్ కొడుకు మోహన్‌తో పెళ్ళి కావల్సిన గురూజీ కూతురు మీనాక్షి సుభాష్ వలలో చిక్కి అంధురాలవుతుంది ఈలోగా పంచశూలమ్ మోహన్ని కిడ్నాప్ చేస్తాడు. ఇద్దరి పెండ్లి ఆగిపోతుంది. అంధురాలైనా మీనాక్షినే పెండ్లి చేసుకుంటానని పంచశూలమ్ మోహన్‌తో తల్లిదండ్రులకు ఫోనులో చెప్పిస్తాడు. తనను యమపాశం అనే అతను చంపుతానని బెదిరిస్తున్నాడని, రక్షించమని ఎం.ఎల్.ఎ. దీప 'షా' ను కోరుతుంది.

విశాలాక్షి గురూజీలు సపర్యలు చేస్తున్నారు గంట గంటకు ధైర్యం చెబుతున్నారు ఓ నర్సు - దగ్గరే ఉండి మందులు యింజక్షన్లు యిస్తున్నది బంధు మిత్రులంతా ఎన్నో విధాల ఓదారుస్తున్నారు

అయినా బెంగతో క్రుంగి పోతూనే ఉంది మీనాక్షి సుషుప్తావస్థలో మోహన్! మోహన్! అని కలవరిస్తునే ఉంది అప్పుడప్పుడు వెక్కి వెక్కి ఏడుస్తోంది ఎచ్చిదానిలా అరుస్తోంది

ఐ స్పెషలిస్టు లను ఎలిపించాడు గురూజీ ఎదిమంది చేత పరీక్షలు చేయించాడు అంతా ధైర్యం చెబుతున్నారు మళ్ళీ కళ్ళు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు యదాప్రకారం దృష్టి రావడానికి అవకాశా లున్నాయన్నారు పది - పదిహేను రోజులు చికిత్స చేశాక తమ నిశ్చయాన్ని స్పష్టంగా చెబుతామన్నారు

కాని బలవంతంగా కళ్ళు తీసేయడం వల్ల కను గుడ్లకు సంబందించిన నరాలు పూర్తిగా తెగిపోయాయని చూపు రావడం కష్టమని ఏ డాక్టరూ చెప్పలేదు అప్పటికే దుఃఖంలో మునిగి ఉన్న విశాలాక్షి గురూజీలను నిరాశ పరచడం డాక్టర్లకు యిష్టం లేదు

వారి మాటలు విన్నాడు గురూజీ కాని అతనికి నమ్మకం కలగడం లేదు ఇంకా గొప్ప గొప్ప డాక్టర్లను ఎలిపించ డానికి సన్నాహాలు చేస్తున్నాడు అనుక్షణం మీనాక్షి పక్కనే కూర్చుని - వివిధ నగరాల్లోని ప్రఖ్యాత నేత్ర వైద్యులతో ఫోన్‌లో సంప్రదిస్తున్నాడు

అప్పుడే నాగపూర్‌లోని ఓ ఐ స్పెషలిస్టుతో మాట్లాడి రిసీవరు పెట్టేశాడు గురూజీ

ఇంతలో అదే ఫోన్ మోగింది రిసీవరు అందుకున్నాడు హలో! అన్నాడు

గురూ! మీనాక్షికి ఎలా ఉంది? జయరాజ్ కంఠం వినిపించింది

మామూలే మోహన్ విషయం ఏమైనా తెలిసిందా??

డార్జిలింగ్‌లో ఉన్నాడు మీనాక్షిని పెళ్ళి చేసుకుని ఫారిన్ తీసుకెళతాడట దేశదేశాలు తిరిగి మీనాక్షికి కళ్ళు పెట్టిస్తాడట పెళ్ళికి మళ్ళీ ఏర్పాట్లు చెయ్యమన్నాడు

జయరాజ్ మాటలు వినేసరికి ఎక్కడ లేని ధైర్యం వచ్చింది గురూజీకి

తన చెవులను తానే నమ్మలేక నిజమా రాజా? రెట్టించాడు

నా మాట మీద నమ్మకం లేకపోతే మీ చెల్లెలికి ఫోనిస్తున్నాను ఆవిడే చెబుతుంది విను

కొన్ని క్షణాల అనంతరం అవతల నుండి పరిమళ గొంతు వినిపించింది నిజమే అన్నయ్యా! మోహన్ ఫోన్ చేశాడు వెంటనే ముహూర్తం పెట్టించండి రిసీవరు మీనా కివ్వండి అన్నయ్యా! అంది

పరిమళ మాటల మీద పూర్తిగా నమ్మకం కుదిరింది గురూజీకి ఏనుగంత బలం వచ్చింది రిసీవరు మీనా కిస్తూ మీ అత్తయ్య మాట్లాడుతోంది అన్నాడు

రిసీవరు చెవి దగ్గర పెట్టుకుంది మీనాక్షి హలో! అంది నీరసించిన కంఠస్వరంతో

అమ్మా మీనా! మోహన్ బావ డార్జిలింగ్ నుండి ఫోన్ చేశాడు నిన్ను పెళ్ళి చేసుకుని ఫారిన్ తీసుకెళతాడట ఎంత డబ్బు ఖర్చయినా సరే నీకు కళ్ళు పెట్టించి చూపు వచ్చాక తిరిగి తీసుకు వస్తాడట ధైర్యంగా ఉండు అంది అవతల నుండి పరిమళ

గుడ్డి దాన్ని పెళ్ళి చేసుకుంటా నన్నాడా మోహన్? తడి ఆరిపోయిన గొంతుతో ప్రశ్నించింది మీనాక్షి

పెళ్ళి అయిన తర్వాత ఈ దుర్ఘటన జరిగి ఉంటే విడిచి పెట్టేసే వాడా?

పరిమళ ప్రశ్నకి సమాదానం చెప్పలేక పోయింది మీనాక్షి

అలాంటి పిచ్చి- పిచ్చి ఆలోచనలు అనుమానాలు పెట్టుకోకు అతనికి నువ్వంటే ఎంతో యిష్టం అసలు మీ యిద్దరికి వివాహ మయినట్లే లెక్క సంప్రదాయాన్ని మన్నించడానికి పదిమంది పెద్ద మనుషుల ముందు మంగళ సూత్రం కట్టాలి- అంతే ఆ ముచ్చట కూడా తీరిన తర్వాత మీ రిద్దరు ఫారిన్ వెళ్ళండి

ఈసారి మోహన్ దగ్గర నుండి ఫోన్ వస్తే నాకు కూడా చెయ్యమనండి లేదా అతని ఫోన్ నెంబర్ తెలుసుకోండి

అలాగే

అవతలి వైపు ఫోన్ పెట్టేసినట్లు శబ్దం వినిపించింది పాపా! అంది మీనాక్షి

ఆమె చేతిలోని రిసీవరు అందుకుని ఫోన్ మీద ఎట్టాడు గురూజీ

మమ్మీ! ఇహ మీ రెవరూ బాధ పడకండి మోహన్ వస్తాడు నన్ను మేరేజ్ చేసుకుంటాడు విదేశాలకు

ఈ సీరియల్ MAHARAJA APM INDIA వారు సమర్పిస్తున్నారు.

తీసుకెళతాడు కొత్త కళ్ళు పెట్టిస్తాడు మీ అందర్నీ మళ్ళీ చూస్తాను కారు డ్రైవ్ చేస్తాను యూనివర్సిటీకి వెళతాను ఎమ్మే పూర్తి చేస్తాను ఆనందం ఉన్మాదం కలసిన బావా వేశంలో ఏదేదో అంటోంది మీనాక్షి

ఆమె పరిస్థితి చూసి విశాలాక్షి, గురూజీలు దీర్ఘంగా నిట్టూర్చారు

ఇంతలో యిన్స్పెక్టర్ షా వచ్చాడు మీనా కెలా ఉంది? అని అడిగాడు

పర్వాలేదు అని డార్జిలింగ్ నుండి మోహన్ ఫోన్ చేసినట్లు చెప్పి అతని నిశ్చయాలను విపులంగా వినిపించాడు గురూజీ

చేతిలోని స్టిక్‌తో వేళ్ళ మీద కొట్టుకున్నాడు షా కాలు నేలకేసి బలంగా నొక్కాడు అంతలోనే తమాయించుకున్నాడు గుడ్! వెంటనే ముహూర్తం పెట్టించండి కష్టాల వెనకనే సుఖాలు కూడా ఉంటాయి అన్నాడు పులిబొంగరం కాయను నొక్కుకుంటూ

అంతా విధి విలాసం భగవంతుడు రాసి పెట్టిన ప్రకారమే జరుగుతుంది మనం నిమిత్త మాత్రులం వేదాంతం చెప్పాడు గురూజీ

ఓ మారు అక్కడి వాతావరణాన్ని మీనాక్షిని పరీక్షగా చూశాడు షా లోపల నుండి పొంగుతున్న కోపాన్ని అణచుకున్నాడు మీనాను ఎవరు తీసుకెళ్ళారో ఎక్కడికి తీసుకెళ్ళారో ఆ వ్యక్తులు ఎలా ఉంటారో – ఏమైనా చెప్పిందా? అన్నాడు

పెళ్ళికి రెండు రోజుల ముందు శుభలేఖలు పంచి పెట్టి యింటికి తిరిగి వస్తోంది వెనక సీట్లోంచి రివాల్వర్ చూపించి ఎవరో బెదిరించారు తర్వాత ఆ వ్యక్తి మీనా కళ్ళకు గుడ్డ కట్టాడు అతనే కారు డ్రైవ్ చేసుకుంటూ ఎక్కడికో తీసుకెళ్ళి పోయాడు అవతల మరో వ్యక్తికి అప్పగించాడు అతను కొన్ని మాటలు చెప్పి తిరిగి అవే మాటల్ని మీనా చేత చెప్పించాడు అప్పుడప్పుడు ఫోన్ చేసి ఆ మాటలే మాకు చెప్పి మోసగించాడు అవతలి వ్యక్తి బహుశా మీనా మాట్లాడుతున్నప్పుడు రికార్డ్ చేసి ఉంటాడు తర్వాత ఓ డాక్టర్ యింజక్షన్ చేశాడట అంతే ఆ తర్వాత ఏం జరిగిందో మీనాకు తెలియదు స్పృహలో ఉన్నంత సేపు కళ్ళకు గుడ్డలున్నాయి ఆపరేషన్ చేస్తున్నంత సేపు మత్తులో ఉంది కల్యాణ మంటపం దగ్గరకు వచ్చేటప్పటికి సుషుప్తావస్థలో ఉంది తనను ఎవరు తీసుకెళ్ళారో ఎక్కడికి తీసుకెళ్ళారో ఏం చేశారో మీనాకు ఏమీ తెలీదు యిన్స్పెక్టర్! అన్నాడు గురూజీ

దట్సాల్ రైట్ నేను తెలుసుకుంటాను అని చేతిలోని స్టిక్‌తో మళ్ళీ వేళ్ళ మీద కొట్టుకుని అక్కడి నుండి బయలుదేరాడు షా

35

అది పంచశూలమ్ బంగ్లా

చివరి గది దగ్గర ఆగింది ఊర్వశి గుండెలు దడ-దడలాడుతున్నాయి అయినా సాహసించింది స్వింగ్ డోర్ తెరిచింది గదిలో కెళ్ళింది సవినయంగా నమస్కరించి నిలుచుంది

పై నుండి క్రింది వరకు ఆమెను పరీక్షగా చూశాడు పంచశూలమ్ ఎర్రపైప్ తీసి చేత్తో పట్టుకున్నాడు

ఓ సంగతి చెప్పాలని నిన్ను పిలిపించాను అన్నాడు గంభీరంగా

చెప్పండి

బిక్షమెత్తుకోవడం వ్యభిచరించడం దొంగతనాలు చెయ్యడం– ఈ మూడూ హీనమైన పనులు ఏమంటావ్?

నిజమే కాని చూస్తూ– చూస్తూ చావలేక తనను నమ్ముకున్న వాళ్ళను చంపలేక– గత్యంతరం లేక కొందరు ఈ నీచమైన పనులకు అలవాటు పడిపోయారు మీ వంటి పెద్దలు అలాంటి వాళ్ళను చూసి జాలి పడాలి వీలయితే సహాయం చెయ్యాలి వాళ్ళను ఉద్ధరించాలి నిర్మొహమాటంగా అంది ఊర్వశి

కరెక్ట్ నీ మీద జాలి కలిగింది అందుకే నిన్ను ఉద్ధరించాలనుకున్నాను

థాంక్స్ అదృష్టవంతురాల్ని

కాని ఒక్క విషయం గడ్డం దువ్వుకుంటూ ఆగిపోయాడు

సెలవియ్యండి

ఒక సంసారం చెడిపోడానికి చితికి పోడానికి ఎల్లల జీవితాలు నాశనం కావడానికి కారణమేమిటో తెలుసా?

వింటాను – చెప్పండి

తల్లిదండ్రుల అజ్ఞానం అవినీతి అక్రమ కార్యక్రమాలే సంసారాలు చితికి పోడానికి ఎల్లల జీవితాలు నాశనం కావడానికి ముఖ్యమైన కారణాలు ఒప్పుకుంటావా?

సమాధానమివ్వలేదు మౌనంగా నిలబడింది ఊర్వశి

నీ తండ్రి ఎవరో తెలుసా నీకు? మరో ప్రశ్న వేశాడు పంచశూలమ్

తెలీదు

నీ తల్లి ఎప్పుడూ చెప్పలేదా?

తల అడ్డంగా వూపింది ఊర్వశి

నీ తండ్రి పేరు భీమరాజు పహిల్వాన్– కుస్తీలు పట్టేవాడు పెళ్ళి చేసుకుంటానని చెప్పి నీ తల్లిని వల్లో వేసుకున్నాడు నువ్వూ నీ చెల్లీ పుట్టాక అతను తప్పుకున్నాడు. ఎమ్మెల్యే మోసగించాడు

ఉలిక్కిపడింది ఊర్వశి

ఆమె ముఖంలోని మార్పులను గమనించాడు ఓ మారు పైపు పీల్చాడు తిరిగి యిలా అన్నాడు పంచశూలమ్

అనాథ అయిపోయింది నీ తల్లి అహల్య మి యిద్దర్నీ భుజాల మీద వేసుకుని వీధి వీధి తిరిగింది బిక్షమెత్తింది మి యిద్దర్నీ పెంచి పెద్ద వాళ్ళను చేసింది

తల వంచుకుంది ఊర్వశి



అమె ముఖంలోకి చూస్తూ గుప్ గుప్‌న పైపు పీల్చాడు గడ్డాన్ని సవరించుకున్నాడు మళ్ళీ యిలా అన్నాడు పంచశూలమ్

నీ తల్లి బిక్ష మెత్తుకోవడం చూడలేక పోయావు నువ్వు చిన్న వయసు లోనే వ్యభిచారంలోకి దిగావు నీ లాంటి దుస్థితి నీ చెల్లెలికి కలగ కూడదను కున్నావు ఆ పిల్లను చదివించావు పెళ్ళి చెయ్యడానికి నిశ్చయించు కున్నావు నీ ముద్దుల మొగుడు మదన్ని ఆశ్రయించావు అతనొక కేడీ రౌడీ గూండా అయినా లక్ష రూపాయ లిచ్చాడు నీకు

తలెత్తి అతని ముఖంలోకి చూసింది ఊర్వశి

మీ అమ్మ బికమెత్తి నువ్వు వ్యభిచరించి మదన్ దౌర్జన్యాలు చేసి సంపాదించిన డబ్బు తీసుకెళ్ళావు మధ్య వర్తి ద్వారా ఓ మంత్రికి లంచం యిచ్చావు పంచామృతం హోటల్లో - పరమాన్నంలా నీ శరీరాన్ని పదిమంది ఎమ్మెల్యేలకు పంచి పెట్టావు నీ చెల్లికి కాబోయే భర్తకు ఉద్యోగం యిప్పించ మని ప్రాధేయ పడ్డావు

ఆశ్చర్య పోయింది ఊర్వశి అతని ముఖంలోకి చూస్తూ ఉండి పోయింది

మంత్రులు మధ్య వర్తులు లంచాలు తీసుకోవడం మంచాలు ఎక్కడం తప్ప పనులు చెయ్యరన్న విషయం నీకు తెలీదు అందుకే మోసపోయావు ఈ సంగతి చెప్పడానికే నిన్ను రప్పించాను

ఈ రహస్యాలన్నీ మీ కెలా తెలుసు ప్రశ్నించింది ఊర్వశి

ఇంకా ఎన్నో రహస్యాలు తెలుసు నాకు

నా చెల్లికి నిశ్చయించిన వరుడు తెలుసా?

ఆ! ప్రస్తుతం లోపర్ గురునాదం దగర పని చేస్తున్నాడు

గురునాదం ఎవరు?

వాడే - గురూజీ

ఒక్క క్షణం ఆగింది ఊర్వశి లక్ష రూపాయలు తీసుకెళ్ళి ఎవరి కిచ్చానో మీకు తెలుసా? అని అడిగింది

నీ తండ్రి బీమరాజు ఐదో పెళ్ళాం దీపాదేవికి

ఆ! ఎమ్మెల్యే దీపాదేవి నా తండ్రికి ఐదో ఎళ్ళామా? ఆశ్చర్యంగా రెట్టించింది ఊర్వశి

నీ తండ్రి ఆమెకు ఎదో మొగుడు అతని తర్వాత మరో ముగుర్ని పెళ్ళి చేసుకుంది

వెన్నలాంటి స్త్రీ ఊర్వశి అతి సున్నిత మైనది కష్టాల్ని సహించడం బాధల్ని భరించడం తప్ప ఆవేశపడి ఎదురు తిరగడం ఆమెకు తెలీదు కాని పంచశూలమ్ చెప్పిన మాటలు వినేసరికి ఆమె నరాల్లోని రక్తం వేడెక్కింది కోపోద్రేకాలతో ఆపాదమస్తకం కంపించి పోయింది ఎమ్మెల్యే దీపాదేవి నన్ను మోసగిస్తుందా? అని అడిగింది

ఇతరుల్ని మోసగించడమే ఆమె వృత్తి బిక్షగాళ్ళు వ్యభిచారులు దొంగలు సంపాదించిన డబ్బు కాజేయడమే మంత్రుల ప్రవృత్తి

ఈ సంగతి మదన్‌కి చెబితే ఆమె కీళ్ళు ఒలిచేస్తాడు

ఇంత చిన్న కేసును అతని వరకు పోనివ్వ వద్దు!

అయితే ఆమె అంతు నేనే చూస్తాను

మరో మారు గుప్ గుప్ మంటూ పైప్ పీల్చాడు పంచశూలమ్ ఎర్రగా కాలుతోంది పైప్‌లోని పొగాకు అహింసా వాదిని నేను అయినా నీకు సహాయం చేస్తాను అన్నాడు

థాంక్స్ అంది ఊర్వశి

దీప అడ్రసు తెలుసా? పరోక్షంగా రెచ్చగొడుతూ అన్నాడు పంచశూలమ్

తెలుసు సంజీవ నగర్ సరోవర్ అపార్టు మెంట్స్

నీ తండ్రి పేరు తెలుసా?

బీమరాజు

ఎక్కడుంటున్నాడో తెలుసా?

తెలీదు

ఛీ ఛీ - ఫో పో అని ఆమె ఛీదరించు కుంటున్నా కుక్కలా ఆమె పక్క ఫ్లాటులోనే ఉంటున్నాడు

అతని అంతు కూడా తేలుస్తాను

అయితే వెళ్ళు ఈ సీక్రెట్స్ చెప్పడానికే పిలిచాను

థాంక్స్ అని నమస్కారం చేసింది ఆ గదిలోంచి వెళ్ళబోయింది

ఊర్వశీ! పిలిచాడు

గుమ్మం దాట బోతూ ఆగింది ఆమె

ఆ డ్రాయరు తెరిచి నీకు కావలసిన డబ్బు తీసుకో

ఇతరుల డబ్బు వూరకే తీసుకునే అలవాటు లేదు నాకు

పరాయివాణ్ని కాను నేను అయినా వూరకే తీసుకోవద్దు నిన్ను ఉపయోగించుకుంటాను

క్షమించండి ఇప్పుడు అలాంటి మాటలు వినే మూడ్ కూడా లేదు అంటూ బైట కెళ్ళి పోయింది ఊర్వశి

సుతారంగా నవ్వుకున్నాడు పైప్‌లో కొత్త పొగాకు వేసి అగ్గిపుల్ల గీశాడు గుప్ గుప్‌న పొగ పీలుస్తూ కుడి చేతి మీదకు దృష్టిని సారించాడు పచ్చ బొట్టుతో పొడవబడిన అక్షరాల వంక చూస్తూ ఆలోచనల్లో మునిగి పోయాడు- పంచశూలమ్!

36

రాత్రి తొమ్మిది గంటలు కావస్తోంది

సివిల్ డ్రస్‌లో ఉన్నాడు షా


హెడ్ లైట్స్ కాంతిలో రాకెట్‌లా దూసుకు పోతోంది అతని బుల్లెట్ మోటార్‌సైకిల్ దానికంటే వేగంగా పరుగెత్తుతున్నాయి అతని మెదడులోని ఆలోచ నలు పంచశూలమ్ ఎవరు?

అతనికి దేవీ యింపోర్ట్ అండ్ ఎక్స్ పోర్ట్ కంపెనీకి సంబంధం ఏమిటి?

అసలు దీపాదేవి ఎవరు???- పాతికేళ్ళ క్రితం బారత్ బ్యాంక్ దోపిడీకి నాయకత్వం వహించిన క్రుకెడ్ బ్రెయిన్ ఈమేనా? 50 సంవత్సరాల వయసు ఉంటుందా ఈమెకు? తను చేసిన నేరాలు ఘోరాలు దాచిపెట్టి ఎమ్మెల్యే ఎలా అయింది?

ఆలోచిస్తూనే ఉన్నాడు షా సంజీవ నగర్‌లోని సరోవర్ అపార్ట్‌మెంట్స్ దగ్గరకు వచ్చాడు. సడన్‌బ్రేక్ వేశాడు చిన్న శబ్దం చేసి ఆగిపోయింది బుల్లెట్ ఓ పక్కకు తీసుకెళ్ళి స్టాండ్ వేశాడు అపార్ట్‌మెంట్స్ వైపుకు చూశాడు

ఐదు అంతస్తుల బిల్డింగ్ అది ఒక్కొక్క అంతస్తులో నాలుగేసి ఫ్లాటులున్నాయి బైట ఓ బోరు మీద- ఆ ఫ్లాటుల్లో నివసిస్తున్న వారి



రు. 1000 లు బహుమతులు గెల్చుకోండి

రు 400- రు 250- రు 150+ రు 100× 2

ముగింపు తేదీ
జూన్ 10

కలువబాల

జులై 1-15 సౌందర్య పోషణ సంచిక

కలువబాల పరితల కోసం జులై 1 15 సంచికను ఇంపు సొంపుల అందాల సంచిక గా ప్రత్యేకంగా తీర్చి దిద్దుతున్నాము

ఈ సందర్భంగా ఒక చిన్న పోటీ

అందంగా అంటే ఎలా వుండాలి?

<u>నిబంధనలు</u> వ్యాసం నిడివి రెండు అర రావులకి మించి వుండరాదు

★ కాగితానికి ఒక ప్రక్కనే రాయాలి కూపన్ పూర్తి చేసి జతచేసి తీరాలి

★ మీ పూర్తి చిరునామా ఫోటో యీ ఫోటో మీరు అలంకరించుకుని తీయించుకున్నదైనా ఫర్వాలేదు దీన్ని వ్యాసంతో పాటు వెయ్యడానికి వీలుగా క్యాబినెట్ సైజులో పంపాలి లేదా వ్యాసంతో పాటు ప్రచురణకు చిన్న ప్యాస్‌పోర్టు సైజు ఫోటో పంపాలి! మీ యిష్టం ప్రత్యేక అలంకరణలేని క్యాబినెట్ సైజు ఫోటో లు వద్దు

పోటీకి అందిన వ్యాసాలలో ఒక దానికి రు 400లు ప్రథమ బహుమతి అందుతుంది

ఇది గాక రు 250లు ద్వితీయ బహుమతి రు 150 లు తృతీయ బహుమతి వుంటుంది + రు 100లు చొప్పున రెండు ప్రత్యేక బహుమతులు కూడా అదనం!

★ ఇదిగాక సాదారణ ప్రచురణకి తీసుకొనే వ్యాసాలు కూడా కనీసం నాలుగు వుంటాయి!

★ వ్యాసాలు ప్యాస్‌పోర్టు సైజు ఫోటో లు త్రిప్పి పంపబడవు అయితే క్యాబినెట్ సైజు ఫోటో లు తిరస్కరించబడ్డవి మాత్రం వీలువెంబడి మామూలు టపాలో త్రిప్పి పంపబడతాయి

★ మార్గ మధ్యంలో పోతే మా పూచీ లేదు

★ సంపాదకునిదే తుది నిర్ణయం పేచీలకి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు పురుషులు ఈ పోటీలో పాల్గొనరాదు

– సం

అందంగా అంటే ఎలా వుండాలి?

పేరు వయసు

చిరునామా

ఫోటో క్యాబినెట్ సైజు/లేదా ప్యాస్‌పోర్టు సైజు
(ఏది లేదో ఆ లైను కొట్టేయండి!)

పోటీ నిబందనలకు కట్టుబడి వుంటాను

సంతకం

కూపన్ పెట్టి తీరాలి ఆఖరు తేదీ 10 జూన్ 89

మరొక బహుమతి

ఈ వ్యాస రచన పోటీలో పాల్గొన్నవారికి మరో లక్కీ అవకాశం ప్రతి 50 కూపన్‌లకు ఒక లక్కీ డిప్ తీస్తాము అందులో వచ్చిన వారికి ఆరు మాసాలు కలువబాల బహుమతి అందుతుంది!



పేరులున్నాయి.

'మిస్ దీపాదేవి, ఎమ్. ఎల్. ఏ., ఫ్లాట్ నెంబర్ టెన్.'

బోర్డుమీద పేరు చూసి, లిఫ్టు దగ్గర కెళ్ళాడు షా. బటన్ నొక్కాడు. లిఫ్టు కిందకు వస్తున్నట్టు గమనించాడు. కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా నిలుచున్నాడు.

ఇంతలో లిఫ్టు వచ్చి ఆగింది.

తలుపు తెరవబోయాడు షా.

దానంతటదే తెరచుకుంది.

లిఫ్టులోంచి ఆరడుగుల యువకుడు బైటకు వచ్చాడు.

విచిత్రంగా అతని మీదకు దృష్టిని సారించాడు షా.

ఆ యువకుడు సన్నగా, పొడవుగా ఉన్నాడు. నల్లప్యాంటు, లాంగ్ కోటు వేసుకున్నాడు. ఫెల్ట్ హేట్ పెట్టుకున్నాడు. రాత్రి సమయంలో కూడా నల్లద్దాల కళ్ళజోడు ధరించాడు. ఇంగ్లీషు పిక్చర్స్‌లోని డిటెక్టివ్‌లా చురుగ్గా, హుందాగా ఉన్నాడు.

అతను మదన్!!

"మిస్టర్!" పిలిచాడు షా- బుగ్గ మీది పులిపిరికాయ సవరించుకుంటూ.

అప్పటికే నాలుగడుగులు ముందు కెళ్ళి పోయాడు మదన్. చటుక్కున ఆగాడు. వెనక్కి వచ్చాడు. "పిలిచారా" అడిగాడు.

"యస్. ఒన్ మినిట్." జేబులోంచి సిగరెట్టు, సిజర్‌లైటర్ తీశాడు. పాకెట్ ముందుకు చాపుతూ "అలవాటుందా" అడిగాడు షా.

అభ్యంతరం చెప్పలేదు. సంకోచించలేదు. చిరునవ్వు నవ్వాడు. ఓ సిగరెట్టు తీసుకున్నాడు.

"థాంక్స్" అని పెదవుల మధ్య పెట్టుకున్నాడు మదన్.

తనో సిగరెట్టు తీసుకుని, సిజర్ లైటర్ వెలిగించబోయాడు షా.

"నా దగ్గర అగ్గిపెట్టె ఉంది" అంటూ కోటు జేబులోంచి అగ్గిపెట్టె తీశాడు. ఓ పుల్ల వెలిగించాడు. మర్యాదగా షా సిగరెట్టు ముందు పెట్టాడు మదన్.

సిగరెట్టు వెలిగించాడు. "థాంక్స్" అన్నాడు షా.

అతను ముక్కులోంచి విడిచిన గాలికి, వెలుగుతున్న అగ్గిపుల్ల ఆరిపోయింది.

మదన్ సిగరెట్టు వెలిగించడానికి తిరిగి సిజర్ లైటర్ వెయ్యబోయాడు షా.

"నా ఫొటో కోసం ఆ సిజర్ లైటర్ కమ్ మినీ కెమెరాని ఉపయోగించ వద్దు. దానిలోని ఓ ఫిల్ము వేస్ట్ చెయ్యవద్దు. ఫొటో నేనిస్తాను." అని, కోటు జేబులోంచి తన ఫొటో తీసి షా కిచ్చాడు మదన్.

ఒక్క క్షణం ఆశ్చర్యపోయాడు షా. దాదాపు స్తంభించి పోయాడు.

మరో అగ్గిపుల్లతో తన సిగరెట్టు వెలిగించుకున్నాడు. "నన్ను చూసేసరికి మీకు చాలా అనుమానాలు కలుగుతాయి. నా పేరు మదన్. ఇక్కడ సినిమాల్లో వేషాల కోసం ట్రై చేస్తున్నాను. రెండు మూడు రోజుల్లో వచ్చి, మిమ్మల్ని కలుసుకుంటాను. గుడ్‌నైట్, యిన్స్పెక్టర్ షా!" అని, పెద్ద పెద్ద అడుగులు వేసుకుంటూ, ఆ భవనంలోంచి బైట కెళ్ళిపోయాడు మదన్.

మరీ ఆశ్చర్యపోయాడు షా.

తన సిజర్‌లైటర్‌లోని రహస్యం అతనికెలా తెలుసు? సివిల్ డ్రస్‌లో ఉన్న తనను ఎలా గుర్తుపట్టాడు?? లోగడ తనను అతను ఎక్కడ చూశాడు???

ఆలోచిస్తూ, అతను కనిపించినంత వరకు చూస్తూ, లిఫ్టులో కెళ్ళాడు షా.

37

మూడు నిముషాలు తక్కువ తొమ్మిదయింది.

లిఫ్టులో తొమ్మిదవ నెంబరు ఫ్లాట్ దగ్గరకు వచ్చాడు షా. బైట తలుపు తీసి ఉంది. కాని, లోపల అంతా చీకటిగా ఉంది.

ఓ కిటికీ పక్కన నిలుచున్నాడు షా.

ఇంతలో 9వ నెంబరు ఫ్లాట్‌లోంచి ఓ వ్యక్తి బయటకు వచ్చాడు. 50 ఏళ్ళకంటే పైనే ఉంటుంది వయసు. కండలు తిరిగిన శరీరం, ఎత్తైన ఆకారం- కుస్తీలుపట్టే పహిల్వాన్‌లా ఉన్నాడు. అతని శరీరానికి తగినట్లే గళ్ళలుంగీ, చారలు బనియను, మెళ్ళో ఆంజనేయులు బిళ్ళ- కిరాయి రౌడీలా కనిపిస్తున్నాడు!!

అటూ ఇటూ చూశాడు అతను. తన నెవరూ గమనించడం లేదని నిశ్చయించుకున్నాడు. అడుగులో అడుగు వేసుకుంటూ 10వ నెంబరు ఫ్లాట్ దగ్గర కెళ్ళాడు. తలుపు తోశాడు. చటుక్కున లోపలికెళ్ళి, తలుపు గడియ వేసుకున్నాడు.

నొసలు చిట్లించాడు షా. కొన్ని క్షణాలపాటు ఆలోచిస్తూ నిలుచున్నాడు. గబగబా 10వ నెంబరు ఫ్లాటు దగ్గరకెళ్ళాడు.

గోడమీద 'మిస్ దీపాదేవి, ఎమ్. ఎల్. ఏ.' అన్న నేమ్‌ప్లేట్ ఉంది.

కాలింగ్ బెల్ నొక్కాడు షా.

పియోనాలా మృదువైన శబ్దం వెలువడింది బెల్‌లోంచి. "కమింగ్ ప్లీజ్." అన్న మాటలు కూడా ఆ బెల్‌లోంచే వినవచ్చాయి.

కాని, తలుపులు తెరుచుకో లేదు.


కొన్ని క్షణాలు పూరుకుని, మళ్ళీ బెల్ నొక్కాడు షా.

అదే మృదువైన సంగీతం, అవే మాటలు తిరిగి వినిపించాయి.

మరి కొన్ని క్షణాలకు తలుపు తెరుచుకుంది.

గుమ్మానికి అడ్డంగా నిలబడ్డాడు- పహిల్వాన్ లాంటి ఆ వ్యక్తి. లోపల ఏముందో, ఎవరున్నారో కనిపించడంలేదు.

"దీపాదేవి రమ్మన్నారు నన్ను. ఆమెను కలుసు



అభినవ భీముడు

శశికపూర్ తన యిమేజ్‌కు తోడుగా శరీరాన్ని కూడా పెంచుతున్నాడట అభినవ భీముడిలా! రష్యన్లతో కలిసి తాను తీసే 'అజూబా', 'ది బ్లాక్ ప్రిన్స్' చిత్రాలలో తాను పోషించే పాత్రకు తగినట్లుగా శరీరాన్ని పెంచి ఆ పాత్రకు న్యాయం చేకూర్చాలనుకున్నాడటగాని, చిత్రాలు పూర్తయినా శరీరం (లావు) తగ్గే మార్గం కనిపించటంలేదట. లావులో అన్న రాజ్‌కపూర్ పోలిక వచ్చిందంటున్నారు చాలామంది. మరి ఆ లావు తగ్గించాలంటే మాటలా? వుంటే వుండి లెమ్మని దాన్నిగురించి పట్టించుకోవడమే మానేశాడట శశి..

కోవాలి అన్నాడు షా

ఆమె లేదు బైట కెళ్ళింది

సరిగా తొమ్మిది గంటలకు రమ్మన్నారు నాకు ప్రోగ్రాం యిచ్చి మరచిపోరు లోపల చూడు

లేదని చెబితే వినరేం? ఇప్పుడే ఓ మినిస్టర్ గారు ఫోన్ చేశారు- అర్జంటుగా రమ్మని పదిహేను నిముషాలయింది- ఆమె యిక్కడి నుండి వెళ్ళి

నువ్వెవరు?

ఎం చెప్పాలో అర్థంగాక కొంచెం తడబడ్డాడు అతను అంతలోనే తమాయించుకున్నాడు ఆమె సెక్రటరీని బాడీగార్డ్‌ను- అన్నీ నేనే అన్నాడు మొండిగా

సరే పక్కకు తప్పుకో

ఎందుకు

లోపలకొచ్చి చూస్తాను

అసలు మీ రెవరు??

అతని ప్రశ్న వినేసరికి అరికాలి మంట నెత్తికెక్కి పోయింది షాకి కోపంగా బూటుకాలితో గోడను తన్నాడు మర్యాదగా చెబుతున్నాను- పక్కకు తప్పుకో బీమరాజ్!! అన్నాడు

ఉలిక్కి పడ్డాడు అతను కంగారుగా అటూ యిటూ చూశాడు చుట్టు పక్కల ఎవరూ లేరని దృఢ పరచుకున్నాడు ఓ ఎమ్మెల్యే యింట్లోకి దౌర్జన్యంగా ప్రవేశిస్తావా? ఎన్నివేల గుండెలున్నాయ్ నీకు అన్నాడు

షటప్ అంటూ ఎడికిలి బిగించాడు షా విసురుగా బీమరాజు గడ్డం మీద గుద్దాడు

బాప్‌రే అంటూ వెనక్కి తూలాడు బీమరాజు అతని తల గోడకు డీకొంది

లోపలకు వచ్చాడు షా తలుపు గడియ వేశాడు రెండు చేతులు కత్తుల్లా చాపాడు బీమరాజు మెడమీద బలంగా చరిచాడు

చిన్నగా అరిచాడు బీమరాజు అతని పహిల్వాన్ జీవితంలో ఎ శత్రువు అంత బలంగా చురుగా దెబ్బ కొట్టలేదు భుజం మీద నరాలు తెగిపోయి నట్లయింది గిలగిల్లాడి పోయాడు కొన్ని క్షణాలకు గాని తేరుకో లేక పోయాడు

మళ్ళీ చేతులు కత్తుల్లా చేశాడు షా

ఆ దెబ్బలు తగిలితే తన ప్రాణాలు పోతాయని నిశ్చయించుకున్నాడు బీమరాజు దాదా దాసోహం అన్నాడు

దాదాను కాను నేను- పోలీస్ యిన్‌స్పెక్టర్ని

ఆ మాట వినేసరికి ఆపాదమస్తకం కంపించి పోయాడు బీమరాజు వంగి వంగి సలాములు చేశాడు సార్! మీ రెవరో తెలియక అబద్ధాలు చెప్పాను పొరపాటు చేశాను క్షమించండి సార్! అన్నాడు

ఆల్ రైట్ దీపాదేవి ఎక్కడుంది కోపాన్ని అణచుకుంటూ ప్రశ్నించాడు షా

లోపల ఉంది సార్

నాతో రా

షాను అనుసరించాడు బీమరాజు

ముందు విజిటర్స్ హాలు తర్వాత డైనింగ్‌హాలు దానికి అనుకుని బెడ్‌రూమ్ ఉంది

అక్కడి వస్తువులన్నీ నిశితంగా పరిశీలిస్తూ బెడ్ రూమ్ తలుపు తెరిచాడు షా

లోపలి దృశ్యాన్ని చూసేసరికి షాక్ తగిలినట్లని పించింది స్థాణువులా నిలబడి పోయాడు!

మరోసారి నిలువెల్లా ఒణికి పోయాడు బీమరాజు!!

ఆ పడక గదిలో -

కుర్చీలు సోఫాలు తలగళ్ళు ఫైల్సు చిందర వందరగా పడి ఉన్నాయి స్నో బాటిల్ సెంటు సీసాలు పౌడర్ టిన్ లిప్‌స్టిక్ నెయిల్ పాలిష్ చెల్లా చెదురుగా ఉన్నాయి ఎవరో యిద్దరు వ్యక్తులు పోరాడుకుని గదిలోని సామాన్లు ఒకరి మీద మరొకరు విసురుకున్నట్లుంది!

గది మధ్యలో డబుల్‌కాట్ పైన తెల్లటి దుప్పటి మీద రక్తపు మడుగులో పడి ఉంది- ఎమ్ ఎల్ ఎ దీపాదేవి!!!

(ఇంకా ఉంది)



గుళ్లో పెళ్లి



-ఎం. ఆర్. వి. సత్యనారాయణమూర్తి

హీరో హెూండా తారురోడ్డు మీ వేగంగా పరుగెడుతోంది

కొంచెం నెమ్మదిగా పోనీయ్ సుదీర్ అంది దమయంతి

అతని నడుము చుట్టూ చేం వేసి కూర్చున్న ఆమెకు లోలోప గర్వంగానే వున్నా పైకి అల చెప్పింది

మనం రెండెడ్ల బండిలో వెళితే అవత పురోహితుడు నెక్స్ట్ డ్యూటీ వుందంట వెళ్ళిపోతాడు అన్నాడు సుదీర్ మోటార్ సైకిల్ వేగ ఏమాత్రం తగ్గించకుండా

దమయంతి మదుర ఊహలలో తేలిపోతోంద ఇరవై అయిదేళ్ళుగా పెరిగిన ఈ శరీరంపైనా త పైనా కొద్ది నిముషాలకు సుదీర్‌కు సంపూర్ణ హక్కు లబిస్తుంది

హిందూదేశంలో వివాహ వ్యవస్థ చాల మహత్తరమైనది పెళ్ళి అవనివరకూ పుట్టింటిపై మమకారంతో వుండే ఆడపల్ల పెళ్ళయ్యాకా తనూ తన బర్తా ఎల్లలే సర్వస్వంగా మారిపోతుంది

దమయంతీ సుదీర్‌ల పరిచయం చాలా విచిత్రంగా జరిగింది

దమయంతి పత్రికలకు కథలు రాస్తూ వుంటుంది తన కథ తనే స్వయంగా పోస్ట్ చేస్తుంది అది ఆమె సెంటిమెంట్

ఆ రోజు ఆఫీసుకెళ్ళే ముందు పోస్టాఫీసుకెళ్ళి కవరు వెయిట్ వేయించి స్టాంపులు అంటించి జేబు రుమాలుతో అద్ది పోస్ట్ బాక్స్‌లో వేసి మెట్లు దిగుతుండగా మేడమ్ అంటూ సుధీర్ పిలిచాడు

ఒక్కసారి వెనుతిరిగి చూసింది తను అంతకు మునుపెన్నడూ చూడని వ్యక్తి ఆశ్చర్యపోయింది ఎందుకు ఎలుస్తున్నాడా అని

ఈ కర్చీఫ్ మీదేనాండీ ?

తన కర్చీఫ్ అతని చేతిలో ఓహ్ ఇందాకా స్టాంపులు అంటించాకా బల్లమీద మర్చిపోయింది తను

థాంక్స్ అని కర్చీఫ్ తీసుకొని ఆఫీసుకు వెళ్ళిపోయిందామె

తర్వాత సుధీర్ నాలుగైదుసార్లు తారసపడ్డా డామెకు అతని సుందర రూపం ప్లెజెంటు మేనర్సు ఆమెని అతని పట్ల అకర్షితురాల్ని చేసాయి మూడు నెలలు గడిచేసరికి ఇద్దరూ ఒకరిని విడిచి ఒకరు వుండలేని స్థితికి వచ్చారు

అతను ఏం ఉద్యోగం చేయడని వ్యాపారం మీద గడించడం వాళ్ళకు చాలా తేలికైన పని అనీ అతని మాటల ద్వారా గ్రహించిందామె

పెద్దవాళ్ళకు తెలియకుండా గుళ్లో పెళ్ళి చేసుకొందామని అతను చేసిన ప్రపోజల్‌కు ఆమె

అంగీకరించింది పెళ్ళైతే వాళ్ళ పెద్దలు మనసులు మారి ఇద్దరినీ ఆదరిస్తారని ఆమె నమ్మిక

అందుకే ఈ రోజు టౌనుకు పది మైళ్ళ దూరంలో వున్న ప్రసిద్ధమైన వేణుగోపాలస్వామి గుళ్ళో పెళ్ళి చేసుకోవాలనుకొంటున్నారు నిన్ననే వచ్చి అన్ని ఏర్పాట్లు చేసుకొని వెళ్ళారిద్దరూ

పెళ్ళయ్యాకా కాశ్మీర్‌లో సుధీర్‌తో తను గడపబోయే హనీమూన్ గురించి మధుర ఊహలతో తేలిపోతున్న దమయంతి మోటార్ సైకిల్ సడన్ బ్రేక్‌తో ఆగడంతో ఒక్కసారి వాస్తవంలోకి వచ్చింది

ఎదురుగా దేవాలయం!

గుడి మెట్ల మీదే ఆహ్వానం పలికాడు పురోహితుడు

గబ గబా లోపలికి వెళ్ళి కాళ్ళు కడుక్కొని పీటల మీదకూర్చున్నారిద్దరూ పురోహితుడు మంత్రాలు చదువుతున్నాడు ఆలయ పూజారి వెంకటాచార్యులు కన్యాదాతగా వ్యవహరిస్తున్నాడు వెంకటాచార్యులకు సంతానం లేదు దమయంతి ద్వారా తమ కోరిక నెరవేరుతున్నందులకు వెంకటాచార్య దంపతుల ఆనందానికి అంతులేదు

సుముహూర్తం సమీపించింది

ఇంక మంగళ సూత్రధారణ చేయాలి

దమయంతి సిగ్గుగా తల వంచుకొని వుంది ఎంత ఉద్యోగస్తురాలైనా ఆమె కూడా ఆడదే

తల్లి దండ్రీ లేని అనాధయైన తన పెళ్ళికి వెంకటాచార్య దంపతులు కన్యాదాతలుగా ముందుకు వచ్చారంటే తన అదృష్టమే ఆ సమయంలో బేలతనంతు లోనయ్యింది

ఇంకొక సెకెనుంటే మాంగల్యబంధం జరిగేదే

అప్పుడే ఎవరూ ఊహించని సంఘటన జరిగింది

ఒన్ మినిట్ సుధీర్‌కుమార్ అన్న పిలుపుకి వెనక్కి తిరిగి చూసాడు సుధీర్

వందన వం ద న

ఒక్కసారి అతని మొహం రక్తవిహీనమై పోయింది

బొంబాయిలో వేశ్యాగృహంలో అమ్మేసిన ఈమె ఎల్లా బయట పడిందా అని ఆశ్చర్యపోతున్నావు కదూ! నీ పని పట్టడానికి నేను తప్పించుకొని ఇక్కడకు వచ్చాను

వందన మాటలకు ప్రక్కన బాంబు పడినట్లుగా పీలయ్యింది దమయంతి అయోమయంగా సుధీర్ కేసి చూసింది

నువ్వెవరో నాకు తెలియదు ఎవర్ని చూసి ఎవరనుకొంటున్నావో బుకాయించి తాళి కట్టడానికి మరలా సంసిద్ధుడవుతున్నాడతను


మిస్టర్ సుధీర్


చిరపరిచితమైన ఆ గొంతు వినగానే ప్రక్కకు తిరిగి చూసాడతను

తన మొదటి భార్య సరోజ

ప్రక్కింటి కుర్రాడితో తిరుగుతోందని అపవాదు వేసి ఆమె నగలన్నీ తీసేసుకొని పుట్టింటికి పంపేశాడు మూడేళ్ళు గడిచాక ఆమెను ఇప్పుడు చూస్తున్నాడు అదీ ఇనస్పెక్టర్ యూనిఫాంలో

మిస్టర్ సుధీర్ సంపాదనా వ్యామోహంలో పడి నీ విలాసాలకై ఎందరో ఆడపిల్లల జీవితాలతో ఆడుకొన్నావు నీ సరదా తీర్చుకోవడం కోసం నా మీద అపవాదు వేసి నన్ను బయటకు గెంటేసావు తర్వాతైనా నువ్వు కుదురుగా వున్నావనుకొన్నాను కానీ నా కంటే దారుణంగా వందనను





వజ్రసంకల్పం నేపథ్యంలో

భూత ప్రేత పిశాచాల నుంచి రక్షించే రతనాలు, మాణిక్యాలు !!

వజ్ర, వైఢూర్యాలు, మణి, మాణిక్యాలు మన మనసులు దోచే సమ్మోహ దీపాలు కన్నులను మిరుమిట్లుగొలిపే మెరుపులీగర్ని విసిరే నిధినిక్షేపాలు సంపద చిహ్నాలుగా, సంస్కృతికి ప్రతిరూపాలుగా, సౌందర్య రూపాలుగా మానవలోకాన్ని మైమరపించే వజ్రవైఢూర్యాలకు 12,000 సంవత్సరాల చరిత్ర ఉందంటే మనమంతా ఆశ్చర్యపోతాం స్టేటస్‌కు గుర్తుగా వాడబడుచున్న ఈ వజ్రాలు మూఢనమ్మకాలకు ప్రతీకలుగా ప్రజల చేతులకుండే కడియాలలో పొదగబడుతుండేవి కొన్ని రకాల రాళ్ళు, వజ్రాలు, మణులు ధరిస్తే భూత, ప్రేత, పిశాచాలనుండి రక్షణ కలుగుతుందని, ఆరోగ్యం బాగుంటుందనే నమ్మకం ఇప్పటికీ ప్రజలలో ఉండటం మనం నిత్యం చూస్తూనే ఉంటాం

ఈజిప్టు వాసులు మొట్టమొదటిసారిగా వజ్రాలను కళారూపాలుగా గుర్తించారు ఇస్లాం అలంకరణకు వీటిని ఉపయోగించినట్లు తెలుస్తున్నది. అలెగ్జాండర్ వంటి రాజులు, పర్షియన్ షాల దండయాత్రలవల్ల ప్రపంచంలోని మారుమూలల్లో ఉండే ఆభరణాలు, రత్నాలు యూరప్‌ను చేరి ఈ కళకు అత్యున్నతస్థానం కలిగేలా అభివృద్ధి చెందిందని చెప్పవచ్చు

వజ్రాలకు 12,000 సంవత్సరాల చరిత్ర ఉన్నప్పటికీ వీటికి స్వర్ణయుగం ప్రారంభమయింది మాత్రం ప్రస్తుత 20వ శతాబ్దంలోనే క్రీ పూ 1500 సంవత్సరాలనాటి డిజైన్లు, క్రీ శ 500 సంవత్సరాలనాటి వజ్రాలు కలిపి మనకిష్టమైన నీటిలో సరికొత్త రూపాలుగా వీటిని తీర్చిదిద్దగల సాంకేతిక అభివృద్ధి మనకీ శతాబ్దిలో లభించింది ఈ శతాబ్దంలో జరిగిన పరిశోధన, ప్రచురింపబడ్డ పుస్తకాలు, పురావస్తు పరిశోధనలవల్ల వజ్రాలకు స్వర్ణయుగం వచ్చిందని చెప్పవచ్చు

అసలీ వజ్రాలు ఎక్కడనుండి వస్తాయనే ప్రశ్న మనలో చాలామందికి వచ్చి ఉండవచ్చు పూర్వం వీటి జన్మస్థలాలు అతిరహస్యంగా ఉండేవి ఆ కాలంలో కౌత్‌లో మణులు, చైనాలో నీలిరతనాలు, ఆఫ్రికాలో బంగారం ప్రజలకు దొరుకుతుండేవి ఈ కాలంలో ప్రతిచోట ఆకర్షణీయమైన అద్దాల షోకేసులలో వజ్రాలనమ్మే దుకాణాలుంటున్నాయి

శాతవాహన

వజ్ర సంకల్పం :

అడుగడుగునా ఉత్తేజం రేకెత్తించే వజ్రఖచిత సీరియల్ !



జూన్ 2 సంచికనుంచే ప్రారంభం !

గుట్టో పెళ్ళి

మోసగించావని ఇప్పుడే తెలుసుకొన్నాను చూ మిస్టర్ కొంత మందిని కొంత కాలం మోసగించగలవు ఎల్లకాలం అందరి మోసగించలేవు పదస్పెషన్‌కు

దమయంతికి ముబ్బుతెరలు ఒక్కసారి విడిపోయి సుదీర్ నిజస్వరూపం బయటపడింది

పారిపోదామని ప్రయత్నం చేసిన సుదీర్ దమయంతి కాలు అడ్డు పెట్టడంతో బోర్లాపడి పోయాడు అతని మాజీ భార్య అతని చేతులకు బేడీలు వేసి గుడి బయట వున్న జీప్‌లో తీసుకుపోయింది

ఉద్యోగస్తురాలు రచయిత్రి అయిన దమయంతిని పెళ్ళి చేసుకొని కొంత కాలం సుఖంగా కాలక్షేపం చేసి ఆమె వద్ద నున్న డబ్బంతా కాజేసి ఉడాయిద్దామని ప్లాన్ వేశారు సుధీర్

ఎప్పుడూ దినపత్రిక చదివే అలవాటు లేకపోవడమే అతనిని చట్టానికి పట్టిచ్చింది

దమయంతి వందన స్నేహితులు సుదీర్ వలన మోసగింపబడిన వందన అతికష్టం మీద బొంబాయి నుండి తప్పించుకొని వచ్చింది ఆ తర్వాత నర్స్ ట్రైనింగ్‌కు వెళ్ళి వైద్య వృత్తిలో శాంతి పొందుదామని నర్స్‌గా పని చేస్తోంది

సుదీర్ దమయంతితో పెళ్ళి విషయం చెప్పటానికి కొద్ది రోజుల ముందు తమ ప్రేమ విషయం వందనకు తెలుపుతూ సుదీర్ ఫొటో కూడా పంపింది దమయంతి ఇతనే ఆదర్శ వివాహం చేసుకోబోతున్నాడని వివరించింది

సుదీర్ ఫొటో చూసిన వందన చాలా కంగారు పడింది


ఈ దుర్మార్గుడి వలలో మరో అమాయకురాలు చిక్కుకోబోతోందని గ్రహించి ఒక ప్లాన్ వేసింది వందన

సుదీర్ ఫొటో పేపర్లో ప్రకటించి అతని వలన ఇంకా ఎవరైనా మోసపోయిన వారుంటే ఫలానా అడ్రస్‌కు రమ్మనమని దమయంతి అడ్రస్ యిచ్చింది

ఆ వార్త చూసిన సరోజ హుటాహుటిన అక్కడకు వచ్చేసింది భర్త నిరాదరణకు గురైన ఆమె పట్టుదలతో పోలీస్ ఆఫీసరుగా సెలక్టయ్యింది అమాయకులైన ఆడవాళ్ళకు తన లాగే అన్యాయం జరగకూడదని వాళ్ళను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతోనే ఆమె పోలీస్ ఆఫీసరుగా జాయినయ్యింది

ఒక మోసగాడి బారిన పడి తన జీవితం బుగ్గిపాలు కాకుండా రక్షించిన వందనకు ఎన్నిసార్లు కృతజ్ఞతలు చెప్పిందో దమయంతి అంతే లేదు

తమ చేతుల మీదుగా ఒక దుష్కార్యం జరగనందుకు పురోహితుడూ వెంకటాచార్య దంపతులు ఆనందించారు ●





హాయింద!

'నొప్పులు బాధలు తృటిలో సమసిపోగలవు'

ఎది ప్రకృతి దమైన ధాతువులు వుంశమనము చేకూర్చే లేపనముగా మ్మిళితము చేయ డాయి–అదే అమృతా న్ 90 వత్సరాలకు పైగా విశ్వాస చ డినది

తలనొప్పి వొళ్ళునొప్పి బెణుకు ఎదైనా అమృతా న్‌తో మృదువుగా మరనా చేయ డి మీరు తెలుసుకోగలిగేలోగానే నొప్పి పోయి దే

అమృతాంజన్

అమృతాంజన్ లిమిటెడ్

OBM 824 TG R

నవ్వా... నవ్వకపో!

బర్త ఏమే నీ గోల పడలేకుండా వున్నాను నీకు విడాకులిచ్చి మా ఆఫీసులో టైపిస్టు లతను పెండ్లి చేసుకుంటున్నాను

బార్య మంచి మాటన్నారు ఇప్పుడే నేను మీ ఆఫీసర్ని పెళ్ళి చేసుకొస్తున్నాను రేపట్నించి మీ రిద్దరూ ఆఫీసుకు రానక్కరలేదు

బర్త ఆ ?!

* * * * * *

ఏమే! ఇల్లు సరిగా ఊడవడం రాదా? పని మనిష మీద విసుక్కుంది పార్వతమ్మ


అమ్మగారూ నన్నంటే కుదరదు అయ్యగారు నన్ను సరిగా ఊడవనిస్తేగా అంటూ వాపోయింది పని మనిషి

–ఓలేటి తిరుమలరావు

బర్త తాయారూ! నువ్వు నిన్న చేసిన మైసూర్‌పాక్ ముక్కలు నాలుగు క్యారేజిలో సర్దియియ్యి మా స్టాఫ్‌కి పంచి పెడతాను

బార్య నేను చేసిన మైసూర్‌పాక్ అంత రుచిగా వుందా?

బర్త నా బొంద అదేమీ కాదు మా స్టాఫ్ అంతా పేపర్ వెయిట్స్ కావాలని రెండు వారాల నుండి ఒకటే గొడవ చేస్తున్నారు



సుబ్బారావ్ అదేమిటి అప్పారావు ఒంటినిండా కట్లేమిటి? ఏమైనా యాక్సిడెంటా?

గోపాలం అదేం కాదు వాడు ఇంటర్వ్యూ బోర్డు మెంబరు కదా! మొన్న పెళ్ళి చూపులకి వెళ్ళి అలవాటు ప్రకారం అమ్మాయిని అన్ని ప్రశ్నలు అడిగి ఆఖరుగా ఎక్స్‌పీరియన్స్ వుందా అని అడిగాడట అంతే

–ఎం ఎస్ సింహం

ఆఫీసర్ ఉదయం ఆఫీసుకు గంట ఆలస్యంగా వచ్చావు ఇప్పుడేమో ఒక గంట ముందుగానే యింటి కెళుతున్నావు అసలేమిటి నీ ఉద్దేశ్యం

గుమాస్తా ఏమీలేదు సార్! రెండుసార్లు ఆలస్యం చేయడం యిష్టం లేక


* * * * * *

ఏమోయ్ రాజూ! నీ చదువు ఎలా సాగుతోంది అడిగారు మాస్టారు

ఏమోనండి నేనెప్పుడూ ఆగి చూడలేదు మరి! చెప్పాడు రవీమని రాజు

–ఎస్ శ్రీనివాసమూర్తి

దర్మం చేయండమ్మా చచ్చి నీ కడుపున పుడతాను అన్నాడు బిచ్చగాడు



నేను ట్యూబెక్టమీ చేయించుకున్నాను బాబూ అంది సిగ్గుగా వెంకమ్మ

– పద్మశ్రీ

బర్త ఏమే కూర యింత దరిద్రంగా వండి తగలడ్డావేం?

బార్య అలా గొంతు చించుకోకపోతే కూర మీరే వండి తగలడొచ్చుగా!!?

–దగాని సుద

ఉద్యోగం కోసం ఇంటర్వ్యూ కొచ్చిన యిద్దరు నిరుద్యోగులు యిలా మాట్లాడుకుంటున్నారు–

మొదటి నిరుద్యోగి ఈ ఆఫీస్‌లో ఎక్కువగా వికలాంగులకే ఉద్యోగాలిస్తారని అనుకుంటున్నారు ఎందుకు బ్రదర్?

రెండవ నిరుద్యోగి ఈ ఆఫీసులో అన్నీ సరిగా వున్న వాళ్ళు ఎక్కువగా పని చేయరని!

–వి నిర్మలా ప్రియదర్శిని

మా సంస్థలో నీకు పని దొరకాలంటే పది సంవత్సరాల అనుబవం వుండాలి? వెంకట్‌తో అన్నాడు మేనేజరు

పది సంవత్సరాల అనుబవం మాత్రమే కాదు యిరవై సంస్థలతో గెంటించుకున్న అనుభవం కూడా వుంది అని నాలిక్కరుచుకున్నాడు వెంకట్

– బుధ

మనం – మన ఆరోగ్యం

ప్ర డాక్టరు గారూ! గ్రహణం సమయంలో గర్భవతులు బయటకు వచ్చి గ్రహణం చూసినా లేక బయట తిరిగినా పుట్టే బిడ్డలకి అంగవైకల్యం వస్తుందని అనుకుంటారు దానిని గురించి మీరు ఏమి చెబుతారు?

జ ముఖ్యంగా మన దేశంలోను అందులోను హిందువులలో గ్రహణం గురించి వున్న మూడ నమ్మకం ఇది హిందూ స్త్రీలు గర్భవతులుగా వున్నపుడు గ్రహణం సమయంలో బయట తిరిగినా కూరగాయలు తరిగినా కడుపులోని బిడ్డకి అంగ వైకల్యం వస్తుందని బావిస్తారు కొందరు ఈ మూడనమ్మకాన్ని శాస్త్రీయంగా సమర్థించడానికి ప్రయత్నిస్తూ ఉంటారు గ్రహణం సమయంలో అల్ట్రా వైలట్ కిరణాలు వెలువడతాయని అవి పిండంపై చెడు ఫలితాలను కలుగ జేస్తాయని నిజానికి సూర్య కిరణాలలో ఎప్పుడూ అల్ట్రా వైలట్ కిరణాలు ఉంటాయి అవి ప్రత్యేకంగా గ్రహణం సమయంలో ఎక్కువ అవడం గాని లేక పిండం మీద చెడు ఫలితాలను కలుగ జేయడం గాని జరగవు గ్రహణం గురించి ముఖ్యంగా మన దేశంలో ఈ మూడనమ్మకం వుంది ఇతర దేశాలలో గాని లేక ఇతర మతస్థులలో గాని ఈ మూడ నమ్మకం కనిపించదు వారు గ్రహణం సమయంలో కూడా పనులు చేసుకుంటారు వారికి పుట్టిన బిడ్డల మీద ఎటువంటి దుష్ఫలితాలు కనపడవు అందుచేత అంగ వైకల్యం కలగడానికి ఇతర కారణాలు ఉన్నాయి కాని గ్రహణం కాదు

ప్ర స్త్రీలు తెల్లబట్ట అయితే చాలు బయపడతారు నిజంగా అది అంత ప్రమాదకరమైన వ్యాది అంటారా?

జ స్త్రీలలో తెల్లబట్ట అనేది రెండు రకాలుగా అవుతుంది ఒకటి– గర్భకోశానికి ఏ వ్యాది వచ్చినా సాధారణంగా తెల్లబట్ట అవుతూ వుంటుంది గర్భాశయ కంఠానికి పూతగాని పుండుగాని ఏర్పడినా, గర్భాశయ కంఠానికి క్యాన్సర్ వచ్చినా గనేరియా వ్యాది వచ్చినా ట్రికిమోనస్ వ్యాధి వచ్చినా కూడా తెల్లబట్ట అవుతుంది తెల్ల బట్ట అవడం అనేది కేవలం గర్భకోశానికి వ్యాధి వస్తేనే అవడం కాదు యోని మార్గంలో వ్యాధి వచ్చినా అండం ప్రయాణించే ట్యూబులకి వ్యాధి వచ్చినా తెల్లబట్ట అవుతుంది

రెండవది– తెల్లబట్ట అయిన ప్రతి కేసులోను గర్భకోశంలో వ్యాధి వుండి తీరాలని లేదు కొన్ని సందర్భాలలో వ్యాది లేకుండానే తెల్లబట్ట అవుతూ వుంటుంది సాధారణంగా స్త్రీ రజస్వల అయ్యే ముందు రోజులలోను గర్భవతిగా వున్నప్పుడు అండం విడుదల అయ్యే రోజులలోను తెల్లబట్ట

కొన్ని స్త్రీల వ్యాధులు

— డా॥ జి. మారు

ప్రముఖ స్వాతంత్ర్యోద్యమ నాయకులు శ్రీ గోరా కుమార్తె అయిన డాక్టర్ జి. మారు గుంటూరు వైద్య కళాశాల నుంచి డాక్టర్ పట్టా పొందారు. ఢిల్లీలోని ఇరుయిన్ ఆస్పత్రిలో ఒక సంవత్సరం పాటు రెసిడెన్సీగా పని చేసిన ఈమె తమ సోదరుడు డాక్టరు జి. సమరంతో కలిసి విజయవాడలో ప్రాక్టీసు చేస్తున్నారు. అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఈమె పాల్గొని సేవ చేశారు.



అవుతుంది. ఇలా– తెల్లబట్ట అవడం వ్యాధి కాదు. ఇటువంటి పరిస్థితిని ఫిజియోలాజికల్ ల్యూకోర్హియా అని అంటారు. అందుచేత తెల్లబట్ట అవగానే భయపడకుండా డాక్టరు చేత పరీక్ష చేయించుకొని, అసలు కారణాన్ని తెలుసుకోవడం మంచిది.

ప్ర: కొంత మంది గర్భకోశంలో గడ్డలు వచ్చాయని అంటారు గదా! అవి ఎప్పుడు వస్తాయి? గడ్డలు వున్నాయని స్త్రీలు తెలుసుకోవడం ఎలా?

జ: గర్భాశయానికి వచ్చే గడ్డలనే ఫైబ్రాయిడ్స్ అంటారు. ఇవి 35–45 సం. రాల వయసు గల స్త్రీలలో ఎక్కువ. అరుదుగా 16 నుండి 20 సంవత్సరాల స్త్రీలలో కనబడతాయి. ఈ గడ్డలు చాలా చిన్న సైజు నుండి పెద్ద సైజు వరకు ఉంటాయి. ఈ గడ్డలు వున్న వారిలో అధికంగా రక్తస్రావం అవడం, లేదా ఎక్కువ రోజుల పాటు రక్తస్రావం అవడం జరుగుతుంది. కొంత మంది స్త్రీలలో ఒకే నెలలో అనేకసార్లు రక్తస్రావం కనబడుతుంది. కొంత మందికి పెద్ద గడ్డ అయితే ఒత్తిడి వలన బాధగా వుంటుంది. ఇప్పటి రోజులలో బహిష్టులలో ఏ తేడా వున్నా అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేసి వెంటనే తెలుసుకోవచ్చును.

ప్ర: తల్లిపాలు చాలా శ్రేష్టమైనవి అంటారు కదా! అవి పిల్లలకి ఏ వయసు వరకు ఇవ్వవచ్చు అంటారు?

జ: తల్లిపాలల్లో యితర పాలకంటే మాంసకృతులు, పిండి పదార్థం, క్రొవ్వు పదార్థం, ఖనిజ లవణాలు, విటమిన్లు ఎక్కువగా ఉండటమే కాకుండా, సమపాళ్ళలో వుంటాయి. తల్లిపాల ద్వారా బిడ్డకి కొన్ని యాంటీ- బాడియస్ అందుతాయి. వాటివల్ల బిడ్డకి రోగ నిరోధక శక్తి పెరుగు తుంది. కాన్పు అయిన రెండు రోజులలో తల్లికి పసుపు పచ్చని రంగులో పాలు పడతాయి. ఈ పాలని కొలోస్ట్రమ్ అంటారు. ఈ కొలోస్ట్రమ్ పిల్లలకి చాలా మంచిది. ఇందులో కరోటన్, విటమిన్ 'ఏ' ఎక్కువగా ఉంటాయి. ఈ కొలోస్ట్రమ్ యొక్క ఆహార విలువ చాలా ఎక్కువ. పిల్లల ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఈ విషయం తెలియక చాలా మంది తల్లులు ఈ మొదటి పాలని పిండి పారపోస్తారు. పిల్లలకి ఇస్తే జబ్బు చేస్తుందని వారి అభిప్రాయం. తల్లిపాలు కనీసం ఆరు నెలలు వరకు ఇవ్వడం మంచిది. 6 నెలలు నుండి ఇతర ఆహారం ఇవ్వవచ్చును. పాలు బాగా వున్న వారు ఒక సంవత్సరం వరకు ఇచ్చి తరువాత తల్లిపాలు మాన్పించడం మంచిది. ఒక సంవత్సరం తరువాత తల్లిపాలు చాలక, బయటి ఆహారం బిడ్డ తీసుకోక బిడ్డ ఎదుగుదల తగ్గుతుంది.

ప్ర: పిల్లలు లేకుండా ట్యూబెక్టమీ ఆపరేషను చేయించుకొంటే తరువాత చాలా రకరకాలైన బాధలు వస్తాయని అనుకొంటారు, అది ఎంతవరకు నిజం అంటారు?

జ: అసలు ట్యూబెక్టమీ ఆపరేషన్ వలన ఏ రకమైన బాధ వుండదు. ఈ ఆపరేషన్ వలన కడుపులోని ప్రేగులు దెబ్బ తినడం గాని, కడుపు పైభాగం బలహీనం చెందడం గాని ఏమీ జరగదు. అసలు ట్యూబెక్టమీ ఆపరేషనులో కడుపు మీద ఒకటి, రెండు అంగుళాలు కోసి అందులో నుండి గర్భాశయానికి రెండు వైపులా వుండే ట్యూబులు మాత్రమే బయటికి తీసి కత్తిరించి, ముడివేయడం జరుగుతుంది. ప్రతి వ్యక్తికీ అప్పుడప్పుడు ఏదో ఒక బాధ కలగడం సహజం, కాని విచారించ వలసిన విషయం ఏమిటంటే, ఈ ఆపరేషన్ చేయించుకొన్న తరువాత ఏ బాధ వచ్చినా అంతా దానివల్లనేనని భావిస్తారు. సాధారణంగా తల్లులందరికీ కాన్పుల వల్ల వెన్ను దగ్గర కండరాలు బిగువు సడలి నడుమునొప్పి అని పిస్తుంది. ఆ నడుం నొప్పిని మామూలుగా అయితే కాన్పులు అవడం వల్ల బలహీనపడి వచ్చిందని సరిపెట్టు కుంటారు. దీని గురించి పెద్దగా పట్టించు కోరు. అదే ట్యూబెక్టమీ చేయించుకొన్నట్లయితే ఆ నడుం నొప్పి ఆపరేషన్‌కు ఆపాదిస్తారు. అసలు కారణాన్ని ఆలోచించరు. కొంత మంది ట్యూబెక్టమీ చేయించుకుంటే బిడ్డ సంచి దెబ్బ తిని, పుండుగా అయి, పెద్ద ఆపరేషను చేసి గర్భసంచినే తీసి వేయవలసి వస్తుందని అనుకుంటారు. ఇవి అన్నీ ట్యూబెక్టమీ గురించి వున్న పొరపాటు అభిప్రాయాలేను. ట్యూబెక్టమీ ఆపరేషన్ వలన ఎటువంటి బాధలు వుండవు.


ప్ర: పుట్టుకతో గర్భకోశ సంచి లేకుండా ఉండటానికి అవకాశం ఉందా? అలాంటి వారికి ఏ ఇబ్బందులు ఉంటాయి.

జ: తల్లి గర్భంలో బిడ్డగా తయారు అయ్యేటప్పుడు రకరకాలైన అంగవైకల్యాలు ఏర్పడవచ్చును. కొంత మందికి పుట్టుకలోనే కొన్ని అవయవాలు వుండవు. అలాగనే కొంత మంది పిల్లలకి గర్భ సంచి ఉండదు. వారికి రెండు ప్రక్కల ఉండే అండాలు అందరిలాగే వుంటాయి. అందుచేత బయటికి అందరి ఆడవాళ్ళలాగ చూడడానికి ఏమీ తేడా తెలియదు. గర్భసంచి లేకపోవడం వలన బహిష్టులు రావు. పిల్లలు పుట్టడానికి అవకాశం వుండదు. గర్భసంచి లేని వారు మామూలుగా పెండ్లి చేసుకోవచ్చును.

ఇంటర్వ్యూ: హిప్నటిస్టు టి. ఎస్. రావ్



సినిమా...సినిమా




నందమూరి బాలకృష్ణ, సుహాసిని

శత్రు- పూనమ్

హిందీ చలన చిత్ర సీమలో నటీ నటుల సంబంధాలు ఎంత గొలుపుతుంటాయి. ఒక వైపు చెట్టాపట్టాలేసుకు తిరుగుతూనే మరో వైపు 'ఆ' సంబంధా లేమీ లేవని బుకాయిస్తుంటారు. అదిగో ఆ కోవకే చెందుతాడట శత్రుఘ్న సిన్హా.

పూనమ్‌తో తనకున్న సంబంధాలు ఉద్రేకపూరితమైనవేమీ కాదని, తమ సంబంధాన్ని అంత తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం లేదని, ఈ సంబంధాలు తమ కుటుంబంలో ఏవిధమైన అశాంతిని కలుగజేయవని అంటున్నాడట సిన్హా. మరి ఏ రకమైన సంబంధమో ఆ పరమాత్ముడికే తెలియాలి.

షూటింగ్‌లకు ఆలస్యంగా వస్తాడని పేరుబడిన శత్రుఘన్ ఖాట్మండులో ఇర్ఫాన్‌ఖాన్ నిర్మించే 'జఖం' చిత్రం



షూటింగ్‌లో 12 గంటలపాటు అవిశ్రాంతంగా పాల్గొన్నాడట. ఏందయ్యా ఈ విడ్డూరమంటే... అతిథి నటిగా నటిస్తున్న మాధవి పుణ్యమే నంటున్నారట. ఇదేం కనెక్షనో మరి!

—తిలక్

ఎం. వి. రఘు దర్శకత్వంలో "ఆర్తనాదం"

"ఒక సినిమా షూటింగ్ యూనిట్ చుట్టూ జరిగే కథ. ఆ యూనిట్‌లో ఒక పాత్ర హతమార్చబడుతుంది. ఆ హత్య పరిశోధన ప్రధాన ఇతివృత్తం. క్రయిమ్, సస్పెన్స్, మిస్టరీతో కూడిన థ్రిల్లర్. ఈ చిత్రంలో చాలా మంది పాత్రధారులకు వాళ్ల అసలు పేర్లే ఉండడం మరో విశేషం. రాజశేఖర్ సబ్‌ఇన్‌స్పెక్టర్. చంద్రమోహన్ సినిమా హీరో. సీత సినిమా హీరోయిన్. ప్రసాద్‌బాబు నిర్మాత. ఈయన తమ్ముడు రాఘవ, బ్రహ్మానందం దర్శకుడు మల్లికార్జునరావు ప్రొడక్షన్ మేనేజర్ ప్రసన్నకుమార్ ఛాయాగ్రాహకుడు. 'ఆహుతి' ప్రసాద్, అరుణ్‌కుమార్, సత్తిబాబు, ఆలీ, చిదంబరం, వాసు, విజయ లలిత, గీత, సుధ, అరుణకుమారి ఇతర పాత్రధారులు.' అన్నారు ఎం. వి. రఘు. ఈయన స్క్రీన్‌ప్లే ఛాయ, దర్శకత్వంలో కె. ఎస్. రామారావు సమర్పించే ప్రమోద ఆర్ట్స్ ఫిలిమ్స్ "ఆర్తనాదం" చిత్రానికి నడిమింటి నరసింగరావు సంభాషణల కర్త. హంసలేఖ స్వరకల్పనలో వేటూరి, సీతారామశాస్త్రి గీతాలు రాశారు. అరుణ్ గౌడగాంక్వర్ శిల్పం. శివశంకర్ నృత్యాలు. సాహుల్ సాహసాలు, కాపుగంటి రాజేంద్ర సంయుక్త దర్శకత్వం. కె. హనుమంతరెడ్డి సహకార దర్శకత్వం. సాయి ప్రొడక్షన్, అనిల్ మల్నాడ్ కూర్పుతో కె. వెనక్కి నిర్మాత.



గగ్గజ నిమ్మపండు

మామూలుగా పెద్ద నిమ్మ పండుని గజ నిమ్మపండు అంటారు. కాని యీ నిమ్మ పండు గుమ్మడి కాయంతుంది. దీన్ని గగ్గజ నిమ్మపండు అందామా??– అమెరికాలో ఒక రైతు పండించిన గజనిమ్మ పండు ప్రపంచ రికార్డుని యింత కాలం పట్టుకొని వుంది కాని యీ మధ్యనే లండన్‌లోని లొక్స్టామీ వ్యవసాయ విశ్వ విద్యాలయ క్షేత్రంలో, అన్నే మెన్నినికా అనే పరిశోధకురాలు, నిమ్మ చెట్టును పెంచడంలో అసాధారణ ప్రజ్ఞ కనబరిచింది.ప్రక్క చిత్రంలో వున్న "నిమ్మపండు" ఆమె కష్టఫలితం. ఏడాదిపాటు యీ ప్రయత్నంలోనే గడిపిందామె. ఈ యమా నిమ్మపండు బరువు నాలుగు కిలోల 800

గ్రాములు. (అంటే అయిదు కిలోలు యించుమించు) దీని కైవారం 80 సెంటి మీటర్‌లు. ఈ ఏడాది ఎండలు కొంచెం తక్కువగా వున్నాయి. మామూలుకన్నా ఎక్కువ ఎరువులు వేసి– చాలా జాగ్రత్తగా పెంచడం తప్ప– వేరే మందులు మహిమలు ఏమీ యీ పండు కోసం ప్రయోగించలేదు అన్నారామె. ధరణికి గిరి భారమా?? గిరికి తరువు భారమా? తరువుకి కాయభారమా? అన్న పాట వొకటి వుంది–. – కాని యీ కాయ చెట్టుకి భారమై పోయింది. దాంతో అది తెగి పోకుండా పైకి "సపోర్టు"లు కట్టిపెట్టాల్సి వచ్చింది! ★★★



సినిమా

"శృంగార యాత్ర"

"జీవన యాత్రలోని రసవత్తరమైన దశ– ప్రేమ శృంగారాల మాధుర్యాన్ని రమ్యంగా చిత్రిస్తూ, స్త్రీతత్వాన్ని, శృంగార మనస్తత్వాన్ని కొత్త కోణంలో చూపే ఇతివృత్తం. అందిన స్వర్గం అందినట్టే చెయిజారిపోయిన సూపర్ స్టార్ పాత్రను 'వైశాలి' చిత్రంలో ఋష్య శృంగుడుగా నటించిన సంజయ్ మిత్ర ధరిస్తాడు. ఈయన సరసన ఇద్దరు శృంగార నాయికలుంటారు. జూలై 10 నుంచి ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది.' అన్నారు డాక్టర్ ఎ. రఘునాధరెడ్డి, ఈయన కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వంలో ఎ. శరణ్యారెడ్డి నిర్మించే ప్రేమ చిత్ర వారి "శృంగార యాత్ర" చిత్రానికి బి. కె. ఈశ్వర్ సంభాషణలు. ఎల్. వైద్యనాధన్ సంగీతం, మధు అంభట్ ఛాయ, కృష్ణమూర్తి శిల్పం, కరుణానిధి కూర్పుతో ఎ. జగన్మోహనరెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.

"భక్త కబీర్‌దాస్"లో దాసానుదాసురాలు

సీమా (శుభ) వాకిలి తుడుస్తూ "ఈ సంసారమెలా గట్టెక్కుతుందో ఆ ఖుదాకే తెలియాలి అన్నట్టు– సంసారం ఎక్కడుంది? దాని దారంట అది పోయింది. వీడి తరహా వీడిది. ఇంటికొచ్చే బోడి సన్యాసులందరికీ వంట చేయమంటాడు. ఫకీరులైతే ఫరవాలేదు. దరివీసులైతే తఖరార్‌లేదు. మతం కాని మతం వాళ్ళను మస్తుగా మేపాలట? ఎక్కడ్నుంచి వస్తాయి వస్తువులు?" అని గొణుక్కుంటూండగా "ఎందుకు రావు?" అన్న కమ్మని కంఠం వినిపించి, తల ఎత్తి చూసింది.

గంపల్లో కొందరు సేవకులు కాయగూరలు, ధాన్యాలు తీసుకువచ్చి అరుగు మీద పెట్టారు. వారి ముందు నిలుచోనున్న రంజని (చాముండేశ్వరి) " కలిసి వచ్చే వేళకు అన్ని దినుసులూ నడిచి వస్తాయి" అంది.

సీమా నిర్ఘాంత పోతూ, "ఎవరమ్మా నువ్వు?" అంది.

"కబీరుదాసుగారికి కావలసిన దాన్ని. కావాలని వచ్చాను.. రాజదర్బారులో పూర్వం నాట్యం చేసేదాన్ని. ఇప్పుడు అన్నీ మానుకున్నాను."

"ఏం? ఎందుకు?"

"రాజు స్వయంగా రాజ్యం ఇస్తానంటే, మీ అబ్బాయిగారు వద్దనలేదా? కొన్ని త్యాగాలు కొందరు చెయ్యాలి."

"నా కొడుక్కి సరిపోయే దానిలాగే ఉన్నావ్ . మా వాడు ఆ పొగరుబోతుని కాక నీలాంటిదాన్ని చేసుకున్నా బాగుండేది."

"మీ కోడలినయ్యే భాగ్యం నా కెక్కడుంది? మీ సేవ, వారి సేవ చేసుకుంటూ ఉంటే చాలు."

ఇంతలో బయట నుండి "ఏమయ్యోవ్, కబీర్‌దాసూ! కడుపునిండా తిండి పెడతాను, రమ్మన్నావుగా?" అన్న కేకలు వినిపించాయి.

రంజని వాళ్ళందరికీ ధాన్యాలు, పళ్ళు దానం చేసింది. ఇంతలో కబీర్‌దాస్ (విజయచందర్) వచ్చాడు. "ఏమిటిదంతా?" అంటూ రంజని దగ్గరగా వచ్చి, "నిన్నెక్కడో చూసినట్టుందే! ఎవరు నువ్వు?" అన్నాడు.

"పూర్వ రాజనర్తకిని. ఇప్పుడు మీ శిష్యురాల్ని."

"ఇవన్నీ ఎందుకు తెచ్చావ్?"

"సత్పురుషులను చూడ్డానికి రిక్తహస్తాలతో రాకూడదు కదా? అప్పుడప్పుడు వచ్చి మిమ్మల్ని సేవించుకోవచ్చా?"


"ఊఁ"

సంతృప్తితో వెళ్ళిపోతున్న రంజనివైపే చూస్తూండి పోయాడు కబీర్.

పోకల కృష్ణమూర్తి నిర్మించే సాయిబాబా ఆర్ట్ మూవీస్ "భక్త కబీర్‌దాస్" చిత్రానికి ఎ. వి. రాజు దర్శకుడు.

"ఖైదీ నెంబర్ 79" త్వరలో

"ఈ చిత్రంలో ఒక కొత్త రాధను చూస్తారు. తన పాత్రను అవలీలగా పోషించడమే కాక ఎంతో గ్లామరస్‌గా నటించింది" అన్నారు కోరుకొండ వరహాలరావు. ఈయన సమర్పించే సత్య ఆర్ట్ క్రియేషన్స్ "ఖైదీ నెంబర్ 79"లో శివాజీ గణేశన్,




"ఖైదీ నెంబర్ 79"లో రాధ

సత్యరాజ్, ప్రతాప్ పోతన్, రమ్యకృష్ణ, ప్రమీల నటించారు. రాజశ్రీ– సూర్యశ్రీ రచన, ఇళయరాజా సంగీతం, రాజరాజన్ ఛాయ, కొమ్మోజు సత్తిబాబు ప్రొడక్షన్, కె. ప్రభాకరరావు నిర్వహణతో ఎ. బాలకృష్ణ, బి. సురేందర్ నిర్మించిన ఈ రసవత్తరమైన చిత్రానికి మణివణ్ణన్ దర్శకుడు జూన్ విడుదల.

–జి.వి.జి.


ఇప్పుడు సెరిలాక్®
కాయగూరల మంచితనంతో బాటు
Nestlé
Cerelac
instant milk cereal
Wheat-Vegetable
Already contains milk just add to water
మీ పాపాయికి సెరిలాక్ లాభాన్ని అందించడానికి మరొక మార్గం
ఇదిగో, కేరట్‌లు, టొమేటోల మంచితనం చేర్చబడిన కొత్త సెరిలాక్ వెజిటబుల్. మీ బాబు కొత్త రుచులను అలవరుచుకుంటున్నప్పుడు మీరు అతని ఆహారంలో వైవిధ్యం చేర్చేందుకు.
సెరిలాక్ వెజిటబుల్‌కి సెరిలాక్ లాభాలన్నీ కూడా ఉన్నాయి–ప్రతిసారి తినిపించేప్పుడు పరిపూర్ణమైన పోషక శక్తి, చక్కటి రుచి, క్షణాలలో తయారుకావడం.
4 నెలల నుంచి మీ పాపాయికి పాలు త్రాగించడంతో బాటు, ఘన ఆహారం కూడా అవసరం ఉంటుంది. అతనికి సెరిలాక్ లాభాన్ని అందించండి. 4 నెలల నుంచి సెరిలాక్ వీట్ ఇవ్వటంతో మొదలుపెట్టండి. 6 నెలలు వచ్చిన తరువాత మీ పాపాయికి కొత్త సెరిలాక్ వెజిటబుల్, లేదా సెరిలాక్ ఆపిల్ లేదా సెరిలాక్ ఆరంజ్ ఇవ్వండి–మీకు ఏది నచ్చితే అది.
పరిశుభ్రంగా తయారుచేయడానికి, మీ పాపాయికి సమతూకంలో పోషకాహారం సమకూర్చేందుకు, దయచేసి, డబ్బా మీద ఉన్న సూచనలను జాగ్రత్తగా అనుసరించండి.
Nestlé Cerelac instant milk cereal Wheat-Apple
Nestlé Cerelac instant milk cereal Wheat
Nestlé Cerelac instant milk cereal Wheat-Orange
సెరిలాక్ రక్షణ: పోషకాహారంతో పరిపూర్ణం-ఎంతో రుచికరం
Nestlé
RK SWAMY/FSL/5463 TEL

స్వాస్ మింట్స్



అమృతాంజన్ లిమిటెడ్
వారి మరొక గొప్ప తయారి

Amrutanjan Limited



అట్లూరి పూర్ణచంద్రరావు తమిళ, హిందీ చిత్రాలు

[illegible]

తమిళంలో ఉషాకిరణ్‌తో ఆగస్టులో ప్రారంభించిన చిత్రానికి ఎస్. పి. ముత్తురామన్ దర్శకుడు.

రవిచంద్ర దర్శకత్వంలో వెంకటేష్

[illegible]

చిరంజీవి, రవి రాజాలతో స్వంత ఆర్ట్స్ చిత్రం

[illegible]

సీరియల్

ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?

కె. గోదావరి శర్మ

(గత సంచిక తరువాయి)

సాయంకాలం ప్రసాద్ వచ్చి ఉత్తరం చూసి చాలా నొచ్చుకున్నాడు మిత్రుడి మనసు మెత్తదనం ఎరిగినవాడు కాబట్టి తగిన ఓదార్పు మాటలు చెప్పేడు కాని హృదయం మీద బరువు అలా తగదు కాలక్రమేణా అది మంచులా కరగాలి

రెండు రోజులపాటు శైలజ ప్రసక్తి ఎత్తలేదు కృష్ణ మూడ్ బాగులేక పోవడం గమనించి కాని తప్పదు ఎప్పటికైనా ఏదో ఒక జవాబు రాయకపోతే బావుండదు వాళ్ళు ముఖ్యంగా ఆ అమ్మాయి ఆతృతగా ఎదురు చూస్తూంటుంది

సమయం చూసి కృష్ణని కదిపాడు

మనం ఖమ్మం ఏదో ఒక జవాబు రాయాలి అని కృష్ణ నిస్సహాయంగా చూశాడు

నాకిప్పుడేమీ బుర్ర పని చెయ్యడం లేదు అసలు ఏ విషయమూ ఆసక్తి కలిగించడం లేదు కొన్నాళ్ళు ప్రశాంతంగా ఉండే మార్గం ఏదైనా చూడు నీకు పుణ్యం ఉంటుంది అన్నాడు

అయితే నేను చెప్పినట్టు శైలజకి ఆఖరి ఉత్తరం రాసెయ్ అన్నాడు ప్రసాద్

అంతేనా? అన్నాడు కృష్ణ తప్పదా అన్నట్టు

నేను చెప్తాను ఆ అమ్మాయి అపెండ్ అవకుండా నువ్వు గిల్టీగా ఫీల్ అవాల్సిన అవసరం లేకుండా రాద్దాం తప్పదు ఇప్పుడు పాజిటివ్‌గా రిప్లై రాస్తే వెంటనే వచ్చే పరిస్థితుల్ని ఎదుర్కోవడానికి మనం సిద్ధంగా లేం అది తప్పించుకోవడానికి ఇదొక్కటే మార్గం మర్యాదగా నేర్పుగా ఈ అధ్యాయం ముగించేద్దాం నష్టం ఏమీ లేదు అన్నాడు ప్రసాద్ దృఢంగా

* * *

రాత్రి కృష్ణ ఉత్తరం చిత్తు ప్రతి తయారు చేశాడు ప్రసాద్ సహాయంతో

శైలజగారికి

ఉత్తరం ఆలస్యంగా రాస్తున్నందుకు క్షమించండి ఈ ఆలస్యం అకారణం కాదు ఇన్నాళ్ళూ ఆలోచిస్తూ ఏ విషయమూ తేల్చుకోలేక రాయలేదు ఎంత తరచినా ఏమీ తేలలేదు నా గుండె మంచినీటి పాత్రలాంటిదేమో! ఎంత చిలికినా ఏమీ రాదు మథనం ఎంత ఉధృతంగా జరిగినా! మీలాంటి పాల మనసున్న వాళ్ళకయితే బహుశా కొంచెం చిలికితే అమృతమో హాలాహలమో వచ్చేస్తాయేమో!

మీ ఆదరణ మీరు పెట్టిన భోజనం మాకు చాలా నచ్చాయి నా తరఫున మా మిత్రుడు ప్రసాద్ తరఫున థాంక్స్ ఇక మీరు కాదనడానికి కారణం లేదు కాని ఎందుకో ఔననలేకపోతున్నాను

నచ్చడానికీ అర్హతలకీ ఏమీ సంబంధం లేదు నేను ఆశించినది ఎక్కువా కాదు మీరు అంతకంటె తక్కువా కాదు కాని ఎందుకో ఎక్కడో అపశృతి ఉన్నదనిపిస్తూంది కొన్ని భావాలు మనసుకి తెలుస్తాయి గాని మాటల్లో చెప్పలేం మన వైరుధ్యం కూడా ఇలాంటిదేనేమో! ఇనుముని ఆకర్షించమని అయస్కాంతానికి చెప్పాలా? మీరు బంగారం ఏమో నాచేత ఆకర్షితులు కాలేదు

నేను ఇలా రాయడం మీరు అవమానంగా తలచరని ఆశిస్తాను మనం ఒకటయ్యే యోగం ఉంటే మనం కలిసినప్పుడు అంత జడంగా మిగిలిపోదు నా హృదయం నాకు తెలుసు ఈ ఉత్తరం మిమ్మల్ని బాధిస్తుందేమో! కాని ఏం చెయ్యను మన్నించమని అడగడం తప్ప! సంపూర్ణంగా ఇష్టపడనప్పుడు మొహమాటపడి ప్రయోజనం లేదు కదా! నేను మొదటినుండీ అనవసరమైన ఆశలు కలిగించకుండా ఉండడానికే ప్రయత్నించాను అప్పటికీ అప్రయత్నంగ నా రాతలు నా రాక మీలో ఏమైనా ఆశలు రేకెత్తిస్తే మన్నించండి

ఇదే మీకు రాసే ఆఖరి ఉత్తరం అని తలుచుకుంటే ఏమిటో చాలా వెలితిగా ఉంది ఇది ముచ్చటగా మూడో ఉత్తరం మన వ్యవహారం మూడు ఉత్తరాల ముచ్చట అయినందుకు విచారంగా ఉంది పెళ్ళి చేసుకోను ఊరికే స్నేహపూర్వకంగా ఉత్తరాలు రాస్తూ ఉండండి అనే సాహసం నాకు లేదు నన్ను ఓ స్నేహితుడిగా గుర్తుంచుకోండి లేదా వీలైతే మరిచిపోండి

మీ అమ్మగారికీ నాన్నగారికీ క్షమాపణలు తెలపండి శ్రీనివాస్‌గారిని అడిగామని చెప్పండి పాపం ఆయనకి చాలా శ్రమ ఇచ్చాం

మనం మళ్ళీ ఎప్పుడూ కలుసుకో(లే)మేమో!

సెలవు

కృష్ణమోహన్

ప్రసాద్‌కి ఈ ఉత్తరం ఇంకా నచ్చలేదు ఆడపిల్లలు రాసినట్టు అంత సెంటిమెంటల్‌గా రాస్తానంటా వేమిటోయ్! అని విసుక్కున్నాడు

పోనీలే ప్రసాద్ నెమ్మదిగా అన్నాడు కృష్ణ మనం చేస్తున్న పనికి ఈమాత్రం క్షమాపణలతో ఉత్తరమైనా రాయకపోవడం భావ్యం కాదు

ప్రసాద్ కృష్ణ కేసి నిశితంగా చూసి ఏడిపించేస్తున్నావయ్యా అన్నాడు

లెటర్ రాశాక ఒక సమస్యని కొంతవరకు పరిష్కరించినట్టయింది గుండె కొంత తేలిక పడింది

కాని లెటర్ పోస్ట్ బాక్స్‌లో వేస్తున్న క్షణాన వంగి తియ్యా పెరుగు వడ్డిస్తూ శైలజ చూసిన చూపు గుర్తొచ్చి కృష్ణ హృదయం బాధగా మూలిగింది ఒక్క క్షణం కళ్ళు మూసుకున్నాడు లెటర్ చింపేసి మనం పెళ్ళి చేసుకుందాం అని రాసి పడేస్తేనో అనిపించింది మనసు చిక్కబట్టుకుని కవరు పోస్టు డబ్బాలో జార్చేసి గట్టిగా నిట్టూర్చి వెనక్కి తిరిగి వచ్చేశాడు కృష్ణ

14

కృష్ణా

ఇలా సంబోధిస్తున్నందుకు ఏమీ అనుకోరు కదూ? మిమ్మల్ని ఇలా పిలవాలని జీవితాంతం ఇలాగే పిలుచుకోవాలనీ సరదా పడ్డాను ఏం చేస్తాం నాకా అదృష్టం లేదు నిజానికి నాకు అదృష్టం కర్మ లాంటి పదాలమీద నమ్మకం లేదు మీకూ లేదనుకున్నాను మీ ఉత్తరాల్లోని అభ్యుదయ భావాలు చూసి కాని మొన్నటి మీ ముచ్చటైన మూడో ఉత్తరంలో రాశారు చూడండి మనం ఒకటయ్యే ప్రాప్తం ఉంటే అని అది చూశాక

జరిగిన కథ 10: విశాఖపట్టణంలో వున్న కృష్ణ తన స్నేహితుడు ప్రసాద్ సహాయంతో ఖమ్మంలోని శైలజకు ప్రేమలేఖ వ్రాస్తాడు శైలజ అన్నయ్య వచ్చి కృష్ణను కలిసి వెళ్తాడు. తండ్రి ఆరోగ్యం సరిగాలేదని తెలిసి వాళ్ళ వూరు వెళ్లి తిరిగి వచ్చిన అనంతరం స్నేహితులిద్దరూ కలిసి ఖమ్మం వెళ్తారు శైలజ అభిప్రాయాన్ని తెలుసుకున్న కృష్ణ ఏటువంటి నిర్ణయం తీసుకోలేకపోతాడు. గతంలో కృష్ణకు చేసుకోవాలనుకున్న అమ్మాయి చనిపోయిందని తండ్రి దగ్గర నుంచి ఉత్తరం వస్తుంది

నాకూ అలాగే ఆలోచించాలనిపిస్తోంది ఇది మనిద్దరికీ సంబంధించిన విషయం కాబట్టి అదృష్టమో దురదృష్టమో ఉంటే ఇద్దరిదీనూ ఈ మాటా మీరే చెప్పారు మీ మొదటి ఉత్తరంలో అయినా అనుబవం ఆనందం చేజారినాక అదృష్టంమీద నమ్మకం ఉందా లేదా అనే చర్చలు అనవసరం ఏమైతేనేం?

మీలా నాకు ఎంతో చక్కగా ఉత్తరాలు రాయడం రాదు మీరు కవిత్వం రాస్తారు అంటే అసలు విషయం మానేసి ఏవో అందమైన వాక్యాలు రాస్తారని కాదు అసలు విషయమే అందంగా స్పష్టంగా చెప్పగలరు మనసులో బావాలు స్పష్టంగా చెప్పాలంటే కవులే చెప్పగలరు నాలాంటి మామూలు వాళ్ళు ఎలా చెప్పగలరు? అందుకే మామూలు మనుషులు మనసులో బాద మనసులోనే ఉంచుకుని కుమిలపోతారు కవులు కవిత్వంగా రాసేసి ఆ బాదని ప్రపంచానికి పంచి ఎట్టేసి చేతులు దులుపుకుంటారు నిజంగా ఎంత అదృష్టం!

ఒక్క పావుటావు కాగితంలో మీ నిర్ణయం తెలియజేశారు ఒక్క పావు గంట పట్టి ఉంటుంది అది రాయడానికి కాని దాని ప్రబావం నామీద ఎలా ఉంటుందో మీరు ఊహించలేదా? ఎందుకు ఊహించలేరు? కాని దానికి పెద్దగా ప్రాదాన్యత ఇవ్వలేదేమో ఈ వ్యవహారం అంతా ప్రారంబించిన వారు ముగించిన వారు కూడా మీరే మొదటి ఉత్తరంలో నా అమాయక జీవితంలో ఓ రాయి విసిరారు అలల్లా ఎన్నో కలలు ఆశలు రేగాయి నాలో రెండో ఉత్తరంతో మరింత కలకలం రేగింది నా మనసులో మూడో ఉత్తరం రాసేసి నా ఒంటరితనంలో నన్ను వదిలేసి మీ మా నాన్న మీరు వెళ్ళిపోయారు మీరు మోసం చేసేరని దుర్మారులనీ అనను అంతా చాలా అందంగా ఆకర్షణీయంగా చేసేరుమరి! నన్ను మరిచిపో అన్న మాట కూడా కోపంతో ఉత్తరం చింపేసేటట్టు కాకుండా బద్రంగా దాచుకునేటట్టు రాశారు మీ మూడు ఉత్తరాలూ బద్రంగా దాచుకుంటాను మీమీద నాకేమీ కోపం లేదు ఎందుకు? నచ్చలేదని నిర్మొహమాటంగా చెప్పినందుకా? మీ ఫ్రాంక్‌నెస్‌ని నిజాయితీనీ మెచ్చుకుంటున్నాను నేను నిజమే మొహమాటపడి మొహం చాటు చేసేకంటె అదే నయం ఇక నా డిసప్పాయింట్‌మెంట్ సంగతా అది నా దురదృష్టం అంతే

కాని ఎందుకు నచ్చలేదో రాస్తే ఇంకా సంతోషించేదాన్ని ఎందుకో అని తప్పించుకున్నారు నాకు ఇది ఒక చిక్కు ముడిగానే మిగిలిపోతుంది

నాకు మాత్రం మీరు చాలా నచ్చారు ఇంత నిస్సంకోచంగా ఎగు లేకుండా రాస్తున్నందుకు ఏమీ అనుకోకండి మీరు నాకు చాలా నచ్చారు మీరు నచ్చాక మా ఆతిద్యం స్వీకరించి వెళ్ళాక నాకంటె అదృష్టవంతురాలు ఎవరూ ఉండరను



CL NO.
LANGUAGE
DATE

ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?

కున్నాను మీ ముచ్చటైన ఉత్తరం వచ్చేదాకా నా మనసు కలల్లో తేలిపోతూనే ఉంది దాన్ని ఒక్క పావుతావు కాగితంతో నిరాశ నిస్పృహల్లో ముంచేశారు ఎందుకు ఎందుకలా చేశారు? నా జీవితంమీద ప్రయోగాలు చెయ్యడానికి ఎవరిచ్చారు మీకు అధికారం? అంత తొందరగా పెంచుకుని అంత తొందరగా ఎలా తెంచుకోగలిగారు? నాకు శ్రీనివాస్ చెప్పాడులెండి మీకు అవతల మరేదో ఒత్తిడి కూడా ఉందట కదా! త్రాసులో తూచితే ఎవరు ఎక్కువ మొగు తూగుతారో చూసుకోవడానికి వచ్చారన్నమాట ఇక్కడికి! ఎవరో ఆ అదృష్టవంతు రాలే ఎక్కువ మొగ్గు తూగి ఉంటుంది ఒక్క ఉత్తరంలో నన్ను వదిలించేసుకున్నారు అంతేనా?

సారీ! ఆవేశంలో మిమ్మల్ని ఏదేదో అనేస్తున్నాను క్షమించండి తొందర పడ్డందుకు అయినా నే నెవరిని మిమ్మల్ని ఏమైనా అనడానికి? నాకేం అధికారముంది? మీరు మంచివారు మర్యాదస్తులు కాబట్టి ఉత్తరాలు అంత మర్యాదగా రాశారు మా ఇంటికి వచ్చినప్పుడు కూడా చాలా బాగా ప్రవర్తించారు మీలో ఏ లోపమూ కనబడడం లేదు నాకు కేవలం నా దురదృష్టం

మిమ్మల్ని ఒక స్నేహితుడిగా గుర్తించుకోమని రాశారు తప్పకుండా! మిమ్మల్నెలా మరిచిపోగలను? నా జీవితంలోకి మీ ప్రవేశమూ నిష్క్రమణా కూడా హఠాత్తుగా జరిగాయి అంతా ఓ కలలాగా కథలాగా జరిగింది, నా ప్రమేయం ఏమీ లేకుండానే నా జీవిత సంఘటనలకి నేను ఒక ప్రేక్షకురాలిగా మాత్రమే మిగిలిపోవడం ఆశ్చర్యంగా లేదూ? ఇదంతా ఒక అందమైన అనుభవం నాకు కాని ఈ అందంలో మాధుర్యం లేదు విషాదమే ఉంది ఎందుకనో నాకు కారణం తెలియదు అదృష్టం ప్రాప్తం మొదలైన మాటలు నేర్చుకున్నాను మీ దగ్గర అవే ఉపయోగించాలి మరి మా అమ్మ మాటల్లో అయితే ఇది నా ఖర్మ కూడా!

మీరు సుఖంగా ఉండండి మిమ్మల్ని మీ తీయని పరిచయాన్నీ ఒక తీయని కలగానే నేను గుర్తించుకుంటాను మళ్ళీ ఎప్పుడూ కలవలేమేమోనని రాశారు ఎలా చెప్పగలం? కలుస్తామేమో! నా అదృష్టం ప్రాప్తం ఎలా ఉన్నాయో! కలుస్తామనే నమ్మకం నాకు నేను మరణించేలోగా ఒక్కసారి మిమ్మల్ని తప్పకుండ చూస్తాను కాని అంతకు ముందే అంతకంటే హఠాత్తు సంఘటన ఏదైనా జరగవచ్చుకదా! నా మనస్సు మాత్రం ఎప్పుడూ నిశ్శబ్దంగా పాడుతూనే ఉంటుంది ఓ జానేవాలే హోసకే తో లౌట్ కే ఆనా అని ఆ మౌనగీతం మీదాకా ఎప్పుడూ చేరకపోవచ్చు అయినా ఎప్పుడూ ఎదురు చూస్తూనే ఉంటాను నేను మీరు నిశ్చింతగా నన్ను మరిచిపోతారేమో! మరిచిపోయినా ఆశ్చర్యం లేదు మీరు మగవాళ్ళు స్త్రీ హృదయం మీకు అర్థం అయితే ఎంత బాగుండును? అర్థం చేసుకుంటే మీరీ పని చేసి ఉండరు పోనీ ఇకముందు ఎప్పుడైనా తెలుసుకుంటారు లెండి కాని నాకేం లాభం?

కృష్ణా! ఎంత దురదృష్టవంతురాల్ని నేను! ఎంత కనికరంలేని వారు మీరు! ఇంతేనా? లోకంలో ఆశలు పెంచుకున్న అమాయకులందరికీ అడియాసలే మిగలక తప్పదా! నా మనసు మూగగా ఎంత రోదిస్తుందో మీకు ఎలా తెలపగలను? చెప్పను చెప్పను మీరు ఎక్కడ ఉన్నా బాగుంటారని ఆశిస్తాను అంతే

మీ ప్రేమ పొందలేకపోయినా
సదా మిమ్మల్ని ప్రేమించే
నిర్భాగ్యురాలు

శైలజ ఈ ఉత్తరాన్ని పోస్టు చెయ్యలేదు పదేపదే చదువుకుని కాగితాలు చింపేసింది లైటు ఆర్పి తలగడలో ముఖం దాచుకుని ఎంతోసేపు ఏడ్చింది

ఆ రాత్రి ఎంతసేపటికోగాని తెల్లవారలేదు

15


దాదాపు రెండున్నర ఏళ్ళు గడిచిపోయాయి మానవుల కష్ట సుఖాలతో కాల పురుషుడికి పని లేదు లోకంలో జరిగే మార్పులు జరుగుతూనే ఉంటాయి వాటిని పట్టించుకోకుండా కాలచక్రం కదిలిపోతూనే ఉంటుంది నీచైర్గచ్ఛత్యుపరిచ దశా చక్రనేమి క్రమేణ అనే కాళిదాసు అన్నట్టు సుఖ దుఃఖాలేవో వస్తుంటే తలదాల్చి అనుభవించడం కన్న మానవుడేం చేయగలడు? అయితే కాల గమనంలో ఒక విశేషం ఉంది కొత్త పాతవుతుంది అందుచేత గాయాలు పచ్చి మాని క్రమంగా మానిపోతాయి ఒక్కొక్కప్పుడు బాధాస్మృతిలాగా నల్లటి మచ్చ మాత్రం మిగిలిపోతుంది

ఈ రెండున్నర సంవత్సరాలలోనూ కృష్ణ జీవితంలో చెప్పుకోదగ మార్పులు ఏమీ జరగలేదు హౌస్ సర్జన్సీ పూర్తయింది తర్వాత ఏం చెయ్యాలన్నది నిర్ణయం కాలేదు పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సుకి అప్లై చేశాడు ఎందుకైనా మంచిదని అది కాదని ప్రాక్టీసు పెడితే విశాఖలోనే పెట్టాలా తమ గ్రామంలో పెట్టాలా, ఇంకెక్కడైనా పెట్టాలా అన్న సంగతి తేలలేదు ప్రస్తుతం మహారాణీపేట లోనే ఓ డాబామీద గది అద్దెకి తీసుకుని ఉంటున్నాడు ప్రసాద్‌కి ట్రాన్స్‌ఫర్ అయి ఏలూరు వెళ్ళిపోయాడు పెళ్ళి చేసుకున్నాడు కూడా రెడ్డి అప్పుడప్పుడు ఉత్తరాలు రాస్తున్నాడు కాని ఫ్రీక్వెన్సీ తగ్గింది

ఇంటికి వెళ్ళినప్పుడు ఒకటి రెండు సార్లు తల్లి కదిపింది పెళ్ళి విషయం కాని కృష్ణ ఏమీ ఉత్సాహం చూపించలేదు ఈ చదువేదో పూర్తి కానీయండి తొందర ఏముంది అనేశాడు సుభద్ర కూడా అతడినే సమర్థించడంతో తల్లీ తండ్రీ ఆ విషయం మరి మాట్లాడలేదు

శైలజని మాత్రం మరిచిపోలేకపోయాడు కృష్ణ ఒక్కోసారి తను ఆ అమ్మాయికి అన్యాయం చేశాడనిపిస్తుంది బీచిలో ఒంటరిగా కూచుని సముద్రం కేసి చూస్తూ ఉంటే ఆ కళ్ళు తనని గుచ్చి గుచ్చి చూస్తున్నట్టు అనిపించి దోషిలా తల వంచుకుంటాడు మగత నిద్రలో వంగి పెరుగు వడ్డిస్తూ ఆమె చూసిన చూపు చురుక్కున తాకి ఉలిక్కిపడి లేస్తాడు మరోసారి నిద్ర లేకుండా రాత్రంతా కూచుని తనని తాను సమర్థించుకుంటాడు మనసులోనే ఆమెకి క్షమాపణలు చెప్పుకుంటాడు శూన్యంలోకి చూస్తూ గంటలకి గంటలు గడిపేస్తాడు

శైలజకి తీవ్రంగా జ్వరం ఒంటిమీద తెలివి లేదు అప్పుడప్పుడు పెదవి విప్పి కృష్ణ కృష్ణ అని కలవరిస్తుంది ఏం చేస్తారు తల్లీ తండ్రీ టెలిగ్రాం ఇచ్చారు ఉన్నపళాన బయలు దేరి వెళ్ళాడు కృష్ణ చిక్కి శల్యమై మంచంలో ఉంది శైలజ పట్టలేని ఉద్వేగంతో ఆమె చేయి పట్టుకుని ఆమె పక్కనే కూర్చుండిపోయాడు కృష్ణ ఆమె





ప్రేమకు ర్యాంకుల్లేవు!

టెన్నిస్‌లో అసమాన ప్రతిభ కనబరచి ప్రపంచ వ్యాప్తంగా నెంబర్ వన్ క్రీడాకారిణిగా చెలామణి అవుతూ టెన్నిస్ సామ్రాజ్యంలో ఎన్నో కీర్తి కిరీటాలను అందుకున్న అందాల బొమ్మ అపరంజి బొమ్మ 19 ఎళ్ళ స్టెఫీగ్రాఫ్ ప్రేమలో పడిందట

ఏ వృత్తిలోని వారు అదే వృత్తిలోని వారిని ప్రేమించి పెళ్ళి చేసుకోవటం అరుదుగా జరిగే విషయమే ఆవిధంగానే ఆమె కూడా టెన్నిస్ క్రీడాకారుడినే ప్రేమించింది

ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన టెన్నిస్ పోటీలకు హాజరైన స్టెఫీ- అలెగ్జాండర్‌ను చూసిందట అంతే లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అన్నట్లు యిద్దరి కళ్ళూ కళ్ళూ కలిసిన కళ్ళు కలవటమే తరువాయి చేతులు కూడా కలిసాయి

టెన్నిస రంగంలో మేటి అనిపించుకొని నెంబర్ వన్ ర్యాంకులో వున్న స్టెఫీ 200 ర్యాంకులో వున్న అలెగ్జాండర్‌ను ప్రేమించటం దేమిటబ్బా అని విస్తుపోయారట చాలా మంది మనసులు కలవాలే కాని ప్రేమకు ర్యాంకులు అడు రావంటోంది ముద్దు గుమ్మ స్టెఫీ అలెక్ (అలెగ్జాండర్‌ను స్టెఫీ ముద్దుగా పిలుచు కుంటుంది) చాలా అందగాడంటోంది పశ్చిమ జర్మనీ అమ్మాయి

టెన్నిస్ రంగాన్ని ఒక ఊపు ఊపిన స్టెఫీగ్రాఫ్ చిత్ర రంగంలో కూడా ప్రవేశించిందట పశ్చిమ జర్మనీలోని తమ కుటుంబానికి సన్నిహితుడైన ఓట్టోవాక్స్ దర్శకత్వంలో తయారయ్యే ఒక హాస్యరసభరిత చిత్రంలో కామెడీ పాత్ర పోషిస్తోందట స్టెఫీ చిత్రరంగాన్ని కూడా ఊపేసి తమను బీట్ చేస్తుందేమోనని మిగిలిన నటీమణులు కంగారు పడుతున్నారట బీట్ చేసినా ఆశ్చర్యపోనక్కర లేదంటున్నారు ఆమె అభిమానులు

ఇంతకీ ఆమె తన భర్తకి టెన్నిస్ పాఠాలు నేర్పి తనంతటివాడిని చేసే ప్రయత్నం ఏదన్నా చేస్తుందా లేక ప్రేమ పాఠాలతోనే సరిపెడుతుందా అన్నది అర్థంగాని ప్రశ్నగా మిగిలి పోయింది లెటజ్ వెయిట్ అండ్ సీ!

మెల్లగా కళ్ళు విప్పి చూసి నీరసంగా నవ్వింది ఆ కళ్ళలో నీళ్ళు ఆమె చేతిని విడిచి పెట్టలేదు కృష్ణ తర్వాత వాళ్ళకి పెళ్ళయింది

ఈ కల మూడు నాలుగు సార్లు వచ్చింది కృష్ణకి ఆవేశంగా లేచి కూచుని శైలజకి ఉత్తరం రాద్దామా అనుకుంటాడు కాని ఏ ముఖం పెట్టుకుని రాస్తాడు? ఆ రోజు అదే ఆఖరి ఉత్తరం అని తనే రాసి ఒకవేళ రాసినా ఆ అమ్మాయి అక్కడే ఉంటుందా? పెళ్ళి చేసుకుని వెళ్ళిపోయి ఉంటుందేమో! నిజమే తను చేసిన దానికి కొన్నాళ్ళు విచారించి తరవాత తల్లి దండ్రులు తెచ్చిన సంబంధం ఏదో అంగీకరించి ఉంటుంది పెళ్ళి చేసుకుని మొగుడు పిల్లలు సంసారంలో పడి తనని మరిచిపోయిందేమో! అప్పుడప్పుడు ఎప్పుడైనా తను గుర్తు వస్తాడేమో! మోసగాడు అని కసిగా ఒకసారి అనుకుని అంతకంటే ఎక్కువ ఆలోచించ కుండా పిల్లల్ని ఆడించడంలో నో పడిపోతుంది కాబోలు!

అంతేనా లేక ఇంకా పెళ్ళి కాలేదా? ఇప్పుడు మళ్ళీ తను ప్రయత్నిస్తే అనుకోవడమేగాని తను ప్రయత్నించడు మరచిపోలేడు మరలి వెనక్కి వెళ్ళలేడు అంతంలేని ఆలోచనలతో నిద్ర లేని రాత్రులు ఎన్ని గడిపాడో! కభీ తన్ హాయియోం మేం హమారీ యాద్ ఆయేగీ ముబారక్ బేగం గొంతు శపిస్తూ గాలిలో తేలి వస్తుంది

శైలజని మరిచిపోవడానికి అతడు ఏ ప్రయత్నమూ చెయ్యలేదు సరికదా ఆమెని గుర్తు చేసే విషయాలని సీక్రెట్‌గా ప్రేమించడం మొదలు పెట్టేడు తనకి తెలియకుండానే ఎప్పుడైనా అప్పలస్వామి ఎదురై పలకరిస్తే ఎంతోసేపు ఏవో కల్పించి మాట్లాడుతున్నాడు ఈ విషయం కాదు ఇంకేవో కాని అప్పలస్వామి అతడికి చాలా కావాల్సినవాడు లాగా కనబడుతున్నాడు శైలజ రాసిన రెండు ఉత్తరాలు తన మూడు ఉత్తరాల చిత్తు ప్రతులతో సహా అతడి పెట్టెలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి ఎవరిదైనా ఖమ్మం అని తెలిస్తే ఆసక్తిగా పరిచయం చేసుకుంటాడు బీచ్‌కి వెళ్ళి కూర్చుంటే తను ప్రసాద్ సలహాలు తీసుకోవడం ఎక్కడో ఇంటర్వ్యూకి వచ్చిన శ్రీనివాస్ కలవడం ఇలాంటివన్నీ గుర్తొస్తాయి

మొత్తంమీద మనసులో గుచ్చుకున్న ముళ్ళు ఇంకా తీయని బాధని స్రవిస్తూనే ఉన్నాయి

* * * * *

బయట ఉదయం నుంచి ఎకదాటిగా కురుస్తోంది వాన బద్ధకంగా గదిలోనే ఉండిపోయాడు కృష్ణ ఏదో పుస్తకం చదువుకుంటూ పదకొండు దాటినట్టుంది కిటికీలోంచి మబ్బులు కమ్మిన ఆకాశం బూడిదరంగు దుప్పటి కప్పుకున్నట్టుంది అలా ఆకాశంలోకే చూస్తుంటే వాన పడుతూందో లేదో తెలియడం లేదు కాని ఇంటి కప్పుమీద పడనున్న చెట్లమీదా కురిసే వాన విచిత్రమైన సంగీతాన్ని వినిపిస్తోంది తగ్గు ముఖం పట్టింది కాని పూర్తిగా తిరుగుముఖం పట్టలేదు

లేచి బయటకొచ్చి బాల్కనీలో నిలబడ్డాడు కృష్ణ వెలిసిన కొడుతూంది సన్నని నీటి తుంపర శరీరాన్ని తాకేసరికి చాలా ఆహ్లాదమనిపించింది చెట్లూ మొక్కలూ తలలూపుతూ వానలో తడుస్తున్నాయి తనకీ అలా వానలో తడుస్తూ నడవాలనిపించింది గాని వాన ఇంకాస్త తగ్గేక వెళ్ళొచ్చుని ఊరుకున్నాడు కుర్చీ పుస్తకం బాల్కనీలోకే తెచ్చేసుకున్నాడు

వాన వెలిశాక కడుపులో ఆకలి గుర్తొచ్చింది హోటల్‌కెళ్ళి భోజనం చేసి రావాలి ఆకాశం మబ్బు చెర విడిపించుకుని మళ్ళీ నీలంగా మెరుస్తోంది అక్కడక్కడ గాయపడ్డ సైనికుల్లా మబ్బు ముక్కలు ఉండిపోయాయి గాని తెల్లగా పాలిపోయి ఉన్నాయి చల్లగా నీటి గాలి వీస్తోంది మళ్ళీ ఇప్పట్లో వాన వచ్చే సూచన లేదు

బట్టలు వేసుకుని బయట పడ్డాడు కృష్ణ రోడ్లు శుభ్రంగా కడుక్కుపోయి నల్లగా స్వచ్ఛంగా మెరుస్తున్నాయి దూరంగా సముద్రం ఆకుపచ్చగా కనిపిస్తోంది విజయుడైనా వినమ్రత శిరస్కుడైన సేనాధిపతిలా ఒద్దికగా ఉంది భోంచేసి బీచ్‌కి వెళితే బాగుంటుందను చల్లగా ప్రశాంతంగా నిర్జనంగా ఉంటుంది కాని ఇసక తడిగా ఉంటుంది

భోజనం చేసి తిరిగివచ్చి మేడ మెట్లు ఎక్కుతూ ఉంటే క్రింది వాటా వరండాలో ఎవరో అపరిచిత వ్యక్తిని చూసి ఒక్క క్షణం ఆగాడు ఆమె కూడా తల దువ్వుకుంటున్నదల్లా ఒక్క క్షణం ఆపి అతడి వైపు సూటిగా చూసింది

ఎంత పెద్ద కళ్ళో! ఆ అమ్మాయి సన్నగా ఉంది ఇరవై దాటి ఉంటుంది వయస్సు నీలి పువ్వుల చీర కట్టుకుంది పొడుగాటి జుట్టు చిక్కుతీసి దువ్వు కుంటూంది ఆ కళ్ళు మాత్రం విశాలంగా చలాకీగా వెలుగు తొణికిసలాడుతూ ఉన్నాయి అంత మెరిసే కళ్ళు చాలా అరుదుగా చూస్తాం

సుబ్రహ్మణ్యంగారి చెల్లెలయి ఉంటుంది అతనివీ అలాగే పెద్ద కళ్ళు సరిగా ఆ పోలికే ప్రతీదానికీ కళ్ళలో ఆశ్చర్యం వ్యక్తం చేస్తూంటాడు ఆయన కూడా అయితే మగవాడు కాబట్టి కళ్ళు అందంగా ఉన్నా అంతగా పట్టించుకోం అదే ఆడపిల్ల ముఖానికి ఎంత కళ తెచ్చాయి ఆ కళ్ళు! ఐ స్పెషలిస్టు అన్నమాట అనుకున్నాడు కృష్ణ కళ్ళే ఆవిడ స్పెషాలిటీ కాబట్టి

(ఇంకా ఉంది)

ఆస్ప్రిన్ కథ

ఒకే ఒక ఔషధం గుండెపోటును కాటరాక్ట్ దోషాలను అదిక రక్తపు పోటును జ్వరాన్ని యితర విధాలైన నొప్పులకు సాదారణంగా వచ్చే జలుబును క్యాన్సర్ వ్యాదిని తగ్గించగలదంటే నమ్మశక్యం కాదు గదూ? కాని నమ్మాలంటున్నారు అనేకమంది డాక్టర్లు ఇదేం కొత్త మందేం కాదు ఖర్చుతో కూడుకున్నది అసలే కాదు వైద్య పరిజ్ఞానాన్ని మించిపోయిందీ కాదు ఇంతకీ అది ఎంత మంచి చేస్తుందో అంత ప్రాణాంతకం కూడానట దాని అసలు పేరు ఆస్ప్రిన్ అని యిది ప్రాచీన గ్రీకులు మొదటిసారిగా కనిపెట్టారని తేలింది

ఈ ఆస్ప్రిన్ నేడు ప్రపంచంలో సర్వ సాదారణమైన ఔషదమై పోయింది 1800 శతాబ్దం నుంచి లక్షలాది ప్రజలు నొప్పులు జ్వరం నివారణకు ఈ మందు బిళ్ళను ఉపయోగిస్తున్నారు 325 మిల్లీ గ్రాములు వుండే తెల్లని ఈ మందు బిళ్ళకు జర్మన్ శాస్త్రవేత్తలు రూపకల్పన చేశారట

ఈ మందు బిళ్ల ఎంత ప్రాముఖ్యం సంతరించుకుందంటే అమెరికా వాసులను సైతం దీన్ని ఉపయోగించటానికి అనుమతించారట ఇది కారు చౌక అయినప్పటికీ ఎక్కువ ధరలు పెట్టి కొనే ఔషదాలపై దీని ప్రబావం అంతగా కనబడటం లేదట అక్కడి వారికి ఔషధ పరిశోధకులలో సైతం అదే వైఖరి నెలకొని వుందట 1970 ప్రారంబం నుంచ ఆ వైఖరిలో మార్పు చోటు చేసుకొన్నది

అదే పనిగా ఈ ఆస్ప్రిన్ వాడే వారిలో కొంత మంది స్వల్పంగా గుండెపోటుకు గురయ్యారని అమెరికాలోని ఆస్ప్రిన్ పౌండేషన్ అద్యక్షుడు డాక్టర్ థామస్ బ్రియాంత్ అన్నారు ఇలా గుండెపోటు రావటానికి ఆస్ప్రిన్‌కు ఏమైనా సంబందం వున్నదేమో పరిశోదనలు జరుపగా ఫలితాలు అనుకూలంగా వచ్చాయట కాని కొన్నిరకాల గుండె జబ్బులకు సమర్థవంతమైన చికిత్స చేయదగినదిగా ఈ ఆస్ప్రిన్ కనుగొనబడిందట

తరచుగా శ్వాస సంబందమైన యిబ్బందులకు యిది సత్వర నివారిణిగా కూడా పేర్కొనబడుతోందని కార్డియాలజిస్టు జాడిత్‌ఎయా (అమెరికా) తెలిపారు అంతేకాకుండా గుండెపోటును దానివల్ల సంబవించే మరణాలను కూడా ఈ మందు బిళ్ల తగ్గిస్తుందని ఆయన అన్నారు

గుండెపోటును నివారించేందుకు ఆస్ప్రిన్ కు వున్న సామర్థ్యాన్ని కనుగొనేందుకై గుండెవ్యాదులనేవి లేని 20 వేల మంది డాక్టర్లపై అమెరికాలోని ఎజిఎయన్స్ ఆరోగ్య అద్యయన సంస్థ అద్యయనం జరిపిందట రోజు మార్చి రోజు ఆస్ప్రిన్ వాడినందు వల్ల 50 శాతం గుండెపోటును తగ్గిస్తుందని ఆ అద్యయనం వెల్లడించింది

ఆస్ప్రిన్ ప్రయోజనాలు గుండెపోటు తగ్గించటం వరకే పరిమితం కాదట! బిడ్డల పుట్టుకపై జరిపిన అధ్యయనంలో దీని ప్రయోజనాలు చాలా వెల్లడయినాయి ప్రసవ సమయంలో స్త్రీలకు వచ్చే అదిక రక్తపుపోటు వంటి దారుణ పరిస్థితి నుంచి యిది ఉపశమనం యివ్వగలదట గతంలో అంతగా ఆరోగ్యం లేని ఎల్లలను ప్రసవించిన స్త్రీలు ఈ టాబ్లెట్ వాడిన కారణంగా ఆరోగ్యవంతమైన ఎల్లల్ని ప్రసవిస్తారని ఆ అద్యయనం తెల్పింది కాటరాకు దోషాన్ని కూడా నివారించగలదని కొన్ని పరీక్షలు వెల్లడి చేశాయట కొన్నిరకాల అంటువ్యాధులకు కూడా ఈ మందు బిళ్ల నివారణ కారి అని డాక్టర్లు తెలియజేస్తున్నారు

శతాబ్దాల తరబడి తలనొప్పికి మాత్రమే పరిమితమైన ఈ చిన్ని మందు బిళ్ల అనేక వ్యాదుల నివారిణిగా ఎలా మారింది అన్నది అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నది ఆస్ప్రిన్‌పై చేసిన పరిశోధనలు డాక్టర్లు తొలుత ఊహించిన దాని కంటే కూడా ఎక్కువ ఫలితాల నిచ్చిందని డాక్టర్ థామస్ అన్నారు

ఒక వైపు ప్రతిరోజూ ఆస్ప్రిన్ వేసుకొంటూ మరో వైపు పొగ త్రాగటం కొనసాగిస్తున్నారట అనేకమంది ఆస్ప్రిన్ వాదకం వల్ల గుండెపోటు రాదనే ధైర్యంతో చాలా మంది వున్నారని దీనివల్ల వెల్లడైందని యిటీవలి అధ్యాయనాలు తెలియజేశాయి

ఇదిట్లా వుండగా ఆస్ప్రిన్‌ను విచక్షణా రహితంగా వాడవద్దని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు కొన్ని మందులు సైడ్ ఎఫెక్ట్స్ యిస్తుంటాయన్న ఉద్దేశ్యంతో డాక్టర్లు ఆ విదంగా హెచ్చరిస్తున్నారు ఎక్కువగా ఈ మందు వాడినందు వల్ల మూత్రపిండాలు దెబ్బతినవచ్చుననీ లివర్ చెడిపోవచ్చునని రక్తస్రావం జరగవచ్చునని కూడా ఎఫ్ డి ఎ కు చెందిన డాక్టర్ రాబర్ట్ టెంపుల్ తెలియజేశారు కొన్ని పరిస్థితుల్లో ఆస్ప్రిన్ సేవించిన వారికి రక్తపుపోటు ఒక్కసారిగా తగ్గిపోయి ప్రాణాంతకం కావచ్చునని కూడా ఆయన వివరించారు

అదే పనిగా ఆస్ప్రిన్ తీసుకొనే మధ్య వయస్కులైన మహిళల్లో ఆస్మా వంటి వాటికి దోహదం చేస్తుందట ఒక్కొక్కప్పుడు గుండెపోటు సంబవించిన సమయంలో రక్తప్రసరణ కూడా ఆగిపోయే ప్రమాదం కూడా వుందంటున్నారు రాబర్ట్ అందుకని డాక్టర్ సలహా ప్రకారమే ఆస్ప్రిన్ వాడటం మంచిదని అనేకమంది డాక్టర్లు సెలవిస్తున్నారు అది మనకు ఎటువంటి హాని చెయ్యదన్న బరోసాతో ఆ మందు తీసుకోవద్దని కూడా హెచ్చరిస్తున్నారు

ప్రతి చిన్న దుకాణంలోను ప్రజలకు అందుబాటులో వుండే ఈ మందుబిళ్ల మొత్తం మీద ప్రాణాంతకమైనది కాదని దాని వాడకం వల్ల వచ్చే యితర విధాలైన వ్యాదులు తెలుసుకోదగినవేనని థామస్ తెలియజేస్తున్నారు ప్రపంచ వ్యాప్తంగా యిది ముఖ్యమైన ఔషదం కాగలదని ఆయన అన్నారు కొద్దిపాటి వనరులు కలిగిన అబివృద్ధి చెందుతున్న దేశాలలో యిది చాలా ఉపయుక్తమైనదని కూడా డాక్టర్ ఎయా అన్నారు

అలర్జీ సంబందమైన వ్యాదులకు యిది ఎంతవరకు ఉపకరిస్తుందనే దానిపై అద్యయనాలు కూడా జరుగుతున్నాయట ఆస్ప్రిన్‌ను ప్రపంచంలోని ముఖ్యమైన ఔషధాల్లో ఒకటిగా యిప్పటికే నిపుణులు అనేకమంది గుర్తించారు

అనేక రోగాలపై పని చేసే ఆస్ప్రిన్ ఏ విధంగా ప్రజల్ని కాపాడుతున్నదో అదేవిదంగా పెన్సిలిన్ కూడా లక్షలాది మందిని కాపాడుతోందని డాక్టర్ హెన్రీ ఫష్‌మాన్ అంటున్నారు యుద్ధంలో సైనికులు పని చేసిన మాదిరి గుండె జబ్బులకు ఆస్ప్రిన్ ఆవిధంగా పని చేస్తుందని ఆయన అబిప్రాయపడుతున్నారు

ఆదునిక పరిజ్ఞానం కొత్త కొత్త ఔషదాలు మెరుగైన వైద్య సౌకర్యాలు చోటు చేసుకుంటున్నప్పటికీ ప్రతి సంవత్సరం గుండె జబ్బుల వల్ల అనేకమంది ప్రాణాలు పోగొట్టుకుంటూనే వున్నారు ప్రాచీనకాలం నుంచి తలనొప్పి నివారిణిగా ప్రారంభమై అంతరిక్ష శకంలోకి అడుగు పెట్టిన ఈ ఆస్ప్రిన్ మందు బిళ్లను డాక్టర్ల సలహాపై పుచ్చుకోవటం ఎంతైనా శ్రేయస్కరం కదూ!

ఎంత సుగుణమో... అంత ప్రాణాంతకం!

యువతా! కవితా!!

'నివేదన'

నా ఆవేదన
నీ గుండెను తాకిన వేళ
నా కన్నీరు
నీ పాదము తడిపిన వేళ
బీటలు వారిన నా ఎదను
నీ కరుణ [illegible]కిన వేళ
లయమైన [illegible] ప్రభూ....
ఈ ఆత్మను పరమా[illegible]

-ఝాన్సి కె. వి. కుమారి

ACC NO.
CL. NO.
LANGUAGE
DATE

మూలం

వృక్షం పచ్చదనానికి ప్రాణం
కనిపించని వేరు!
[illegible] మంచితనానికి నిదర్శనం
[illegible]చని పేరు!!

ప్రగతి

[illegible]ము ఉరిమితే
ఉజ్జ్వల కాంతి రేఖలు!
తరువు విరిస్తే
హరిత జీవన శాఖలు!!

- సి. కామేశ్వరరావు

స్వాతంత్ర్యం

సలభై ఏళ్ళనాడు
నువ్వొచ్చినపుడు
నేను పుట్టలేదు!
యిరవై ఏళ్ళనాడు
నేను పుట్టి
నీకై వెతుకుతున్నా
నీ ఆచూకీ ఎక్కడో
నాకు తట్టలేదు!

- దుర్గాంబ

నా దేశం

బూర్జువాలని భుజాల మీద మోస్తూ
ఆ బరువుకి 'ఆకలి' అని అరిచే
వెర్రి జనాన్ని కాళ్ళ క్రింద ఎడాపెడా తొక్కేస్తూ,
ప్రగతి...ప్రగతి.. అంటూ పొలికేక పెడుతుంది.

గుండె

పండి – పగిలి నేలరాలిన అనుభూతులు
మళ్ళీ మొలకెత్తి లేతమొక్కగా
నిత్యం ఎదలో ఎదగటానికి ఎంతో
శ్రమిస్తున్న ఋతు చక్రం

ఆర్తి

నా కోసం రెండు కళ్ళలో
తడి కనిపిస్తే చాలు–
నా వేకువల్ని – మెలకువల్ని
విరిచేసి, అనుభూతుల్ని తుడిచేసి
శూన్యమై పోగలను.

–రాజ్యలక్ష్మి



రాత్రి

నువ్వనుకుంటావు–
వెన్నెల జలతారు ముసుగులో
సిగ్గులొలికే శోభన సింగారి రాత్రి అని.
కానీ దాని చీకటి గుండె తలుపును తట్టి చూడు!

ఎన్నో గొంతులు మూగగా రోదిస్తుంటాయి.
ఎన్నో కళ్ళు వేదనలొలికిస్తుంటాయి
క్రిక్కిరిసిన జన సందోహంలో నూ
ఒంటరితనంతో వెక్కి–వెక్కి ఏడ్చే అభాగ్యు
లెందరో....

బ్రతుకంటే భీతిల్లి
ఉరి కంబాల కోసం తడుముకునే
తమ్ముళ్ళు – చెల్లెళ్ళు.....
ఎందరెందరో కనిపిస్తారు
నీకు రాత్రంటే–
మధురోహలుయ్యాల లూగించే వయ్యారి బొమ్మ!
నాకు మాత్రం–
బాధాతప్త గాథల్ని వినిపించే దయామయి అమ్మ!!

–ఆప్త చైతన్య

కాలం

కాలాన్ని సిగరెట్‌లా కాల్చే నీకు,
రోజులు సెకండ్లలా,
నెలలు రోజుల్లా,
సంవత్సరాలు నెలల్లా గడుస్తాయి,
నీ వయస్సు మొత్తం నీ నుండి
పారిపోయిన తరువాత పశ్చాత్తాప్పడ్డా,
లాభం లేదు.

–కుమార్

"ముష్టివిద్య"

నీ చేయెప్పుడు
పైనేనని నీ భార్యతో ప్రగల్భాలు పలక్కు
మీ పెళ్ళిలో నీ చేయి ఎక్కడుందో
అపుడే మర్చిపోయావా?
పోతే పోనీ గతం నెమరేయకు
మీ అబ్బాయిలక్కూడా
ఆ చేతివాటం నేర్పకు
ఆ "ముష్టి విద్య" చెప్పకు!

మోదు రాజేశ్వరరావు

గీతం

నేలలో పద్య విత్తనంలా
స్పందించిన మదిలో
ఉద్భవిస్తుంది ఓ ఊహ
గింజ మొలకెత్తి
మొక్కగా, మానుగా
రూపుదాల్చినట్టు
భావం కవితై
రసరమ్య గీతంగా
అలరిస్తుంది!

–కొడిమెల శ్రీరామమూర్తి



ఆకాశంలో సగం...!

ఎడమ చేత్తో పట్టుకున్న విసనకర్రతో చిన్నగా విసురుకుంటూ, కుడిచేత గావంచాతో మొహం తుడుచుకుంటూ.. కూర్చున్నారు శాస్త్రిగారు – గడపలో మంచమ్మీద.

"ఉదయం తొమ్మిదింటికే యేవిటండీ యెండ యింతలా మండి పోతోంది" అంటూ భర్త దగ్గరగా వచ్చి నిల్చున్న భ్రమరాంబగారు, అంతలోనే యేదో గుర్తొచ్చినట్టు "అన్నట్టూ.. యీ వేళ బుధవారం గదండీ. బుగతగారింటికి వెళ్ళారా, పసుపు దంచటాన్కి ముహూర్తం చెప్తామన్నారుగా యీవేళ..." అని గుర్తు జేసిందామె!

"పెళ్ళికి ముహూర్తం గట్టించాం గదుటే? పెళ్ళి నిర్విఘ్నంగా జరగటానికి ముహూర్తం నిర్ణయించామంటే... మరి పెళ్ళికి సంబంధించిన చిన్నచిన్న అనుబంధ కార్యక్రమాలన్నీ ఆ ముహూర్త ప్రభావంగా జరిగిపోతాయి. అంతే! మళ్ళీ వాటికి వేరే ముహూర్త మక్కర్లా!! పసుపు దంచటానికో ముహూర్తం, శుభలేఖలు అచ్చువేయటానికో ముహూర్తం, అవి బంధు మిత్రులకి పంచటానికో ముహూర్తం చూడక్కర్లా??" విసుగ్గా జవాబిచ్చారు శాస్త్రిగారు.

"యేఁవిటేఁవిటీ? యిదెక్కడి చోద్యమండీ బాబూ! నలుగురూ నడిచినట్టు నడుస్తారా? మీ తిన్నన మీరు చూస్తారా?" అహఁ! కాదూ... చెప్పండీ... మీ తి మీరు చూస్తారా?" అని రెట్టించి ప్రశ్నించారు భ్రమరాంబగారు.

"యేవిటే! రోహిణీ కార్తె యెండలా తెల్లారేసరికి నా మీద మండి పడుతున్నావ్" విసనకర్రతో జోరు విసురుకుంటూ విసుక్కున్నారు శాస్త్రిగారు.

"యేవిటంటారేమిటమ్మా! పెళ్ళి ముహూర్తమంటే మన అమ్మాయి జాతక చక్రం అవతల ఆ అబ్బాయి జాతక చక్రం చూసి, వాటిబట్టి.. వారి కాపురానికి సంబంధించి కడతారు ముహూర్తం. పెళ్ళికి సంబంధించిన కార్యాలన్నీ నిర్విఘ్నంగా సాగాలంటే మంచీ, చెడూ చూసి ప్రారంభిచొద్దండీ? యీ యేర్పాట్లన్నీ సక్రమంగా సాగితే గదా, పెళ్ళి నిర్విఘ్నంగా జరిగేది" అన్నారు భ్రమరాంబగారు.

"పెళ్ళి ముహూర్తం ప్రకారమే అన్నీ నిర్విఘ్నంగా జరిగిపోతాయి లేవోయ్..." అని మళ్ళీ తేల్చి పారేసారు శాస్త్రిగారు విసనకర్ర ఓ ప్రక్క పడేసి, గావంచాతో వీపు తుడుచుకుంటూ.

"బోడిగుండుకీ మోకాలికీ లంకె పెడతారేవిటీ? పెళ్ళి ముహూర్తం పెళ్ళిది. మిగతా పనుల ముహూర్తం మిగతా వాటిదీ..." అని నిర్ధారించేరు భ్రమరాంబగారు, మంచమ్మీది విసనకర్ర అందుకొని.

"అసలా.. ముహూర్తమంటే అర్థ మేమిటి చెప్పు?" ప్రశ్నించారు శాస్త్రిగారు.

"పదాలకు భావార్థాలు చెప్పటానికి నేనేమి ఆంధ్రమూ, అమరకోశమూ ఔపోసన పట్టలేదు. నానాకాలం చదువు చదివాను. శుద్ధ శ్రోత్రియ వంశంలో పుట్టి పెరిగాను గనకా.. సాంప్రదాయాలంటే... అంతగా కట్టుబడతాను." నిష్ఠూరంగా భ్రమరాంబగారి జవాబు.

"అయితే, మీదే శుద్ధ శ్రోత్రియ వంశం... మాది కాదా? యేవిటీ నీ ఉద్దేశం? మా వంశం అవధాన్ల వంశం తెలుసుటే...??" కోపంగా, భ్రమరాంబ గార్నుండి విసనకర్ర లాక్కొని జోరుగా విసురుతూ కోప్పడ్డారు శాస్త్రిగారు.

"మీ వంశానికేమన్నానండీ? మా వంశం గూర్చి చెప్పానంతే... లేని పోని కయ్యాలకు కాలుదువ్వుతారేవిటి??" అని తగువాడారు భ్రమరాంబగారు.

"లేనిపోని కయ్యవేవిటి? మీ వంశం శుద్ధ శ్రోత్రియం అన్నావా లేదా??" శాస్త్రిగారు.

"ఔను... అన్నాను." భ్రమరాంబగారు.

"అద్చాలదా? రాజుగారి పెద్ద భార్య గొప్ప పతివ్రతంటే అర్థం చిన్న భార్య పతివ్రత కానట్టే గదా?" విసనకర్ర మంచం కేసి కొడ్తూ రీజనింగు తీసారు శాస్త్రిగారు.

"గొప్ప తెలివి సంపాదించారు గానీ, యింతకీ పసుపు దంచేందుక్కు ముహూర్తం కట్టించుకొస్తారా లేదా?"

"ముహూర్తం, ముహూర్తం అని శ్లోకం దంచేస్తున్నావుగానీ.. అసలా ముహూర్తమంటే అర్థం చెప్పమన్నానా?"

"అర్థాల దగ్గరే ఆరంభమయ్యింది కయ్యం. బాబూ! మీకు దండం పెడ్తున్నా. మీ వంశం అవధాన్ల వంశం అనీ వొప్పుకుంటున్నా. చాలా? యిక తవఁరే అర్థాలు సెలవిచ్చి, ఆనక ముహూర్తం పెట్టించుకు రండి.." అన్నారు భ్రమరాంబగారు హాస్యంగా.

"అలారా దారికి. 'ముహూర్తం' అంటే తీరిక సమయం. యే యితరత్రా కార్యక్రమాలూ పెట్టుకోని ఒక ఖాళీ సమయం. ఆ సమయాన్ని యీ పెళ్ళికీ, లేదా యీ పసుపు దంచడాన్కి లేదూ మరోదానికి...

వరీనియా

ఇలా దేనికో ఒకదానికి కేటాయించాలి అనుకుంటే, ఇలా ఆ తీరిక సమయమే ముహూర్తమయి పోతుంది. ఆ ముహూర్తాన, ఆ కేటాయించిన పనే చేస్తాం. అంతే తప్ప, ఫలానా యిన్ని నిమిషాల, యిన్ని సెకండ్లకి గొప్ప ప్రభావముంది. అప్పుడే కార్యం చేసినా జయం అయిపోతుంది అనుకోవటం మూర్ఖం!! ఆ ఫలానా గంటలు, నిమిషాలు, సెకండ్లు కరెక్టుగా చూపే గడియారమేదీ? పెళ్లి పందిట్లోని యే యిద్దరి గడియారమూ ఒకే కాలం చూపదు. యెవరి గడియారం కొలమానం నీకు?

రాను రాను కాలగమనంలో ఒక్కొటి ఒక్కొరక మైన తంతుగా మారే క్రమంలో నే యీ 'ముహూర్తం' అనే 'తీరిక చేసుకునే వేళ'ని శుభలగ్నంగా మార్చారు..." యింకా యేవేవో చెప్పబోతుంటే శాస్త్రిగార్ని ఆపేసారు భ్రమరాంబగారు.

"ఆపండి బాబూ ఆపండి! అఖరికి అవధాన్లగారి విజ్ఞానం యిదన్నమాట! మీకో దండం? మీ ముహూర్తానికో దండం..." అనేసి, యింటిలోకి వెళ్లబోతుంటే...

"దండాలు... చాస్త్రిగోరో! దండాలు" అని విన్పించ్చింది.

దండాలు పెట్టినవాడు దశమంత పుర అగ్రహారం రైతు. దశమంతపురం గ్రామం శాస్త్రిగారి క్కాబోయే వియ్యంకుల అగ్రహారం!!

దండాలు అందుకున్న శాస్త్రిగారికి, చిన్న ఉత్తరం గూడా అందించాడా రైతు.

శాస్త్రిగారు ఉత్తరాన్నందుకొని, మనసులో చదువుకొని "ఆఁ!" అన్నారు ఆశ్చర్యంగా

"యేవిటండీ? యేవిటా ఉత్తరం??" ఆతృతగా అడిగారు భ్రమరాంబగారు.

"వియ్యాల వారి ఉత్తరం. పెళ్లి కొడుకు తాలూకు పితామహుల వారు స్వర్గస్థులయ్యారట.



దిన కార్యాలు ఫలానా రోజుట! యీ కారణాన పెళ్లి వాయిదా వేయాలి. మళ్లీ ముహూర్తాలవీ చూడాలి. అంత వరకూ, పెళ్లి ప్రయత్నాలు ఆపెయ్యండ"ని రాసారన్నారు శాస్త్రిగారు.

"ఆ !! యిదేవిటండీ యీ ఘోరం? చుట్టాలు పక్కాలు అందరికీ చెప్పేసాం. యిప్పుడు వాయిదా అంటే ఎలాగండీ? యేం ముహూర్తం జూసాదండీ ఆ బుగత?" అని ముహూర్తం చూసిన బుగత మీదకి కోపం వెళ్లగక్కబోయారావిడ.

"బుగతేం చేస్తాడే? తాతలు చనిపోకుండా వుండిపోతారా? ఆ అబ్బాయి తాత వయసెంతను కున్నావ్?? తొంబయి తొమ్మిదేళ్లు. యీ యేడు నెగ్గిస్తే శతాధిక వృద్ధుడని పేపర్లలో పెద్దక్షరాలో వెయ్యిస్తా మనేవాడు వియ్యంకుడు..." శాస్త్రి.

"చూసి చూసి... శుభకార్యం చెడగొట్టి చనిపోయాడు గదండీ! అయ్యో కూతురా..."

సర్ప యుద్ధం

మనుష్యులలో జాతుల మధ్య వైరం కొట్లాటలూ సర్వ సామాన్యమే కాని సాధారణంగా జంతువులు సహ జాతితో సఖ్యంగానే ఉంటాయి కోళ్ళూ గొర్రెలు అబోతులూ కొట్టుకు చచ్చినా ఆ పోట్లాటకు తెర వెనుక సూత్రదారి మానవుడే స్వత హాగా ఆవేశం వచ్చి తమలో తాము కొట్టుకోవడం అరుదుగా జరుగు తుంది ఇటీవల గోవాలో రెండు పాములు బీకర యుద్ధం చేస ట్రాఫిక్‌ని స్తంబింప జేసిన సంఘటన ఒకటి జరిగింది ఉత్తర గోవాలోని మపూసా పట్టణం బస్ స్టాండ్ వద్దకి



ఎక్కడి నుంచి వచ్చాయో రెండు పెద్ద పాములు వచ్చాయి వాటిలో ఒకటి పెద్ద నల్ల త్రాచు రెండోది పొడల పాము వచ్చినవి ఊరుకోకుండా బీకరంగా పోరాటం ప్రారంబించాయి దాంతో ఎక్కడెక్కడి జనం పరుగు పరుగున ఎచ్చి ఈ ఉచిత వినోదాన్ని చూస ఆనందించ సాగారు దాంతో వెళ్ళాల్సిన బస్సులు వెళ్ళలేదు వస్తున్న వాహనాలు ఆగిపోయాయి ఫలితంగా పెద్ద ట్రాఫిక్ జాం ఏర్పడింది. మూడు గంటల పాటు సాగిన ఈ భీకర యుద్ధంలో చివరకి అవి రెండూ వీరస్వర్గం అలంక రించాయి. జనాన్ని చెదరగొట్టు చేయవలసిన పోలీసులు కూడా వచ్చి ఈల ఊదడం కూడా మరిచిపోయి మధ్య మధ్య నోటితో ఈలలు వేస్తూ విధ్వారం వీక్షించారు.

— కె. ఆర్. కె. మోహన్

ఆకాశంలో సగం

అంటూ విచారంగా యింట్లోకి పోయారు భ్రమరాంబగారు

బంధు మిత్రులు చనిపోతే సంతాపసూచకంగా విషాదాన్ని తెలియజేస్తారు వినోద కార్యక్రమాల్ని రద్దు చేస్తారు అంతే తప్పా యిలా పెళ్లిళ్ళు గూడా రద్దు చేయాలని లేకపోతే యేదో దోషమనీ యే శాస్త్రంలోనూ లేదు తనలో తానే అనుకోసాగారు శాస్త్రిగారు

రైతు అయోమయంగా శాస్త్రివైపు చూస్తూ టేస్తగారో నాకు సెలవిప్పించండ న్నాడు

శాస్త్రిగారు సెలవిచ్చారు

* * * * *

నాన్నా! ఎం బి బి ఎస్ కి విశాఖపట్నంలో జాయిన్ కమ్మని లెటరొచ్చింది పోస్టుమేన్ తెచ్చిన కవరు విప్పి చదివి ఆనందంగా చెప్పింది నూతన!

నాన్న నుండి యే ప్రతిస్పందనా ద్వనించలేదు

అదేమిటి నాన్నా అలా వున్నారు? నూతన ఆశ్చర్యంగా అడిగింది

యిప్పుడే దశమంతపురం నుండి రైతు వచ్చి వెళ్ళాడమ్మా నాన్న

దేనికి నాన్నా? నూతన

కాబోయే మీ మామగారి తండ్రి చనిపోయా రట నాన్న

అయ్యో!! యేవిటట కారణం?? వృదాప్యమా? లేకపోతే నూతన మాటల్ని మధ్యలో నే ఆపేస్తూ

నా శ్రాదం! అన్నింటికీ కారణాలు తీస్తావు యేదైతేనేం! ఆ కారణంగా నీ పెళ్ళి ఆగిపోయింది అన్నారు చిరాకుగా భ్రమరాంబగారు శాస్త్రిగారు చెప్పలేక పోయిన విషయాన్ని చెప్తూ

అదమ్మా అసలు విషయం నీకు మెడిసన్ సీటు వచ్చినందుకానందించాలో నీ పెళ్ళి వాయిదా పడినందుకు విచారించాలో అర్థం కావటంలేదు సరే యింతకీ యేంవంటావమ్మా శాస్త్రి

మెడిసన్ చేద్దామనుంది నాన్నా కోరికగా చెప్పింది నూతన

మెడిసన్ అంటే మరో అయిదేళ్ళు గదమ్మా! అంత వరకూ పెళ్ళి వాయిదా వేస్తామా శాస్త్రి

ఎలాగూ వారే వాయిదా అన్నారు కద నాన్నా నూతన

వాళ్ళంటే చెల్లిపోతుంద టే? పోనీ అంతగా కాదంటే యీ కార్యమేదో అయిపోయాక కార్తీ కంలో నన్నా మళ్ళీ ముహూర్తం పెట్టించమా?? చిన్న ఎల్ల దాని నడుగుతారేవింటండి?

యేవిటి మీ ఆలోచన? పిల్లకి పెళ్ళి చెయ్యరా? బర్త మీద కోప్పడింది భ్రమరాంబ

పెళ్ళి చేసుకోవలసింది ఎల్లగదుటే ?? శాస్త్రి

చెయ్యవల్సింది మనవే గదా భ్రమరాంబ

మన పెద్దరికాలు ఎల్ల బవిష్యత్తోటి ఆటాడ్డానికా? శాస్త్రి

యిందులో ఆటేముందండీ?! భ్రమరాంబ

కాదా మరి? యిప్పుడు వాళ్ళేమో పెళ్ళి వాయిదా అన్నారు అది ఎన్నాళ్ళో తెలీదు అమ్మాయికేమో మెడిసన్ సీటు వచ్చింది ఎంతో మంది ఆ సీటు కోసం యెంతో తాపత్రయ పడ్తారు అలాంటి అవకాశం వచ్చినా మనం విడిచిపెట్టేస యెప్పుడో పెళ్ళి నిర్ణయిస్తామని చెప్పటం ఎల్ల బవిష్యత్తుతో ఆటలాడ్డం కాదా? శాస్త్రిగారు బాదగానే అన్నారు

ఆ ఎల్ల యెప్పటికైనా పెళ్ళి చేసుకోవల్సిందే కదండీ డాక్టర్ చేస యేం ఉద్ధరించేస్తాదీ? సాంప్రదాయబద్ధంగా ఈడుకొచ్చిన ఎల్లకు పెళ్ళి చేస బరువు దించుకోడానికి ఆలోచించాలి గానీ అవేం మాటలండీ? భ్రమరాంబగారు ఆడఎల్ల తల్లిలా మాట్లాడింది

డాక్టరైతే ఉద్ధరించలేక పోవట మేమిటి? యెంతో మంది రోగులకు చికిత్స చేస సేవ చేస్తుంది ఎందరికో ప్రాణం పోస్తుంది అంతకుమించిన గొప్పతన మేముంటుందీ మానవ జన్మకు? అయినా పస పాప నుండి పెంచి పెద్ద జేసిన మనకు యీనాడది బరు వేమిటీ? చాల్చాల్లే అని శాస్త్రిగారు ఆమె వాదనని ఖండించేసారు

తల్లీ దండ్రీ యిద్దరూ యిలా తన గూర్చి వాగ్వి వాదాల్లో దిగటం తలా ఓ కోణంలో ఆలోచించటం గమనించిన నూతన తనూ సంబాషణలో పాలొంది

మీరిద్దరూ యిలా నా గురించి వాదించుకోవట మేనా? నా అబిప్రాయ మేమిటో అన్నది పరిగణనలోకి తీసుకోరా? అని ప్రశ్నించింది

తల్లీ దండ్రీ యీ ప్రశ్నకు గతుక్కుమన్నారు శాస్త్రిగారు మౌనంగానే వుండి పోయారు భ్రమరాంబ గారు మాత్రం నీ మంచి గూర్చే చర్చిస్తున్నాం గదుటే? యిందులో నిన్ను కనుక్కోడ మేమిటి? పెద్దలం మాకు తెలీదా? మాకా అదికారం లేదా? అని ప్రశ్నించారు

నిజమేనమ్మా! పెద్దలుగా నా మంచి గూర్చే ఆలోచించొచ్చు మీరు గానీ మీతరం ఆలోచనకీ యిప్పటి మా ఆలోచనలకీ యెంతో మార్పొచ్చింది యెన్నో మార్పులు యింకా యేమో చెప్పబోతే మద్యలో నే భ్రమరాంబగారడ్డొచ్చి

యేమిటి మార్పొచ్చింది? ఈ కాలం ఎల్లలు పెళ్ళి జేసుకోటం మానేసారా? తాళి గట్టించు కోవటం మానేసారా? ఎల్లల్ని కనడం మానేసారా? అత్తవారింటికి వెళ్లడం మానేసారా? యేమిటి మీ తరంలో మార్పొచ్చేసింది? ఆవేశంగా ప్రశ్నించా రావిడ కావచ్చు కానీ ఒకప్పుడు మీలాగా తల్లీదండ్రీ ఆలోచన్లకే తన బవిష్యత్తుని విడిచి పెట్టడం లేదిప్పుడు? స్వేచ్ఛగా తమ బవిష్యత్తు గురించి తామే ఆలోచిస్తున్నారిపుడు దృడంగా అంది నూతన

యెక్కడే? యెక్కడ?? యెవరు తమ

భవిష్యత్తు తామే ఆలోచిస్తున్నారు? యెక్కడో మీనాన్నగారి లాంటి వారి దగ్గర మీకు సాధ్యమేమో! మిగతా చాలా చోట్ల తల్లీ దండ్రీ పెద్దలూ ఓ సంబంధం చూస్తారు యింత కట్నం పోస్తారు కాళ్ళు కడిగి కన్యాదానం చేస్తారు యివెక్కడ మారిపోయాయి? చెప్పవే! యివి మారిపోయాయంటే మరి పేపర్ల నిండా కట్నం చావులూ అత్తారి ఆరడి మరణాలు ఎందుకుంటాయి? చెప్పు చెప్పవే అని ఆవేశంగా అన్నారు భ్రమరాంబ గారు

శాస్త్రి గారు ఆమె వాదనకు విస్తుపోయారు నూతన ఆశ్చర్య పోయింది తల్లి యింత వాస్తవ పరిశీలనతో ఆలోచిస్తుందా అని!

కూతురు జవాబు చెప్పక పోవటంతో భ్రమరాంబ గారు ఆవేశం తగ్గించుకొని సాంత్వన స్వరంతో యేదో యువకావేశంలో మారిపోయింది లోకం అనుకొని నీలాగే కొంత మంది స్వేచ్ఛ వచ్చేసిందనుకుంటారు కానీ అదంత తేలిక కాదమ్మా స్త్రీకి యీ లోకం అనేకాటంకాలు పెట్టింది యీ లోకాన్ని నీకంటే యెన్నో యేళ్ల ముందు నుండీ చూస్తున్న మేము మా అనుభవంతో నీకు మంచిదారి చూపట్నంలో తప్పులేదమ్మా తప్పంటావా చెప్పు ? అని గూడా అడిగారు ఆఖరికి

తల్లి ఆఖరి మాటతో నూతన బాధపడ్తూ లేదమ్మా అలా ఎన్నటికీ అన్లేను మీరు తల్లీ దండ్రీ కావటం నా అదృష్టంగా బావిస్తాను అంది

అప్పటికి శాస్త్రిగారు కల్పించుకుంటూ మీ అమ్మ మాటలకు బయపడకమ్మా సాంప్రదాయం మీద మక్కువెక్కువయిన వారు కొత్తదనాన్ని కోరుకోరు కొత్తదనం దారిలో ఎదురయ్యే కష్టాలకు బెదిరిపోయి కొత్త ఊసెత్తరు ఆమె సంగతి వదిలెయ్ నిన్ను నూతన గా పెంచింది సనాతనంగా బ్రతకమని కాదమ్మా యిప్పుడు నీకేమి చెయ్యాలన్పిస్తే అదే చేయి నీ యిష్టమే మేము అమలు చేస్తాం అని తేల్చి చెప్పారు

నాకేమన్పిస్తోందంటే యిప్పటి కెలాగూ సంబంధం నిర్ణయం చేసారు యెలాగో అది వాయిదా పడింది ఎన్నాళ్ళో తెలీదు అన్నాళ్ళు ఖాళీగా వుండే బదులు మెడిసిన్‌లో చేరతాను పెళ్ళి తేదీ నిర్ణయమైతే వారు నేను చదవటానికి ఒప్పుకోకపోతే అప్పుడాలోచిద్దాం అంతవరకూ మీ కభ్యంతరం లేదుకదా? అనడిగింది నూతన

మాకేమీ అభ్యంతరం లేదు అలాగే చేద్దాం యేమంటావే? అనడిగారు భార్యను శాస్త్రిగారు

ఆ! ఆ! పెళ్ళికి సిద్ధమయి చదువుతానంటే నా కభ్యంతరం లేదు అన్నారామె!

అలా ఆ సమస్య ఆ నాటికి ముగిసింది

* * * * * * *

ఒక్కొక్కరి బ్రతుకులో ఒక్కో సమస్య ముగిసినట్లే ముగిసి మళ్ళీ మరో సమస్య రూపమెత్తుతుంది! నూతన బ్రతుకులోనూ అలాగే జరిగింది

శాస్త్రిగారు దశమంత పురం సంబంధం వారితో మాట్లాడగా మరో రెండేళ్ల దాకా కుదర దన్నారు ఆ రెండేళ్ళు నూతన మెడిసిన్ చదువు సాగించింది యీ రెండేళ్లలో అపుడపుడూ కాబోయే పెళ్ళి కొడుకు నూతన కోసం హాస్టల్‌కు రాకపోకలు చేసేవాడు యిలా అతను రావటాన్ని నూతన యిష్టపడేది కాదు తన అయిష్టతను ఓసారి తెల్పింది కూడా దానికా కాబోయే పెళ్ళి కొడుకు తేలిగ్గా నవ్వేస్తూ చూడు నూతనా! నువ్వు నా భార్యవు భార్య కోసం భర్త రావటం సహజం యిందులో నలుగురూ అనుకోవటాని కేముంది? అనేవాడు

పెళ్ళికాక ముందే భర్తగా ఊహించటానికీ అతని వెంట తిరగటానికీ యే కుతూహలమూ నూతనలో కలిగేది కాదు రెండేళ్ళు యిలా గడిచాయి మూడో యేడాది పెళ్ళి ముహూర్తం నిర్ణయ మయ్యింది పెళ్ళి మరో పది రోజు లుండగా ఓనాడు బలవంతమ్మీద సిన్మాకు తీసుకెళ్ళాడు పెళ్ళికొడుకు నూతనను సిన్మాహాల్లో అభ్యంతరకరంగా ప్రవర్తించబోతే మారు మాట్లాడకుండా లేచి వచ్చేసింది హాస్టల్‌కి! యిక అక్కడ్నించీ అతన్ని అసభ్యకర వ్యక్తిగా మనసులో ముద్రించుకుందే తప్ప యే అనుబంధాన్నీ రూపొందించుకోలేదు

మనసులో యీ ముద్రపడిన రోజు రాత్రే పెళ్ళి కొడుకు లాడ్జిలో హత్య చేయబడ్డాడు బంధు బలగం అంతా విశాఖ విచ్చేశారు తల్లీ దండ్రీతో తానూ హత్య జరిగిన లాడ్జికి వెళ్ళింది ఎవరో హతుడ్ని చూసినట్లుగా చూసిందే తప్ప తన కాబోయే భర్త మరణించినపుడు కలగాల్సిన యే వేదనా నూతనలో కలుగ లేదు యీ సంఘటనకు తల్లడిల్లిన తల్లీ దండ్రిని తెల్ల కోటూ నల్ల స్టెతస్కోపుతో నూతనంగా కన్పించే నూతన ఓదార్చి యింటికి సాగనంపి తను హాస్టల్ చేరింది

పెళ్ళికొడుకు తాత మరణంతో వాయిదాపడ్డ పెళ్ళి సమస్యకు మెడిసిన్ చదువు తాత్కాలిక పరిష్కారమైతే నేడు పెళ్ళి కొడుకు మరణంతో మెడిసిన్ పూర్తి చేయటమే అవసర మైంది

మరో రెండేళ్ళు గడిచాయి భ్రమరాంబగారు నూతన కోసం సంబందాలకై ప్రయత్నాలు చేస్తూనే వున్నారు అంతా నూతన జాతకం మంచిది కాదన్నారు ఆమెను పెళ్ళి చేసుకుంటే అశుభమే జరుగుతుం దన్నారు ఎళ్ళిళ్ల పేరయ్యలు శాస్త్రి గారింటి వైపే రావటం మానుకున్నారు

భ్రమరాంబగారు ఆందోళనపడ్తూ చూసారా! అన్యాయం! ఆ అబ్బాయి లాడ్జిలంట యే తప్పుడు పనులో చేయటాన ఎవరో చంపితే చచ్చాడా! మన పిల్ల నెత్తినేమో నష్టజాతకురాలని ముద్రేసింది

పెద్దల చమత్కారాలు

ధర్మపత్ని

కర్నాటక సంగీత విద్వాంసులు మహారాజపురం విశ్వనాథయ్యర్ గారికి దేశమంతటా శిష్యులున్నారు ఒకసారి ఆయన ఏ ఊళ్ళోనో కచేరి చేసి ఆదరా బాదరా రైలెక్కారు సగం దూరం వచ్చాక ఆయన ఆరోగ్యం దెబ్బతింది వెళ్ళాల్సిన ఊరు రాకుండానే మధ్యలోనే దిగిపోయారు శిష్యులందరూ పొగై ఆయనను ఆస్పత్రిలో చేర్చారు డాక్టర్లూ నర్సులూ కూడా ఆయనకు భక్తితో వైద్యం చేశారు చీటికీ మాటికీ ఆయనను డిస్టర్బ్ చెయ్యకండి ఎవరినీ లోపలకు రానివ్వకండి అని డాక్టర్లు హెచ్చరించారు నర్సులూ ఆయాలూ సరేనని తలలాడించారు

మహారాజపురం వారికి ఆరోగ్యం బాగాలేదన్న సంగతి ఆయన సతీమణికి తెలియ బరిచారు ఆవిడ కంగారుపడుతూ రొప్పుతూ రోస్తూ రెప్పల్ని దాటి వస్తున్న కన్నీళ్ళను ఆపుకుంటూ అర్ధరాత్రివేళ రైలుదిగి ఆస్పత్రి వెతుక్కుంటూ వెళ్ళింది గేటు ముందరి గూర్ఖాలు ఆవిడ్ని ఆపేశారు నర్సులూ



ఆయాలూ అడ్డుతగిలారు అప్పుడు ఆవిడ నేను ఆయన దర్మపత్నిని ఆయనకు ఆరోగ్యం బాగాలేదని తెలిసి కబురందితే వచ్చాను అంది

ఆవిడ్ని అక్కడే వుండమని హెడ్ నర్స్ లోపలికి వెళ్ళి విశ్వనాదయ్యర్‌తో ఈ సంగతి చెప్పింది

ప్రవేశపెట్టమన్నాడాయన

ఆవిడ తీరా లోపలికి వచ్చాక నాన్సెన్స్ ఈవిడ నా దర్మపత్ని కానేకాదు పొమ్మన్నాడు అక్కడున్న వాళ్ళందరూ ఆమెకేసి చూశారు ఆవిడకూ నోట మాట రాలేదు

ఈవిడేం దర్మపత్నండీ! ఏనాడైనా ఎప్పుడైనా కచేరి చేసి ఇంటికి వెళ్ళాక ముందు చొక్కా జేబులు వెతక్కుండా విస్తట్లో అన్నం పెట్టిందా? ఈవిడకంటే మా వూళ్ళో వూటకూళ్ళమ్మ నయం. నిజానికి ధర్మంగా వచ్చిన పత్నులు చాలామంది వున్నారు నాకు వాళ్ళెవరైనా వచ్చారేమోనని ఆశపడ్డాను అని నవ్వుతూ భార్యని కూర్చోమని సైగ చేశారు.

ఆ మాటకు అక్కడ వున్న వాళ్ళందరూ పెద్దగా నవ్వారు.

ప్రముఖుల హాస్యం పట్టు జలతారులా వుంటుంది

–ప్రయాగ

తెల్ల మచ్చలు



ఇటీవల కనుగొన్న మా ఔషధాన్ని పై పూతగా వాడినట్లయితే 3 రోజులలో తెల్లమచ్చలు రంగు మారతాయి. క్రమేణ చర్మం మామూలు రంగుకి వస్తుంది. చికిత్స కొరకు పూర్తి వివరాలు వ్రాయండి

SHYAM AYURVED BHAVAN (AP)
P O KATRI SARAI (GAYA)

విజయ షోరూమ్
జె డి హాస్పటల్ రోడ్ గవర్నరుపేట
విజయవాడ-2 ఫోన్ 77142

వివాహాది శుభకార్యములకు వలయు అన్నిరకముల ఫాన్సీ వస్త్రములకు వెంకటగిరి వగైరా అసలు జెండిజరీ చీరెలకు దయచేయండి.

తెల్ల మచ్చలు
JUGAL KISHORVAID (NO55)
P O KATRISARAI (GAYA)

తెల్ల జుట్టు
NASHIM DAWAKHANA (NO55)
P O KATRISARAI (GAYA)

ఆంధ్రపత్రిక
చదవండి!
చదివించండి!

లోకం! యిప్పుడెలాగండీ? యీ లోకం సంగతి తెలిసే చదువూ వద్దూ యేమీవద్దు యెలాగో ఆ ఎళ్లి జరిపించండన్నాను అని విచారిం చేరు

యిప్పుడా చదువు మూలానే అది ప్రశాంతంగా అక్కడ వుండ గలుగుతోంది లేన్నాడు యీ పల్లెటూరిలో వుంటూ యీ అపవాదుని భరిస్తూ యెంత బాధపడేది? అయిందేదో అయ్యింది యిక దాని పెళ్లి గూర్చి విచారించకు నాకు తెలీకుండా సంబందాల కోసం యే ప్రయత్నమూ చేయకు అని తెగేసి చెప్పారు శాస్త్రిగారు

భ్రమరాంబగారు శాస్త్రిగారి వైఖరికి ఆశ్చర్యపోయారు సరే ఆ చదువూ యీ యేడాదితో అయిపోతుంది గదా అప్పుడు చూడొచ్చులే అని ఊరుకున్నారామె!

అలా ఊరుకున్న కొన్నాళ్లకు నూతన నుండి ఓ ఉత్తరమొచ్చింది

శాస్త్రిగారు కవరు విప్పారు సంబోధనాత్మక పదాలొదిలేస్తే అందులో యిలా వుంది

ఈ మార్చితో నా హౌస్ సర్జన్ పూర్తవుతుంది తర్వాత మన ఊరొచ్చేస్తాను యిన్నాళ్ల శ్రమకూ ఫలితం లబించ బోతోంది అన్న ఆనందకర విషయం మీకు తెలియ జేయకుండా వుండలేను దాంతో బాటుగా మరో ముఖ్య విషయం

గత యేడాది కాలం నుండీ ఒక వ్యక్తితో పరిచయమయ్యింది ఆ పరిచయం స్నేహంగానూ ఆ స్నేహం అందరూ అనుమతిస్తే వివాహబందంగా మల్చుకోవా లనుకుంటున్నాం ఆయన పేరు ఆనందరావు వృత్తి జర్నలిజం

ఓసారి మా మెడికల్ కాలేజీ విద్యార్థుల సమ్మె సందర్భంగా పత్రికాఫీసు నుండి వార్తా సేకరణ కోసం వచ్చిన అతనితో మొదటిసారిగా పరిచయమైంది సమ్మెకు నేను నాయకత్వం వహిస్తున్నాను ఆ సమ్మెకాల మంతా ఆయన రోజూ కలిసే వాడు సమ్మె ముగిసింది తర్వాత అడపాదడపా అక్కడక్కడా ఎదురయ్యే వాడు అనేక విషయాలు మాట్లాడుకొనే వాళ్లం ఆయనదీ మన ప్రాంతమే! అన్నట్లు ఆయనే మాటల సందర్భంలో చెప్పాడు కులం గూర్చి తాము నియోగులమంటూ! నాకయితే యీ పట్టింపు లేదు అదలా వుంచండి నేనింకా మా మధ్య సంబందానికి యే నిర్వచనమూ యివ్వలేదు ఓసారి ఆయనే పెళ్లి ప్రసక్తి తెచ్చాడు నాకూ ఏ అభ్యంతరమూ కన్పించ లేదు రచయిత విశాల ప్రపంచంతో సంబంధం గల జర్నలిస్టు కొన్నాళ్ళుగా నన్నెరిగిన వాడూ గనక బవిష్యత్తు బాగుంటుందనే ఆలోచనతో నేనూ ఒప్పుకున్నాను

ఆయనా వారి తల్లీ దండ్రీ మన యింటికి వచ్చే బుధవారం వస్తారు అన్ని విషయాలూ మాట్లాడుతారు మీరూ ఆలోచించి మీ అబిప్రాయాన్ని తెల్పండి ఆ రోజు నాటికి నేను రాలేను యిక్కడ నాకు పరీక్షలున్నాయి

నమస్సులతో
మీ
నూతన

యీ ఉత్తరం అప్పటికి అయిదోసారి మనసులో చదువుకున్న శాస్త్రిగారు ఆరోసారి భ్రమరాంబ గారి వద్ద బయటకు చదివి విన్పించారు నూతన పెళ్లి ఓ సమస్యగా ఘనీబవించిన వారి హృదయాల్లో యీ ఉత్తరం ఆశల జలాశయాల్ని చిత్రణ జేసింది

* * * * * * *

అమ్మా! అమ్మా! డాక్టరమ్మా అర్థరాత్రి వేళ ఎవరో తలుపు గట్టిగా తట్టారు డాక్టరమ్మ వీది గుమ్మం లైటు స్విచ్చి వేసి ఎవరూ? అంటూ తలుపు తీసి వచ్చింది

ఎవరోనమ్మా! మెడలో గుడ్డ సంచీ పేపర్లూ వున్నాయి బాగా చదువుకున్న కుర్రోడిలాగే వున్నాడు సమితాఫీసు రోడ్డు పక్క సందులోని చెరువు గట్టు మీద పడున్నాడు తల మీద గాయం రక్తం కారుతోంది ఆ గట్టు మీదగా వెళ్తుంటే కన్పించాడు తీసుకొచ్చాం అని చెప్పారు

హాస్పటల్‌కి పట్టుకు పదండి అని చెప్పి లోనకెళ్లి మొహం కడుక్కుని అవసర సరంజామాతో బయల్దేరింది శేఖర్‌ని లేపాలా వద్దా అని ఆలోచించి అవసరమైతే పిలిపించ వచ్చని బయలు దేరింది

హాస్పటల్‌లో పేషంట్‌ని చూసి క్షణకాలం షాక్ తింది పేషంట్ సన్నగా బాదతో మూలుగుతున్నాడు డాక్టరమ్మ గూడా చిన్నగా గొణిగింది అది ఎవరికీ విన్పించ లేదు


చక చకా పేషెంట్ గాయాల్ని చెక్ చేసింది తలమీద బాగా గాయమైంది రక్త స్రావం ఆగటం లేదు పేషెంట్ బలహీనంగా మూల్గుతున్నాడు రక్తం అవసరం పడేట్లు వుంది వెంటనే కాంపౌండర్‌ను పిలిచి డాక్టర్ శేఖర్‌ని పిలుచుకు రమ్మని పంపించింది యిద్దరూ కలిసి అవసర వైద్య సదుపాయమంతా కలిగించారు మొత్తానికి తెల్లవారు ఝామున యిక పేషెంట్‌కి ప్రమాదం లేదు అనే ధైర్యం కలిగాక డాక్టరమ్మ యింటికి చేరింది

తెల్లగా వెలుగు రేఖలు విచ్చుకుంటున్నాయి ఆనందరావు ఆస్పత్రి బెడ్ మీద కళ్ళు విప్పాడు తల బరువుగా బాదగా వుంది అవసరమైన వార్తా సేకరణకు సిటీ నుండి యీ బస్తీకి రహస్యంగా వచ్చిన తనని ఎవరో అటకాయించి తలమీద కొట్టటం గుర్తొచ్చి అబ్బా! అన్నాడు బాధగా!

తెలివొచ్చిందా? ఎలా వుంది మీకిపుడు? అడిగారు డా శేఖర్ వచ్చి

ఫరవాలేదు డాక్టర్ నౌ ఐ యామ్ ఆల్‌రైట్ నేనెలా వచ్చానిక్కడికి! ఆ చెరువు క్రింద ఎవరో కొట్టారు చచ్చిపోయా ననుకొన్నాను నన్ను మీరు రక్షించారు అని చేతులెత్తి మొక్కాడు

పరీక్ష పోతే అంతా పోతుందా?



''ఆశావాది చూసేది ముళ్ళనుకాదు, గులాబీని నిరాశావాది చూసేది ముళ్ళనే, కాదు గులాబీని''

– ఇవి ఖలీల్ జిబ్రాన్‌కి సి.నా.రె తెలుగు మాటలు. అనుకోవటం – సాధించటం ఉత్తముని లక్షణాలే. ఆశ మానవ జీవితానికి శ్వాస అన్నది నిజమే. అందని దానికోసం కూడా ఆశించి ప్రయత్నించటంలో దోషంలేదు. అయితే, చిక్కు ఎక్కడుంది? ఆశ ఫలించనప్పుడు, అనుకొన్నది సాధించలేనప్పుడు నిరాశను కౌగలించుకోవటంలోనే చిక్కువుంది. నిప్పులో కాలిస్తేనే బంగారానికి వన్నెగదా! కష్టాలకు ఎదురొడ్డి స్థైర్యంగా నిలబడకలిగితేనే సుఖం లభిస్తుంది.

ఇంతకీ ఎందుకంటే ఈ వివరణ అంటే – పరీక్షా ఫలితాలపై నిరాశా నిస్పృహలకు గురయ్యే విద్యార్థినీ విద్యార్థుల గురించే. పదవ తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాలు వెలువడ్డాయి. త్వరలో ఎంట్రన్స్ పరీక్షలు జరగటం – ఫలితాలు వెలువడటం సాధారణ విషయమే! అయితే పరీక్షా ఫలితాలు అనుకొన్నట్టు లేకపోతే విద్యార్థిని విద్యార్థులు న్యూనతా భావాన్ని పెంపొందించుకొంటారు. వివిధ ఉద్యోగాలకు జరిగే పరీక్షల ఫలితాలు కూడా యువతీ యువకుల్ని నిర్వీర్యుల్ని చేస్తాయి. వాళ్ళు నిరాశానిస్పృహలకు లోనవుతుంటారు. కొందరు ఆత్మహత్యకు పాల్పడతారు. మనోదౌర్బల్యానికి ఈ చర్యలు ఉదాహరణలవుతాయి.

కొందరు మార్కులు తక్కువ వస్తే బాధపడతారు. మరికొందరు ఎక్కువ మార్కులు వచ్చినా – యితరులకంటె తక్కువ వచ్చినందుకు మథనపడుతూంటారు. ర్యాంకు రానందుకు కొందరు – తప్పినందుకు యింకొందరు – అనుకొన్నవిధంగా మార్కులు రానందుకు మరి కొందరు వ్యధచెందుతూంటారు. జీవితం యిక వ్యర్థం అని భావిస్తుంటారు. పరీక్ష తప్పినా, తమ అంచనా ప్రకారం ఫలితాలు లేకున్నా అసమర్థులమనీ, చదువురాని మొద్దులమనీ భావిస్తూంటారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా ఆ విధమైన భావన కలిగేలా ప్రవర్తిస్తారు.

అసలు పరీక్షా విధానం సమర్థనీయమా? ప్రస్తుత విద్యావిధానమే లోపభూయిష్టంగా వున్నప్పుడు పరీక్షా విధానం శాస్త్రీయంగా ఎలా వుంటుంది? బండెడంత సిలబస్ ప్రవేశపెట్టి అందులోంచి ఆ సమయానికి నచ్చినవి – తోచినవి 'లాటరీ'గా ప్రశ్నలు తయారుచేసి పరీక్ష నిర్వహించటం సహేతుకమా? సంవత్సరం అంతా చదివినదానిని

యమపత్రానికి అధ్యాపకుని ఊరట!

రెండు గంటలలో పరీక్షించి ప్రతిభను వెలకడతారా? ఆ సమయానికి గుర్తుకు వస్తే బాగా రాస్తారు – లేకపోతే అంతే సంగతులు. ఈ పరీక్షలు జ్ఞాపక శక్తికేగాని విజ్ఞానానికి మాత్రంకాదుగదా! పరీక్షలలో జరిగే అవకతవకలకు విద్యార్థుల 'తెలివి' బలి కావల్సిందేనా? [illegible] ప్రశ్నపత్రాలతో వుంటాయి – సమాధాన పత్రాలు దిద్దటంలో కూడా [illegible] చోటుచేసుకుంటున్నది – 'రీవాల్యుయేషన్'కి విద్యార్థికి హక్కు లేదా? [illegible] వాల్యుయేషన్ తర్వాత కంప్యూటర్ సంబంధిత ఉద్యోగి నిర్లక్ష్యంవల్లనైనా ఏదైతే పొరపాటు 'లేదోయ్' అనటం జరుగుతుంది. [illegible] కొరత – ఉపాధ్యాయుల కొరత – విద్యాబోధన కొరత – పరీక్షల్లో విద్యుత్ కోత – వెరసి విద్యార్థుల గుండెకోత! ఇవన్నీ [illegible] యుగం [illegible] అగ్నిపరీక్షలు కావా?

ఇంత అపసవ్యంగా, అపలక్షణంగా, అక్రమంగా పాటింపబడుతున్న విద్యావిధానంలో – పరీక్షా పద్ధతిలో పరీక్షా ఫలితాలు తారుమారు అయితే దిగాలుపడిపోయి "చదువుగతి యింతే..." అనుకొని దిగాలుపడిపోకూడదు – నెక్స్ట్ టైమ్ బెటర్ లక్ అనుకోవాలి. మరింత కష్టపడాలి.

– ద్వా. నా. శాస్త్రి

ఆనందరావు!

''నో.... నో, నేను కాదు– మిమ్మల్ని కాపాడిన వారు డాక్టర్ నూతన.''

''డాక్టర్ నూతన!?'' ఆశ్చర్యమూ, ప్రశ్నా ధ్వనించాయి ఆనంద్ గొంతులో.

''యే నూతన?'' మళ్ళీ ప్రశ్నించాడు.

అప్పుడే వచ్చిన నూతన–

''ఎస్, ఈ నూతనే డాక్టర్ నూతన. యే నూతన జాతకం మంచిది కాదనీ, పెళ్ళి జేసుకుంటే భర్తకి ప్రాణగండమనీ లోకం ప్రచారం చేస్తే– ఆ మాటలు మీరూ నమ్మి ఎవర్నైతే వొదులుకున్నారో.... ఆ నూతనే.... యీ డాక్టర్ నూతన.

మీరు జర్నలిస్టనీ, ప్రపంచాన్ని హేతువాదంతో పరిశీలిస్తారనీ నమ్మి మిమ్మల్ని నా జీవితంలోకి ఆహ్వానించాను. కానీ మీరు నన్ను మోస గించారు......'' యింకా యేదో అనబోతోంది ఉద్వేగంతో.

''తనూ...'' అని పిల్చాడు ఆనంద్.

''నో– అలా పిలువొద్దు. అలా పిల్చే అర్హత లేదు మీకు.'' నిష్కర్షగా చెప్పింది నూతన.

''నన్ను క్షమించి... ఆ అర్హత మళ్ళీ కల్పించమని అడుగు తున్నాను. ఒకప్పుడు మూఢనమ్మకాల శాస్త్రం, లోకం– నీ మూలంగా నాకు ప్రాణగండం వుందంటే గుడ్డిగా నమ్మి నీకు దూరమయ్యాను. కానీ, కానీ.... యిప్పుడు నువ్వే నా ప్రాణాన్ని కాపాడావ్. నన్ను రక్షించావ్. నన్ను క్షమిస్తే.... యిక ఎప్పటికీ నీకు దూరం కాను. నన్ను క్షమించు నూతనా....'' ప్రాధేయ పడసాగాడు ఆనంద్.


''సారీ... మిస్టర్ ఆనంద్. 'క్షమించు' అన్న ఒక్క పదంతో జరిగిన ఘోరాన్నంతా తుడిచేయలేం.

నా పెళ్ళే ఓ సమస్యగా ఘనీభవించి, నీవు దూరమయ్యాక, మా తల్లీ దండ్రీ పడ్డ వేదన.... యే వైద్యానికీ లొంగలేదు.

అప్పుడు–

నిజమైన మిత్రుడిగా, తోడుగా హస్తాన్ని అందించి కలిసొచ్చిన ఈ డాక్టర్ శేఖర్.... నా భర్త. మాకో కొడుకు కూడా! అంతా క్షేమంగా వున్నాం– యే గండమూ లేకుండా!

ఆడదంటే ఆకాశంలో సగం– అని ఆలోచించు ఆనంద్. అపవాదుకీ, అపనిందలకీ బలి చేస్తూ ''అరిటాకు''గా భావించొద్దు....'' అని నూతన చెప్తొంటే ఆనంద్ తల దించుకున్నాడు. ●



సీరియల్

సూపర్ గర్ల్

వింజమూరి విజయ శాంభవి

అర్జున్ తనమాటల్ని నమ్మలేదని.... అతను హైదరాబాద్‌కి ట్రంకాల్ చేసి తన తల్లి దండ్రులతో మాట్లాడదలచు కున్నాడన్న విషయం అర్థం చేసుకుంది కార్తి! తను అలిగి ఇలా వూరు వదిలి వచ్చినట్టుగా అతను అనుమానిస్తున్నాడని ఆమెకి అర్థమైంది! ఆమెకి కోపం వచ్చింది! అతనితో పోట్లాటకి దిగిందామె!

"అలా ఎందుకు అనుకుంటున్నా వేమిటి నువ్వు?"

"నిన్ను గురించి నాకు బాగా తెలుసు గాబట్టి! నిన్ను గత మూడేళ్ళుగా చూడక పోయినా నీ మొండి తనం గురించి ... సాహసం గురించి నాకు బాగా తెలుసు! ఫ్యూచర్‌లో నీతో వేగవలసిన వాణ్ని..... నీ ఆగడాల్ని భరించ వలసిన వాణ్ని నేనే నన్న విషయం మర్చిపోతున్నావు కార్తీ డియర్! ఎప్పటికప్పుడు నీ గురించిన ప్రతీ చిన్న విషయం తెలుసుకుంటున్నాను! కావాలంటే... క్రితం సారి నీ బర్త్‌డే నాడు నువ్వేం డ్రెస్ వేసుకున్నావో చెప్పనా? పింక్ కలర్ గోల్డ్ జరీ డిజైన్ వున్న మేక్సీ! ఇంకా చెప్పనా....?"

"గత జులై ఇరవై నాలుగున ఆంటీ మీద అలిగి ఓ హోటల్ రూమ్‌లో దాక్కుని 12 గంటల పాటు కనిపించ కుండా ఏడిపించావు! అవునా?"

"ఫ్రెండ్‌తో ఛాలెంజ్ చేసి 25 అడుగుల ఎత్తు నుండి క్రిందకి దూకి దాదాపు కాలు విరగ్గొట్టు కున్నంత పని చేసిన విషయం అబద్ధమా?"

"మీ చైతన్య అంకుల్‌తో పందెం కాసి ఓ లంచగొండి సి. ఐ ని.... నాటకం ఆడి యాంటీ కరప్షన్ బ్యూరో వారికి పట్టించిన విషయం అబద్ధమా?"

"...చాలా.... ఈ విశేషాలు? ఇంకా చెప్పనా?" ఓ చెయ్యి టేబుల్ మీద ఆన్చి తల ప్రక్కకి వంచి ఓరగా తన వైపు చూస్తూ చెబుతున్న అర్జున్ చాలా

(గత సంచిక తరువాయి)

అందంగా ముద్దుగా కనిపించాడు కార్తికి!

ఆ టేబుల్ ముందు కూర్చుని జడ వేసుకుంటూన్న కార్తి చూపులు మరల్చుకుంటూ.... "పాపం.... కష్టపడి చాలా ఇన్ఫర్ మేషన్ సంపాదించావే...." అంది ఎకసెక్కెంగా!

"మరి ఏమనుకున్నావు.... అర్జున్ అంటే...." అతను ముందుకి ఒంగాడు!

"మా అందాల బావ అనుకున్నాను..." కుర్చీని వెనక్కి జరుపుకోబో యింది కార్తి!

హఠాత్తుగా ఆమె బుజం మీద చెయ్యి వేసి ముందుకి ఒంగి..." మైడియర్ డేరింగ్ గర్ల్! నేను ఇప్పుడు ఫోన్ చేసి నీ విషయం అత్తయ్యకీ మామయ్యకీ చెప్పకుండా వుండాలంటే.... నేనోటి అడుగుతాను... ఇస్తావా?" అడిగాడతను తదేకంగా తమకంగా గులాబీ రేకుల్లా ఒంపులు తిరిగిన ఆమె పెదవుల వైపు చూస్తూ!

ఎర్రగా మాగిన టమేటో పండు రంగులోకి తిరిగాయి కార్తి చెంపలు! మరుక్షణం అర్థమైంది ఆమెకి.... అర్జున్‌ని కట్టడి చెయ్యటం ఎలాగా అన్న విషయం!

"అబ్బ... ఆశ....." ఆమె చటుక్కున అతడి చెయ్యి విదిలించుకుని పరుగెత్తింది!

"ఓహ్.... అర్థంచేసుకున్నావా? అయితే ఆగు...." ఆమె వెంట పడ్డాడు అర్జున్!

"కార్తీ ప్లీజ్.... ఒకే ఒక్క కిస్! ఇంకేమీ అక్కరలేదు... ఒక్కటి మాత్రమే....!"

"ఇందుకే అర్జున్ నేను జంకింది..... అమ్మో నీతో పాటు నేను ఒంటరిగా ఈ రూమ్‌లో వుండడమే! ఇలా అల్లరి చేశావంటే పారిపోతాను....." బెదిరించింది కార్తి!

ఈసారి కాస్త తగ్గాడు అర్జున్!!

"కార్తీ ప్లీజ్....." అతను అలా బ్రతిమాలుతూంటే ఆమెకి ఆ అనుభవం కొత్తగా వుంది... గమ్మత్తుగా వుంది! అతనిచేత ఇంకా ఇంకా అలా బ్రతిమాలించుకోవాలని వుంది!

మూడేళ్ళ క్రితం దాకా తనకి సంతోషం అంటు కలిగితే పరుగెత్తుకు వచ్చి "బావా" అంటూ తన బుగ్గల్ని గట్టిగా ముద్దు పెట్టుకునే కార్తి.. హఠాత్తుగా పెరిగి పెద్దదయి కనబడటం... ఇంతలా బిడియపడటం.... అంతటి డేరింగ్ గర్ల్ కూడా బుగ్గల్ని ఎర్రగా చేసుకుని చూపుల్ని దించుకోవడం... చూడముచ్చటగా తమాషాగా వుంది అర్జున్‌కి కూడా!

కార్తి అర్జున్‌ని అలా ఉడికించిందే గాని అతనికి అందకుండా జాగ్రత్త పడింది!

"ముందున్నాయి ముద్దుల బావా... మురిపాలు తీర్చుకునే రోజులు. మీసాలతో పాటు అంత పెద్ద మగాడివి అయిపొయ్యావా ఏమిటి?" వెక్కిరిస్తూనే హెచ్చరించిందామె అతన్ని...." తరువాత ముద్దుతో ఆగవు నువ్వు...." అంటూ!

"ఎక్కడికి పోతావు నా చేతిలో నుండి తప్పించుకుని? ఈ అర్జున్ తడాఖా ఏమిటో చూస్తావు...." ఎడమ చేత్తో అలవోకగా మీసం మెలివేశాడు అర్జున్!

తరువాత అతను తన ఫ్రెండ్స్‌ని పిలిచి కార్తిని పరిచయం చేశాడు! అందాల కార్తిని చూసిన అందరూ తన అదృష్టాన్ని అభినందిస్తూంటే మరో సారి నూనూగు మీసాల మీదకి పోయింది అర్జున్ చెయ్యి!

ఆ మధ్యాహ్నం పన్నెండు గంటలప్పుడు... అంత క్రితం ఇద్దరూ కలసి లంచ్ తీసుకుని.... కలసి కబుర్లు చెప్పుకుని ... తరువాత బెడ్ మీద వాలాడు అర్జున్!

"కార్తీ రాత్రంతా జర్నీలో నిద్రలేదుగదూ? ఇలా వచ్చి పడుకో! చిచ్చు కొడతాను! జోల పాడతాను....." అల్లరిగా పిలిచాడు అర్జున్!

చప్పున లేచి వచ్చింది కార్తి! ఆశగా చూస్తూ ప్రక్కకి జరిగాడు అర్జున్.... ఆమెకి చోటిస్తూ! చటుక్కున ముందుకి ఒంగి కసుక్కున గిల్లింది అతని తొడమీద కార్తి! కెవ్వు మంటూ ఇంతెత్తున ఎగిరి పడ్డాడు అర్జున్!

"తమాషా నా? ఏమనుకున్నావ్ కార్తి అంటే? మరో అయిదేళ్ళ పాటు పిచ్చి ఆలోచనలు కట్టిపెట్టు! లేదంటావా.... ఇదే శాస్తి జరుగుతుంది... మైండ్ యూ...." వాడిగా వున్న చేతుల గోళ్ళు చూపించింది!

భయంగా చూశాడు అర్జున్! విజయ గర్వంగా నవ్వబోయింది కార్తి! కానీ.... ఆమె వూహించని విధంగా హఠాత్తుగా ఆమె నడుము చుట్టూ చేతులు వేసి ఆమెని తన మీదకి లాక్కున్నాడు అర్జున్! అతని మీద పడిపోయింది యధాలాపంగా నిలబడిన కార్తి! ఆమెని తన కౌగిలిలో బంధిస్తూ

జరిగిన కథ 19: రాణికి సహాయపడాలనుకున్న కార్తికి అడుగడుగునా శత్రువుల నుంచి ఆటంకాలు ఎదురవుతాయి. విజయవాడలో లాయర్ రంగనాయకిని కలుసుకునేందుకు వెళ్ళగా ఆమె తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో వుందన్న సమాచారం తెలుస్తుంది. కార్తిని వెతుక్కుంటూ విజయవాడ చేరిన చైతన్య స్పృహకోల్పోయి పడివున్న రోజ్‌ను రక్షిస్తాడు. రోజ్ ద్వారా విషయం తెలుసుకున్న చైతన్య కార్తికోసం మద్రాసు వెళ్లి నిరాశపొందుతాడు. మద్రాసులో అనుకోకుండా కార్తికి బావ అర్జున్ తటస్థపడతాడు.

విజయగర్వంగా నవ్వాడు అర్జున్' మల్లెపువ్వు లాంటి ఆమె స్పర్శ అతడ్ని ఉద్రిక్తుడ్ని చేసింది'

కార్తీ మై స్వీట్ హార్ట్ అతను తమకంగాఒంగి ఆమె గులాబీ పెదవుల్ని అందుకోబోయాడు'

'కార్తి డేరింగ్ గర్ల్ కావచ్చు' కరాటే ఫైటర్ కావచ్చు' ఒక మామూలు మగవాడు ఆమె శరీరం మీద చెయ్యి వేసే సాహసం చెయ్య లేక పోవచ్చు ' వేసి బట్టకట్టలేక పోవచ్చు' కానీ అర్జున్ ఆమె బావ' ఆమె ప్రాణాదికంగా బావించే ప్రేమించే ఆమె కలల్లోని కథా నాయకుడు' కాబొయ్యే ఆమె జీవిత బాగస్వామి'

తమది సరసాలు సాగించే వయసూ సరదాలు తీర్చుకునే వయసూ కాదన్నది ఆమె వ్యక్తిగత అబిప్రాయం కావచ్చు కానీ అతన్ని తిరస్కరించడానికీ అడ్డు చెప్పడానికీ తనకి శక్తి చాలదని ఆ క్షణంలో ఆమెకి అనిపించింది'

కార్తి బయపడింది' దుర్మారులూ రాక్షసులూ అయిన శత్రువులకి వారి రివాల్వర్ లకి బయపడనీ కార్తి వారి రాక్షసత్వానికీ ఎమాత్రం జంకని కార్తి అర్జున్ లోని ఈ ఆవేశాన్ని చూసి నిజంగా బయపడింది'

అతని వయసు తెచ్చిన ఆపలేని ఒపలేని ఆ ఉద్రేకాన్ని చూసి బయపడింది'

సరిగా అప్పుడు జరిగింది ఆ ఇద్దరూ వూహించని ఆ సంఘటన ???

★ ★ ★ ★ ★

గాడ సుషుప్తిలో నుండి ఎవరో మేల్కొలిపినట్టుగా కళ్ళు విప్పి చూసింది రోజ్' ఇనుప సమ్మెటలతో మోదినట్టుగా ఆమె తల పోటుగా వుంది' కళ్ళు విప్పగానే ఆమకళ్ళకి కనిపించింది ఆజాను బాహు వైన అపరిచిత



సూపర్ గర్ల్

యువకుడు!

హల్లో అంటూ పలకరించాడతను!

అతని వైపు వింతగా చూసింది రోజ్!

ఎలా వుంది ఒంట్లో? మళ్ళీ పలకరించాడతను!

ఎక్కడో చూసింది తను ఇతడ్ని! హఠాత్తుగా గుర్తు వచ్చింది రోజ్‌కి! తను వున్నది హోటల్ రూమ్‌లో అని! హఠాత్తుగా ఉలిక్కి పడిందామె! చప్పున తల తిప్పి చూసింది! టేబుల్ క్లాక్ ఏడు గంటలు చూపుతోంది! కిటికీలో నుండి పడుతూన్న నులి వెచ్చని ఎండ హాయిని గొలుపుతూంది!

అయితే ఆ సంఘటన జరిగింది రాత్రా?

ఇతను ఇతను రాత్రి తనని బెదిరించి స్పృహ తప్పించిన ఆగంతకురాలి వెనక రివాల్వర్‌తో నిలబడిన వ్యక్తిగదూ? ఇతను శత్రువుల మనిషా?

రోజ్ నుదుటి మీద చిరుచెమటలు అలుము కున్నాయి!

మిమ్మల్నే ఎలా వుంది మీ ఒంట్లో? ఆర్‌యూ ఆల్ రైట్ అని అడుగుతున్న అతనివైపు వింతగా చూడసాగింది రోజ్!

ఇంత మామూలుగ మర్యాదగా పలకరిస్తున్నా డేమిటి ఇతను? ఎవరితను? శత్రువుల మనిషి కాడా?

* * * * *

చెవులు గుంయ్ మనేలా మ్రోగుతున్న కాలింగ్ బజర్ చప్పుడుకి ఉలిక్కిపడి కార్త్తని వదిలేశాడు అర్జున్!

ఆ కాస్త సమయాన్ని సద్విని యోగం చేసుకుంటున్నట్టుగా ఒక్క సారిగా అతని చేతుల్ని విదిలించి కొట్టి పరుగెత్తుకెళ్ళి తలుపు తెంచ వచ్చిన ఆ ఆపద్బాంధవుడు ఎవరా అన్నట్టు చూసిన కార్తి ఎదురుగా కనిపించిన వ్యక్తిని చూసి ఉలిక్కిపడి అప్రయత్నంగా ఓ అడుగు వెనక్కి వేసింది!

ఎవరది? అంటూ లేచి వచ్చిన అర్జున్ కూడా గుమ్మంలో గంభీరంగా నిలబడిన ఆ పర్సనాలిటీని చూసి ఉలిక్కి పడ్డాడు!

* * * * *

ఖంగారు పడకండి! నేను మీ శ్రేయోభిలాషినే చిరునవ్వు నవ్వాడు ఆ యువకుడు!

రోజ్ అయోమయంగా కాస్త ప్రశ్నార్థకంగా చూసిందతని వైపు!

నేను చైతన్య ఫ్రెండ్‌ని! రాత్రి అతడు మెడ్రాస్ వెడుతూ మిమ్మల్ని కాస్త కనిపెట్టి వుండమని నాకు చెప్పి వెళ్ళాడు! పలకరించి పోదామని వచ్చాను! అదృష్టం అలా నేను రావడం! అఫ్‌కోర్స్ మీదే ననుకోండి ఆ అదృష్టం అంటూ నవ్వాడతను!

అతని మాటలకి కాస్త రిలీఫ్‌గా ఊపిరి పీల్చుకోబోతున్న రోజ్ అతని ఈ చివరి మాటకి కాస్త రోషంగా చూసింది!

అది కనిపెట్టి అన్నాడతను

రాత్రి మీరు ఓ డెత్ సెల్ లోకి వెళ్ళిపోబోయే సమయంలో నేను వచ్చాను! లేకపోతే ఇప్పటికి మీ పరిస్థితి చాలా దయనీయంగా వుండి వుండేది! మిమ్మల్ని నేనేదో తక్కువ చేసి మాట్లాడుతున్నాననుకోకండి! రాత్రి మీరు చిక్కుకో బోయిన విషమ పరిస్థితిని గురించిన నిజం చెబుతున్నానంతే అన్నాడతను మళ్ళీ!

తమాయించుకుంటూ అడిగింది రోజ్ ఆ డెవిల్ ఎక్కడ?

పోలీసు లాకప్‌లో రెస్ట్ తీసుకుంటోంది మామూలుగా చెప్పాడతను!

ఉలిక్కిపడి చూసింది రోజ్!

నా మాటలమీద మీకు నమ్మకం కుదరటం లేదా ఏమిటి?

వైనాట్? మెల్లగా అంటూ లేచి కూర్చుంది రోజ్!

మీరు ఇకలేచి స్నానం [illegible]ది ముగించి రెడీ అయితే మిమ్మల్ని హైదరాబాద్ ట్రైన్ ఎక్కిస్తాను! అక్కడితో నా రెస్పాన్సిబిలిటీ తీరిపోతుంది సోఫాలో వెనక్కి వాలి ఆమె వైపు చూస్తూ అన్నాడతను!

ఈ సారి చటుక్కున అంది రోజ్ అవసరం

ఉత్తర భారత యాత్రలు

మీరు క్రొత్తఢిల్లీ విచ్చేసినపుడు "హోటల్ సదరన్"లో బస చేయండి రోజుకు రూము అద్దె రూ 90-120 గ్రూపులకు తక్కువ రేట్లలో వసతి. ఉత్తమమైన దక్షిణభారత శాకాహార భోజన వసతులు రైల్వే స్టేషన్ విమానాశ్రయముల నుండి హోటలుకు రవాణా సౌకర్యములు గలవు

సదరన్ ట్రావెల్స్ క్రొత్త ఢిల్లీ నుండి ఈ క్రింది ప్రదేశములకు బస్సులు నడుపుచున్నది

నం	యాత్రాస్థలం	సమయం చార్జీ	బయలుదేరు సమయం
1	అలహాబాద్ వారణాసి-గయా-అయోధ్య-హరిద్వార్ రిషికేష్	6రోజులు రు 600	ప్రతి సోమవారం
2	ఆగ్రా-తాజ్‌మహల్-జైపూర్ మధుర-హరిద్వార్ -రిషికేష్ ముస్సోరిహిల్	4రోజులు రు 450	ప్రతిసోమవారం
3	జమ్ము వైష్ణవదేవి-శ్రీనగర్(కాశ్మీర్)- గుల్మార్గ పహల్‌గామ్ కురుక్షేత్రం	9రోజులు రు 750	ప్రతి శుక్రవారం
4	బద్రినాథ్ కేదార్‌నాథ్ గంగోత్రి-యమునోత్రి-హరిద్వార్ మొ॥	13 రోజులు రు 1300	ప్రతి2వశుక్రవారం
5	బద్రినాథ్ కేదార్‌నాథ్-హరిద్వార్	7రోజులు రు 650	ప్రతి శుక్రవారం

మరియు ఆగ్రా ఢిల్లీ జైపూర్ హరిద్వార్ మొదలగు ప్రదేశములకు ఢిల్లీనుండి సూపర్ డీలక్స్ వీడియో బస్సులు వెళ్ళుచున్నవి రిజర్వేషన్లకై మద్రాసు హైదరాబాద్ క్రొత్త ఢిల్లీ లోని మా ఆఫీసులను సంప్రదించండి

SOUTHERN TRAVELS (Regd.)

(Winners of Transworld GOLD MEDAL for the Meritorious Services)

- హోటల్ సౌరా బిల్డింగ్ మద్రాసు సెంట్రల్ ఎదురుగా మద్రాసు 3 ఫోన్ 31553
- హోటల్ అయోధ్య బిల్డింగ్ లక్డీకాపూల్ హైదరాబాద్ 4 ఫోన్ 227233

హోటల్ సదరన్ / సదరన్ ట్రావెల్స్

ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ

[illegible] /2 [illegible] ఆర్య సమాజ్ రోడ్ కరోల్‌బాగ్ న్యూఢిల్లీ ఫోన్ 5722210 5739508

రచయితలకి సూచనలు

ఆంధ్ర సచిత్రవారపత్రికకి పరిశీలనార్థం తమ రచనలని పంపే వారు ఈ కింది సూచనలని గమనించ కోరుతున్నాము

రచనలు కాగితానికి ఒక వైపే సిరాతో లేదా బాల్ పెన్‌తో రాయాలి కాగితానికి రెండు వైపులా రాసి ఉన్న రచనలని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలు కథలైతే 10 అరఠావు పేజీలకి మించకుండా ఉంటే మంచిది వ్యాసాలు 3 అరఠావు పేజీలు మించరాదు వ్యాసాలు పంపేవారు వాటికి సంబంధించిన బొమ్మలు లేదా ఫొటోలు జతపరిచి పంపటం అవసరం

రచనలు స్వంత రచనలై ఉండాలి అనువాదాలు అనుసరణలు కాపీ రచనలు పంపరాదు ఆ మేరకి రచయిత(త్రి) హామీ పత్రం రాసి సంతకం చేసి రచనతో పాటే పంపాలి

రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే రాసి ఉండాలి వ్రాత ప్రతి మీద రచయిత(త్రి) పూర్తి చిరునామా స్పష్టంగా పిన్‌కోడ్‌తో సహా రాయాలి

కథల పరిశీలనకి 1-2 నెలలు నవలల పరిశీలనకి కనీసం 6 నెలలు పట్టవచ్చును పరిశీలన అయిన తర్వాత ఏ విషయం ఆయా రచయిత(త్రు)లకి తెలియచేయటం జరుగుతుంది ప్రచురణకి స్వీకరించని రచనలని తిప్పి పంపకోరేవారు తమ రచనతో పాటే స్వంత చిరునామా కల తగినన్ని తపాలా బిళ్ళలు అతికించిన కవరు జత పరచి పంపాలి లేకపోతే వాటిని తిప్పి పంపటం సాధ్యం కాదు రచనలు తిప్పి పంపే విషయంలో తగిన జాగ్రత్త తీసుకోటం జరుగుతుంది కానీ పోస్టులో పోయే వాటి విషయంలో మేము బాధ్యతని స్వీకరించలేము వాటిపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకీ అవకాశం లేదు

రచనలు పంపిన వారు తమ చిరునామా మారిన సందర్భంలో వెంటనే ఆ విషయాన్ని మా కార్యాలయానికి తెలియ చేస్తూ ఒక కార్డు రాయటం అవసరం

ఉత్తరాలు తదితర పాఠకుల శీర్షికలకి రాసే వారు కూడా తమ పేరు పూర్తి చిరునామా ఇవ్వాలి రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే ఉండాలి లేకపోతే వాటిని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలని సంపాదకుడు ఆంధ్ర సచిత్రవారపత్రిక గాంధీనగరం విజయవాడ – 520003 అనే చిరునామాకి పంపాలి కవరు పైభాగంలో శీర్షిక పేరు రాయటం మంచిది

– సంపాదకుడు

కార్తి సాహసం

లేదు! నేను వెళ్ళ గలను' రాత్రి మీరు చేసిన సాయానికి మెనీ మెనీ థాంక్స్ '

అతను నవ్వాడు 'మీకు రోషం జాస్తి లాగుంది! మీరు ఒంటరిగా వెళ్ళగల నంటే నాకేం అభ్యంతరం లేదు! కానీ ఒక్కటే చిక్కు శత్రువులు మిమ్మల్ని వెంటా డవచ్చు' చైతన్య ఈ విషయమై నన్ను గట్టిగా హెచ్చరించాడు గాబట్టి చెబుతున్నా లేకపోతే నీ విషయం నాకేం పట్టదన్నట్టుగా అన్నాడతను!

ఈసారి రోజ్ మాట్లాడలేక పోయింది! తమని వెంబడించిన రెండు శత్రువుల మురాలు గుర్తు వచ్చాయి ఆమెకి! ఈ దుర్మార్గులు కార్తీని వదిలేసి తన వెంట పడ్డారా ఏమిటి? అనుకుందామె!

బైదిబై మీ పేరేమిటో నేను తెలుసుకోవచ్చా? అడిగాడతను!

తల తిప్పి అతని వైపు చూసింది రోజ్! కూరియస్‌గా చూస్తున్నాడతను!

రోజ్ లేచి అద్దం దగ్గరికి వెళుతూ అందామె!

ఓహ్ సార్ధక నామధేయు లన్న మాట?

చివ్వున తలతిప్పి చూసింది రోజ్! నిర్మొహమాటంగా నఖశిఖ పర్యంతం అన్నట్టు చూస్తున్నాడతను తననే!

జీవితంలో తొలిసారిగా ఓ పురుషుడి చూపులకి కలవరపడిందామె! మగవాడి ఆకలి చూపులు రోజ్‌కి కొత్తగాక పోయినా ఆమెలో అలజడి రేపిన పురుషుడే తారసపడలేదు ఇంత వరకూ!

అతని చూపుల్ని తప్పించు కోవడాని కన్నట్టుగా అందామె

నేను ట్రైన్‌లో వెళ్ళడానికి ఎలా వీలవుతుంది?

ఎందుకు వీలవదు? అడిగాడు అతను!

నా టాక్సీ వుందిగా '

టాక్సీనా ? అర్ధంగానట్టు చూశాడతను!

అవును! నా టాక్సీ అంది మామూలుగా!

అంటే ?

మీకు తెలీదా ఏమిటి? నేను టాక్సీ డ్రైవర్‌ని లేడీ డ్రైవర్‌ని అంది రోజ్!

ఈ మాట విని తెల్లబోయినట్టు చూశాడతను! ఏమిటీ సుందరంగా సుకుమారంగా వున్న ఈ అమ్మాయి టాక్సీ డ్రైవర్ ? అలా చూస్తూండిపోయాడతను రోజ్ వైపు!

రోజ్ అదేమీ గమనించనట్టే బట్టలు తీసుకుని బాత్‌రూమ్‌లోకి వెళ్ళి పోయింది! ఇలాంటి ఆశ్చర్యాలు చూపులూ ఆమెకేం కొత్తగాదు!

* * * * *

నేను పోలీసు ఇన్స్‌పెక్టర్‌ని! రైడింగ్‌కి వచ్చాం! మిస్టర్ ఎవరీ అమ్మాయి? గర్జిస్తున్నట్టు అడుగుతున్న అతని వైపు కాస్త బెంగారుగా చూసింది కార్తి!

అర్జున్ తమాయించు కున్నాడు! అతడు తొణక్కుండా చెప్పాడు నా పేరు అర్జున్! ఈ అమ్మాయి నా పియాన్సీ! త్వరలో మా పెళ్ళి జరగబోతోంది తొణక్కుండా అన్నాడతను!

నవ్వాడు ఆ ఇన్స్‌పెక్టర్ ఇలాంటి కాబొయ్యే మొగుడూ పెళ్ళాల్ని నా సర్వీసులో లక్షా యాభై జంటల్ని చూశాను! నడ వండి మిస్టర్ స్టేషన్‌కి గుడ్లెర్రజేశాడు!

తెల్లబొయ్యి బెంగారుగా అర్జున్ వైపు ఆ ఇన్స్‌పెక్టర్ వైపు చూడసాగింది కార్తి! అర్జున్‌కి చటుక్కున కోపం వచ్చేసింది! ఎర్రగా చూశాడతని వైపు!

మాటలు మర్యాదగా రానీయండి ఇన్స్‌పెక్టర్! ఏమనుకుంటున్నారు మమ్మల్ని? కాస్త తీవ్రంగా అన్నాడతను!

వాట్? నాకే నీతులు చెబుతారా? ఎవరనుకున్నావు నన్ను? నడు నడు బయటికి కళ్ళు పెద్దవి చేసి లాటీ వూపుతూ రెండు అడుగులు ముందుకి వేశాడు!

అనుమానంగా అతడి వైపు చూశాడు అర్జున్! ఇతన్ని తను ఎక్కడో చూశాడు ఎక్కడ? ఎక్కడయి వుంటుంది?

ఇంతలో హఠాత్తుగా తగ్గిపొయ్యి అన్నాడు ఆ ఇన్స్‌పెక్టర్

పోనీ మిస్టర్! మీరు ఇద్దరూ ఈ హోటల్ రూమ్‌లోనే లేరనుకుంటాను! నేను మిమ్మల్ని చూడలేదనే అనుకుంటాను! ఓ థౌజండ్ వుంటేచూడు! అర్జంట్‌గా ఇచ్చెయ్ కమాన్ క్విక్

అతడి మాటపూర్తిగాకముందే పట్ మంటూ కొట్టాడు అర్జున్ అతని నోటిమీద! తూలి తలుపు మీద పడ్డాడు ఇన్స్‌పెక్టర్!

తెల్లబోయిన కార్తి అర్జున్ ఏమిటా తొందరపాటు అతడి చెయ్యి పట్టుకోబోయింది బెంగారుగా!

నువ్వు దూరం వెళ్ళు కార్తీ! వీడు పోలీసు ఇన్స్‌పెక్టరూ కాదు పాడూ కాదు! వీడో పెద్ద ఛీటర్ కోపంగా అన్నాడు అర్జున్

ఉలిక్కి పడి చూసింది కార్తి అతడి వైపు

* * * * *

ఖాకీ దుస్తులు ధరించి మగరాయుడిలా వున్న రోజ్ వైపు ఎంతగా ఆశ్చర్యంగా చూస్తూండి పొయ్యాడు అతడు!

రూమ్ బాయ్ తెచ్చిన బ్రేక్ ఫాస్ట్ తీసుకున్నారు ఇద్దరూ! అంత సేపూ అతడు నిశ్శబ్దంగా వుండటం చూసి అతను ఇందాకటి షాక్ నుండి ఇంకా కోలుకోలేదని గ్రహించి నవ్వుకుంది రోజ్!

ఇతడు రాత్రంతా కాపలాకాస్తున్నట్టుగా తన దగ్గర కూర్చున్నాడా? అనుకుంది ఆమె! తరువాత

మరి నేను బయలుదేరనా? అడిగింది రోజ్

అతడు ఆమెవైపు చూస్తూ లేచి నిలబడి అన్నాడు జస్ట్ వెయిట్ హియర్ మిస్ ఇప్పుడే వస్తాను అంటూ రూమ్‌లో నుండి వెళ్ళిపోయాడు



మంగళసూత్రం దక్కించాను!

నేను ఇంటర్ పరీక్షలు వ్రాసి సెలవుల్లో ఇంటి దగ్గరున్న రోజులవి నంద్యాల నుండి మా ఫ్రెండ్స్ ముగురు వస్తే అందరం కలసి సరదాగా సెకండ్‌షోకి బయలుదేరాం ఇంకా బుకింగ్ తెరవలేదు దాహంగా ఉన్నందువల్ల కూల్‌డ్రింకు తాగి వద్దామని కూల్‌డ్రింకు షాపుదగ్గరికి వెళ్ళి కూల్‌డ్రింక్స్ తాగుతూ ఓపెన్ బుకింగ్ వైపు చూస్తున్నాం ఇంతలో టికెట్స్ ఇవ్వడానికి బెల్ మ్రోగింది ఒక్కొక్కరే టికెట్ తీసుకుంటున్నారు అందరూ వెళ్ళాక ఒకామె టికెట్ తీసుకునేందుకు బుకింగ్‌లో చేయి పెట్టింది అక్కడే చాలా సేపటి నుంచి నిల్చొని ఉన్న ఒకడు బుకింగ్‌లో చేయి పెట్టిన ఆమె మెడలో ఉన్న మంగళసూత్రాన్ని లాక్కొని ఎంట్రెన్సు గేటువైపు దూసుకు వస్తున్నాడు ఆమె దొంగ దొంగ అని అరుస్తున్నా అందరూ అయోమయంగా అలా చూస్తూ ఉండిపోయారు ఎంట్రెన్స్ గేటు దగ్గర ఉన్న నేను వాని కాలికి నాకాలు అడ్డుపెట్టడంతో వాడు బెదిరిపోయి బోర్లాపడ్డాడు వెంటనే అక్కడ ఉన్న

కిళ్ళీషాపువాళ్ళు కూల్‌డ్రింకుషాపువాళ్ళూ వచ్చి వాడిని పట్టుకుని చితకబాది వాడి చేతిలో ఉన్న మంగళసూత్రాన్ని నా చేతికి ఇచ్చారు ఇంతలో అక్కడికి వచ్చిన మంగళసూత్రాన్ని పోగొట్టుకున్న ఆమె చేతిలో మంగళసూత్రం పెట్టాను ఆమె నన్ను తెగ మెచ్చుకుంటూ కృతజ్ఞతలు తెలియ చేసింది మా ఫ్రెండ్స్‌తో పాటు అక్కడున్న వారందర్నూ నా సాహసాన్ని మెచ్చుకొంటూ నన్ను అభినందించారు

కె కృష్ణవేణి (అనంతపురం)

చెయ్యాలన్న ఊహ

ముందే చెప్పేస్తున్నాను ఇదో చిన్న సరదా ప్రయోగం

నిర్ణయించుకున్న లైన్లు పన్నెండు ఈ 12 లైన్ల కవిత్వంలోనే ఒక్కో లైన్‌లో ఒక్కో అక్షరం చేరుతూ వస్తూంటుంది మొదటిలైన్‌లో ఒకటే అక్షరం వుంటే చివరిలైన్‌లో 12 అక్షరాలుంటాయి ఆకారం– చపాతీ లా ముక్కోణాకారంగా వుంటుంది కేవలం ఇదో సర్కస్ ఫీట్ విరామ చిహ్నాలు– సున్నలు పరిగణించ కూడదు మొదటి నాల్గయిదు లైన్లలో చెప్పడానికేం వుండదు అసలు బావం అంతా ఐదారు లైన్ల తరువాతే

దీన్ని కొండతోనో– త్రికోణంతోనో పోల్చచ్చు కొండతో పోలిస్తే దీనికంతటి ఔన్నత్యం వస్తుందో– రాదో నన్న బయం త్రికోణంతో పోలిస్తే సెక్స్ సింబల్ అనుకొనే ప్రమాదం వుంది

అందుకని దీన్ని చపాతీ అన్నాను డాల్డా (పస) తక్కువై సరిగా కాలక పోయినా

పెనం హీటు (ఉత్సాహం) ఎక్కువై మాడిపోయినా పొయ్యి దగ్గరుండే వారికి తెలీదు కదా! కనుక చిర్నవ్వో– చిరాకో ఓపికతో దయతో వాట్నిటు ప్రసరించండి!

జా సు ణ్యం

అదీ కారణం

రా
వయ్యా
రామయ్యా!
ఇలా కూర్చో!!
అదుగో కుర్చీ!
సిటీ బయాగ్రఫీ
వింటే తెప్పిస్తా కాఫీ
రాళ్ళు లేచిన రోడ్లు చీ
కాకు పెట్టే ఓవర్లో డ్రైన్లు
నత్త నడక లో కల్ ట్రైన్లు
నిదుర్లేని ఖజానా విషాదాంతం
మొదలిడ్తే విన్లేవు సొంతం! అనంతం!!

(అయినా నిర్ణీత పాదం అయిపోయింది కనుకఇక చెప్పను)

రైలు నడక

కూ
బండి
ప్రగతి
కందాం! రండి!
రైలు నడక్కి
ముందడుగు ఏదీ?
మౌలాలీ–సనత్నగర్
నడికూడి– టీబీనగర్
రెండే ట్రాక్స్ స్వాతంత్ర్యానంతరం
చేపట్టి పుష్కరం దాటిందప్పుడే!
ఆంధ్రులం మేం! ఆలస్యం మా జన్మ హక్కు!

(ఇందులో ఓ లైన్ (రైల్వే లైన్ కాదు) పొడయి పోయిందని తీసేశాం!)

రేటు తక్కువ ఐటమ్

టీ
కాఫీ
చపాతీ
వడా ఇడ్లీ
మసాలా దోసె
కోవా బూందీ లడ్డూ
బాసుందీ ఫ్రూట్సలాడ్
రసగుల్లా బాదంఖీర్
దొరకని వంటూ ఏం లేవు
ఆలస్యం చేస్తే సీట్లుండవు
అరరే! ఒక అంశం స్థానభ్రంశం!
నరమాంసం కారు చౌక! వదిలేశాం!

తిప్పా చప్పాతి

(అంటే తిరగేసిన చపాతి అని)

హార్దిక స్వాగతం ఆధునికతకు
హద్దు మీరక ఉన్నంత వరకు
అపతరమా నూతనతను?
అనవసర మంటాన్నేను
అన్నింటా అనవరతం
రావాలి కొత్తదనం!
నీతి తప్పవద్దు!
రోత కావద్దు!
బ్లూ కల్చర్
మా కొద్దు
శాంతి!
దా!

సూపర్ గర్ల్

హుందాగా నడుస్తూ వెళుతున్న అతనివైపు ఓ క్షణంపాటు అలాగే చూస్తూవుండిపోయిన రోజ్ అంతలోనే తనను తాను సర్దుకుని తన ఏర్ బ్యాగ్ సర్దుకోసాగింది

ఎలావుంది కార్తి? ఎక్కడ ఏ పరిస్థితుల్లోవుంది? చైతన్య ఆమెని కలుసుకోగలడా? ఈ విషవలయం నుండి ఆమెని రక్షించగలడా? ఆలోచించసాగిందామె

అయిదు నిముషాల తరువాత తిరిగి వచ్చాడు బయటికివెళ్ళిన అతను

రండి అన్నాడు

నా టాక్సీలోనే బయలుదేరుతాను నేను హెచ్చరికగా గుర్తుచేసిందతనికి

ఈసారి ఆమెవైపు చూసి నవ్వాడతను మీ యిష్టం అంటూ

వెంటనే చూపులు మరల్చుకుని అతనివెంట క్రిందికి దిగివచ్చిందామె తన ఎయిర్‌బేగ్‌ని భుజానికి తగిలించుకుని! ఆమె తన టాక్సీలో కూర్చుంటూండగా దూరంగా నిలబడివున్న యిద్దరు వ్యక్తులను పిలిచాడతను వారు పరుగెత్తుకువచ్చి అతనికిసెల్యూట్ చేసి నిలబడ్డారు

ఈ ఇద్దరూ మీకు తోడుగా హైదరాబాదు వరకూ వస్తారు ఇందుకైనా అడ్డుచెప్ప రనుకుంటాను అన్నాడు

ఆశ్చర్యంగా చూసింది వాళ్ళవైపు రోజ్! ఇక ఆమె ఏమీ అనలేకపోయింది ఆమె ఇంజన్ స్టార్ట్ చెయ్యబోతూ హఠాత్తుగా అతనివైపు చూ ...

మీరు రాత్రి చేసిన సాయానికి నేను హృదయపూర్వకంగా మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను నిజంగా రాత్రి ఆ సమయంలో మీరు రాకపోయివుంటే ఆ దుర్మార్గులమధ్య చిక్కిపొయ్యి ఏ బయంకరమైన బాదలు అనుబవించాల్సి వచ్చేదో అని నాకు యిప్పుడు అన్పిస్తోంది ఆలోచిస్తుంటే ఇందాక కాస్త మూర్ఖంగా ప్రవర్తించానేమో మిమ్మల్ని నొప్పించివుంటే నన్ను క్షమించండి అందామె

అతడు నవ్వి ఇట్సాల్ రైట్ అన్నాడు

అప్పుడు అడిగిందామె మీరు మీ పేరు?

నా పేరు రమేష్‌చంద్ర ఇక్కడ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా చేస్తున్నాను కూల్‌గా చెప్పాడతను

అదిరిపడి అతడివైపు చూసిందామె

గుడ్‌బై అండ్ గుడ్ లక్ అనేసి అతడు వెనుతిరిగి వెళ్ళిపొయ్యాడు

షాక్ తిన్నట్టే అతడు వెళ్ళినవైపే చూస్తూండిపోయింది రోజ్

(ఇంకావుంది)

వారఫలం

26-5-1989 శుక్రవారం మొదలు
1-6-1989 గురువారం వరకు

మేషం మీరు రాజకీయ వాదులా? కొంత ముంధుకు నడవండి బారీ వ్యాపారం చేసేవారా? మేతే మీరు పంఎణీదారులా? లాబమున్నది నిర్మాతలా? ముందుకు నడవండి స్త్రీలకు ఆదాయ వృద్ధి ఆరోగ్య వృద్ధి రాజకీయంగా మేలు చేకూరుట నిశ్చయం

వృషబం రాజకీయాల జోక్యం మీకు ఎ విదంగా మేలుకాదు అబిమానించే వారున్నా సహాయపడువారున్నా కొన్ని వ్యవహారాలు సానుకూలం కాగలవు అష్టమ శని బాద యింకా తీరలేదని గ్రహించాలి స్త్రీలకు యత్న కార్యానుకూలత విద్యావేత్త సహాయ సంపత్తులు

మిదునం సబారంగాన ప్రసిద్ధి యున్నది కళారంగాన చక్కని అవకాశాలున్నాయి రాజకీయ నాయకుల వలన మేలు జరుగుట నిశ్చయం వ్యాపారం చేసేలాగైతే జాయింటు ఏమాత్రం తగదని గ్రహించాలి వృత్తియందు వికాసమున్నది స్త్రీలకు శుబ సమయం ఆదాయ వృద్ధి అనుకూల వార్తాశ్రవణం అతి ముఖ్య విషయాలు గ్రహింపనున్నారు

కర్కాటకం ప్రతి వ్యవహారంలో జాప్యం చేయటం మానండి దీపముండగనే యిల్లు చక్కబెట్టుకోవలెను సుఖశాంతులున్నాయి అదాయమున్నది అపవాదులు రాకుండా చూచుకోండి గురుడు అనుకూలుడే అయినా యిరుగు పొరుగుతో జాగ్రత్త అవసరం స్త్రీలకు ఎవిషాదంమెన వారం గమాంచాలి

సింహం రాజకీయాలందు మీ ప్రతిష్ఠ పరాకాష్ఠనొందనున్నది మీతో సహకరించుటకు యత్నించు వారున్నారు అయిన వారితో సంబంధరీత్యా మంతనాలు సాగించి విఫలులవుతారు అయినదానికి కాని దానికి చిరాకుపడటం న్యాయంకాదు స్త్రీలకు యత్నకార్యసిద్ధి ఆదాయమందు అనుకూలత కళారంగాన ప్రతిష్ట

కన్య అబిమానవంతుల సహాయమున్నది అనుకున్న విదంగా సర్వ కార్యానుకూలత యున్నది రాజకీయ వాదుల స్నేహము లాబదాయకం నూతన మిత్ర సమాగమమున్నది ఏమయినా అర్ధాష్టమశని బాధ లేకపోలేదు స్త్రీలకు అపవాదులు ఆదాయ లోపం అనుకొన్న పనులు సానుకూలం కాకపోవటం గమనించగలరు

తుల దూర ప్రాంతాలకు వెళ్లాలనుకొనుట సాగిరానున్న సమయం వృత్తియందు వికాసమున్నది శని మూడవ రాశియందుండుట అసాద్య వ్యవహారాలు సాదింపబడుతాయి గ్రహించాలి స్త్రీలకు ఉద్యోగమందు అనుకూలత వృత్తి పెంపు స్వల్పాదాయం లేకపోలేదు

వృశ్చికం శని బాద ఉండనే ఉన్నది ఎనులు అనుకూలంగా సానుకూలమయినాయని సంతోష పడుట తప్ప లాబదాయకంగావు దూర ప్రాంతాలకు వెళ్లాలనే యత్నం సానుకూలం కాగలదు చిత్రరంగ ప్రసిద్ధి గలవారికి మేలైన సమయం స్త్రీలకు విద్యావేత్తల సహాయం రాజకీయవేత్తల వలన మేలున్నది అనుకూల వారమే


దనుస్సు సమాజంలో పేరు పెంపొందుతుంది ఆదాయమందు అబివృద్ధి చెప్పదగిన సమయం రాజకీయాలందు మీ చాకచక్యం రాణించక పోవటం గమనింపదగిన అంశం సుఖశాంతులకు లోపం లేదు సాహితీ రంగాన శక్తియుక్తులు కలవారికి అనుకూలం స్త్రీలకు వస్తు సేకరణకు ప్రజారంగాన ప్రతిబకు రాజకీయ రంగానుకూలతకు అస్కారం

మకరం ఎలినాటి శని బాద యింకా తప్పలేదు ఏదో ఒక రంగాన ఎట్టి చూడగలవాడు శని బగవానుడు ఏ పనీ సమయానికి సానుకూలం కాకపోవడం గమనింపతగిన అంశం ఇతరులచేత చిక్కిన డబ్బు సమయానికి అందటం ఒక్క విశేషం స్త్రీలకు దూర ప్రయాణాలు శుబకార్య ప్రస్తావనలు చిత్రరంగానుకూలత చెప్పదగిన అంశాలు

కుంబం రాజకీయంగా మేలైన సమయం వస్తు వాహన సేకరణకు అనుకూలం ప్రతిభ రాణింపునకు తగిన గ్రహస్థితి యున్నది గురు శని గ్రహాల అనుకూలత యున్నది వస్తు వాహన సేకరణకు అనుకూలం శుబ సమయం సుఖానందం గల సమయం స్త్రీలకు దనదాన్య వస్తు వాహన వసతి కొందరకు దూర ప్రయాణానుకూలతకు అస్కారమైన వారం

మీనం సర్వవిదాలా అనుకూల వారం ఒక్క గురుని స్థితి తప్ప తక్కిన విదంగ ఏమాత్రం యిబ్బంది రాదు శని బాదా నివృత్తి రాహు కేతువులు అనుకూలింపనున్నారు విద్యావేత్తల సహాయమున్నది వృత్తి వికాసం చెప్పదగిన అంశం స్త్రీలకు శుబదాయకం అనందదాయకం అపూర్వ వస్తు సేకరణకు అస్కారం

– విద్వాన్‌కోట సత్యరంగయ్యశాస్త్రి



అసంప్రేక్ష్యకారిత్వము... పంచతంత్రము

...ఆఱవ భాగము



గేయరచన
నండూరి రామమోహనరావు ✿ బొమ్మలు బాపు



(ఇంకావుంది)

సీరియల్

మైథిలి

కుందుర్తి ఇందిరా దేవి



(గత సంచిక తరువాయి)

కాఫీ కప్పుల మీద ఈగ ఒకటి ఎగరుతోంది. ఒకరకమైన నిశ్శబ్దం వాళ్ళ మధ్య రాజ్యం చేస్తోంది.

ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ అన్నాడు రజని "ఇక మున్నీ విషయమంటారా! మీకు హక్కులేదు అనలేను. మున్నీకి జన్మనిచ్చిన తండ్రి మీరు. అంత వరకేమి బంధం. కానీ ఆ లేత హృదయం తండ్రికోసం చేసే ఆర్తనాదం మీరెప్పుడైనా విన్నారా? తండ్రి ప్రక్కన గారాలు పోతూ, అల్లరి చేసే తన తోటివాళ్ళను కన్నీళ్ళతో చూసే మున్నీ మీ ఊహకైనా అందుతుందా.

అంతెందుకు? మీ కొడుకూ, కూతురూ మీ ఒళ్లో చేరి కబుర్లు చెప్పినప్పుడు మీ వీపు మీదపడి ఆటలాడినప్పుడు, మీరు ఇంటికి రాగానే చేతులు చాచుకుని పరిగెత్తుకుంటూ వచ్చినప్పుడు ఒక్కసారైనా మీ పెద్దకూతురంటూ ఒక ప్రాణి ఉన్నదని గుర్తు చేసుకున్నారా?

మీ పిల్లలకు బట్టలు కొన్నప్పుడు, కోరిన చిరుతిండ్లు తెచ్చినప్పుడు మున్నీ ఒక్కసారైనా గుర్తొచ్చిందా...

మోహన్ చివ్వున కళ్లెత్తి చూశాడు. మనసులో మెదిలే భావం బయటకు రాబోయి ఆగిపోయిందేమో చప్పున చూపులు తిప్పుకున్నాడు.

'పిల్లలు తల్లిదండ్రులకు వారధి అంటారు. ప్చ్! తన పెళ్ళి విషయంలో మీరు చూపించిన ఉదారత కన్నా, మున్నీ తీసుకున్న నిర్ణయం హర్షించతగింది మిస్టర్ మోహన్. ప్రేమకు, ఆదర్శాలకీ మధ్య ఎంత దూరం ఉందో అనుభవంలో తెలుసుకుని బ్రతుకు మార్గాన్ని సుగమం చేసుకుంది...."

మోహన్ లేచాడు. మనసు భారంగా ఉంది. రజని ఎంత సున్నితంగా బ్రెయిన్ వాష్ చేశాడు. ఎవ్వరూ చేయలేకపోయిన పని యిది.

నెమ్మదిగా కళ్లెత్తి మైథిలిని చూశాడు. మొట్ట మొదటిసారి కోపంగానీ, కోర్కెగాని లేకుండాచూసిన చూపది. ఆ చూపులో అభినందన కనిపించింది మైథిలికి.

మెట్లు దిగుతున్న మోహన్‌కి షేక్‌హేండిస్తూ "పెళ్ళికి తప్పకుండా రావాలి మిస్టర్ మోహన్" అన్నాడు రజని.

"ఇప్పుడిక ఈ వయసులో పంతాలెందుకు బాబూ. అల్లుళ్ళు, కోడళ్లు రాబోతుంటే" అంది శారదాంబ.

మౌనంగా తలూపి గేటు తీసుకుని బైటికి వచ్చాడు. అతను వచ్చిన టాక్సీ అక్కడే ఉంది. డ్రైవర్ పైనుండి గబగబా వస్తూ కనిపించాడు.

సిగరెట్టు వెలిగించాడు. బుర్ర చెడిపోయిన కంప్యూటర్లా ఉంది. తలత్రిప్పి చూశాడు.

మురళి కోపంగా యిటే చూస్తున్నాడు. ప్రక్కనే శారదాంబ.

మైథిలి చెంప మీద తెల్లగా అంటిన సబ్బు నురగను కాబోలు టవలుతో తుడుస్తూ ఏదో అంటున్నాడు రజని. ఎండిపోయింది కాబోలు గడ్డం పట్టుకుని గట్టిగా తుడుస్తుంటే మైథిలి వారిస్తోంది.

బైటికి వస్తున్న స్త్రీ మున్నీకాదు. ఎవరు?

మురళి భుజం మీద నుండి చూస్తూ ఏదో అంటోంది. అతని భార్య కాబోలు.

"అరె! ఎక్కండి సాబ్" డ్రైవర్ పిలిచాడు.

సిగరెట్ క్రిందపడేసి టాక్సీ డోర్ తియ్యబోతుంటే మున్నీ కనిపించింది.

పై మెట్టు మీద నిలబడి రజని భుజాల మీద చెయ్యివేసి చెవులో రహస్యంగా ఏదో చెబుతుంటే అతను నవ్వుతున్నాడు.

వాళ్ళు తనకెప్పుడూ గుర్తు రాలేదా! రజనీకేం తెలుసు.

మైథిలిని మరిచి పోయిందెప్పుడు? కానీ తనపట్ల ఆమె నిర్లక్ష్యాన్ని మాత్రం సహించలేక పోయాడు.

కొడుకు పుట్టినప్పుడు మున్నీ చప్పున గుర్తొచ్చింది. తన పిల్లలను దగ్గరికి తీసినప్పుడు, వాళ్ళకోసం రకరకాల బొమ్మలు, చాక్లెట్లు తెచ్చినప్పుడు మనసు బాధగా మూలిగేది.

కాకపోతే తను బాధ్యతగా ప్రవర్తించలేక పోయాడు.

అతడు తల విదిలించాడు.

మున్నీ! తన ప్రతిబింబం. ఎంత చక్కటి నిర్ణయం తీసుకుంది.

అమిత గారాబంగా పెరిగి జులాయి వెధవలా తయారైన కొడుకు పుస్తకాలు, సినిమాలు తప్ప మరో ప్రపంచం తెలియని కూతురు..

అతడు గాఢంగా నిట్టూర్చి టాక్సీలో కూర్చోబోతుంటే కళ్ళు నులుముకుంటూ బైటకి వస్తున్న ఎర్రటి కుర్రాడు కనిపించాడు.

మున్నీ ఏదో అంటుంటే అతడు యిటే చూస్తున్నాడు.

అల్లుడా!! కావచ్చు!! మైథిలి ఇంట్లోకి వెళ్ళిపోయింది.

హుందాగా ఉన్న యిల్లు, ఆహ్లాదంగా ఉన్న పరిసరాలు అంతకన్నా హుందాగా ఉన్న వారి మనసులు...

అతను నిస్పృహగా టాక్సీలో కూర్చున్నాడు.

తనే మైథిలిని పోగొట్టుకున్నాడు. చేజేతులా...

"టా! టా అంకుల్..." బుజ్జాయి, బాబీ గేటువతల నిలబడి చేతులూపుతున్నారు. వీళ్ళు కూడా మైథిలి పిల్లలు కాబోలు!

మోహన్ కూడా వీడ్కోలు చెప్తున్నట్టు చెయ్యి ఊపాడు.

16

రజని స్నానం చేసి డైనింగ్ టేబిల్ దగ్గరికి వస్తూ ఆగిపోయాడు. తలవంచుకుని కూర్చున్న మైథిలి భుజంమీద తడుతూ ఏదో అంటోంది శారదాంబ.

కంచాలు పెడుతున్న రాధ, మంచి నీళ్ళు పెడుతున్న మురళి అమట్టునే నిలబడ్డారు. షర్టు గుండీలు పెట్టుకుంటున్న సారథి పెట్టుకోవటం మానేసి నోరు తెరిచి చూస్తున్నాడు.

జరిగిన కథ 16: స్త్రీలోలుడైన మోహన్‌ను మైథిలి పెళ్ళి చేసుకుంటుంది. లంచాలకు అలవాటుపడిన మోహన్ ఉద్యోగం పోగొట్టుకొని బిజినెస్‌లోకి దిగుతాడు. ఒక విధవను కూడా వివాహం చేసుకుంటాడు. దీనితో మానసిక వ్యథకు గురైన మైథిలి, కూతురు మున్నీతో హైదరాబాద్ చేరి అక్కడ ఉద్యోగం సంపాదిస్తుంది. చాలా ఏళ్ళ తర్వాత కలిసిన చిన్ననాటి స్నేహితుడు రజనీకాంత్ శారీరకంగా కూడా దగ్గరైపోతాడు. ఉద్యోగం మానేసి తనతో రమ్మన్న మోహన్‌తో వెళ్ళేందుకు అంగీకరించి కూడా మనసు మార్చుకుని ఆత్మహత్యకు పూనుకునే సమయంలో రజని అడ్డుపడి తనదానిగా తనింటికి తీసుకువెళ్ళాడు. రజని దూరపు బంధువు సారథితో మున్నీ పెళ్లి జరగబోతున్నదన్న శుభలేఖ అందుకొని మోహన్ మైథిలి దగ్గరకు వస్తాడు. రజనితో సౌఖ్యంగా వుండటం చూసి నిర్ఘాంతపోతాడు.

డ్రాయింగ్ రూమ్‌లో పిల్లలు కేరింతలు కొడుతూ కేరమ్స్ ఆడుతున్నారు

ధైర్యానికి మారుపేరులా ఉండే మమ్మి ఆయన్ని ూస భూతాన్ని చూసినట్టుగా పారిపోయి చ్చిందంటే కారణం నేనే బొమ్మ నాలో ఆయన క్తం ప్రవహిస్తోందిగా ఆయన స్వార్థం ఆయన శినత్వం కూడా ఉండబట్టే నాకు కాస్త బాధ లగ్గానే మమ్మిని తప్పుపట్టాను మానసికంగా ంసించాను

మున్నీ చెంపల మీద జలజలా నీళ్ళు రాలాయి

మున్నీ ఏమిటమ్మా రజని ఏదో అనబోయాడు

మున్నీ మధ్యలోనే ఆపేసింది మమ్మి ర్యమంతా నేనే అంకుల్ నేను ఒక్క క్షణం జ్ఞతగా వ్యవహరిస్తే యిదంతా జరిగేదే కాదు ను మమ్మికి అండగా నిలబడితే నా గురించి గులుపడేదే కాదు

రజని ఆప్యాయతగా మున్నీ తల నిమిరాడు నీ ప్పేమిటో నువ్వు తెలుసుకోబట్టే యిప్పటికైనా ృమితపడ్డాము పర్‌గెట్ మున్నీ అన్నాడు

డాడీ ఎవరో వచ్చారు ప్రకాష్ బయట నుండే అరిచాడు

రజని బైటికి వెళ్ళాడు ఐదునిమిషాల తర్వాత రోపలికివస్తూ మున్నీ మీ నాన్న నీ కోసం ఏం పంపారో తెలుసా అన్నాడు

నాన్న అన్న మాట వినగానే మున్నీ వేదుతిన్నట్టు ముఖం పెట్టి ఆ మాట అనకండి అంకుల్ అంది

మున్నీకి నా పెళ్ళి కానుకగా డెబ్బైఐదువేలకి చెక్కు పంపుతున్నాను మున్నీకి అంద చేయగలరని ఆశిస్తున్నాను రజని ఆ చీట చదివాడు కవరులో చెక్కు కూడా జత చేసి ఉంది

దాని అన్తాలూకు మురళి గొణిగాడు

మైథిలి ఆవేశంగా ఏదో అనబోతుంటే రజని వారిస్తున్నట్టుగా చెయ్యి చాపి మున్నీ యిష్టం నువ్వు మాట్లాడకు అన్నాడు

మున్నీ చెక్కు తీసుకుని పరపర చింపేసి అవతల పారేసి నాకు ఆయనపైనా కూడా అక్కర్లేదంకుల్ నేను మమ్మి కష్టార్జితంతో మీ ప్రేమాభిమానాలతో పెరిగాను ఈ జన్మకివి చాలంకుల్ అంది

అంటూనే ఒక్కసారి బరస్టయి రజని గుండెల మీద తలవాల్చి ఏడుస్తూ అంది ఒక్కటే బాధగా ఉందంకుల్ నేను మీ కూతురిగా ఎందుకు పుట్టలేదా అని

రజని గొంతుకేదో అడ్డు పడ్డట్టు మౌనంగా మున్నీ తల నిమురుతూండిపోయాడు

ఇక భోజనం చేయండమ్మా గౌరమ్మ హెచ్చరించింది

కాబోయే అల్లుడి ముందు జరుగుతున్న ఈ తతంగమంతా తలకొట్టేసినట్టుగా ఉంది మైథిలికి సిగ్గుతో చచ్చే చావుగా ఉంది

సమస్య పరిష్కారమైనందుకు సంతోషపడాలో ఎదిగిన కూతురి ముందు కాబోయే అల్లుడి



ముందు అల్లరిపాలైన తన జీవితం చూసి ఏడవాలో తోచటం లేదు మైథిలికి

శారదాంబ ఓదారుస్తున్నట్టుగా అంది

ఉప్పెన వచ్చినప్పుడు మహావృక్షాలు సహితం వ్రేళ్ళతో సహా పెకిలింపబడి కొట్టుకు పోతాయిటే మైథిలీ కానీ సముద్రం ఒడ్డున పెరిగే పాటి మొక్కలు ఉప్పెన రాగానే వినయంగా తలవంచి తిరిగి తనస్థానం నిలద్రొక్కుకుంటుందిట నువ్వు ఇంతకాలం మహావృక్షాని వనుకున్నానే మైథిలీ నువ్వు చిన్నపాటి మొక్కవని ఇప్పుడే తెలిసింది.

17

మున్నీ వివాహం అయిపోయింది రజని మైథిలి చాలా విమర్శలకు గురయ్యారు మెచ్చుకునే వాళ్ళు మెచ్చుకున్నారు

కొందరు ఎదురుగా ప్రశంసించి ప్రక్కకు తిరిగి నవ్వుకున్నారు

శారదాంబే పూనుకుని తిరుగుతుంటే అందరూ ముక్కున వేలేసుకున్నారు

మైథిలే బాగా షేక్ అయింది

ఉదాత్తమైన ప్రతి పనీ మొదట అసాధ్యంగానే ఉంటుందే మైథిలీ అని శారదాంబే ఊరడించింది

పెళ్ళి జరుగుతున్న సమయంలో నిశ్శబ్దంగా వచ్చి, నిశ్శబ్దంగా వెళ్ళి పోయిన మోహన్‌ని ఒక్క రజనీ తప్ప ఎవరూ గమనించలేదు

రజని భోజనం చేసి వెళ్ళమని చెప్పినా మోహన్ అంగీకరించలేదు

రాత్రివేళ అందరూ బడలికగా కూర్చున్నారు

ఎవరో సాధువు గేటు దగ్గరకి వచ్చాడు

మధూ! ఏమైనా పెట్టి పంపించవోయ్ రజని కేకేశాడు

అందరూ కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు సరదాగా పెళ్ళిలో తెగగంతులేశారేమో పిల్లలు పెందలాడే నిద్రపోయారు

మున్నీ రజని ప్రక్కనే కూర్చుని ఉంది

నువ్వు పెళ్ళయిన పిల్లవు ఇంకా చిన్న పిల్లలా ప్రవర్తిస్తే కుదరదు అన్నాడు మురళి

చూడండి అంకుల్

అది ఎప్పుడూ చిన్న పిల్లేరా మురళీ రజని ఆప్యాయతగా తల నిమురుతూ అన్నాడు

మైథిలి ప్లేటు తీసుకుని గేటుకి వస్తూ అతని మాటలు విని నవ్వింది

అందంగా హుందాగా నవ్వుతూన్న మైథిలిని మురిపెంగా చూశాడు రజని

సాధువు జోలిలో వెయ్యబోతూ ఆగిపోయింది

ఆ సాధువు తదేకంగా చూస్తున్నాడు

నాన్నా మైథిలి అస్పష్టంగా అంది

ఆయన అవునన్నట్టు నవ్వాడు

ఆనందంతో పెద్దగా కేక పెట్టబోయింది ఆయన వారించాడు

నాకీ జీవితమే హాయిగా ఉందమ్మా సాధువులాగే నిశ్చింతగా బ్రతకనివ్వు ఎవ్వరికీ చెప్పద్దు కూడా నా మీద ఒట్టు

మైథిలి నిలువెల్లా కదిలి పోయింది

లోపలి నుండి నవ్వులు అలలు అలలుగా తేలి వస్తున్నాయి

తనలో తను అనుకుంటున్నట్టుగా అన్నాడు ప్రసాదరావు

నేను చేసిన తప్పే నిన్ను జీవితాంతం వెంటాడిందమ్మా నేనూ పేకాటకి ఎంత బానిసనయ్యానంటే మోహన్ ప్రవర్తన మంచిది కాదు అని తెలిసినా నీ పెళ్ళి చేశాను మీ అమ్మ ఏడ్చింది, మొత్తుకుంది, పోట్లాడింది అయినా వినలేదు ఎందుకో తెలుసా నేను చిదంబరానికి డబ్బు బాకీ పడ్డందుకు

ఆయన ఊపిరి పీల్చుకోడానికి ఒక్క క్షణం ఆగి మళ్ళా చెప్పసాగాడు

అయినకాడికి అప్పులు చేశాను ఇల్లు తాకట్టు పెట్టాను వేరే మార్గం లేక పోయింది నా పేకాట వ్యసనం కుటుంబాన్నే కూల్చేసింది నేను చేసిన తప్పేమిటో మోహన్ రెండో పెళ్ళి చేసుకున్న రోజుగానీ తెలిసి రాలేదు

మీ అమ్మ దేవతలాంటి మీ అమ్మ నోటితో ఒక్క మాట అనలేదు తన మౌనంతో నా మనసుని తూట్లు తూట్లు పొడిచింది తల్లీ నా అంత దుర్మార్గుడైన తండ్రి ఎవ్వరికీ వద్దమ్మా మీ అమ్మ మరణం నా శిక్షని మరింత ఎక్కువ చేసింది మనశ్శాంతి కోసం దేశాలు పట్టి పోయాను

ఇటీవలే తెలిసింది నీ జీవితం ఒకదారిన పడిందని

చదవండి.....

తెలుగు విద్యార్థి

చదివించండి.....

(విద్యాసాంస్కృతిక మాస పత్రిక)

గుంటూరు జిల్లా ప్రత్యేక సంచిక



జూన్ 1989 "తెలుగువిద్యార్థి" గుంటూరు జిల్లా ప్రత్యేక సంచికగా ఆకర్షవంతమైన ముఖచిత్రంతో వెలువడుతోంది

ఇందులో— మన రాష్ట్రపు దేశచరిత్రలో చారిత్రాత్మకంగా సామాజికంగా రాజకీయంగా విశిష్టమైన స్థానంగల జిల్లాలలో గుంటూరు జిల్లా ప్రముఖమైనది.

ఆచార్య నాగార్జునుడు, నాయకురాలు నాగమ్మ, బ్రహ్మన్న ప్రభృతి చారిత్రక పురుషులు కొండా, ఆచార్యరంగా ప్రభృతి స్వాతంత్ర్య సమర యోధులు ఆధునిక దేవాలయము ... నాగార్జున సాగర్ కోటప్పకొండ ప్రభృతి పుణ్యక్షేత్రములు ... వివరాలతో ఫోటోలతో "తెలుగువిద్యార్థి" "జూన్ సంచిక కమనీయంగా రూపొందుతోంది

ఇదిగాక— శ్రీ ఆవుల సాంబశివరావు గారి ప్రశ్నలు - సమాధానాలు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ టి వెంకారెడ్డి గారి పాఠకుల ముఖాముఖి "వంటి ప్రముఖుల డా॥ రావూరి భరద్వాజ గారి సీరియల్ సామీాద నాకే జాలిగా వుంది ... సంచికలలో చోటు చేసుకున్నాయి

శీర్షికలతో పాటు మరెన్నో వ్యాసాలు, విశేషాలు ఈ సంచికలలో ... సుప్రసిద్ధ రచయిత శ్రీ మధురాంతకం రాజారాం గారి

మనవిద్యారంగపు తీరుతెన్నులపై సీరియల్ ముఖ్యత్తు ఈ సంచికలోనే ప్రారంభం మే నెలాఖరున మార్కెట్టులోకి రానున్న ఈ ప్రత్యేక సంచిక ప్రతివారు చదువవలసినది

విడిప్రతి రూ॥ 3.00

సం॥ చందా రూ॥ 35.00

మేనేజర్:

తెలుగువిద్యార్థి

మచిలీపట్నం-1

వస్తానమ్మా నిశ్చలంగా అన్నాడు

మైథిలి గుండె చెదిరినట్లయింది

ఈ రోజు మున్నీ పెళ్ళయింది నాన్నా ఇవన్నా తిను ప్లేటులో పదార్థాలు జోలిలో వేసింది

నీకీ జీవితమే శాంతినిస్తే ఇలాగే కొనసాగించు మనసు మార్చుకుంటే తిరిగిరా నాన్నా నాకు చూడు రజని ఎంత విలువను కట్టబెట్టాడో

ఆయన వాత్సల్యంగా చూశాడు

నీలాల నింగిలో వెలిగే నక్షత్రాలు వెలుగులు చిమ్మే జాబిలి ఆశీర్వదిస్తున్నట్టు నవ్వుతూన్న తల్లి

మధూ ఏం చేస్తున్నావ్ రజని కేక

ఇద్దరూ ఉలిక్కిపడ్డారు

శతకోటి దీవెనలు అందజేస్తూ తత్వం పాడుకుంటూ చీకట్లో కలిసి పోయాడు

గేటు వేసి లోపలికి వస్తూ అనుకుంది మైథిలి

ఈ గుప్పెడు మనసుకి ఏం కావాలి? కాస్తంత ప్రేమ రవ్వంత ఆప్యాయత ఇవి చాలవూ!

18

మున్నీ సారధి శారదాంబ ప్రకాష్ బుజ్జాయి ట్రెయిన్ ఎక్కారు అందరూ ముందు తిరుపతి వెళ్ళి తర్వాత మద్రాస్ వెడతారు

అక్కడ శారదాంబ చెల్లెలు ఉంది ఆవిడ మనవళ్ళతో అక్కడే పదిరోజులుండి తిరిగి వచ్చేట్టు మున్నీ సారధీ అక్కడి నుండి హనీమూన్ వెళ్ళేట్టు ఏర్పాటు చేశాడు రజని

మున్నీ ట్రెయిన్ ఎక్కేముందు రజనికి దణ్ణం పెట్టింది అంకుల్ నేను తమ్ముళ్ళలా డాడీ అని ఎలవాలని ఎంత ప్రయత్నించినా ఎలవలేక పోతున్నాను అంకుల్ అనే వచ్చేస్తోంది నాకు చిన్నప్పటి నుంచీ డాడీ అని ఎలవాలనే కోరిక అలాగే ఉండిపోయింది నాకు తీరని కోరిక అదొక్కటె అంకుల్ గుండెల్లో తల దాచుకుని ఏడుస్తూ అంది

రజని అభిమానంగా మున్నీ తల ముద్దు పెట్టుకున్నాడు నువ్వు అంకుల్ అనిఎలిచినా నాకు డాడీ అని ఎలిచినట్టే ఉంటుందమ్మా అన్నాడు

మైథిలి మూగవోయినట్టు చూస్తోంది

ప్రకాష్ ఆంటీ అని ఎలవడం మానేశాడా కాసేపు ఆంటీ అంటాడు కాసేపు మమ్మీ అంటాడు నువ్వూ ప్రయత్నించి చూడు

ఎల్లలని ఈ ఏంవత్సరం నుండి హైదరాబాద్‌లో నే చదివించాలని నిశ్చయించు కున్నారు అందుకే వాళ్ళు చాలా ఉత్సాహంగా ఉన్నారు

ట్రెయిన్ కదిలింది అందరూ నవ్వుతూ చేతులూపుతున్నారు

కొంచెం దూరంలో నిలఎడి తనూ చెయ్యి ఊపబోయి ఆగిపోయిన వ్యక్తిని ఎవ్వరూ చూడలేదు

చెంపల మీదికి జారిన రెండు కన్నీటి బిందువులను వ్రేలితో తుడుచుకుంటూ గబగబా అక్కడ నుండి వెళ్ళిపోయాడు

కార్లో తిరిగి వస్తుంటే రజని హుషారుగా ఈలవేస్తూ ఏమిటోయ్ మధూ! అప్పుడే బెంగ పెట్టుకున్నావా అన్నాడు

మైథిలి కాదన్నట్టు తలూపింది

మరేమిటి! అరే ఏడుస్తున్నావా చూపుడు వ్రేలితో కళ్ళజోడు సర్దుకుంటూ నమ్మలేనట్టు అడిగాడు

మైథిలి చప్పున కళ్ళు ఒత్తుకుంది

నీ కళ్ళల్లో నీళ్ళు నా కళ్ళతో ఎప్పుడు చూశానో తెలుసా నీ పెళ్ళయి వెడుతున్నప్పుడు చూశాను మళ్ళీ ఇన్ని సంవత్సరాల తర్వాత కూతురు పెళ్ళయి వెడుతుంటే చూస్తున్నాను

మైథిలి ఎంత ఆపుకున్నా ఆగని అశ్రుప్రవాహం చంపల మీద కాల్వలు కడుతోంది

ఎలా రజనీ ఇప్పుడంటే ప్రకాష్ బుజ్జాయి చిన్నవాళ్ళు

అదా నీ సందేహం రజనీ నవ్వాడు మన ఎల్లలు మనల్ని వెలివెయ్యరనే ఆశిద్దాం మధూ ఒకవేళ అదే జరిగితే మనల్ని మున్నీ ఆదరించదా! ఆదరించదు పో మనమే ఒకరి కొకరం హాయిగా బ్రతికేద్దాం

మైథిలి విస్మయంగా చూసింది

అతను ఆమె చెయ్యి నిమురుతూ అన్నాడు

ఈ నాడు రాళ్ళు తుప్పలతో నిండిపోయిన చోట మనం కాలిదారి ఏర్పరిస్తే అదే భవిష్యత్‌లో రహదారి అవుతుంది మధూ

నీకు ఎలా చెప్పాలి రజనీ కృతజ్ఞతా ఉహూ కాదు థ్యాంక్సనా నో నో ఋణం ఉహూ ఇదీ చాలేదు ఎలారజనీ ఎలా చెప్పాలి ?

రజని పక్కున నవ్వాడు మైథిలి భుజాల చుట్టూ చేయివేసి దగరికి తీసుకుంటూ తిలక్ ఏమన్నాడో తెలుసా అన్నాడు

మనసు దోఎలి పట్టి మనగడే హారతి
ఈ పాటి దానికి బాష్యాలు దేనికి ?

(అయిపోయింది)

భలే కవలలు

చిలిపి చిన్నారులు
సుమలత-స్వర్ణలత

'84 మార్చి 3న అయిదు నిముషాల తేడాతో జన్మించిన వీరి పేర్లు స్వర్ణలత సుమలత కల్లి దండ్రులు ఎ శంకరరావు ఉషాకుమారి మామూలుగా కవల లనగానే కొంచెం అర్భకంగా వుండటం సహజమేమోకాని వీరిద్దరూ ఆరోగ్యంగా దృఢంగా జన్మించారు పచ్చని పసిమి చాయతో వుండే వీరిద్దరి హెయిర్‌స్టైయిల్‌కాని బట్టలుకాని జోళ్ళుకాని ఒకే విధంగా వుండటంతో వీరిని పోల్చుకోవటం కష్టము ఇద్దరూ ఒకేలా వుండ టంతో ఒక్కోసారి పట్టిన వాళ్ళకే మళ్ళీ పాలు పట్టటం పోసిన వాళ్ళకే మళ్ళీ నీళ్ళు పొయ్యడం లాంటి పొరపాట్లు జరుగుతుంటాయి ఇద్దరూ ఒకే స్కూల్లో 1వ తరగతి చదువుతున్నారు వీరిలో స్వర్ణలత పెద్దది సుమలత పెంకితనం చేస్తుందట కాని స్వర్ణలత నిదానమట ఇంటికి వచ్చిన వాళ్ళ చెప్పులు దాయటం వంటి చిలిపి పనులు చేస్తుంటారు ఇద్దరూ మూసపోసినట్లుండటంతో చెయ్యని నేరానికి చీవాట్లు తింటుంటారు వీరు ఇద్దరి అలవాట్లు అభిరుచులతో పాటే చేతివ్రాత




కూడా ఒకే విధంగా వుంటుంది ఇద్దరూ దెబ్బలాడు కోకుండా కలిసి మెలిసి వుంటారు

శ్రీమతి ఎన్ వి రమణ (జంషెడ్‌పూర్)

ఆ అద్దె ఇంట్లో చేరిన చాలా రోజులవరకూ సారధికి ఇంటావిడ గురించేమీ తెలీదు.

ఓ ఇంటావిడ కధ



తెలీదు అనడంకంటె తెలుసుకోడానికి అతను ప్రయత్నించలేదనడం సబబు. దానిక్కారణం ఆసక్తి లేకపోవడమే! తన పనేదో తాను చూసుకోవడమేకానీ సారధి సాధారణంగా యితర విషయాలు కల్పించుకోడు.

ఒకరోజు అనుకోకుండా ఇంటావిడ విషయంలో జోక్యం చేసుకోవాల్సి వచ్చింది!

ఉదయం అతను ఆఫీసుకు బయలుదేర బోతుండగా ఇంటావిడ అతని దగ్గరకు వచ్చింది! వచ్చి –

"బాబూ! ఈ కవరుమీద ఈ అడ్రసు కాస్త ఇంగ్లీషులో వ్రాసిపెట్టు" అనడిగింది!

"అలాగేనండీ!"

సారధి కుర్చీలో కూర్చొని కవరు అందుకున్నాడు. అడ్రసు రాస్తుంటే ఆవిడ అంది "సారధీ! మీ ఆఫీసులో కనకరాజు అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. అతను నీకు తెలుసా?"

సారధి తలెత్తి "వున్నాడని తెలుసుగానీ – అతనితో నాకు పెద్దగా పరిచయం లేదండీ!" అన్నాడు.

"నువ్వు నా కొక్క సహాయం చెయ్యాలి బాబూ!"

"ఏమిటో చెప్పండి!" సారధి అడిగాడు.

"అతను నాకు డబ్బివ్వాలి! చాలా రోజులైంది. కాస్త గుర్తుచెయ్యి" అందావిడ అర్థింపుగా.

"అలాగేనండీ" అని అడ్రసురాసి కవరిచ్చేశాడు.

ఆవిడ లోపలికెడుతూ "అతన్ని తప్పకుండా అడుగుతావుగా! దాదాపు రెండువందలు యివ్వాలి బాబూ." అంది

"అడుగుతాసండీ" అని చెప్పి సారధి ఆఫీసుకు బయలుదేరాడు.

* * *

సారధి ఆ వూరు ట్రాన్స్‌ఫరయి నెలరోజులైంది. భార్య పురిటికి పుట్టింటికెళ్ళింది. దాదాపు పదిహేను రోజులు హోటల్లోవుండి అతి కష్టంమీద ఈ అద్దెయింటిని సంపాదించుకున్నాడు. ఇల్లు చిన్నది. ముందు వరండా! మధ్యగది విశాలంగానే వుంటుంది. ఆ వెనక తడికలతో అడ్డంకట్టిన వంటగది. కొంత యిబ్బందిగానేవున్నా.... ప్రస్తుతం ఒంటరివాడు కాబట్టి సర్దుకుపోతున్నాడు.

ఇంటావిడకు భర్త లేడు. ఇద్దరు పిల్లలూ – ఆవిడా వుంటారు.

సారధి తన పరిధిలో తానుండి రోజులు ప్రశాంతంగా గడుపుతున్నాడు. అటువంటి సమయంలో ఇంటావిడ అతనికో పని పురమాయించి – తన ఇంటిగుట్టు అతనికి తెలిసేలా చేసుకుంది!

ఆ రోజు మధ్యాహ్నం లంచవర్లో సారధి కనకరాజుని కలిశాడు. తనని తాను పరిచయం చేసుకున్నాడు.

"మీతో ఒక చిన్నపనివుండి వచ్చాను" అన్నాడు సారధి మొహమాటంగా.

ఇటువంటి మధ్యవర్తిత్వం యిబ్బందికరంగానే వుంటుంది.

"చెప్పండి" అన్నాడు కనకరాజు.

"మీరు మా ఇంటావిడదగ్గర డబ్బు తీసుకున్నారటగా?" అన్నాడు సారధి.

"మీ ఇంటావిడ! ఎవరు?" ఆశ్చర్యంగా అడిగాడు కనకరాజు.

సారధి వివరంగా చెప్పాడు.

కనకరాజు మొఖంలో రంగులు మారాయి.

"ఓ ఆవిడా!" కొంచెం వ్యంగ్యం ధ్వనించింది.

"ఆ డబ్బు విషయం మీకు గుర్తుచేయమన్నారు. వీలైనంత త్వరలో యిస్తే మంచిదని చెప్పమన్నారు" అన్నాడు సారధి.

ఆ మాట వినగానే కనకరాజు తను డబ్బు యివ్వలేకపోయినందుకు పశ్చాత్తాపంతో కుమిలిపోతూ "త్వరలోనే యిస్తానని చెప్పండి" అంటాడేమోనని సారధి ఎదురుచూశాడు.

కానీ కనకరాజు యింతెత్తున ఎగిరాడు.

– విన్నకోట సుశీలాదేవి

ఎవిటీ ముష్టి ముష్టి రూపాయలకు కబురు చేసిందా! ఆవిడసలు మనిషేనా? నేను చచ్చినా యివ్వను దిక్కున్నచోట చెప్పుకోమనండి అన్నాడు కోపంగా

ఇంటావిడను అలా అనడం సారధికి చాలా కష్టం కలిగించింది ఆవిడ రెండువందలంటే ఇతడు ముష్టి అంటాడే! అయినా తీసుకున్న అప్పు రూపాయయినా తీర్చాల్సిందేగా! అనుకుంటూ ఏమి టండీ అలా మాట్లాడతారు? ఆవిడ మీకు సహాయం చేసిందికదా ఆటువంటి వ్యక్తిని – మీకంటె వయసులో పెద్దావిడను అలా అనడం ఎం బాగాలేదు! డబ్బు తీసుకున్నప్పుడు తిరిగి యివ్వాల్సిన బాధ్యత మీకు లేదా?

అనడిగాడు సారది కొంచెం కరుకుగా

వూహు నేనివ్వను అన్నాడు ఖచ్చితంగా

సారదికి కోపంవచ్చింది చ! లోకంలో కృతజ్ఞత అనేది బొత్తిగా నశించిపోతోంది ఎప్పుడూ – ఎవ్వరికీ సహాయం చేయకూడదు అనుకున్నాడు సారది

ఇంకోసారి యిటువంటి కబుర్లు చేయవద్దని మా అత్తగారితో గట్టిగా చెప్పండి అంటూ కనకరాజు వెనుదిరిగాడు

ఆ మాటవిని సారది షాక్ తిన్నట్లయ్యాడు

ఆవిడ మీ అత్తగారా? ఆశ్చర్యంగా అడిగాడు

అవునండీ! ఆవిడ కూతురికి నేను స్వయానా మొగుడిని సరేనా?

కోపమంతా సారధిమీద వెళ్ళగ్రక్కి – కనకరాజు చకచకా వెళ్ళిపోయాడు

సారఒకి ఈ వ్యవహారమంతా పెద్ద సస్పెన్స్‌గా తయారైంది సరిగా అప్పుడే మొదటిసారిగా ఇంటావిడ ప్రవర్తనని గమనించాలనే ఆలోచన కలిగింది సారదికి

ఆ సాయంత్రం సారది యింటికి రాగానే అడిగిందావిడ

కనకరాజు ఏవన్నాడు బాబూ?

కనకరాజు అన్నమాటలు చెప్పలేకపోయాడు సారధి రెండ్రోజుల్లో తప్పక యిస్తానన్నాడండీ అబద్ధం చెప్పాడు

సరేలేబాబు! డబ్బుకోసం కాదు నా బాధ తెల్లారి లేస్తే వందలు ఖర్చుపెడతాం ఇచ్చినమాట నిలబెట్టుకోవాలి! అదీ నా పద్ధతి అని వెళ్ళిపోయింది

* * *

సారదిగారూ! ఏవంటోందండీ మీ ఇంటావిడ ప్లస్ మా అత్తగారు అంటూ రెండ్రోజుల తర్వాత – ఒక మద్యాహ్నంవేళ కనకరాజు సారది దగ్గరకు వచ్చాడు

రండి కూర్చోండి సారధి కుర్చీ జరిపాడు

ఈ ఇల్లు మీ కెలా దొరికిందండీ బాబూ? అన్నాడు కనకరాజు

ఏం? నాకీ ఇల్లు బాగానే వుందే!

ఇప్పుడు బాగానే వుంటుంది ముందుముందు



దీనిలోని కష్ట నష్టాలు మీకే అనుభవంలోకి వస్తాయి ఇల్లెప్పుడు ఖాళీ చేస్తానా అనుకుంటూ బెంగెట్టుకుంటారు నవ్వాడతను

సారధి మాట్లాడలేదు

నేను డబ్బు యివ్వలేదని రోజూ నన్ను తిడుతోందా మా అత్తగారు నవ్వుతూ అడిగాడు

అబ్బే లేదండీ! ఆవిడా విషయం ఎప్పుడో మర్చిపోయింది అన్నాడు సారధి

కనకరాజు బిగ్గరగా నవ్వాడు

ఆవిడా! పదిపైసలకోసం పది రోజులు దిగులుపడే పరమ పిసినారి ఆవిడ మర్చిపోవడమా! మీ దగ్గర నటిస్తోందండి

అబ్బే లేదండీ సారది మాట పూర్తికాకుండానే కనకరాజు మధ్యలో నే అడ్డుకున్నాడు

సారదిగారూ! ఆవిడకు నేను అల్లుడిని పదేళ్ళయింది మా పెళ్ళయి అప్పటినుండీ ఆవిడ స్వబావం నాకు తెలుసు ఎల్లెకి బిచ్చంపెట్టదు ఒక్కరోజు కూడా ఇంట్లో కూరవండిన పాపానపోలేదు రోజూ గంజినీళ్ళే! నా పెళ్ళయిన యిన్నాళ్ళల్లో మళ్ళీ ఆ యింటికి నేను వెళ్ళలేదంటే నమ్ముతారా?

సారది నమ్మలేకపోయాడు

పెళ్ళయిన పదేళ్ళల్లో – కనీసం ఒక చొక్కాగుడ్డయినా ఎరగను ఈ డబ్బయినా – నేను వూళ్ళోలేకపోతే నా కొడుక్కి జబ్బుచేయడం వలన – మా ఆవిడ గాబరాపడి – తల్లిదగ్గరకు వెళ్ళింది అప్పుడు డాక్టరుకు – మందులు కొనడానికి తల్లి దగ్గర తీసుకున్న డబ్బు

ఆ మాటవిని సారది నివ్వెరపోయాడు

మీరు చెప్పేది నిజమేనా?

అబద్దం చెప్పాల్సిన అవసరం నాకేం వుందండీ?

సారది యింకా నమ్మలేకపోతున్నాడు

స్వంత మనవడికి జబ్బుచేస్తే మందులకు పెట్టిన ఖర్చా? ఆవిడ అడిగేది! కేవలం అడగడం కాదు బాకీవున్నట్టు పీడిస్తోంది! లోకంలో యిటువంటి వ్యక్తులు కూడా వుంటారా?

సారథిగారూ! నా సంగతి సరే – ఆవిడ రెండో అల్లుడి పరిస్థితి మరీ దారుణం ఆ కూతురెప్పుడో తల్లిదగ్గర రెండువందలు తీసుకుందిట వడ్డీతో సహా అదిప్పుడు అయిదువందలైందిట ఇమ్మని గొడవ అని చెప్పి నవ్వడం మొదలెట్టాడు కనకరాజు

సారధి ఆశ్చర్యంతో వుక్కిరిబిక్కిరయ్యాడు

ఏమాట కామాటే చెప్పాలి కూతుళ్ళు మాత్రం చాలా మంచివాళ్ళండీ! తల్లి గుణాలు ఒక్కటీ రాలేదు ఆ మాట అంటోంటే కనకరాజు కళ్ళు మెరిశాయి

* * *

సారధి ఆ రాత్రల్లా ఇంటావిడ గురించే ఆలోచించాడు ఆవిడ స్వభావం చాలా విచిత్రంగా కనబడసాగింది!ఇంటావిడ వింతస్వభావం గురించి భార్యకు వుత్తరం రాసేవరకూ మనస్సు శాంతించలేదు

మర్నాడు ఉదయం

పెద్దగా అరుపులు వినబడితే వులిక్కిపడి నిద్రలేచాడు సారధి అంత బిగ్గరగా అరుస్తోంది ఎవరా అని కిటికీనుండి తొంగిచూశాడు

ఇంటావిడ ఎవరితోనో పోట్లాడుతోంది!

ఇక నిద్రపోయే యోగం లేదని – మంచంమీద నుండి లేచి మొఖం కడుక్కోడానికి దొడ్లోకి వచ్చాడు సారది

ఇంటావిడ – పొరుగావిడ గోడకు ఇటూ – అటూ నిలబడి పోట్లాడుకుంటున్నారు! పది నిముషాల తర్వాత ఇంటావిడ దాటికి ఆగలేక – అవతలావిడ వెళ్ళిపోయింది

ఇంటావిడ విజయగర్వంతో వెనుదిరిగింది

ఏమిటమ్మా! రెండు కరేపాకు రెబ్బలు కోసిందో?? లేదో అంతసేపు ఆవిడను తిట్టడమెందుకమ్మా? కూతురు విసుక్కుంది

నీ కెందుకు? నువ్వు లోపలికిపో కసిరిందావిడ

ఆ గాలి తనమీద కొస్తుందా మళ్ళుతుందేమోనని సారధి గబగబా లోపలికొచ్చేశాడు!

గంట తర్వాత ఆఫీసుకెళ్తుతోంటే – ఆవిడ సారది దగ్గరకు వచ్చింది

కనకరాజు ఆఫీసుకొస్తున్నాడా బాబూ అనడిగింది ఆవిడ ఎందుకలా అడుగుతుందో సారదికి అర్ధమైంది కానీ ఈసారి అతడెటువంటి మధ్యవర్తిత్వం చేయదల్చుకోలేదు

మాది ఒకే ఆఫీసయినా సెక్షన్లు వేరండీ నాకు అతనిగురించేమీ తెలీదు అన్నాడు సారది నిర్మొహమాటంగా

ఆవిడ మాట్లాడకుండా వెళ్ళిపోయింది

సారది ఆ సాయంత్రం ఆఫీసునుండి వచ్చే సరికి మళ్ళీ ఇంటావిడ ఎవరిమీదో అరుస్తోంది ఈసారి ఆ అరుపులు ఇంట్లో నుండే వస్తున్నాయి కాబట్టి ఈసారి బలిపశువులు ఇంట్లోవాళ్ళే అనుకున్నాడు సారది

తన వాటాలోకి వచ్చాడు

బట్టలు మార్చుకుని టీపెట్టుకుని త్రాగుతుండగా – ఇంటావిడ పోట్లాడేది కూతురితో అని తెలిసింది

అమ్మా! ఆయన క్యాంపుకెళ్ళారో నాలుగు రోజులుండి ఆయన వచ్చాక వెడతాను అంటోంది కూతురు

వూహు కుదరదు అతను క్యాంపు కెడుతున్నప్పుడల్లా నిన్నూ ఎల్లల్ని యిక్కడకు తరిమేస్తుంటాడా? గడుసుదనం బాగానే నేర్చాడు ఇప్పటికే అయిదొందలు బాకీ అతను ఆ అమ్మాయి ఖచ్చితంగా ఆవిడ రెండో కూతురే అనుకున్నాడు సారది!

వూ! త్వరగా వెళ్ళు! మళ్ళా బస్సు దొరకదు ఆవిడ కూతురు పెట్టె తీసుకొచ్చి బయటపడేసింది

కూతురు ఏడుస్తూ పిల్లల్ని తీసుకు పోయింది!

ఆవిడ ప్రవర్తన సారదికి విపరీతమైన అసహ్యం కలిగించింది ఇంటికొచ్చిన కన్నకూతుర్ని చీకటి పడే వేళ నిర్దాక్షిణ్యంగా వెళ్ళగొట్టిందంటే ఆవిడసలు కన్నతల్లా? రాక్షసా? ఇటువంటివి ఎక్కడా చూడలేదు వినలేదు

సారదికి ఆ ఇంట్లో ఒక్క క్షణం వుండబుద్ధి కాలేదు ఇంటికి తాళం వేస్తుండగా కాలేజీలో చదివే ఇంటావిడ మూడో కూతురు మెట్లెక్కి లోపలకు వస్తోంది

ఆ అమ్మాయిని చూసి ఆవిడ వీదిలోనే మొదలెట్టింది ఏమే? ఆరు దాటింది ఇప్పుడా రావటం? ఇంటిదు పని నీ బాబేవడు చేస్తాడు? ఒక్కరోజు అన్నం పెట్టకుండా మడిస్తే ఆ కొవ్వు తగ్గి దరిలోకి వస్తావు!

అందరూ వింటుండగా తల్లి వీదిలోనే తనని పట్టుకొని అలా తిట్టడంతో ఆ అమ్మాయి సిగ్గుపడిపోయి తలొంచుకుని లోపలకు వెళ్ళిపోయింది

సారథి ఆ అమ్మాయిని చూసి జాలిపడుతూ రోడ్డెక్కాడు

ఇంటావిడ గురించే ఆలోచిస్తూ నడుస్తున్నాడు సారథి! ఆవిడ ప్రొద్దున లేచిన దగ్గరనుండి ఎవరితోనో పోట్లాడుతూనే వుంటుంది ఎల్లలపై ప్రేమ లేదు వాళ్ళని ఒక్కరోజు కూడా తనింట్లో వుంచుకోదు శత్రువుల్లా వాళ్ళను గెంటేస్తుంది లోకంలో ఇటువంటి ఆడవాళ్ళు కూడా వుంటారా?

ఆవిడ ప్రవర్తన తనకు చిరాకునే కాదు అసహ్యాన్ని కూడా కల్గిస్తోంది తనీ యింట్లో ఒక్క క్షణం వుండలేడు వెంటనే ఖాళీ చేసెయ్యాలి అనుకున్నాడు

సారథి నడుచుకుంటూ టిఫిన్ చెయ్యాలని హోటల్ కొచ్చాడు టిఫిన్ తిని డబ్బుకోసం జేబులో చెయ్యి పెట్టాడు నోట్లతో పాటు ఒక వుత్తరం కూడా బయటకొచ్చింది

మద్యాహ్నం పోస్టులో వచ్చిన వుత్తరం అది ఆఫీసుహడావుడిలో సరిగ్గా చదవలేకపోయాడు


సారథి విప్పి చదువుకున్నాడు మళ్ళీ!

ఆ వుత్తరం సారథిస్నేహితుడు రాశాడు

సారథీ!

నాకా వూళ్లో ఒక సంబంధం వచ్చింది అమ్మాయిని చూచుకోడానికి వస్తున్నాను ఈలోపు వాళ్ల వివరాలు తెలుసుకో

రాఘవ



పెళ్ళివారి అడ్రసుకూడా ఇచ్చాడు అడ్రసు చదువుతున్న సారదికి ఆ ఇంటి నంబరు తనకు తెలిసిందే అన్పించింది ఆలోచిస్తుండగా హఠాత్తుగా స్ఫురించింది

అది తన ఇంటి అడ్రసే!

తన స్నేహితుడు వచ్చేది తన ఇంటావిడ దగ్గరకే అంటే పెళ్ళి కూతురు ఇంటావిడ మూడో కూతురు

మైగాడ్! ఎంత మోసం జరగబోతోంది? తను కనుక లేకపోతే తన స్నేహితుడు ఆ ఉచ్చులో బిగుసుకుపోయేవాడు

సారదికి మిగిలిన ఆ ఇద్దరు అల్లుళ్ళు గుర్తుకొచ్చారు రాఘవ కూడా ఆ లిస్టులో చేరిపోయి మరో బాధితుడయ్యేవాడు ఎలాగైనా తన స్నేహితుడిని రక్షించుకోవాలి రేపు వాడు రాగానే ఇంటావిడ చరిత్ర పూర్తిగా చెప్పి తక్షణం రైలెక్కించాలి అనుకున్నాడు సారధి

* * * *

మర్నాడు ఆదివారం

సారధి బాగా ప్రొద్దెక్కాక లేచాడు కాఫీ టిఫిన్‌లకు హోటల్‌కెళ్ళబోతుండగా ప్రక్క వాటాలో నుండి మాటలు విన్పించసాగాయి

వినకూడదనుకుంటూనే విన్నాడు సారధి

ఇంటావిడ అంటోంది

వెదవా? క్యాబేజీ కూరని అలా పారేశావే కొబ్బరిచట్నీ పెరుగు పచ్చడి అన్నీ వదిలేశావ్! కనీసం పెరుగైనా వేసుకు తిను నువ్వయినా తినవే !

ఆ వంటకాల పేర్లు వింటూనే సారధి నోట్లో నీళ్ళూరాయి

కనకరాజు ఆవిడ ఎసనారి ఒక్కరోజైనా కూర వండదు అంటాడు కానీ ఇన్ని వంటకాలు చేసే ఆవిడ ఎసనారి ఎలా అవుతుంది

హోటల్ భోజనంతో జిహ్వ చచ్చిన సారధికి కనీసం కళ్ళతోనైనా ఆ వంటకాలను చూడాలనే చిలిపి కోర్కె కలిగింది తడికకు ఓ మూలగా ఏర్పడ్డ చిన్న కంతలో నుండి ఆ వాటావేపు చూశాడు

ఇంటావిడ ఇద్దరు పిల్లలు కంచాల ముందు కూర్చొని తింటున్నారు వాళ్ల కంచాల్లో వున్న పదార్థాలను చూడగానే సారధికి కళ్ళు తిరిగినంత పనయింది

ముగురు కంచాల్లోనూ ఒక్కొక్క రొట్టి గంజినీళ్ళు ప్రక్కన మరో గిన్నెలో వున్న ఆ గంజి నీళ్ళనే గరిటతో కంచాల్లో పోస్తూ వివిధ వంటకాలుగా వర్ణిస్తోంది

ఆ దృశ్యం చూశాక ఆవిడమీద వున్న అసహ్యం రెట్టింపయింది సారథికి బయటి వాళ్ళ కోసం కన్నవాళ్ళను మోసం చేస్తోంది క్షమించరాని నేరం అనుకున్నాడు

ఇది చూశాక ఆ సాయంత్రం పెళ్ళి చూపుల కోసం రాబోయే రాఘవను రాత్రికి రాత్రే రైలెక్కించాలని మరోసారి గట్టి నిర్ణయం తీసుకున్నాడు

* * * *

మధ్యాహ్నం నాలుగ్గంటలకు నిద్ర లేచాడు సారది టైము చూచుకుంటూ మరో గంటలో వస్తాడేమో రాఘవ అనుకున్నాడు

స్టవ్ వెలిగించి టీ పెట్టుకుందా మనుకుంటుండగా ఇంటావిడ వచ్చింది

బాబూ లేచావా ! ఇదిగో టీ కప్పు అందించింది సారధి అనుకోని ఈ మర్యాదకు ఉక్కిరిబిక్కిరయ్యాడు ప్రొద్దున్న దృశ్యం చూశాక ఆ టీని తాగాలనిపించలేదు కానీ తిరస్కరించలేక మొహమాటంగా తీసుకున్నాడు

ఆవిడ సారధి కెదురుగా గోడకానుకుని కూర్చుంది ఆవిడలా స్థిమితంగా కూర్చోడం చూసి చాలా పెద్ద పనిమీదే వచ్చిందనుకున్నాడు

బాబూ సారదీ! నాకు ఒక్కడే కొడుకు నీకు తెలుసుగా ఈమధ్య చదువు మీద బొత్తిగా శ్రద్ధ చూపడం లేదు నీకు వీలైనప్పుడు వాడికి నాలుగు ముక్కలు చెప్పు నాయినా అంది

ఆ కోరిక వినగానే రెండ్రోజుల క్రితం కనకరాజు అన్న మాటలు గుర్తుకొచ్చాయి

ఏమండోయ్ సారదిగారూ! ఈపాటికి మా అత్తగారు మీనుండి ఏదో ఒక వుపకారం ఆశించి వుండాలే! మనుషుల్ని ఉపయోగించుకోవటంలో ఆవిడకు ఆవిడే సాటిలెండి అన్నాడు

ఆ మాటల కర్థం సారధికి ఇప్పుడు బోధపడింది

ఏంబాబూ చెప్తావా?

పాఠకులకో సవాల్!

22 టిట్ ఫర్ టాట్

కొంచెమైనా "తడి" లేక పోతే నేనేం చెయ్యలేను

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ రిపార్టీ గుచ్చుకోవాలేగాని బాదించకూడదు రసబరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్టవచ్చినట్లుండరాదు కార్డు మీద మాత్రం రాయాలి ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి మీ పూర్తి చిరునామా ముఖ్యం ప్రచురించిన రెంటికి రు 25 రు 15 చొప్పున బహుమతి వుంటుంది!– ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం

6–6–'89 లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి!

–సం

చాలా మంది వెంటనే రిపార్టీల వర్షం కురిపించారు కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం బహుమతులు పొందిన రెండూ కాక– మరికొన్ని యిక్కడ వేశాము

సం

19 అయిదేళ్ళకోసారి యిస్తావు ఒక్క "వోటు" సతాయిస్తావ్ ఎందుకు ప్రతిరోజూ! 19

మరికొన్ని వాగ్బాణాలు

నీకు వేశాను ఓటు అదే నేను చేసిన పొరపాటు

– ఎన్ లక్ష్మీప్రసాద్ (మద్రాసు)

ఆ రోజు ఓటేస్తే పాతిక యిస్తామని ఎదే యిచ్చారు బాబయ్యా!

– ఏ వేణుగోపాల్ (అనంతపల్లి)

సతాయింపు కాదు బాబూ! అది పశ్చాత్తాపం!

– డి జె నరసింహారావు (నూజివీడు)

ఒక్క వోటు అని ఎంత తేలిగ్గా తీసేసావు బ్రదర్! దానికెంత ఖర్చు పెట్టావో మర్చిపోయావా!!

– కె సన్నీ (అనకాపల్లి)

న్యాయపథం

మోటార్ ఏక్సిడెంట్‌లో లక్షరూపాయలు నష్టపరిహారం చెల్లించాలి

కాకినాడలో సత్యనారాయణ 1979 ఏప్రిల్ 4వ తేదీన సైకిల్ మీద వెళుతున్నప్పుడు జిల్లా కలక్టర్ ఆఫీసు జీపు గుద్దుకొని క్రింద పడిపోయాడు తలకు దెబ్బలు తగిలాయి అతని రెండు కళ్ళు పోయాయి మతిస్మిమితము లేకుండా పోయాడు అతని వయస్సు 25 సంవత్సరాలు వివాహమైనది అతని మీద భార్య ఇద్దరు ఆడపిల్లలు కుమారుడు ఆధారపడి ఉన్నారు అతనికి నష్ట పరిహారం క్రింద రు 25 000లు వైద్యమునకు ఖర్చులకు రూ 5 000లు చెల్లించవలెనని ట్రిబ్యూనల్ తీర్పు చెప్పారు ఈ తీర్పు మీద హైకోర్టుకు అప్పీలు పెట్టుకున్నారు ఈ మోటారు ప్రమాదంలో లక్ష రూపాయలు నష్టపరిహారం క్రింద చెల్లించాలని అప్పీలు పెట్టుకున్నాడు అతను పురోహితుడు పౌరోహిత్యం వృత్తి వలన అతనికి నెలకు 500 రూపాయలు వస్తున్నదని పేర్కొన్నారు ట్రిబ్యూనల్ అతని నెలసరి ఆర్జన 200 రూపాయలు వుంటుందని నిర్ణయించి నష్టపరిహారం క్రింద 25 000 రూపాయలు చెల్లించవలెనని తీర్పు ఇచ్చారు రెండు కళ్ళు పోయి తలకు గాయాలు తగిలి మతిస్మిమితం లేనివాడు అయ్యాడు హైకోర్టువారు ఇంగ్లాండులోని కేసులు కూడా పరిశీలించారు ఇంగ్లాండులో రెండు కళ్ళు పోయినందుకు ముస్ప్రార్ప్ కేసులో 65 000 పౌండ్లు ఎంగ్ కేసులో 55 000 పౌండ్లు మరియు మిల్లర్ కేసులో 50 000 పౌండ్లు నష్టపరిహారం క్రింద చెల్లించాలని తీర్పులు ఇచ్చారు మన దేశంలో గుజరాత్ హైకోర్టు రూ 75 000లు ఢిల్లీ హైకోర్టు రూ 50 000లు అలహాబాద్ హైకోర్టు రూ 55 000లు నష్టపరిహారం క్రింద చెల్లించాలని తీర్పులు ఇచ్చారు కనుక ఈ తీర్పులను గుర్తించి అతనికి రెండు కళ్ళు పోయి మతిస్మిమితం లేనివాడు అయినందుకు నాన్‌పెక్యూనియరీ నష్టపరిహారం క్రింద రూ 50 000 చెల్లించాలని హైకోర్టు వారు నిర్ణయించారు ఇక అతని నెలసరి ఆర్జన 350 రూపాయలు వుంటుందని హైకోర్టు నిర్ణయించారు అతని జీవిత కాలం సేవలు క్రింద ఎటెండెంట్ ఒకరు వుండాలి కనుక ఎటెండెంట్‌కు నెలకు నూరు రూపాయలు లెక్క కట్టారు నెలకు 450 రూపాయలు నష్టం కాగా సంవత్సరానికి రూ 5 400లు అవుతుంది అతను 60 సంవత్సరాలు దాటి ఆర్జించగలడు కనుక 18 50తో గుణించగా భవిష్యత్ నష్టపరిహారం రూ 99 900లు అని హైకోర్టు లెక్కకట్టారు ఇది కాకుండా 20 నెలలు విచారణ జరగడం వలన రూ 9000లు గతించిన నష్ట పరిహారం క్రింద లెక్క కట్టారు కనుక గతించిన నష్ట పరిహారం మరియు భవిష్యత్ నష్టపరిహారం కలిపి రూ 1 08 900లు ఎక్యూనియరీ నష్టపరిహారం క్రింద చెల్లించాలని హైకోర్టు నిర్ణయించారు మొత్తం నష్ట పరిహారం రూ 1 58 900లు కాగా నష్టపరిహారం లక్ష రూపాయలు చెల్లించవలెనని అప్పీలు పెట్టుకున్నారు కనుక నష్టపరిహారం క్రింద లక్ష రూపాయలు చెల్లించవలెనని 1987లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చారు ●

ఓ ఇంటావిడ కథ

చూదాంలెండి నాకు తీరుబడిగా వుంటే తప్పక చెబుతాను అప్పటికి తప్పుంచుకున్నాడు

కొద్ది క్షణాలు ఆగి అంది

రేపు మా అమ్మాయిని చూడటానికి పెళ్ళివారు వస్తున్నారు దీనికొక్కదాని పెళ్ళి చేశానంటే నా బాధ్యత తీరిపోతుంది సారధీ! రేపు సాయంత్రం నువ్వు త్వరగా ఇంటికి రావాలి

చూద్దాంలెండి

నాకు నువ్వుతప్ప ఎవరున్నారు నాయనా!

అదేమిటండీ మీ అల్లుడు ఈ వూళ్ళోనే వున్నాడుగా ఎలిస్తే వస్తాడుగా అన్నాడు సారధి

ఆ వస్తాడు సంబంధం చెడగొట్టడానికి వాళ్ళకి నేనంటే కోపం

మీ అల్లుడి సంగతి ఏమోగాని అతనికంటే ముందు ఈ సంబంధం చేడగొట్టేది నేనే అనుకున్నాడు సారధి

సారధీ నీకు ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను బాబూ

ఈవిడ ఇప్పుడెప్పుడే వదిలేట్టు లేదే మన సులో విసుక్కుంటూ చెప్పండి అన్నాడు అయిష్టంగా

సారధీ ఈ వాటాలోకి ఎంతోమంది వచ్చారు వెళ్ళారు కానీ బాబూ నువ్వంటే నాకెందుకో మంచి అభిప్రాయం ఏర్పడింది నాగురించి ఈ పాటికి అందరూ అన్నీ రకాలుగా నీకు చెప్పివుంటారు వాళ్ళ మాటలవల్ల నామీద నీకు చాలా అసహ్యం కలిగి వుంటుంది కానీ సారధీ! ఎవ్వరికీ కనీసం నా కూతుళ్ళకి కూడా చెప్పుకోని కొన్ని నిజాలు నీకు చెప్పాలనుకుంటున్నాను

క్షణం ఆగి చెప్పసాగింది

మా ఆయన చనిపోయే నాటికి నాకు ముప్పయి యేళ్ళుంటాయేమో ముగురు ఆడపిల్లలు ఒక మగపిల్లాడు ఆఖరివాడికి ఏడాది వయస్సు అందరూ చిన్న పిల్లలు నేను పెద్దగా చదువుకోలేదు మావారి సంపాదనలో మిగిల్చిందేం లేదు బంధువులున్నా పీడించుకు తినేవాళ్ళే కాని ఆదుకునేవాళ్ళు లేరు సముద్రం మధ్యలో గాలివాటుకు కొట్టుకుపోతున్నట్టుంది నా పరిస్థితి ఎలాగో మనసుని కుదుట పర్చుకుని పిల్లల కోసం ధైర్యం తెచ్చుకున్నాను ఆఫీసువాళ్ళిచ్చిన డబ్బు కొంత బ్యాంకులో వేసి మిగిలినదాంతో ఈ చిన్న ఇల్లు కట్టాను ఒకప్రక్క అద్దెకిచ్చి ఆ అద్దె డబ్బుతో నూ బ్యాంకు వడ్డీతోను గుట్టుగా సంసారం నెట్టుకొచ్చాను ఎవ్వరినీ దరిచేరనీయలేదు నాదా మగదక్షత లేని సంసారం నాకున్నది ఆడపిల్లలు అందుకే ఒకప్పుడు నోట్లో నాలుక లేకుండా వుండే నేను ఆయన పోయాక నా నోటినే నా పిల్లలకు కవచంగా ఏర్పరచాను అందరికీ చదువులు చెప్పించాను ఇద్దరాడ పిల్లలకు పెళ్ళిళ్ళు చేశాను

ఆవిడ ఆగింది

సారధి కొయ్యబారినట్టు కూర్చుండిపోయాడు

సారధీ! పెళ్ళయ్యాక నా కూతుళ్ళను ఒక్కరోజు కూడా నా యింటికి ఆహ్వానించలేదు ఎందుకో తెలుసా ? ప్రేమ లేక కాదు డబ్బు లేక ఆవిడ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి!

బాబూ! అందరికీ నేను రాక్షసిలా కనబడతాను అంతే కాదు పిసినారిని దుర్మార్గురాలిని నేనిలా మారడానికి కారణం పరిస్థితులు నేనిలా కఠినంగా లేకపోతే ఈ బంధువులు సంఘం కలిసి నన్నూ నా కుటుంబాన్ని నాశనం చేసి వుందురు కానీ ఒక్క విషయంలో నేను అదృష్టవంతురాలిని నా అల్లుళ్ళిద్దరూ దేవుళ్ళు బాబూ

ఆ మాట అంటూంటే ఆవిడ కంఠంలో సంతోషం తొణికిసలాడింది

ఈ ఒక్క పిల్లకి పెళ్ళిచేస్తే నా బాధ్యత తీరిపోతుంది మగపిల్లాడు ఎలాగో బతికేస్తాడు దీనికి సంబంధం కుదిరితే బాగుండును అందావిడ కళ్ళొత్తుకుంటూ!


ఇంటావిడ చెప్పడం ముగించింది

సజలనయనాలతో ఆవిడ కథ వింటున్న సారధి ఎలాగైనా రాఘవను ఒప్పించి ఇంటావిడ మూడో అల్లుడిని చేయాలని గట్టిగా నిర్ణయించుకున్నాడు ●

సాహితీ పజిల్

గళ్ళ నుడి కట్టు -9

బహుమతులు



వందలాది పాఠకులు అమిత ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొన్నారు వారందరికీ మా అభినందనలు!! అయితే సరైన జవాబు పది మంది మాత్రం పంపగలిగారు! బహుమతి మొత్తం రు 200/- లను ఈ పదిమందికీ సమానంగా పంచగా ఒక్కొక్కరికి రు 20/-లు చొప్పున వచ్చాయి త్వరలో ఈ బహుమతులు నగదు రూపంలో వారికి పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి! ఒకరు ఎన్ని కూపన్లైనా పంపవచ్చును కాని తెల్లకాగితం మీద వ్రాసిన కూపన్‌లు చెల్లవు పత్రికలో కూపన్‌నే నింపి పంపాలి – సం

సరైన జవాబులు పంపిన వారి పేర్లు

ఎ సీతారామమ్మ (శాపాడు) ఆర్ రమేష్‌బాబు (వట్టి చెరుకూరు) ఎస్ పి పార్వతీశం (సికింద్రాబాద్) ఎ వెంకటాచార్య (విజయవాడ) వై రుక్మిణి (భీమవరం) బి పద్మామోహన్ (గూటీ), ఎ వెంకటేశ్వరరావు (నందివెలుగు), కె లక్ష్మీనారాయణ (భీమవరం), ఎన్ నాగ భూషణం (వట్టిచెరుకూరు), ఆర్ విద్యాసాగర్ (గుంటూరు)

సరియైన జవాబులు

నిలువు		అడ్డం	
1	ఊర్వశి	2	రజని
3	జలజము	5	పర్వము
4	కాకము	6	ఏకము
8	వంకాయ	7	భజన
9	మందారం	12	కాళిద సు
10	ఆరూఢి	13	పయోధిని
11	మానిని	16	కోదండం
14	కాదంబిని	18	అణిమ
15	పాణిని	19	సాంబుడు
17	గుబురు	20	మనికి

సాహితీ పజిల్

గెల్చుకోండి రు.200/-

గళ్ళ నుడికట్టు – 11

ఆధారాలు

నిలువు


2 సహనంలో తల్లి అంతటిది
3 తన మాంసంతో డేగ ఆకలి తీర్చాడు
4 కాంభోజీ రాగంలో ఏడ్చిన ప్రబంధ నాయిక
6 ఇది ఉన్న భట్టును శ్రీనాధుడు ఓడించాడు
7 భాగవతంలో ఏనుగును పట్టి ది
9 గుర్రం మీద కాలు ఎక్కేది
10 ముసలివాళ్ళకు అమ్మవారి ప దుగ అంటే హేళన
13 మూనె తియ్యాలంటే ఇది ఆడాలి
14 ఇంద్రుడి రథసారథి
16 అది తరువాతవాడు భీమ్ముడ్ని చంపాడు
17 దీన్ని మోముకు ముందు ఎట్టండి చాలా బాగు టుంది
18 రాత్రికి మరో మాట

అడ్డం

1 గొప్పదనం
3 శ్రీశైలంలో ఇది చూస్తే పునర్జన్మ లేదు
5 భీముని భార్య రాక్షసి
8 నరిపోవటం ఇది మ్రింగిన వెలగపండులా వు టుంది
10 ఒడ్డుకు మరో మాట
11 కోరికగల ఆడది పిశాచం కాదు
12 అనకు ఒక అక్షరం చేరిస్తే అది దుఃఖ కారణ
13 దీంట్లో నీళ్ళు పొస్తారు
15 మీ వారఫలం చూచుకోవాలంటే ఇది తెలియాలి
17 తామరలున్న కొలను
19 ఇది కోసి పాలు త్రాగటం దుర్మార్గం
20 సింహం లాంటిదే కాని మరో మృగం

ఆధారాలున్నాయి నుడికట్టు గళ్ళు నింపండి! ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామా రాసి పంపండి ఆల్ కరెక్ట్ సొల్యూషన్ పంపినవారికి రు 200/- లు బహుమతి లభిస్తుంది- ఒకరికన్నా ఎక్కువమంది కరెక్టు ఆన్సర్‌లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది తుది నిర్ణయం సంపాదకునిదే! – సం

గడువు తేది 1-6-1989




ఆంధ్రసచిత్రవారపత్రిక

పంపిన వారిపేరు

పూర్తి చిరునామా :

పిన్‌కోడ్ :

మే 27, జవహర్‌లాల్ వర్ధంతి



మే 27, 1964 సకటి బుధవారంనాడు భారత ప్రథమ ప్రధాని నెహ్రూజీ అస్తమించిన రోజు – ఆంధ్ర సచిత్ర వార పత్రిక జూన్ 12 సంచిక 1964 – నెహ్రూ స్మారక సంచికగా వెలువడింది. అందులో ప్రచురించిన కార్టూన్లు ఈనాడు మీకోసం కార్టూనిస్ట్ యొక్క శ్రద్ధాంజలి చేస్తున్నాము.

వీక్లీ పోస్ట్

(5వ పేజీ తరువాయి)

శుభాకాంక్షలు!

ప్రపంచంలోనే అత్యున్నతమైన అంతర్జాతీయ న్యాయస్థానం న్యాయమూర్తిగా ఓ భారతీయుడు ఎన్నిక కావడం– యావత్ భారతదేశం గర్వంగా చెప్పుకో తగ్గ విశేషం.

శ్రీరామ్ స్వరూప్ పాథక్ గారికి హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు.

–జె. యస్. పి. యస్, భట్టిప్రోలు

ద్రౌపది

నేటి సాహిత్యరంగం ఏ స్థితిలో వుందో, ఏ దోవలో పోతుందో అంతా అయోమయంగా వుంటుంది. ఏ పత్రిక తిరిగేసినా సెక్స్, హింస, సస్పెన్స్, భయానక రచనలతో విసుగెత్తి, పిచ్చెక్కినట్టుగ పాఠకులను తికమక పెట్టేస్తుంది. కాని వీటికి భిన్నంగా, వినూత్నంగా, విశేషంగా మే 5–11 సంచికలో 'ద్రౌపది' పౌరాణిక సీరియల్ రావడం ఎంతో హర్షించతగ్గ, సంతోషించతగ్గ విషయం. వ్యాపార దృక్పథంతో ఈమధ్య రచయిత(త్రు)లు తమ సాహిత్య విలువలను మరచిపోతున్నారు. చారిత్రాత్మక, పౌరాణిక, జాతీయ సమైక్యతను ప్రబోధించే రచనలు ఎంతో రమణీయంగా చేయకపోవడం విచారకరం. ప్రస్తుత సామాజిక పరిస్థితులలో రచనా వ్యాసంగం, రచయితల పాత్ర ఎంతో ప్రముఖ స్థానంలో వుంది. వ్యాపారాత్మక రచనలు ఎల్లకాలం నిలవవు. మన సాహిత్యరంగంలో మనకు సామాజిక స్పృహ కలిగించే రచనలు చాలా ముఖ్యం. ఈ రచనా వ్యాసంగాలలో రచయితలదే బాధ్యత. సమాజంలో రచయిత(త్రి) బాధ్యత ప్రస్తుత స్థితిలో కత్తిమీద సాము వంటిది. తమ విలువలను అర్థం చేసుకొని చక్కని పౌరాణిక రచనలు చేస్తే సామాజికంగా మార్పు తథ్యం.

– బి. వి. రాఘవేంద్ర, హైద్రాబాదు.

వ్యాధులు– చికిత్సలు

శ్వేత (28–4–89) ముఖ చిత్రంతో వెలువడిన సంచికలో 'దంతాల వ్యాధులు– చికిత్స' శీర్షికన సమాధానాలు చాలా విజ్ఞానదాయకంగా ఉన్నాయి. హాలీవుడ్ హాస్య నటుడు చార్లీస్ స్పెన్సర్ చాప్లిన్స్ శతజయంతి సందర్భముగా అతని జీవిత విశేషాలు ప్రచురించినందుకు థాంక్స్. వారం వారం ప్రచురిస్తున్న క్రిస్టీన్ కీలర్ శృంగార లీలలు ఇంట్రస్టింగ్‌గా ఉన్నాయి. పాఠకులకు ఎప్పటి కప్పుడు దగ్గరవ్వాలనే ఆశయంతో ఎన్నో క్రొంగొత్త ప్రయోగాలను చేపట్టే ఆంధ్రపత్రిక సంపాదకునికి మరో మచ్చుతునక కొత్త రచయితల వర్క్‌షాప్ కూపన్. ఇందిరాదేవిగారి "మైథిలి" సీరియల్ చాలా ఆసక్తికరంగా సాగుతోంది. శాతవాహనగారి వజ్ర సంకల్పం ఎప్పటి నుండి ప్రారంభమవుతుందా అని ఎదురు చూస్తూ...

–వి. రంగస్వామి, గుత్తి – 515401

(జూన్ 2 నుంచీ వెయ్యాలని ప్రయత్నం. సం)

ఎదురు చూపు

వినూత్నమైన శీర్షికలతో విలక్షణత్వం ఉ... తెలుగు వారపత్రికారంగంలో భాసిల్లుతున్న సచిత్ర వారపత్రిక'ను పాఠకుల అభిమాన ప... రూపుదిద్దడంలో ఎడిటర్‌గారి సంపాదకత్వ... అద్వితీయం. లల్లాదేవి, శాతవాహన ల్లాం... హామీల సీరియల్స్ కొరకు మేము... చూస్తున్నాము. వింజమూరి విజ... విశ్వప్రసాద్ గార్ల "సూపర్ గర్ల్", "పం... సీరియల్స్ అద్భుత కథా కథనంతో య... సాగిపోతున్నాయి. రచయిత(త్రు)లకు... నలు.

– జి. అశోక్ వెంకటి, మెట్‌పల్లి

వ్యాఖ్యా పోటీ

ఆంధ్ర సచిత్ర వారపత్రిక ప్రియ అభిమానుడి... ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. మన పత్రికలో వీక్లీ పోస్ట్, టిట్‌ఫర్ టాట్, ఫోటో వ్యాఖ్య పోటీ, ప్రశ్నా... లాంటి (మంచి) ఫీచర్స్ కొన్ని మాత్రమే ఎక్కువ మంది పాఠకులు పాల్గొనడానికి అవకాశం ఉన్నవి. నలభీమపాకం, యువతా కవితా, సాహితీ పజిల్ లాంటి ఫీచర్స్ కొద్ది పాఠకులకే అవకాశాన్ని కల్గిస్తున్నాయి. ఈ మధ్య ఫోటో వ్యాఖ్య పోటీ కొన్ని వారాలు మిస్ అయింది. మాకు ఫీచర్‌లో పాల్గొనే అవకాశం లేకుండా పోతోంది. గౌ. శ్రీ సంపాదకులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఇకముందు ఫోటో వ్యాఖ్య పోటీ ఫీచర్‌ని మిస్ చేయకుండా కంటిన్యూగా అందిస్తారని ఆశిస్తూ–

–మహర్షి, కొత్తగూడెం ●

Printed and published by S. Nageswararao for ... Ltd
at the Andhra Patrika Press, Gandhinagar, VIJAYAWADA ...
Editor : VEERAZEE, Chief Editor : S. RADHAKRISHNA
Phones : Editorial 76067, Business 61247, 61248